
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
: fb.com/vaartha Digital
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
7-5-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 95 పేజీలు: 16 వెల: 6.50

మాజీ ఎంపీ పాలకొండ రాయుడు మృతి 2లో
అమెరికానుంచి వెళ్తే వెయ్యి డాలర్లు ఇస్తాం: ట్రంప్ 5లో



## ఓబుళాపురం మైనింగ్ కేసు
# 'గాలి' సోదరులకు ఏడేళ్ల జైలు

### మరో ఇద్దరు, ఓ కంపెనీకి కూడా శిక్ష విధించిన సిబిఐ కోర్టు
### నాటి గనుల మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఐఏఎస్ అధికారి కృపానందం నిర్దోషులుగా తీర్పు
**ఉమ్మడి ఏపిలో తీవ్ర సంచలనం కలిగించిన ఓబుళాపురం మైనింగ్ కేసు**

**హైదరాబాద్, మే 6, ప్రభాతవార్త:** ఉమ్మడి ఎపిలో సంచలనం సృష్టించిన ఓబుళాపురం గనుల అక్రమ మైనింగ్ కేసులో 15 ఏళ్ల సుదీర్ఘ విచారణ తరువాత నాంపల్లి సిబిఐ కోర్టు మంగళవారం నాడు సంచలన తీర్పును వెలువరించింది. ఈ కేసులో ఎ1గా వున్న గాలి శ్రీనివాస్ రెడ్డి, ఎ2గా వున్న అతని సోదరుడు కర్నాటక ఎంఎల్ఎ గాలి జనార్ధన్ రెడ్డి, ఎ3గా వున్న నాటి ఎపి గనుల శాఖ డైరక్టర్ రాజగోపాల్, ఎ4గా వున్న ఓబుళాపురం మైనింగ్ కంపెనీకి, ఎ7గా వున్న మెఫజ్ అలీ ఖాన్‌కు సిబిఐ కోర్టు ఏడేళ్ల శిక్షను ఖరారు చేసింది. ఇదే కేసులో ఆరోపణలు ఎదుర్కొన్న నాటి గనుల శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఐఎఎస్ అధికారి కృపానందంలను సిబిఐ కోర్టు నిర్దోషులుగా ప్రకటించింది. ఈ కేసులో ఎ5గా వున్న లింగారెడ్డి మరణించగా ఎ6గా వున్న ఐఎఎస్ అధికారిణి శ్రీలక్ష్మిని కేసు నుంచి తెలంగాణ >>2



## మూడు కేటగిరీల్లో
# నేడు మాక్ డ్రిల్
### మొత్తం 244 జిల్లాల్లో చేయాలని కేంద్రం ఆదేశం


**న్యూఢిల్లీ, మే 6:** యుద్ధ సన్నద్ధతపై కేంద్ర హోంశాఖ కీలక సమీక్ష నిర్వహించింది. హోంశాఖ కార్యదర్శి గోవింద్‌మోహన్ నేతృత్వంలో ఈ సమీక్ష చేసింది. సుమారు 244 జిల్లాల్లో మాక్‌డ్రిల్స్‌కు సంబంధించిన ఏర్పాట్లపై అధికారులు సమీక్షిస్తున్నారు. ఈ మేరకు సమీక్షకు సివిల్ డిఫెన్స్ డీజీ, ఎన్డీఆర్ఎఫ్ డీజీ సహా పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. బుధవారం అన్ని రాష్ట్రాల్లో సివిల్ మాక్‌డ్రిల్స్ చేయాలని నిన్న కేంద్రం ఆదేశించింది. కాగా, తాము సన్నద్ధతను సమీక్షించామని సమావేశం అనంతరం >>2

## లిక్కర్ స్కామ్‌లో ఎ-31గా ధనుంజయ్
### కృష్ణమోహన్ రెడ్డి-32
### గోవిందప్ప - 33

**విజయవాడ,మే6,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ మద్యం కుంభకోణం కేసులో సిట్ అధికారులు మెమో వేశారు. లిక్కర్ స్కాం కేసులో ఎ 31గా ధనుంజయ రెడ్డి, ఎ 32 కృష్ణ మోహన్ రెడ్డి, ఎ 33 గోవిందప్ప బాలాజీలను చేర్చారు సిట్ అధికారులు. ఇటీవల అరెస్ట్ అయిన కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, చాణక్య రిమాండ్ రిపోర్ట్‌లో కూడా ఈ ముగ్గురు పేర్లను సిట్ అధికారులు ప్రస్తావించారు. ఈ ముగ్గురి ఆదేశాల మేరకు అప్పట్లో డబ్బులు వసూలు చేశామని, ఈ డబ్బులు వాళ్ల వద్దకు చేరాయని విచారణలో పేర్కొన్నారు నిందితులు. ఈ రిమాండ్ రిపోర్టు ఆధారంగానే వీళ్ల పేర్లు చేర్చినట్లు మెమోలో పేర్కొన్నారు. ఈ క్రమంలో అరెస్ట్ నుంచి రక్షణ కల్పించాలని నిన్న సుప్రీం కోర్టుకు ఈ ముగ్గురు వెళ్లారు. అయితే వీరికి అరెస్ట్ >>2

## దేవాదాయ శాఖలో
# 137 ఉద్యోగాల భర్తీ

### ● మరో 16 ఆలయాల్లో నిత్యాన్నదానం ● ఆగమశాస్త్రం మేరకే ఆలయాల అభివృద్ధి ● మరో 200 మంది వైదిక సిబ్బంది నియామకం ● దేవాదాయ శాఖపై సమీక్షలో సిఎం చంద్రబాబు



**విజయవాడ,మే 6,ప్రభాతవార్త ప్రతినిధి:** దేవాలయాల పవిత్రతను కాపాడే దిశలో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.ఆలయాల్లో భక్తుల మనోభావాలకు ఎటువంటి ఇబ్బంది కలిగినా సహించేది లేదన్నారు. మంగళవారం సచివాలయంలో దేవాదాయ శాఖపై అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష జరిపారు. ఈ సమావేశంలో దేవాదాయ శాఖలో ఎప్పటి నుంచో ఖాళీగా ఉన్న డిప్యూటీ కమిషనర్, గ్రేడ్ 1,3 ఇఓతో సహా భారీగా పోస్టుల భర్తీకి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆమోదం తెలిపారు. మొత్తం 5 విభాగాల్లో 137 పోస్టులను డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ విధానంలో భర్తీ చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. డిప్యూటీ కమిషనర్ 6, అసిస్టెంట్ కమిషనర్ 5, గ్రేడ్1 ఈవో 6, గ్రేడ్3 ఈవో 104, 16 జూనియర్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయాలని సూచించారు. ఈ నియామక ప్రక్రియ త్వరగా పూర్తిచేసి ఆలయాలు సమర్ధవంతంగా నిర్వహించేలా చూడాలన్నారు. అలాగే 200 వరకు ఉన్న వైదిక సిబ్బంది ఖాళీలను కూడా అర్హులైన వారితో భర్తీ చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు.

**ప్రతి భక్తుడికు అన్నప్రసాదం**

రాష్ట్రంలోని 23 ప్రధాన ఆలయాలు ఉండగా... వీటిలో శ్రీశైలం, శ్రీకాళహస్తి, కాణిపాకం, బెజవాడ దుర్గమ్మ, అన్నవరం, ద్వారకా తిరుమల, సింహాచలం ఇలా 7 ఆలయాల్లో మాత్రమే నిత్యాన్నదానం జరుగుతోంది. అయితే ముఖ్యమంత్రి... మిగిలిన 16 ఆలయాల్లో కూడా భక్తులకు అన్నదాన పథకం అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. అన్నప్రసాదం రుచి, నాణ్యత, పరిశుభ్రత ఉండేలా భక్తులకు పవిత్ర భావన కలిగేలా అందించాలి. ఇందుకోసం వాలంటరీగా వచ్చేవారి సేవలను వినియోగించుకోవాలి. అన్నప్రసాద కార్యక్రమానికి ఆదాయం సరిపోని దేవాలయాలకు 7 ప్రధాన ఆలయాల నుంచి నిధులు సమకూర్చేలా చూడాలి. తిరుమల వెంగమాంబ అన్నప్రసాదం తరహాలో ప్రమాణాలు పాటించాలి. దేశంలో ఎక్కడా లేనట్టుగా రాష్ట్రంలో అన్నప్రసాద వితరణ జరగాలి. అలాగే ప్రసాదాల నాణ్యతపైనా దృష్టి పెట్టాలి. ఆయా ఆలయాల ప్రసాదాల విశిష్టత కొనసాగేలా చూడాలి. నాణ్యతా పరీక్షలను ఎప్పటికప్పుడు నిర్వహించాలి, అని సీఎం అన్నారు. బాలాజీ ఆలయ నిర్మాణనిధి ఏర్పాటు చేసి రాష్ట్రంలో ప్రతీ నియోజకవర్గంలో ఒకటి చొప్పున కొత్త ఆలయం నిర్మాణం చేపట్టాలి. ఆలయాలు నిర్మించి, నిర్వహణ విస్మరించొద్దు. దేవాలయాలపై దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలి. ప్రస్తుతం 50 వేలకు పైగా ఆదాయం ఉన్న ఆలయాల్లో మాత్రమే సిసి కెమేరాలు ఉండగా... 6సీ కేటగిరీ కింద నోటిఫైడ్ అయిన 24,538 ఆలయాల్లోనూ సిసి కెమేరాలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

**శ్రీశైల క్షేత్రం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి**

రాష్ట్రంలో ద్వాదశ జ్యోతిర్లింగం, అష్టాదశ శక్తిపీఠం రెండూ కొలువైన ఒకే ఒక్క క్షేత్రం శ్రీశైలమని చంద్రబాబు అన్నారు. తిరుమల తిరుపతి స్థాయిలో శ్రీశైల క్షేత్రాన్ని అభివృద్ధి చేసేందుకు ఆస్కారం ఉందని ముఖ్యమంత్రి అన్నారు. శ్రీశైలంలో దేవాదాయ శాఖ భూములు పరిమితంగా ఉన్నందున ప్రణాళికాబద్ధంగా వినియోగించుకోవాలని సూచించారు. ఇకపై ప్రైవేట్ సంస్థలు, >>2

## కేంద్ర కేబినెట్ నేడు అత్యవసర భేటీ

**న్యూఢిల్లీ, మే 6:** పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్ పాకిస్తాన్‌మధ్య తీవ్ర ఉద్రిక్తత ఏర్పడింది. ఈ క్రమంలోనే భారత్ భద్రతా పరమైన చర్యలకోసం బుధవారం ఉదయం 11 గంటలకు కీలక కేబినెట్ సమావేశం జరుగుతుంది. ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన ఈ సమావేశం జరుగుతుంది. పాకిస్థాన్‌పై సైనిక చర్య తీసుకుంటారన్న ప్రచారాలమధ్య ఈ భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. ఇప్పటికే త్రివిధ దళాల అధిపతులు, ఎన్ఎస్ఎ అజిత్‌దోవాల్‌తో ప్రధానిమోడీ కీలక సమావేశాలు నిర్వహించారు. ఇప్పటికే త్రివిధ దళాల అధిపతులు, హోంశాఖ, రక్షణ మంత్రిత్వ శాఖలతో వేరువేరుగా సమావేశాలు నిర్వహించిన తర్వాత దేశవ్యాప్తంగా మాక్‌డ్రిల్స్ నిర్వహించాలని నిర్ణయించారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత వరుససమావేశాలతో కేంద్రం బిజీగాఉంది. అన్ని కీలకశాఖలతో సమావేశాలు సమీక్షలు ముగించిన ప్రధానిమోడీ ఇప్పటికే ఉగ్రదాడిపై అత్యంత తీవ్రస్థాయిలో హెచ్చరికలు జారీచేసిన సంగతి తెలిసిందే. ఉగ్రవాదులను ఏరిపారేస్తామని, పహల్గాం ఉగ్రవాదులను వెంటాడి మరీ కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతేకాకుండా వారికి మద్దతిస్తున్నవారిని ప్రోత్సహిస్తున్న సంస్థలను కూడా ఎట్టిపరిస్థితుల్లో ఉపేక్షించబోనని తెగేసి చెప్పారు.

## తొమ్మిది మంది డిప్యూటీ కలెక్టర్లు బదలీ
### దుర్గగుడి ఇఒగా వికె శీనా నాయక్

**విజయవాడ,మే6,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో 9 మంది డిప్యూటీ కలెక్టర్లను బదలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వారిలో విజయవాడ లోని శ్రీదుర్గామల్లేశ్వర స్వామి ఆలయ ఇఒగా వికె శీనా నాయక్‌ను నియమించింది. పులివెందుల ఆర్డీఓగా జి.చిన్నయ్యను నియమించింది. కాకినాడ సెజ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కెవి రామలక్ష్మిని ప్రభుత్వం బదలీ చేసింది. మిగిలిన వారికి ఆయా జిల్లాల్లో మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్లుగా, సమగ్ర శిక్షా అభియాన్ ప్రాజెక్ట్ డైరెక్టర్లుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

## మళ్లీ బేబీకిట్ల పథకం
### రూ. 1410తో 11 వస్తువుల పంపిణీ

**విజయవాడ,మే6,ప్రభాతవార్త ప్రతినిధి:** గతంలో అత్యంత ప్రజాదరణ పొందిన బేబీ కిట్‌ల సరఫరా పథకాన్ని పునరుద్ధరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విషయంలో ఆరోగ్య మంత్రిత్వ శాఖ చేసిన ప్రతిపాదనను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆమోదించారు. 2014-19 కాలంలో అమలైన ఈ పథకాన్ని గత ప్రభుత్వం రద్దు చేసింది. ఈ క్రమంలో బేబీ కిట్‌లను తిరిగి అందుబాటులోకి తీసుకుని వస్తున్న ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్ నుంచే నిధుల ఏర్పాటు చేసింది. గతంలో ఈ పథకానికి జాతీయ ఆరోగ్య మిషన్‌కింద కొంత మేరకు కేంద్ర సాయం అందేది. ఈ సాయాన్ని ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం నిలిపివేసింది. మాతృత్వ వందన యోజన, 15వ ఆర్థిక కమిషన్ నిధుల కింద కూడా ఈ కిట్‌ల సరఫరాకు కేంద్ర ప్రభుత్వ సాయం లభించే అవకాశం లేదు. ఈ నేపథ్యంలో ఎంతో ప్రజాదరణ పొందిన ఈ పథకానికి అవసరమైన నిధుల్ని రాష్ట్ర ప్రభుత్వ నిధులనుంచే అందజేయాలని వైద్య,ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ చేసిన ప్రతిపాదనను ముఖ్యమంత్రి ఆమోదించారు. నవజాత శిశువుల ఆరోగ్యాన్ని కాపాడటానికి ఉద్దేశించిన 11 వస్తువులతో కూడిన ప్రతి బేబీ కిట్‌కు రూ.1,410లు ఖర్చవుతుంది. ఈ పథకం కింద పంపిణీ చేసే వస్తువులు.. దోమ తెరతో కూడిన బేబీ బెడ్, వాటర్ ప్రూఫ్ కాట్ షీట్, బేబీ డ్రెస్, వాషబుల్ నేప్కిన్స్, టవల్, బేబీ పౌడర్, బేబీ షాంపూ, బేబీ ఆయిల్, బేబీ సబ్బు, సోప్ బాక్స్ , బేబీ రాటిల్ టాయ్. రాష్ట్రంలో జరిగి ప్రసవాల్లో సగానికి పైగా ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే జరుగుతున్నాయి.

రాష్ట్ర పండుగగా సత్యసాయి శతజయంతి 2లో

## పెండింగ్ డిజైన్లకు
# అనుమతివ్వండి
### పోలవరం సందర్శించిన విదేశీ ప్రతినిధుల బృందాన్ని కోరిన మంత్రి నిమ్మల



సోమవారం విదేశీ నిపుణుల సమావేశంలో మంత్రి నిమ్మలరామానాయుడు

**విజయవాడ.మే 6,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర అభివృద్ధికి, పోలవరం ప్రాజెక్ట్ పూర్తికి అవినాభావ సంబంధం ఉందని జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు.జాతీయస్థాయిలో నదుల అనుసంధానానికి పోలవరం ప్రాజెక్టు పూర్తికి విడదీయలేని పరస్పర ఆధార ప్రాజెక్టులుగా మంత్రి అభివర్ణించారు. పోలవరం ప్రాజెక్ట్ పూర్తికి సాంకేతిక సలహాలు ఇవ్వడానికి వచ్చిన విదేశీ నిపుణుల బృందాన్ని మంత్రి నిమ్మల రామానాయుడు మంగళవారం కలిశారు. వారితో ఆయన మాట్లాడుతూ పోలవరం రాష్ట్రానికి జీవనాడన్నారు.అందుకే ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా పోలవరం పై ప్రత్యేక దృష్టి నిలిపారని మంత్రి వివరించారు.పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాల్సిన ఆవశ్యకతను, అవసరాన్ని నిపుణుల బృందానికి తెలియజెప్పారు. ముందు నిర్దేశించుకున్న లక్ష్యం ప్రకారం 2027 కల్లా పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేయాల్సి ఉంది. అందువల్ల మీరంతా సహకరించి లక్ష్యాన్ని ముందుగా పూర్తయ్యేటట్లు ప్రయత్నించాలని కోరారు. ఎగువ కాఫర్ డ్యామ్ బలోపేతం చేసేలా నిర్మిస్తున్న బట్రస్ డ్యామ్, గ్యాప్2 డి వాల్ పనులను మంత్రి నిమ్మల పరిశీలించారు.

ప్యానల్ అఫ్ ఎక్స్పర్ట్స్ టీం తో మాట్లాడి సాంకేతిక వివరాలు తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పోలవరం ప్రాజెక్ట్‌కు మొదటి ప్రాధాన్యత ఇస్తున్న అంశాన్ని మంత్రి వారి దృష్టికి తీసుకువచ్చారు. ప్రమాణస్వీకారం చేసిన వెంటనే పోలవరం ప్రాజెక్ట్‌ను సందర్శించిన విషయాన్ని వారికి గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన ఈ పది నెలల కాలంలో మూడుసార్లు పోలవరం >>2

## నేడు, రేపు భారీ వర్షాలు

**విజయవాడ,మే6,ప్రభాతవార్త ప్రతినిధి:** ద్రోణి,వాతావరణ అనిశ్చితి ప్రభావంతో బుధ, గురువారాల్లో రాష్ట్రం లోని పలు ప్రాంతాల్లో ఓ మోస్తరు నుండి భారీ వర్షాలకు అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. మంగళవారం రాష్ట్రంలో వాతావరణం కొంత మేరకు సాధారణ స్థితిలో ఉంది.కొన్ని ప్రాంతాల్లో గరిష్టంగా ఉష్ణోగ్రతలు 38 డిగ్రీలు సగటు నమోదైనట్లు సమాచారం.

శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం,అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, పల్నాడు,ప్రకాశం జిల్లాల్లో ఓ మోస్తరు నుండి భారీ వానలు కురుస్తాయని అంచనా వేసింది. పిడుగులు పడటంతో పాటు గంటకు 50 నుండి 60 కి.మీల వేగంతో ఈదురు గాలులూ వీయొచ్చని పేర్కొంది. విశాఖపట్నం, కాకినాడ, డా.బిఆర్ అంబేద్కర్ కోనసీమ,తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, >>2

# వడివడిగా అమరావతి నిర్మాణాలు

### నిర్దిష్ట కాలవ్యవధిలో రాజధానికి సమగ్ర రూపం: సిఎం చంద్రబాబు
### 'లా' వర్సిటీకి 55 క్వాంటం వ్యాలీకి 50, బసవతారకం ఆసుపత్రికి అదనంగా 6 ఎకరాలు కేటాయింపు

**విజయవాడ,మే6,ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధాని నిర్మాణంలో ప్రతి విషయంలో గుణాత్మకంగా ఉండాలని సిఎం చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. సంపదను సృష్టించుకుంటూ ప్రతిష్టాత్మకంగా నిర్మించుకుంటున్న ఈ నగరం భవిష్యత్తు చరిత్ర పుటల్లో శాశ్వతంగా ఉండాలన్నారు.నిర్మాణం కోసం మనం తీసుకుంటున్న నిర్ణయాలు కచ్చితంగా అమలులో ఉండాలన్నారు.నిర్దేశిత వ్యవధిలో నిర్మాణపనులు శరవేగంగా సాగాలన్నారు. సిఆర్‌డిఎ ఈ విషయంలో ప్రతి అంశంలో దృష్టి పెట్టాలన్నారు.పురపాలక శాఖా మంత్రి పి,నారాయణ అధ్యక్షతన జరిగిన సిఆర్‌డిఎ 47వ అథారిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అనేకంశాలను పురపాలక శాఖా మంత్రి పి,నారాయణ, సిఆర్‌డిఎ అధికారులు ఆయన దృష్టికి తీసుకుని వచ్చారు.అంతకు ముందుగా జీవోఎం కూడా సమావేశమై రాజధానిలో భూ కేటాయింపులపై నిర్ణయం తీసుకుంది. రూ.514 కోట్లతో గెజిటెడ్ అధికారుల నివాస భవనాల నిర్మాణం చేపట్టనుంది. అలాగే అక్కడ అదనపు మౌలిక సదుపాయాలు కల్పన కోసం 194 కోట్లకు సిఆర్‌డిఎ అథారిటీ అనుమతి ఇచ్చింది. 9 టవర్‌ల నాన్ గెజిటెడ్ అధికారుల నివాసాలు, మౌలిక సదుపాయాలకు 517 కోట్లతో టెండర్‌లకు అనుమతి ఇచ్చింది. మొత్తంగా 1732.31 కోట్లకు అనుమతి ఇచ్చారు.

15 ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణం కోసం అనుమతి ఇచ్చారు. 494 కోట్లతో పనులు చేపట్టేందుకు సిఆర్‌డిఎ అనుమతి ఇచ్చింది. 3.5 కిలోమీటర్ల ని3 ఎలివేటెడ్ రోడ్డుకు, 15 రహదారులను జాతీయ రహదారికి అనుసంధానం కోసం 70 కోట్ల రూపాయలు కేటాయించారు. 13 రహదారులను జాతీయ రహదారికి అనుసంధానం కోసం 387 కోట్ల రూపాయలతో పనులు చేపట్టేం దుకు అనుమతి ఇచ్చింది. జీవోఎంలోనూ వివిధ సంస్థలకు భూ కేటాయింపులు చేస్తూ నిర్ణయించింది. లా యూనివర్సిటీకి 55 ఎకరాలు, క్వాంటం వ్యాలీకి 50 ఎకరాలు, బసవతారకం ఆస్పత్రికి అదనంగా 6 ఎకరాలు కేటాయించింది. గతంలో ఈ సంస్థకు 15 ఎకరాలు కేటాయింపు చేసింది. ఆదాయపు పన్ను శాఖకు 0.78 ఎకరాలు, రెడ్ క్రాస్ సొసైటీకి 0.78, కోస్టల్ బ్యాంకుకు 0.40 ఎకరాల కేటాయించారు. ఐఆర్‌సిటిసికి ఎకరా భూమి కేటాయిస్తూ నిర్ణయించారు. ఇవాళ 7 సంస్థలకు భూ కేటాయింపులు చేస్తూ మంత్రుల కమిటీ నిర్ణయం తీసుకుంది. గతంలో 64 సంస్థలకు భూ కేటాయింపులు జరిగాయి. ఇప్పటి వరకూ 1050 ఎకరాల మేర భూ కేటాయింపులు రాజధాని ప్రాంతంలో జరిగా >>2

## వల్లభనేని రిమాండ్ పొడిగింపు

**విజయవాడ,మే6,ప్రభాతవార్త ప్రతినిధి:** గన్నవరం టిడిపి కార్యాలయంపై దాడి కేసులో ఫిర్యాదు దారుడు సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్సీ నేత వల్లభనేని వంశీ రిమాండ్‌ను పొడిగిస్తూ విజయవాడ ఎస్సీ ఎస్టీ ప్రత్యేక కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసుకు సంబంధించి వంశీ రిమాండ్ ముగియడంతో ఈరోజు (మంగళవారం) ఉదయం జిల్లా జైలు నుంచి వంశీని ఎసిబి కోర్టుకు తీసుకొచ్చారు పోలీసులు. వంశీని కోర్టులో హాజరుపర్చారు. ఈ సందర్భంగా వంశీకి ఈనెల 13వ వరకు రిమాండ్‌ను న్యాయస్థానం పొడిగించింది. మరోవైపు వంశీకి కుటుంబసభ్యులతో మాట్లాడేందుకు ఎస్సీ, ఎస్టీ కేసుల ప్రత్యేక న్యాయస్థానం గంటపాటు అనుమతి ఇచ్చింది. తనకు శ్వాస సమస్య >>2

07-05pg2exHMNWJQE.qxd:07-05pg2exHMNWJQE.qxd 1/1/02 8:21 AM Page 1



# 'గాలి' సోదరులకు ఏడేళ్ల జైలు

>> హైకోర్టు ఇదివరకే డిశ్చార్జి చేసింది. అయితే నాటి గనుల శాఖ డైరక్టర్ ఎ3 నిందితుడు రాజగోపాల్‌కు అవినీతి నిరోధక చట్టం కింద మరో నాలుగేళ్ల శిక్ష అదనంగా పడింది.

ఉమ్మడి ఎపిలో ఓబుళాపురం మైనింగ్ వ్యవహారం తీవ్ర సంచలనం రేపడం తెలిసిందే. ఎపిలోని అనంతపురంలో గనులను లీజుకు తీసుకుని మరోచోట అ క్రమంగా మైనింగ్ చేసినట్లు అభియోగాలు వచ్చాయి. 2007 జూన్ 18వ తేదీన ఓఎంసికి లీజులు కేటాయిస్తూ అప్పటి వైఎస్ సర్కారు ఆదేశాలు జారీ చేసింది. ఇందులో క్యాప్టివ్ అనే పదాన్ని తొలగించారంటూ వచ్చిన ఆరోపణలపై 2009 డిసెంబర్ ఏడవ తేదీన సిబిఐ కేసు నమోదు చేసింది. ఓబుళాపురం మైనింగ్ వ్య వహారంలో సిబిఐ అధికారులు ఐపిసి 120 (బి), రెడ్‌విత్ 420, 409, 468, 471లతో పాటు సెక్షన్ 13 (2), రెడ్‌విత్ 13 (1) డి కింద కేసులు నమోదు చేశారు. ఈ కేసును నాటి సిబిఐ జాయింట్ డైరక్టర్ వివి లక్ష్మీనారాయణ విచారించారు. ఆయన నేతృత్వంలోని సిబిఐ బృందం హైదరాబాద్ నుంచి బళ్లారికి వెళ్లి రెండు రోజుల పాటు కాపుకాసి గాలి జనార్ధన్ రెడ్డి సహా ఇతర నిందితులను అరెస్టు చేయడం, వీరందరిని భారీ బందోబస్తు మధ్య రోడ్డు మార్గాన హైదరాబాద్‌కు తీసుకురావడం అప్పట్లో సంచలనం రేపింది. అనంతరం వీరిని చంచల్‌గూడ జైల్లో నిర్బంధించారు. చంచల్‌గూడ జైల్లో గాలి జనార్ధన్ రెడ్డి సహా ఇతర నింది తులు ఏడాదిన్నరకు పైగా వున్నారు. కాగా ఇదే కేసులో గాలి జనార్ధన్ రెడ్డికి నాటి సిబిఐ కోర్టు న్యాయమూర్తి పట్టాభి రామారావు అక్రమంగా బెయిల్ ఇచ్చినందుకు అరెస్టయి జైలు పాలవడం మరో సంచలనం రేపింది.. ఈ కేసులో పట్టాభి రామారావుకు గాలి జనార్ధన్ రెడ్డి వంద కోట్ల రూపాయల లంచం ఇచ్చినట్లు అభియోగాలు వచ్చాయి. ఇలా ఓబుళాపురం కేసులో మొదటి నుంచి అన్ని అంశాలు సంచలనం రేపాయి. ఈ కేసులో తెలంగాణ హైకోర్టులో స్టే రావడం, డివిజన్ బెంచ్ దీనిని ఎత్తేయడం, పలురకాల పిటిషన్ల కారణంగా దాదాపు 15 ఏళ్ల పాట విచారణ సాగింది. ఈ క్రమంలోనే కేసు విచారణ కు ఐదేళ్ల సమయం పట్టింది. 2009 నుంచి 2014 వరకు ఓబుళాపురం మైనింగ్ కేసులో సిబిఐ నాలుగు ఛార్జిషీట్లను దాఖలు చేసింది. ఇందులో 2011లో మొదటి చార్జిషీట్ దాఖలు చేయగా 2014లో చివరి ఛార్జిషీట్ దాఖలు చేశారు. ఈ కేసులో 219 మంది సాక్షులను విచారిం చగా ప్రత్యక్షంగా పరోక్షంగా పలు సాక్ష్యాలు, ఆధారాలను సిబిఐ సేకరించి కోర్టుకు సమర్పించింది. ఓబుళాపురం గనుల కేటాయింపు, తవ్వకాలకు సంబం ధించి అత్యాధునిక పరికరాలతో సిబిఐ ఆధారాలను సేకరించింది. అక్రమ ంగా తవ్వకాలు చేయడం, రవాణా, ఎగుమతులు, విక్రయాలలో భారీగా అవకతవ కలు జరిగినట్లు సిబిఐ గుర్తించింది. ఎపి, కర్నాటకలో పెద్ద ఎత్తున అక్రమంగా ఇనుప ఖనిజం తవ్వకాలు చేసినట్లు సిబిఐ గుర్తించింది. ఓబుళాపురం గనుల నుంచి విదేశాలకు అక్రమంగా 60 మెట్రిక్ టన్నుల ఇనుప ఖనిజం ఎగుమతి అయి నట్లు సిబిఐ గుర్తించింది, ఇదంతా అక్రమ, బినామీ లావాదేవీల వల్ల జరిగాయని సిబిఐ విచారణలో తేలింది. ఈ కేసు విచారణలో భాగంగా 3337 డాక్యుమెం ట్లను సిబిఐ అధికారులు పరిశీలించారు. ఓబుళాపురం గనుల తవ్వకాలలో సర్కారు కేటాయించిన 68 హెక్టార్లలో కాకుండా ఇతరచోట్ల భారీగా అక్రమంగా మైని ంగ్ చేసినట్లు సిబిఐ గుర్తించింది. దీని ద్వారా ప్రభుత్వ ఖజానాకు 844 కోట్ల రూపాయల నష్టం వాటిల్లిందని పేర్కొన్న సిబిఐ ఇదే అంశాన్ని ఛార్జిషీట్‌లో పొందుపరిచింది. ఈ కేసు విచారణలో భాగంగా 219 సాక్షులను న్యాయస్థానం ఎదుట సిబిఐ హాజరు పరిచి వారి వాంగ్మూలాన్ని కోర్టులో పొందు పరిచింది. దీని ఆధారంగా చాలా విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ కేసులో నాటి గనుల శాఖ మంత్రిగా వున్న సబిత ఇంద్రారెడ్డి మినహా మిగతా నిందితులంతా అరెస్ట యి జైలుకు వెళ్లారు. ఈ కేసులో తన పాత్ర లేదని సబిత ఇంద్రారెడ్డి డిశ్చార్జి పిటిషన్ వేసినా కోర్టు దానిని పరిగణలోకి తీసుకోలేదు. ఈ కేసు విచారణ సుధీర్ఘ ంగా సాగింది. దీనిపై మంగళవారం తుది తీర్పు రానుందని ముందుగానే తెలియడంతో నాంపల్లి కోర్టుల ప్రాంగణం వద్ద భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. తీర్పు నేపథ్యంలో గాలి జనార్ధన్ రెడ్డి, సబిత రెడ్డి సహా పలువురు కోర్టుకు హాజరయ్యారు. చివరకు దీనిపై సిబిఐ కోర్టు తుది తీర్పులో ఎ1 గా వున్న గా లి శ్రీనివాస్ రెడ్డి, ఎ2గా వున్న గాలి జనార్ధన్ రెడ్డి, ఎ3గా వున్న విడి రాజగోపాల్, ఎ4గా వున్న ఓబుళాపురం మైనింగ్ కంపెనీకి, ఎ7గా వున్న అలీ ఖాన్‌తో పాటు ఓఎంసి కంపెనీకి సిబిఐ కోర్టు ఏడేళ్ల శిక్షను. పది వేల రూపాయల జరిమానాను విధించింది. కోర్టు తీర్పు వెలు వరించే సమయంలో కోర్టు హాల్‌లోనే వు న్న గాలి జనార్ధన్ రెడ్డి తనకు శిక్షను తగ్గించాలని వేడు కున్నారు. తాను ఇప్పటికే నాలుగేళ్ల పాటు జైల్లో వున్నానని, ప్రస్తుతం ఎంఎల్‌ఎగా వున్నానని, ప్రజా జీవితంలో వుండాల్సి వుండడంతో శిక్షను తగ్గించాలని కోరగా దీనికి న్యాయమూర్తి మండిపడ్డారు. మీరు యావజ్జీవ శిక్షకు అర్హులని తెలిపారు. మీకు పదేళ శిక్ష ఎందుకు విధించ కూడదని ప్రశ్నించారు. ఇదే కేసులో ఆరోపణలు ఎదుర్కొన్న నాటి గనుల శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఐఎఎస్ అధికారి కృపానందంల ను సిబిఐ కోర్టు నిర్ధోషులుగా ప్రకటించింది. వీరిద్దరిపై ఆరోపణలకు ఎలాంటి ఆధారాలు లేవని కోర్టు పేర్కొంది. కాగా ఈ కేసులో నాటి గనుల శాఖ డైరక్టర్ విడి రాజగోపాల్‌కు అదనంగా మరో నాలుగేళ్ల జైలు శిక్షను సిబిఐ కోర్టు విధించింది. అప్పట్లో ఆయన భూగర్భ గనుల శాఖ డైరక్టర్‌గా వున్న ందున అవినీతి నిరోధక చట్టం కింద ఆయనకు అదనపు శిక్షను కోర్టు విధించింది. ప్రభుత్వ అధికారిగా వుంటే అక్రమాలకు పాల్పడినందుకు రాజగోపాల్‌కు మొ త్తం మీద 11 ఏళ్ల జైలు శిక్ష పడింది.

## భారీ వర్షాలు

>> శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్య సాయి, వైఎస్సార్, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో తేలికపాటి వర్షాలకు అవకాశముందని చెప్పింది.

మరోవైపు సోమవారం నంద్యాల జిల్లా పసుపులలో 42.5,వైఎస్సార్ జిల్లా జమ్మల మడుగులో 42.4, పల్నాడు జిల్లా రావి పాడులో 42.1 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని వెల్లడించింది.

## ధనుంజయ్

>> నుంచి రక్షణ కల్పించేందుకు సుప్రీం కోర్టు నిరాకరించింది. ఎపి హైకోర్టులోనే ఈ కేసును చేర్చుకోవాలని స్పష్టం చేసింది. ఎపి హైకోర్టులో ఈ కేసుకు సంబంధించి తమకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డితో పాటు గోవిందప్ప పిటిషన్ దాఖలు చేశారు. ఈ ముందస్తు బెయిల్ పిటిషన్‌పై కౌంటర్ వేసేందుకు సమయం కావాలని ప్రభుత్వం తరపు న్యాయవాది రెండు రోజుల క్రితం కోరారు.

అప్పటి వరకు కూడా అరెస్ట్ నుంచి రక్షణ కల్పించాలని ఈ ముగ్గురు హైకోర్టును అభ్య ర్థించారు. కానీ హైకోర్టు అందుకు నిరాకరించింది. దీంతో ముగ్గురు సుప్రీం కోర్టును ఆశ్రయించగా.. అక్కడ కూడా వీరికి నిరాశే ఎదురైంది. అరెస్ట్ నుంచి రక్షణ కల్పించేందుకు నిరాకరించడంతో పాటు ఈ కేసులో జోక్యం చేసుకుందు కూడా నిరాకరించింది సుప్రీం ధర్మాసనం. దీంతో ఈ ముగ్గురు పేర్లను ఈ కేసులో చేర్చుతూ సిట్ మెమో దాఖలు చేసింది. ఈ మెమోను కోర్టు పరిగణలోకి తీసుకోవాల్సి ఉంది. కోర్టు ఈ మెమోను పరిగణలోకి తీసుకుంటే ఈ ముగ్గురిని ఏపీ లిక్కర్ స్కాంలో నిందితులుగా చేర్చినట్టు అవుతుంది.

# 'గాలి'ని వెంటాడిన ఓబుళాపురం మైనింగ్ కేసు

## ఎమ్మెల్యేగా గెలిచినా ఫలించని ఎత్తులు

## కెఆర్‌సిపిని బిజెపిలో విలీనం చేసిన జనార్ధన్ రెడ్డి

**అనంతపురం, మే 6 ప్రభాతవార్త బ్యూరో :** అనంతపురం జిల్లా డి హీరేహాల్ మండలంలో ఓబుళాపురం మైనింగ్ గనులను దోచుకున్నాడన్న కారణంతో ఓబుళాపురం మైనింగ్ అధినేత, గంగావతి శాసనసభ్యుడు గాలి జనార్ధన్‌రెడ్డికి ఏడేళ్లపాటు నాంపల్లి సిబిఐ స్పెషల్ కోర్టు శిక్ష విధించడం చర్చనీయాంశంగా మారింది. ఓబుళాపురం మైనింగ్ కేసులో డివి.శ్రీనివాసరెడ్డి, గాలి జనార్ధన్‌రెడ్డి, మైనింగ్ శాఖ రిటైర్డ్ అధికారి రాజగోపాల్, పిఎ ఆలీ, లింగారెడ్డి (చనిపోయాడు)లపై సిబిఐ కోర్టు ఏడేళ్లపాటు శిక్ష విధిస్తూ తెలంగాణ మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఐఎఎస్ అధికారి కృపానందన్‌లను నిర్ధోషులుగా ప్రకటిస్తూ కోర్టు తీర్పునిచ్చింది. 2011 సెప్టెంబర్ 5వ తేదిన ఓబుళాపురం మైనింగ్ కేసులో సిబిఐ అధికారులు గాలి జనార్ధన్‌రెడ్డిని బళ్లారిలో అరెస్టు చేశారు. ఈ కేసులో మూడున్నరేళ్ల పాటు హైదరాబాద్‌లోని చెర్లపల్లి జైలులో గాలి జనార్ధన్‌రెడ్డి శిక్ష అనుభవించారు. 2015 జనవరిలో సుప్రీం కోర్టు గాలి జనార్ధన్‌రెడ్డికి బెయిల్ ఇచ్చింది. ఆ బెయిల్‌లో షరతులు విధించింది. బళ్లారి, అనంతపురం, వైఎస్ఆర్ కడప జిల్లాలకు వెళ్లరాదని అప్పట్లో గాలి జనార్ధన్‌రెడ్డికి సుప్రీం కోర్టు ఆంక్షలు విధించింది. ఒక ఏడాది క్రితం ఆ మూడు జిల్లాలకు కూడా గాలి జనార్ధన్‌రెడ్డి వెళ్లేందుకు అనుమతిచ్చింది. దాదాపు 15 ఏళ్లుగా నాంపల్లిలోని సిబిఐ స్పెషల్ కోర్టు ఈ కేసును విచారించింది. ఎట్టకేలకు మంగళవారం సిబిఐ స్పెషల్ కోర్టు మాజీ మంత్రి ఓబుళాపురం గనుల అధినేత గాలి జనార్ధన్‌రెడ్డి తదితరులపై శిక్ష విధిస్తూ నిర్ణయం తీసుకోవడం హాట్ టాపిక్‌గా మారింది.

**ఫలించని గాలి రాజకీయ ఎత్తులు :**

కర్ణాటక రాష్ట్రం బళ్లారి జిల్లా చుట్టు పక్కల జిల్లాల్లో ఒక హవా కొనసాగించిన గాలి జనార్ధన్‌రెడ్డిని రాజకీయంగా ప్రయత్నాలు ముందుకు సాగలేదు. సుష్మస్వరాజ్ కేంద్ర మంత్రిగాఉన్నప్పుడు బళ్లారి చుట్టుపక్కల జిల్లాల్లో గాలి జనార్ధన్‌రెడ్డి హవా కొనసాగింది. ఓబుళాపురం గనులను అడ్డం పెట్టుకుని ఆర్థికంగా లబ్ది పొందడంతోపాటు రాజకీయంగా కూడా ముందుకు అడుగులు వేశారు. అప్పట్లో ఒకవైపు కర్ణాటకలో బిజెపి అండదండలు కొనసాగాయి. అదే సమయంలో రాష్ట్రంలో దివంగత నేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి సిఎంగా ఉన్నపుపడు ఆయన అండదండలు కూడా పుష్కలంగా గాలి జనార్ధన్‌రెడ్డికి లభించాయని బలంగా ఆరోపణలు వినిపించాయి. ఈ నేపథ్యంలో ఓబుళాపురం గనుల కేసు నడుస్తూ వచ్చింది. ఓబుళాపురం గనుల విషయంలో టిడిపి రాష్ట్ర నాయకులు కూడా గట్టి పోరాటాలే చేశారు. టిడిపి తరపున ఎమ్మెల్యేల బృందమే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు ఓబుళాపురం గనులను పరిశీలించేందుకు వచ్చారంటే అప్పట్లో పరిస్థితి ఎలా ఉండేదో అర్థం చేసుకోవచ్చు. బళ్లారి జిల్లా రాజకీయాల్లో తనదైన శైలిలో గాలి జనార్ధన్‌రెడ్డి చక్రం తిప్పిన చరిత్ర ఉంది. బళ్లారి బిజెపి కీలక నేత శ్రీరాములు ఒకప్పుడు గాలి జనార్ధన్‌రెడ్డికి కొండంత అండగా నిలబడుతూ వచ్చారు. అయితే బళ్లారి జిల్లా రాజకీయాలు మారుతూ వచ్చాయి, మిత్రులు శత్రువులు అయ్యారు. గాలి జనార్ధన్‌రెడ్డి శ్రీరాములు మధ్య విభేదాలు రేగాయి, మూడేళ్ల క్రిందట ఓబుళాపురం గనుల కేసులో బెయిల్ మీద ఉన్న గాలి జనార్ధన్‌రెడ్డి కళ్యాణ రాజ్య ప్రగతి ప్రకాశ (కెఆర్‌పిపి) అనే కొత్త పార్టీని ఏర్పాటు చేశారు. ఆ పార్టీ తరపున 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బళ్లారి, కొప్పలు తదితర జిల్లాల్లో అభ్యర్థులను బరిలో దింపారు. బళ్లారి సిటీ నియోజకవర్గం నుంచి గాలి జనార్ధన్ నుంచి లక్ష్మి అరుణను బరిలో దింపగా, కొప్పల జిల్లా గంగావతి నుంచి గాలి జనార్ధన్‌రెడ్డి బరిలో దిగారు. ఆ ఎన్నికల్లో గాలి జనార్ధన్‌రెడ్డి సోదరులు బిజెపి తరుపున పోటీ చేశారు. కొప్పల్ జిల్లా గంగావతి నుంచి కెఆర్‌పిపి తరుపున గాలి జనార్ధన్‌రెడ్డి ఒక్కరే గెలిచి అసెంబ్లీలో అడుగు పెట్టారు. ఆ ఎన్నికల్లో గాలి తప్ప కెఆర్‌పిపి అభ్యర్థులు ఎవరూ గెలవలేదు. ఆ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం, ఎన్నికలు జరిగిన ఆరు నెలలకే కెఆర్‌పిపిని బిజెపిలోకి విలీనం చేయడం జరిగిపోయింది. ఈ నేపథ్యంలో రాజకీయంగా ఏదో ప్రయత్నం చేయాలని ఎమ్మెల్యే గాలి జనార్ధన్‌రెడ్డి చేసిన ప్రయత్నాలు కూడా ఫలించ లేదనిచెప్పవచ్చు.

## ఉద్యోగాల భర్తీ

>> వ్యక్తులకు భూకేటాయింపుల విషయంలో ఆచితూచి వ్యవహరించాలని స్పష్టం చేశారు. శ్రీశైలంలో వసతి గృహాలు ప్రభుత్వమే నిర్మించేలా చూడాలని చెప్పారు.

**ఏడాదికి రూ.1,300 కోట్లకు పైగా ఆదాయం**

రాష్ట్రంలో మొత్తం నోటిఫైడ్ ఆలయాలకు ఏడాదికి రూ.1,300 కోట్లకుపైగా ఆదాయం వస్తోంది. అందులో రూ.850 కోట్లు టాప్ 7 ఆలయాల నుంచి సమకూరుతోంది. రూ.5 లక్షలు కన్నా ఎక్కువ ఆదాయం వచ్చే ఆలయాల నుంచి 9 శాతం మొత్తాన్ని కామన్ గుడ్ ఫండ్ (సీజీఎఫ్) కింద జమచేస్తున్నారు. 2024-25లో సిజిఎఫ్‌కు రూ.149 కోట్లు రాగా... రాష్ట్రంలో వివిధ ఆలయాల్లో రూ.111 కోట్లతో 48 పనులు జరుగుతున్నాయి. మొత్తం నోటిఫైడ్ ఆలయాలు 25,028 కాగా, వీటిలో ప్రస్తుతం రూ.50 లక్షల పైన ఆదాయం వచ్చే 6ఏ కేటగిరి ఆలయాలు 169, రూ.15 లక్షల నుంచి రూ.50 లక్షలు వరకు ఆదాయం ఆర్జిస్తున్న 6బీ కేటగిరీ ఆలయాలు321, రూ.15 లక్షలు కన్నా తక్కువ ఆదాయం వచ్చే 6సీ కేటగిరీ ఆలయాలు24,538 ఉన్నాయి. దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఈ సమీక్షలో పాల్గొన్నారు.




మంగళవారం శ్రీనగర్‌లోని డాల్ లేక్‌లో మాక్ డ్రిల్ నిర్వహించిన ఎస్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది

# నేడు మాక్ డ్రిల్

>> జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ సభ్యులు ఒకరు చెప్పారు. ఈ నేపథ్యంలో సరిదిద్దాల్సిన అంశాలను గుర్తించామని తెలిపారు. బుధవారం మాక్‌డ్రిల్స్ నిర్వహించే ప్రాంతాలను 3 కేటగిరీలుగా విభజించారు. మొదటి కేటగిరీలో దిల్లీ, ముంబయి, సూరత్, వడోదర, కక్రాపూర్, తారాపూర్, తాల్చేర్, కోట, రావత్, చెన్నై, కల్పక్కం, నరోరా జిల్లాలు ఉన్నాయి. రెండో జాబితాలో హైదరాబాద్, విశాఖపట్నం సహా 201 జిల్లాలు ఉన్నాయి. మూడో జాబితాలో 45 జిల్లాలు ఉన్నాయి. ఇక పాకిస్థాన్‌తో సరిహద్దు ఉన్న రాష్ట్రాలు గుజరాత్, పంజాబ్, హరియాణా, జమ్ముకశ్మీర్‌కు ప్రత్యేక సూచనలు జారీ చేసింది కేంద్ర ప్రభుత్వం. పాకిస్థాన్‌పై భారత్ ప్రతీకార దాడులు చేయవచ్చనే అంచనాలు నెలకొన్న తరుణంలో కేంద్ర హోంశాఖ రాష్ట్రాలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. పాక్ కూడా ప్రతిదాడికి దిగితే అందుకు ముందుగానే రాష్ట్రాలను సిద్ధం చేస్తోంది. సమాచార మంత్రిత్వ శాఖ వివరాల ప్రకారం, ఎయిర్‌రెయిడ్ హెచ్చరిక సైరెన్ల గురించి, ప్రతికూల పరిస్థితుల్లో పౌరులకు వారిని వారు ఎలా కాపాడుకోవాలో ట్రైనింగ్ ఇవ్వడం, బంకర్లు ట్రెంచ్‌లను శుభ్రం చేసుకునే సన్నద్ధతపై మాక్ డ్రిల్స్ ఉంటాయి. అంతేకాకుండా క్రాష్ బ్లాకౌట్స్, కీలకమైన ప్లాంట్లు, ఇన్‌స్టాలేషన్ల వద్ద ముందస్తుగా శత్రువులకు దొరకకుండా జాగ్రత్త పడటం, అత్యవసర సమయంలో మనుషులను తరలించే ప్రణాళికలు గురించి ఈ డ్రిల్స్ ఉంటాయి. ఇప్పటికే పంజాబ్, హర్యానా, గుజరాత్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలు మాక్‌డ్రిల్స్‌కు కీలక ప్రదేశాలను ఎంపికచేసాయి. మహారాష్ట్ర ప్రభుత్వం అయితే 19 చోట్ల ఈడ్రిల్స్ ఏకకాలంలో నిర్వహించేందుకు నిర్ణయించింది. అలాగే సముద్రజలాలున్న ప్రాంతాల్లోకూడా ఈ మాక్‌డ్రిల్స్‌కు ఏర్పాట్లుజరిగాయి.

## రాష్ట్ర పండుగగా సత్యసాయి శతజయంతి



**శ్రీసత్యసాయి జిల్లా, మే 6, ప్రభాతవార్త ప్రతినిధి:** భగాన్ సత్యసాయి శతజయంతి ఉత్సవాలను రాష్ట్ర పండుగగా జరువుకుందామని ప్రిన్సిపల్ సెక్రెటరీ ముఖేష్‌కుమార్ మీనా మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ యేడాది నవంబర్ 23న సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలను రాష్ట్ర పండుగగా జరుపుకోవడానికి అధికారులందరూ తగిన ఏర్పాట్లు పూర్తిచేయాలనిఆదేశించారు. శ్రీసత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ ఈ జయంతి ఉత్సవాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని ఇప్పటి నుండే సన్నాహాలు చేస్తోందన్నారు. ఈ జయంతిఉత్సవాలకు దాదాపు 11 లక్షల మంది భక్తులు, పర్యాటకులు విచ్చేయనున్నట్లు సమాచారం.

## మాజీ ఎంపీ పాలకొండ రాయుడు మృతి



**కడప బ్యూరో మే 6 ప్రభాతవార్త:** రాజంపేట మాజీ శాసనసభ్యులు సుగవాసి పాలకొండ రాయుడు (80) మంగళవారం తెల్లవారుజామున మృతి చెందారు. అనారోగ్యం కారణంగా బెంగళూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఉదయం ఐదు గంటలకు తుది శ్వాస విడిచారు. 1978లో రాయచోటి అసెంబ్లీ స్థానం నుంచి జనతా పార్టీ టిక్కెట్‌పై ఎమ్మెల్యేగా గెలుపొందారు 1983లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రాయచోటి నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసి విజయం సాధించి రికార్డు సృష్టించారు.1984లో రాయచోటి లోకసభ స్థానం నుంచి పోటీ చేసి ఎంపీగా విజయం సాధించారు 1999, 2004 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచారు మొదటి నుంచి టిడిపిలోనే కొనసాగుతూ వచ్చారు రాయచోటి రాజకీయాల్లో పాలకొండ రాయుడు ప్రత్యేక స్థానం. ఈయన 1946లో రాయచోటిలోని మాసాపేటలో జన్మించారు. ఈయనకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. పెద్ద కుమారుడు సుగవాసి బాలసుబ్రమణ్యం కడప ఇన్చార్జ్ జడ్పీ ఛైర్మన్‌గా పని చేశారు, చిన్న కుమారుడు ప్రసాద్ బాబు టిటిడి బోర్డు సభ్యుడిగా పని చేశారు. ఈయన మృతి చెందడంతో రాయచోటి టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈయన మృతికి సంతాపం వ్యక్తం చేశారు. గురువారం పాలకొండ రాయుడు అంత్యక్రియలు రాయచోటిలో నిర్వహిస్తారని కుటుంబ సభ్యులు తెలిపారు.

## పొడిగింపు

>> తీవ్రంగా ఉందని ఈ సందర్భంగా వంశీకి కోర్టుకు తెలియజేశారు ఈ కేసులో వంశీతో పాటు మరో ఐదుగురు నిందితులకు నేటితో రిమాండ్ గడువు ముగియనుంది. దీంతో వారందరినీ విజయవాడ ప్రత్యేక కోర్టులో హాజరుపర్చారు. విచారణ జరిపిన న్యాయస్థానం రిమాండ్ పొడి గిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. ప్రస్తుతం నిందితు లంతా విజయవాడ జిల్లా జైలులో రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు. సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో కీలక నిందితులు వంశీతో పాటు వెలినేని శివరామకృష్ణ ప్రసాద్, గంటా వీర్రాజు, నిమ్మ చల పతి, వేల్పూరు వంశీబాబు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

కిడ్నాప్‌కు సంబంధించి ఇప్పటికే వంశీని కస్టడీలోకి తీసుకున్న పోలీసులు కీలక సమాచారాన్ని రాబట్టినట్లు తెలుస్తోంది. అయితే ఈకేసులో మరికొంత మంది నిందితులు పరారీలో ఉన్నారు. వారి పట్టుకునేందుకు ప్రత్యేక బృందాల గాలింపుచర్యలు కొనసాగుతున్నాయి. సత్యవర్ధన్‌ను ఎందుకు కిడ్నాప్ చేశారు, ఎవరి ఆదేశాల మేరకు చేశారనే విషయాన్ని రాబట్టాల్సి ఉంది. మధ్యవర్తులుగా కొంతమంది కీలకంగా వ్యవహరించినట్లు పోలీసులు గుర్తించారు. దీంతో వారిని కూడా పట్టుకోవాల్సి ఉంది. వారిని పట్టుకు నేందుకు పోలీసుల ప్రయత్నాలు చేస్తున్నారు.

## అమరావతి నిర్మాణాలు

>> యని పురపాలకశాఖా మంత్రి పి,నారాయణ సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకుని వచ్చారు. అమరావతి కోర్ క్యాపిటల్ ఏరియాలో గజిటెడ్ నాన్ గజిటెడ్ ఉద్యోగుల నివాసానికై నాలుగు ప్యాకేజీల్లో టవర్ల నిర్మాణానానికై రూ.1,732.31 కోట్ల విలువైన పనుల టెండర్లకు సిఆర్‌డిఎ ఆమోదం తెల్పింది. తెలిపారు. ఈ సమావేశంలో రాజధాని అమరావతి అభివృద్ధి పనులకు సంబంధించిన పలు టెండర్లను ఆమోదించారు. 2014-19 మధ్య కాలంలో చేపట్టిన గజిటెడ్ అధికారుల టవర్ల నిర్మాణ పనులను పూర్తి చేసేందుకు రూ.514.41 కోట్ల విలువైన టెండర్లకు, బాహ్య మౌలిక సధుపాయాల కల్పనకు రూ.194.73 కోట్ల విలువైన టెండర్లకు సిఆర్‌డిఎ సమావేశంలో ఆమోదం తెల్పడం జరిగిందన్నారు. నాన్ గజిటెడ్ ఉద్యోగుల నివాసానికై తొమ్మిది టవర్ల నిర్మాణానికై రూ.506.67 కోట్ల విలువైన టెండర్లకు మరియు మరో 12 టవర్ల నిర్మాణానికి, మౌలిక వసతుల కల్పనకు రూ.517.10 కోట్ల విలువైన టెండర్లకు ఈ సమావేశంలో ఆమోదం తెలిపింది.. 190లీటర్లుసామర్ధంగల వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ నిర్మాణానికి, ఐదేళ్ల పాటు ఆపరేషన్. నిర్వహణకై రూ.560.57 కోట్ల విలువైన టెండర్లకు మరియు ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణానికి రూ.494.86 కోట్ల విలువైన టెండర్లకు ఆమోదం తెలింది. జాతీయ రహదారికి అనుసంధానం అయ్యే ఇ3, ఇ13 మరియు ఇ15 రోడ్ల నిర్మాణానికై అవసరమైన టెండర్లను పిలిచేందుకు కూడా ఈ సమావేశంలో ఆమోదం తెలిపింది. ఇ3 సీడ్‌యాక్సిస్ రోడ్డులో 1.5 కి.మి. మేర ఎలివేటెడ్ రోడ్ల నిర్మాణానికి మరియు 4.10 కి.మి. ఇ13 రోడ్డును రూ.384.78 కోట్లుతో పొడిగించేందుకు 3.98 కి.మి. ఇ15 రోడ్డును రూ.70 కోట్లతో పొడిగించేందుకు ఆమోదం తెలిపింది.ఈ సమావేశంలో అనేక కీలకంశాలపై చంద్రబాబు విశ్లేషణాత్మకంగా ఆయా ప్రాజెక్టులపై మాట్లాడారు.ప్రతి అంశంలోను కార్యచరణతో ఉండాలని సూచించారు.

## అనుమతివ్వండి

>> ప్రాజెక్టుని ఆయన సందర్శించారన్నారు. అంతేకాకుండా పనుల షెడ్యూల్‌ని నిర్ణయించి ప్రతి 15 రోజులకు ఒసారి సచివాలయంలో సమీక్షిస్తున్నారన్నారు. అందువల్లనే పోలవరం ప్రాజెక్టు పనులు పరుగులు పెడుతున్నాయని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి, పోలవరం ప్రాజెక్ట్ పైనే ఆధారపడి ఉందన్న అంశాన్ని మంత్రి వారికి విశదీకరించారు. ఇప్పటికే గ్యాప్2 లో డి వాల్ నిర్మాణం పనులు, ఎగువకాఫర్ డ్యామ్‌బలోపేతం చేయడానికి వీలుగా నిర్మిస్తున్న బట్రస్ డ్యామ్ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు.

గ్యాప్ 1,గ్యాప్ 2,తో పాటు మిగిలిన పనులకు సంబందించిన డిజైన్స్‌కు, త్వరితగతిన అనుమతులుఇస్తే,అనుకున్న సమయా నికి ప్రాజెక్ట్ పనులు పూర్తి చేయగలుగుతాం అని నిపుణులను మంత్రి నిమ్మల కోరారు. ప్యానల్ ఆఫ్ ఎక్స్పర్ట్స్ కమిటీ, సిడబ్ల్యూసి, పిపిఎ, ఆఫ్రి, మరియు ఏజెన్సీ లు సమన్వయం తో పని చేస్తూ లక్ష్యానికి ముందే పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేయాలని మంత్రి రామానాయుడు అన్నారు.

## 4 రాష్ట్రాల జలవనరుల మంత్రుల భేటీ నేడు!

## -వాయిదా కోరిన ఎపి

**విజయవాడ,మే 6,ప్రభాతవార్త ప్రతినిధి:** బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ అవార్డు నోటిఫై చేయడంతో పాటు అమలు చేయాలంటూ కర్ణాటక ప్రభుత్వ అభ్యర్ధనపై భాగస్వామ్య రాష్ట్రాల జలవనరుల మంత్రులతో కేంద్రం సమావేశాన్ని ఏర్పాటు చేసింది. కేంద్ర జల్‌శక్తి మంత్రి పాటిల్ మే 7న సమావేశం ఏర్పాటు చేసి నాలుగు రాష్ట్రాల మంత్రులకు ఈ మేరకు ఆహ్వానం పంపారు. నాలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా జలాలు పంచుతూ బ్రిజేష్ ట్రిబ్యునల్ తన తుది నిర్ణయాన్ని 2013 నవంబరులో వెలువరించింది. ఈ నిర్ణయంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటీషన్‌ను దాఖలు చేసి అమలుపై స్టే పొందింది. రాష్ట్ర విభజన తర్వాత రెండు తెలుగు రాష్ట్రాల మధ్య నీటి పంపకాలకు సంబంధించి బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్‌కే అందను అంశాలుఅప్పగించి పరిష్కరించాలని కేంద్రం నోటిఫికేషన్ ఇచ్చింది. తెలుగు రాష్ట్రాలమధ్య పంపకాల అంశం ఎలాగూ ట్రిబ్యునల్ పరిధిలో ఉన్నందున బ్రిజేష్ ట్రిబ్యునల్ అవార్డుపై నోటిఫికేషన్ ఇవ్వాలని కేంద్రానికి కర్ణాటక విన్నవించింది. ఈ విన్నపంపై తాజా సమావేశం ఏర్పాటయ్యింది. భేటీని రెండు వారాల పాటు వాయిదా వేయాలని ఆంధ్రప్రదేశ్ కోరింది.

### వారం - వర్జ్యం

తేది : 07-05-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
వైశాఖ మాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, శుక్ల పక్షం
దశమి ఉ.10.21
పూర్వఫల్గుణి సా.6.19
వర్జ్యం రా.2.22-తె.4.09
దు.ఉ.11.40-మ.12.31
శుభసమయం:ఉ.9.15-9.50
రాహుకాలం - మ.12.00-1.30

### వార్తాఫలం

**మేషం :** విలువైన విషయాలు తెలుసుకుంటారు. మీలోని ప్రతిభాపాటవాలు వెలుగులోకి వస్తుంది. వాహనసౌఖ్యం.

**వృషభం :** వ్యవహారాలలో విజయం సాధిస్తారు. దూరప్రాంతాల నుండి విలువైన సమాచారం అందుకుంటారు.

**మిథునం:** బంధువుల నుండి శుభవార్తలు అందుకుంటారు. వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. వస్తు సేకరణ.

**కర్కాటకం:** ఉద్యోగాలలో మరింత ఉత్సాహంగా సాగుతారు. సన్నిహితులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించు కుంటారు.

**సింహం:** ఆర్థిక లావాదేవీలు నిరుత్సాహ పరుస్తాయి. పనులలో జాప్యం జరిగినా విదానంగా పూర్తి చేస్తారు.

**కన్య :** ఆకస్మిక ప్రయాణాలలో తొందరపాటు వద్దు. వృత్తి, వ్యాపారాలలో చికాకులు ఎదురైన అధిగమిస్తారు.

**తుల :** ఉద్యోగాలలో కొద్దిపాటి చికాకులు ఎదురైన అధిగమించి ముందుకు సాగుతారు. ఆలయ దర్శనాలు.

**వృశ్చికం:** ప్రయాణాలలో మార్పులు వుంటాయి. ముఖ్యమైన పనులలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు.

**ధనుస్సు:** సోదరులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. ఆరోగ్యంపట్ల మెలుకువ అవసరం.

**మకరం:** గృహ నిర్మాణ ఆలోచనలు నిదానంగా కార్యరూపం దాలుస్తాయి. వృత్తివ్యాపారాలలో స్వల్ప లాభాలు.

**కుంభం:** ఉద్యోగాలలో ఒత్తిడులు పెరిగినా అధిగమిస్తారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.

**మీనం :** కొత్త పనులకు శ్రీకారం చుట్టి సకాలంలో పూర్తి చేస్తారు. విందు, వినోదాలలో పాల్గొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



మంగళవారం ముర్షిదాబాద్ ప్రాంతంలో బాధితులను పరామర్శిస్తున్న బెంగాల్ సిఎం మమతా బెనర్జీ

# అమరావతిలో ఇప్పటి వరకూ 71 సంస్థలకు 1,050 ఎకరాలు కేటాయింపు

## - పురపాలకశాఖా మంత్రి పి.నారాయణ

**విజయవాడ,మే6,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర రాజదాని అమరావతి కోర్ క్యాపిటల్ ఏరియాలో పలు సంస్థలకు భూముల కేటాయింపుకు సంబంధించి మంత్రుల బృందం సమావేశం నేడు జరిగిందని, ఈ సమావేశంలో ఏడు సంస్థలకు భూములను కేటాయించడం జరిగిందని మంత్రి తెలిపారు. ఆయన మంగళవారం సాయంత్రం మీడియాతో మాట్లాడుతూ మంత్రి వర్గ ఉపసంఘంలో తీసుకున్న నిర్ణయాలపై సీఆర్డీఏ సమావేశంలోను చర్చించామన్నారు. న్యాయ విశ్వ విద్యాలయాలనికి 55 ఎకరాలు, క్వాంటమ్ వేలీకి 50 ఎకరాలు, ఆదాయ పన్ను శాఖకు 0.78 ఎకరాలు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీకి 0.78 ఎకరాలు, కోస్టల్ బ్యాంక్ హెడ్ ఆఫీసుకి 0.40 ఎకరాలు మరియు ఐఆర్సిటిసి హోటల్స్ కి ఒక ఎకరం కేటాయించడం జరిగిందని మంత్రి తెలిపారు.

రూ.506.67 కోట్ల విలువైన టెండర్లకు మరియు మరో 12 టవర్ల నిర్మాణానికి, మౌలిక వసతుల కల్పనకు రూ.517.10 కోట్ల విలువైన టెండర్లకు ఈ సమావేశంలో ఆమోదం తెల్పడం జరిగిందని మంత్రి తెలిపారు. 190 ఎంఎల్‌డి సామర్ధంగల వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ నిర్మాణానికి, ఐదేళ్ల పాటు ఆపరేషన్ మరియు నిర్వహణకై రూ.560.57 కోట్ల విలువైన టెండర్లకు మరియు ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణానికి రూ.494.86 కోట్ల విలువైన టెండర్లకు ఆమోదం తెల్పడం జరిగిందన్నారు. జాతీయ రహదారికి అనుసంధానం అయ్యే ఇ3, ఇ13 మరియు ఇ15 రోడ్ల నిర్మాణానికై అవసరమైన టెండర్లను పిలిచేందుకు కూడా ఈ సమావేశంలో ఆమోదం తెల్పడం జరిగిందన్నారు. ఇ3 సీడ్ యాక్సిస్ రోడ్డులో 1.5 కి.మి. మేర ఎలివేటెడ్ రోడ్ల నిర్మాణానికి మరియు 4.10 కి.మి. ఇ13 రోడ్డును రూ.384.78 కోట్లుతో పొడిగించేందుకు మరియు 3.98 కి.మి. ఇ15 రోడ్డును రూ.70 కోట్లతో పొడిగించేందుకు ఆమోదం తెల్పడం జరిగిందన్నారు. బసవతారకం క్యాన్సర్ ఇన్స్టిట్యూకు గతంలో 15 ఎకరాలు ఇవ్వడం జరిగిందనీ, వైద్య కళాశాల నిర్మాణానికి ఇప్పుడు మరో 6 ఎకరాలను కేటాయించడం జరిగిందన్నారు. గతంలో 64 సంస్థలకు భూములను కేటాయించడం జరిగిందన్నారు. ఈ విధంగా ఇప్పటి వరకూ మొత్తం 71 సంస్థలకు 1,050 ఎకరాలను కేటాయించడం జరిగిందని మంత్రి తెలిపారు.

07-05Pg3fV.qxd:07-05Pg3fV.qxd 1/1/02 8:43 AM Page 1



# ముంతాజ్ హోటల్‌కు మళ్లీ 20 ఎకరాల స్థలం కేటాయింపు !



- తిరుపతి నుండి శ్రీవారిమెట్టుకు ఉచిత రవాణా సౌకర్యం
- అలిపిరి వద్ద ఎపిఎస్‌పి చెక్‌పోస్టు ఏర్పాటు
- నేడు టిటిడి బోర్డు అత్యవసర సమావేశం

**తిరుమల,మే 6ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి అలిపిరి సమీపంలో గతంలో ముంతాజ్‌హోటల్‌కు పూర్వ టిటిడి ధర్మకర్తలమండలి కేటాయించిన స్థలాన్ని రద్దుచేసిన ప్రభుత్వం అందుకు ప్రత్యామ్నాయంగా మళ్ళీ ఆ హోటల్‌కు మరోచోట స్థలం కేటాయించేందుకు సిద్ధమైంది. అలిపిరి-చెర్లోపల్లి మార్గంలో ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్న 20 ఎకరాల స్థలాన్ని కేటాయించేందుకు రాష్ట్రప్రభుత్వం సుముఖత చూపుతోంది. ఈ నేపథ్యంలో చెర్లోపల్లి సమీపంలో ముంతాజ్‌హోటల్‌కు. పర్యాటకశాఖకు స్థలం కేటాయింపుపై ప్రధాన అజెండాగా టిటిడి ధర్మకర్తలమండలి నిర్ణయించింది. పవిత్రమైన ఏడుకొండలు ఆనుకుని శ్రీవేంకటేశ్వరస్వామి పాదాలచెంత తిరుపతి అలిపిరిలో ఎలాంటి వ్యాపారభవనాలుగానీ, నిర్మాణాలు గానీచేపట్టరాదని స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గతంలో ప్రకటించారు. అయితే ఆ సంస్థ ,పర్యాటకశాఖ ఆధ్వర్యంలో హోటల్ నిర్మాణాల వల్ల ఉపాధి అవకాశాలేగాక ఆదాయవనరులు లభిస్తాయి. దీంతో మళ్ళీ స్థలం కేటాయించేలా బుధవారం ఉదయం తిరుమలలో అత్యవసరంగా జరిగే టిటిడి ధర్మకర్తలమండలి సమావేశంలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి,సభ్యులు ఆమోదం తెలపనున్నారు. వేసవిసెలవుల్లో భక్తుల రద్దీ ,కాలినడకమార్గాల్లో అలిపిరి, శ్రీవారిమెట్టుమార్గంలో భక్తులు పెద్దసంఖ్యలో తిరుమలకు చేరుకుంటున్నందున ప్రైవేట్ ట్యాక్సీలు,ఆటోలు అధికధరల దోపిడీచేస్తున్నారు. దీనికి ప్రత్యామ్నాయంగా భక్తులను తిరుపతి ఆర్టీసి బస్టాండ్, రైల్వేస్టేషన్, విష్ణు నివాసం, శ్రీనివాసం వసతి సముదాయాల వద్ద నుండి ఉచితంగా చేర్చేందుకు ఉచిత ఎలక్ట్రికల్ బస్సులు 20 ఏర్పాటుచేయాలని ,ఇదీ పూర్తిగా దాతల సహకారం తీసుకోవాలని భావిస్తున్నారు. ఈ విషయంపై కూడా బోర్డులో చర్చించి ఆమోదించనున్నారు.ఇప్పటికే ఉచిత ధర్మరథాల బస్సులు నడుస్తున్నా భక్తుల రద్దీకి సరిపోవడం లేదు. ఇక ప్రపంచ ప్రసిద్ధిగాంచిన హిందూ పుణ్యక్షేత్రం తిరుమల ఆలయం భద్రత, భక్తుల రక్షణ దృష్టిలో ఉంచుకుని కేంద్ర నిఘావర్గాల హెచ్చరికలు, ఆశాఖలతో తిరుమలపై నిఘా మరింత బలోపేతం చేయాలని నిర్ణయించారు. ఇందుకు అలిపిరి సప్తగిరి తనిఖీ కేంద్రంలో అత్యాధునిక పరికరాలు తీసుకురావడంతోపాటు అలిపిరి వద్ద ఏపిఎస్‌పి బెటాలియన్ ఆధ్వర్యంలో ప్రత్యేక చెక్‌పోస్టు ఏర్పాటుకు సుముఖత చూపుతున్నారు. టిటిడి విజిలెన్స్ విభాగంలో తీవ్రంగా కొరతగా ఉన్న సెక్యూరిటీ గార్డుల నియామకంపై, రానున్న ఆరునెలల కాలానికి మార్కెటింగ్ కొనుగోళ్లు,లడ్డూలకు పర్యావరణ హిత ప్యాకింగ్‌సంచులు తీసుకురావడం, తిరుమల ఘాట్‌రోడ్ల అభివృద్ధిలో భాగంగా మొదటిఘాట్‌రోడ్డులో మరమ్మత్తు పనులకు 10.75కోట్లరూపాయలపైగా పనులు చేపట్టేందుకు టెండర్లు పిలిచే విషయంపై చర్చించనున్నారు. ఇంకా తిరుమల,తిరుమల ఘాట్‌రోడ్లపై సిసికెమెరాలు అమర్చేందుకు అవసరమైన వాటిని కొనుగోలు చేసే విషయంగా కూడా చర్చించనున్నారు. ఈనెల 8వతేదీ రాష్ట్రమంత్రివర్గ సమావేశం జరుగనున్నందున టిటిడిలో కొన్ని నిర్ణయాలు తీసుకుని చర్చించి ఆమోదించి ఆ తరువాత ప్రభుత్వం ఆమోదానికి పంపాలని ప్రధాన ఉద్దేశ్యం. ఇప్పటికే మంగళవారం మధ్యాహ్నానికి అందుబాటులో ఉన్న టిటిడి ధర్మకర్తలమండలి సభ్యులకు ఆహ్వానాలు వెళ్ళాయి. సమావేశానికి ప్రత్యక్షంగా హాజరుకాలేని సభ్యులు వర్చువల్‌గా అందుబాటులో ఉండాలని కూడా పేర్కొన్నారు. నేటి ఉదయం 11గంటలకు తిరుమల అన్నమయ్యభవనంలో జరిగే టిటిడి బోర్డుసమావేశంలో అంశాలపై అందరూ నిర్ణయం తీసుకోనున్నారు.

# విద్యుత్‌షాక్‌తో ఇద్దరు యువకులు మృతి

## - కళ్యాణ మండపంలో వివాహా వేడుకకు షామియానా వేస్తుండగా ఘటన..

**కౌతాళం, మే06, ప్రభాతవార్త:** కర్నూలు జిల్లా మండలంలోని ఉరుకుంద గ్రామంలో మంగళవారం ఇద్దరు యువకులు విద్యుత్‌షాక్ గురై మృతిచెందిన విషాదకరమైన ఘటన చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. మంగళవారం గ్రామంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జరుగుతున్న పెళ్లి వేడుకకు షామియానా వేస్తుండగా విద్యుత్ తీగలు తగిలి ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతిచెందారు. మృతులను ఉరుకుంద గ్రామానికి చెందిన ఈరమ్మ, విజయ్ దంపతుల కుమారుడు సునీల్(30), నాగమ్మ కుమారుడు మహేంద్ర(22)లుగా గుర్తించారు. సునీల్‌కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ ప్రమాదం పట్ల మృతుల కుటుంబ సభ్యులు బోరున విలపించారు. కళ్యాణ మండపం వద్ద ఉన్న విద్యుత్ వైర్ల కారణంగానే ఈ దుర్ఘటన జరిగిందని బంధువులు ఆరోపిస్తున్నారు. భార్య, ఇద్దరు పిల్లలు ఉన్న సునీల్ కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. విద్యుత్‌షాక్‌కు గురై ఇద్దరు యువకులు మృతిచెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుని తండ్రి విజయ్‌కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నరసయ్యశెట్టి, విశ్వనాథశెట్టి, ఏఈ నరసన్న, లైన్‌మెన్ బ్రదిలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ అశోక్‌కుమార్ విలేకరులకు తెలిపారు. ఈ విషయంపై ఆర్యసంఘం మేనేజ్‌మెంట్‌ను వివరణ కోరగా, ఉరుకుంద గ్రామానికి చెందిన వీరేష్ అనే వ్యక్తికి రెండు సంవత్సరాల లీజుకు ఇవ్వడం జరిగిందని, మేనేజ్‌మెంట్‌కు ఎటువంటి సంబంధం లేదని తెలిపారు. మేనేజ్‌మెంట్‌కు సంబంధించిన వ్యక్తి కూడా అనారోగ్య కారణాల వల్ల చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లో ఉన్నాడని, త్వరలోనే గ్రామానికి వస్తారని, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తారని చెప్పారు. బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నట్లు చెప్పారు.

# ఉక్కు ప్రైవేటీకరణను ఆపాలి

## - సొంతంగా ఉక్కు గనులు కేటాయించాలి

## - దీక్ష చేపట్టిన పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల




**గాజువాక,మే 6,ప్రభాతవార్త** త్యాగాల ఫలంగా ఏర్పడ్డ విశాఖ ఉక్కును ప్రైవేటీకరణనుంచి తప్పించాలని, సొంతంగా ఉక్కు గనులు కేటాయించి ఉక్కుకు పూర్వవైభవం తేవాలని కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలను ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేసారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చేస్తున్న దీక్షలు 1545 వ రోజుకి చేరుకుంది. మంగళవారం దీక్ష శిబిరాన్ని సందర్శించిన ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల నాలుగు గంటల పాటు దీక్షలో పాల్గొని సంఘీభావం తెలిపారు. అనంతరం మధ్యాహ్నాం 3 గంటలకు దీక్షను విరమించారు. ఈ సందర్భంగా షర్మిల మీడియాతో మాట్లాడుతూ ఎన్నో పోరాటాల ఫలితంగా ఏర్పడిన స్టీల్ ప్లాంట్ ను కార్పోరేట్ సంస్థలకు కట్టబెట్టాలనే ఉద్దేశ్యంతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రయివేటీకరణ అంశాన్ని తెరపైకి తెచ్చిందని ఆరోపించారు. ద్వంద్వ అర్థాలతో ప్రస్తుత పాలకులు ప్రకటనలు చేస్తూ కార్మికులను మోసం చేస్తున్నారని విమర్శిం చారు. ప్లాంట్ కు ప్యాకేజీ ప్రకటించామని చెబుతూనే మరోవైపు చేయాల్సి ఒదంతా చేస్తున్నారని మండిపడ్డారు. గత ఆరు నెలల కాలంలో పెద్ద సంఖ్యలో కాంట్రాక్టు కార్మికులను తొలగించారని, విఆర్‌ఎస్ పేరుతో చాలామందిని ఇంటికి పంపుతున్నారని ఆరోపించారు. ప్లాంట్ ను కాపాడి తీరుతానని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన చంద్రబాబు ఇప్పుడెందుకు మాట తప్పారని ప్రశ్నించారు. ప్రైవేటు స్టీల్ ప్లాంట్ లకు అనుమతిలిస్తున్న చంద్రబాబు విశాఖ ఉక్కును ఎందుకు కాపాడలేకపోతున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. నాడు స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి పూనుకున్న కాంగ్రెస్ పార్టీయే మళ్లీ ప్లాంట్ ను కాపాడుతుందన్నారు. ఈనెల 20 వ తేదీ లోపు తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని లేకుంటే 21 వ తేదీ నుండి ఇదే శిబిరంలో ఆమరణ దీక్ష చేస్తానని స్పష్టం చేసారు. కార్యక్రమంలో ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నేతలు ఆదినారాయణ, అయోధ్యరామ్, నీరుకొండ రామచంద్రరావు, ఉక్కు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల సౌకర్యార్థం శ్రీవారిమెట్టు మరింత అభివృద్ధి

## అదనపు కౌంటర్లతో దర్శన టోకెన్ల జారీ :టిటిడి ఇఒ జె.శ్యామలరావు



**చంద్రగిరి, మే 6 ప్రభాతవార్త:** భక్తుల సౌకర్యార్థం శ్రీవారిమెట్టు మార్గంలో మరింత అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు టిటిడి ఈఓ జె.శ్యామలరావు తెలిపారు. చంద్రగిరి మండలం, శ్రీనివాస మంగాపురం సమీపంలోని శ్రీవారిమెట్టు మార్గం తిరుమల శ్రీవారి దర్శనానికి అత్యంత చేరువైనది కావడంతో భక్తులు వేలాదిగా ఇక్కడికి చేరుకుంటున్నారు. అయితే ఇదే అదనుగా భావించిన ఆటో డ్రైవర్లు తిరుపతి రైల్వే స్టేషన్, బస్టాండ్ నుండి భక్తులను శ్రీవారిమెట్టు వద్దకు తరలించడంలో పెద్ద ఎత్తున మోసాలకు పాల్పడుతున్నట్లు సమాచారం అందుకున్న ఈఓ మంగళవారం అదనపు ఈఓ చిదంబరం వెంకయ్య చౌదరి, జెఈఓ వి.వీరబ్రహ్మంతో కలసి ఈ మార్గంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ముఖ్యంగా ఉచిత బస్సుల సేవల విషయంలో అధికార దుర్వినియోగంపై అవగాహన చేసుకున్నారు. అదేవిధంగా టోకెన్ల జారీ విషయంలో భక్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై గమనించి టోకెన్ల జారీ కొరకు కౌంటర్ల సంఖ్యను పెంచనున్నట్లు తెలిపారు. అదేవిధంగా భక్తుల రవాణాకు ఆటో డ్రైవర్ల మోసాలకు ఆయన శాశ్వతంగా చెక్ పెట్టేందుకు నిర్ణయించారు. ఇందు కోసం తిరుపతి నుండి ఉచిత బస్సుల సంఖ్యను పెంచనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఈ మార్గంలో అందుబాటులో గల సౌకర్యాలపై అధ్యయనం చేసి మరిన్ని మెరుగైన చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. శ్రీవారి భక్తులను అభిప్రాయ సేకరటన గావించి ఈ కార్యక్రమంలో సిఈ సత్యనారాయణ, ఎస్ఈలు వెంకటేశ్వర్లు, మనోహరం, డిప్యూటీ ఈఓ లోకనాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# స్థానిక భక్తులకు న్యాయం 'గోవిందా'!

వేంకటేశ్వరస్వామికి పలు రకాలుగా సేవచేసుకుంటూ ఎంతో ప్రాధాన్యత ఉన్న శనివారం రోజు అంగప్రదక్షణచేసి ఆ స్వామిని దర్శించుకుంటే తమ కష్టాలు తొలగిపోతాయని విశ్వాసం చూపుతున్న స్థానికులకు ఆంగప్రదక్షణ దర్శన కష్టాలు తప్పడంలేదు.


VMRDA

**విశాఖపట్నం మహా నగర ప్రాంత అభివృద్ధి సంస్థ**

**పత్రికా ప్రకటన**

ఇ ఆఫీస్ నెం. 11025(36)/4/2025, (ఇ-2743905) తేది 06-05-2025

ఇందుమూలముగా యావన్మంది కి తెలియ వేయునదేమనగ ప్రతిపాదిత 45.00 Mts ల మాస్టర్ ప్లాన్ రోడ్ అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలం, అనకాపల్లి బైపాస్ రోడ్డు వద్ద జాతీయ రహదారి -16 నుండి కొండకర్ల గ్రామం వరకు ప్రస్తుత రహదారిని పరిగణనలోకి తీసుకొని పునర్వ్యవస్థీకరణ ఉంది, భూ వినియోగ మార్పుతో పాటు. సదరు ప్రతిపాదనలు ఈ కార్యాలయం ఫైల్ ఇ ఆఫీస్. నెం. 11025(36)/4/2025 (e-2743905)నందు పరిశీలన నిమిత్తమైయున్నది.VMR మాస్టర్ ప్లాన్-2041లో పిలిన ప్రతిపాదనలు యొక్క వివరాలు ఈ క్రింది తెలియచేయుటమైనది:

ఎ) ప్రతిపాదిత 45.00 Mts (లేదా) 150'-00" వెడల్పు మంజూరైన మాస్టర్ ప్లాన్ రోడ్-2041 పునర్వ్యవస్థీకరణ:

1) అనకాపల్లి జిల్లా మరియు మండలం, అనకాపల్లి సౌత్ గ్రామం లో సర్వే సంఖ్యలు 770/P, 783/p, 784/p, 782/p, 779/p,780/p,781/p,774/p,&775/p నుండి సర్వే సంఖ్యలు 7.770p, 784p, 787p ,783/p, 779/p, 782/p, 794/p, 778/p, 781/p, 780/p, 777/p, 775/p, 774/p, 776/p& 786, 807/p కు.

2) అనకాపల్లి జిల్లా, మునగపాక మండలం, జె. పి. అగ్రహారం గ్రామం లో సర్వే సంఖ్యలు 11/p,12/p,15/p,17/p,16/p,27/p,26/p,28/p నుండి Sy.Nos.11/p, 14/p, 15/p, 12/p, 17/p, 16/p, 27/p, 28/p, 13, 29/P & 26/p కు.

3) అనకాపల్లి జిల్లా, మునగపాక మండలం, నాగులపల్లి గ్రామం లో సర్వే సంఖ్యలు 135/p. 136/p,134/p, 133/p, 132/p. 131/p, 162/p, 161/p, 118/p, 165/p. 166/p & 167/p నుండి సర్వే సంఖ్యలు 135/p. 136/p.137/p, 134/p, 133/p. 160/p, 132/p, 131/p, 162/p, 161/p. 118/p,165/p, 166/p,167/p,117/p, 141/p & 116/p కు.

4) అనకాపల్లి జిల్లా, మునగపాక మండలం, తోటడా గ్రామం లో సర్వే సంఖ్యలు 219/p. 218/p. 217/p, 216/p.221/p, 230/p. 231/p. 222/p. 229/p, 237/p, 238/p, 223/p, 240/p. 224/p, 228/p, [illegible]

[illegible]

9/p. 27/p. 4/p, 28/p. 5/p, 40/p. 41/p, 45, 46/p, 53/p. 48/p. 59/p. 60/p. 61/p. 52, 63/p, 64/p, 50/p, 176/p & 51/p నుండి సర్వే సంఖ్యలు6/p, 7/p. 175/p. 1/p, 2/p, 3/p, 9/p, 27/p, 4/p,28/p,29/p, 31/p, 39/p, 5/p, 40/p, 41/p, 45, 46/p, 53/p, 48/p, 59/p, 60/p, 61/p, 52, 63/p, 64/p, 50/p, 176/p, 65/p , 38/P, 44/P, 62/P & 51/p కు.

9) అనకాపల్లి జిల్లా, అచ్యుతాపురం మండలం, కొండకర్ల గ్రామం లో సర్వే సంఖ్యలు 31/P. 178/P. 27/P, 177/P, 176/P. 28/P, 175/P. 29/P. 174/P, 173/P, 172/P, 171/P. 30/P, 170/P, 33/P, 169/P, 34/P. 168/P, 35/P. 165/P, 36/P, 37/P. 156/P. 154/P. 153/P. 138/P, 151/P, 141/P, 140/P. 147/P, 134/P, 126/P, 124/P, 110/P, 145/P, 109/P. 108/P, 107/P, 106/P, 142/P & 104/P నుండి సర్వే సంఖ్యలు 331/P, 178/P, 27/P, 177/P, 176/P, 28/P, 175/P, 29/P. 174/P, 173/P, 172/P, 171/P, 30/P. 170/P. 37/P, 33/P, 169/P, 34/P, 168/P, 35/P, 165/P,36/P, 156/P, 154/P, 153/P, 138/P, 151/P, 141/P, 140/P 147/P, 134/P, 126/P, 124/P, 110/P, 145/P, 109/P 108/P, 107/P, 106/P, 142/P, 171/P & 104/P కు.

బి) భూ వినియోగంలో మార్పు:

1) అనకాపల్లి జిల్లా మరియు మండలం, అనకాపల్లి సౌత్ గ్రామం లో సర్వే సంఖ్యలు 787/P, 794/P, 777/P, 776/P & 807/P, మునగపాక మండలం, జె. పి. అగ్రహారం గ్రామం లో సర్వే సంఖ్యలు 14/P మునగపాక మండలం, నాగులపల్లి గ్రామం లో సర్వే సంఖ్యలు 141/P, 137/P, 138/P, 160/P, 159/P, 157/P, 115/P & 113/p, మునగపాక మండలం, తోటడా గ్రామం లో సర్వే సంఖ్యలు 219/P, 220/P, 221/P, 231/P, 237/P, 238/P, 239/P, 240/P & 241/P మునగపాక మండలం మునగపాక గ్రామం లో సర్వే సంఖ్యలు 30/P, 29/P, 41/P, 44/P, 166/P, 127/P, 126/P , 123/P & 124/P మునగపాక మండలం తిమ్మరాజుపేట గ్రామం లో సర్వే సంఖ్యలు 34/P, 30/P, 29/P, 26/p, 25/P, 23/P & 21/P అచ్యుతాపురం మండలం, తిమ్మరాజుపేట గ్రామం లో సర్వే సంఖ్యలు 233/P, 236/P, 237/P, 238/P, 223/P, 221/P. 210/P, 220/P & 219-A/P అచ్యుతాపురం మండలం, హరిపాలెం గ్రామం లో సర్వే సంఖ్యలు 10/P, 9/P, 25/P, 26/P, 28/P, 30/P, 31/P, 32/P, 38/P, 40/P, 41/P, 44/P, 54/P, 55/P, 58/P, 57/P. 62/P, 63/P, 64/P, 67/P, 68/P, 69/P, 66/P, 70/P & 71/P మరియు అచ్యుతాపురం మండలం, కొండకర్ల గ్రామం లో సర్వే సంఖ్యలు 175/P, 173/P, 172/P, 180/P, 171/P, 163/P, 164/P 159/P, 156/P, 38/p, 138/p, 139/p, 140/p, 134/p ,126/p,125/p, 110/p, 109/p, 108/p, 107/p, 106/p, 10 4/p & 103/p నివాస భూ వినియోగం నుండి మిశ్రమ భూ వినియోగం జోన్-I భూమి వినియోగ మార్పిడి కొరకు:

2). అనకాపల్లి జిల్లా మరియు మండలం, అనకాపల్లి సౌత్ గ్రామం లో సర్వే సంఖ్యలు 783/p, 782/p, 773/p & 774/p, మునగపాక మండలం, జె. పి. అగ్రహారం గ్రామం లో సర్వే సంఖ్యలు 10/p, 12/p, 17/p, 16/p, 27/p & 26/p, మునగపాక మండలం, నాగులపల్లి గ్రామం లో సర్వే సంఖ్యలు 135/p, 134/p, 133/p, 132/p, 131/p & 119/p, [illegible]

[illegible]

& 38/p మిశ్రమ భూ వినియోగం జోన్-I నుండి నివాస భూ వినియోగం భూమి వినియోగ మార్పిడి కొరకు

4) అనకాపల్లి జిల్లా, మునగపాక మండలం, నాగులపల్లి గ్రామం లో సర్వే సంఖ్యలు 119/p, 118/p, 120p, 117/p & 115/p మునగపాక మండలం, తోటడా గ్రామం లో సర్వే సంఖ్యలు 223/p, 224/p & 228/p మునగపాక మండలం మరియు మునగపాక గ్రామం లో సర్వే సంఖ్యలు 14/p, 13/p, 16/p, 18/p, 19/p, 21/p, 20/p. 24/p, 25/p, 26/p, 124/p & 118/p మరియు మునగపాక మండలం, తిమ్మరాజుపేట గ్రామం లో సర్వే సంఖ్యలు 38/p, 39/p, 40/p & 34/p వ్యవసాయం భూ వినియోగం నుండి మిశ్రమ భూ వినియోగం జోన్-I భూమి వినియోగ మార్పిడి కొరకు:

కావున పైన తెలిపిన భూమి వినియోగ మార్పిడి నిమిత్తమై ఎవరికైనను అభ్యంతరములు / సలహాలు కలిగి యున్న యెడల ఈ ప్రకటన జారీ చేసిన తేదీ నుండి 15 రోజులలోపు VMRDA కార్యాలయమునకు వ్రాతపూర్వకముగా తెలియచేయవలెను. లేని యెడల ఎట్టి అభ్యంతరములు / సలహాలు లేవని భావించి, సదరు దరఖాస్తు పై తదుపరి చర్య తీసుకొనబడునని తెలియచేయుటమైనది

సం/- మెట్రోపాలిటన్ కమీషనర్, వి.ఎం.ఆర్.డి.ఏ


# సీనియర్ అకౌంటెంట్ పోస్టు నియామకానికి అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు

**విజయవాడ, మే6,ప్రభాతవార్తప్రతినిధి:** గుంటూరు లో గల ఆంధ్రప్రదేశ్ గొర్రెల, మేకల అభివృద్ధి సహకార సమాఖ్య లిమిటెడ్‌లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన ఒక సీనియర్ అకౌంటెంట్ పోస్టు నియామకానికి అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుచున్నామని మేనేజింగ్ డైరెక్టర్ డా. పి. సత్య కుమారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాంట్రాక్ట్ పద్ధతిలో సీనియర్ అకౌంటెంట్ పోస్టుకు అర్హత గల అభ్యర్థులు ఈ నెల 03052025 నుండి ఆన్ లైన్ ద్వారా ధరఖాస్తు చేసుకోవడానికి అనుమతించడమైనదన్నారు. ఈ నెల 13 వ తేదీ లోగా అభ్యర్థులు ఆన్ లైన్ ద్వారా ధరఖాస్తు చేసుకోవచ్చునని లేదా స్వయంగా ధరఖాస్తులను అందించే అభ్యర్థులు మే 13 వ తేదీ సాయంత్రం 4 గంటల లోగా తమ ధరఖాస్తులను మేనేజింగ్ డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ గొర్రెల మరియు మేకల అభివృద్ధి సహకార సమాఖ్య లిమిటెడ్, వెటరనరీ క్లినిక్ క్యాంపస్, కొత్త పేట, గుంటూరుకు అందజేయవచ్చు నన్నారు. ఈ పోస్టుకు బీ కామ్ డిగ్రీ లేదా ఎం కామ్ పీజీ విద్యార్హత కలిగి ఉండాలని, వయస్సు 25 సంవత్సరాల నుండి 42 సంవత్సరాల లోపు కలిగి ఉండాలని, వయోపరిమితిలో ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 5 సంవత్సరాలు, బీసీ అభ్యర్థులకు 3 సంవత్సరాలు సడలింపు కలదన్నారు. ఈ పోస్టుకు రూ. 21,000 గా నెలకు జీతంగా అందించనున్నా రన్నారు. ఏదైనా సంస్థలో 2 లేదా 3 సంవత్సరాల పాటు పనిచేసిన అనుభవం ఉండాలని, ధరఖాస్తు రుసుం గా రూ. 50 చెల్లించాలన్నారు. పూర్తి వివరాలకు ఈ వెబ్ సైట్ ద్వారా గాని, మేనేజింగ్ డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ గొర్రెల మరియు మేకల అభివృద్ధి సహకార సమాఖ్య లిమిటెడ్, వెటరనరీ క్లినిక్ క్యాంపస్, కొత్త పేట, గుంటూరుకు 522001, గాని వారి కార్యాలయ పనివేళల్లో సంప్రదించవచ్చునన్నారు. ఈ ఫోన్ నెంబర్లకు 0863 2223356, 7288828773 కు ఫోన్ చేసి పూర్తి వివరాలు తెలుసుకొవచ్చును.

# మట్టిమిద్దె కూలి ఇద్దరు కూలీల మృతి

**ఉయ్యాలవాడ, మే 6, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా ఉయ్యాలవాడ మండల పరిధిలోని ఆర్ పాంపల్లె గ్రామంలో మంగళవారం ఉదయం 9 గంటల సమయంలో ఇద్దరు కూలీలు యోనా (45) నారాయణ (44) ఇద్దరు మృతిచెందినట్లు ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్ పాంపల్లె గ్రామానికి గంప తిరుపాల్ అనేవ్యక్తికి సంబబధించి మట్టిమిద్దెలో ఉన్న దంతెలు కుళ్లిపోవడంతో మార్చడానికి ఆళ్లగడ్డకు సంబందించినటువంటి ఎస్ లింగందిన్నెలో ఉన్న 7 మంది బేల్దారులు ఆర్ పాంపల్లెకు రావడం జరిగింది. అక్కడ ప్రమాదవశాత్తు దంతెలు మారుస్తుండగా మిద్దె మొత్తం కూలి ఇద్దరు కూలీలపై మట్టిమొత్తం పడి అక్కడికక్కడే చనిపోయారు. మిగతా ఐదుమంది సురక్షితంగా బయటికి చేరినట్లు ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

# రాయలసీమజిల్లాలకే విశిష్టం తిరుపతి గంగమ్మ జాతర

**తిరుపతి,మే 6ప్రభాతవార్తప్రతినిధి:** రాయలసీమ జిల్లాల్లోనే ఎంతో ప్రతిష్టాత్మకమైన తిరుపతి తాతయ్యగుంటగంగమ్మ జాతర వారంరోజుల వేడుకలు మంగళవారం అర్ధరాత్రి చాటింపుతో ఆరంభయయ్యాయి. దక్షిణభారతదేశంలోనే అమ్మవారి జాతరలు మూడురోజులు మాత్రమే జరుపుకోగా తిరుపతి తాతయ్యగుంటగంగమ్మ జాతర వేడుకలు వారంరోజులు నిర్వహిస్తారు. ఇప్పటికే రాష్ట్రపండుగగా గత వైసిపి ప్రభుత్వం ప్రకటించింది. జాతరవేడుకల్లో భాగంగా చాటింపుకు ముందు మంగళవారం ఉదయం ఆలయంప్రాంగణంలోని అమ్మవారి విశ్వరూప స్థూపానికి ఆలయ అర్చకులు మంత్రోచ్చరణలతో విశేష అభిషేకాలు జరిపించారు. ఒడిబాలు కట్టారు. అర్ధరాత్రి తిరుపతి రూరల్ శివార్లలోని అవిలాల గంగమ్మపుట్టింటి నుండి సారెను తీసుకువచ్చి చాటింపుతో జాతర సందడి మొదలైంది. వారంరోజులపాటు తిరుపతి వాసులు గ్రామపొలిమేరలు కూడా దాటరు. ఉదయం గంగమ్మకు ప్రారంభ అభిషేకం చేశారు. రాయలసీమజిల్లాలనుండేగాక తమిళ నాడు, కర్నాటక, నెల్లూరు జిల్లాల ప్రజలు కూడా భారీగా వస్తారు.

# లిక్కర్ స్కాం కేసు కస్టడీలో సిట్ అధికారులకు సహకరించని నిందితుడు రాజ్ కసిరెడ్డి

## -విచారణలో పొంతనలేని సమాధానాలు

**విజయవాడ,మే6,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో సంచలనంగా మారిన లిక్కర్ స్కాం కేసులో సిట్ విచారణలో నిందితులు సిట్ అధికారులకు ఏ మాత్రం సహకరించడం లేదంటున్నారు..కస్టడీలో సిట్ అధికారులకు లిక్కర్ స్కాం కేసు నిందితులు రాజ్ కసిరెడ్డి,చాణక్య పొంతనలేని సమాధానాలు చెబుతున్నట్లుగా తెలుస్తోంది.గత నాలుగు రోజులుగా నిందితులను సిట్ అధికారులు విచారిస్తున్నారు.నెలకి ఒక సిమ్ కార్డు నిందితులు వినియోగించినట్లు సిట్ గుర్తించింది.సిమ్ కార్డులు ఎవరిచ్చారని అడగటంతో తాము కొత్త సిమ్‌లు వాడలేదని నిందితులు చెప్పారంటున్నారు..తాను ఐటీ అడ్వైజర్‌ను అని తనకు లిక్కర్ పాలసీతో సంబంధం లేదని రాజ్ కసిరెడ్డి సమాధానం ఇచ్చారంటున్నారు. ఇక ఎంపీ మిథున్‌రెడ్డి ఇతరులతో విజయసాయిరెడ్డి ఇంట్లో మీటింగ్ ఎందుకు ఎట్టారని సిట్ ప్రశ్నించగా...తామంతా పార్టీ నేతలం కాబట్టి పార్టీ ఎదుగుదల గురించి పార్టీ నేతలతో చర్చకు సమావేశమైనట్లు రాజ్ కసిరెడ్డి సమాధానం ఇచ్చారంటున్నారు..తనకు హైదరాబాద్‌లో టీ గ్రిల్స్ రెస్టారెంట్ ఉందని అక్కడికి రాజ్ కసిరెడ్డి వచ్చేవారని...అక్కడ తమకు పరిచయమని మరో నిందితుడు చాణక్య వివరించారంటున్నారు.రాజ్ కసిరెడ్డితో కేవలం పరిచయం మాత్రమే ఉందని,.ఎటువంటి లావాదేవీలు చేయలేదని చాణక్య చెప్పాడంటున్నారు..డిస్టలరీస్ నుండి వసూలు చేసిన ముడుపులు ఎవరికి ఇచ్చారని అడగ్గా,అసలు కేసుతో సంబంధం లేనప్పుడు...?డబ్బులు ఎక్కడికి,ఎవరికి ఇస్తారు అని సిట్ అధికారులకు రాజ్ కసిరెడ్డి చెప్పినట్లు సమాచారం. వైకాంగ్రెస్ ప్రభుత్వం మంచి లిక్కర్ పాలసీ తీసుకురావాలని భావిస్తున్నట్లు మాత్రమే తనకు తెలుసని...మిగతా విషయాలు తనకు తెలియదని సిట్ అధికారులకు రాజ్ కసిరెడ్డి.చెప్పారంటున్నారు.ఈ.కేసులో లోతుగా విషయాలపై ఆరా తీద్దామనుకున్న సిట్ అధికారులకు పూర్తి స్థాయి సమాచారం ఇవ్వకుండా నిందితులు ఇబ్బందులు పెడుతున్నారంటున్నారు.



సచివాలయం దగ్గర వైబ్రంట్స్ ఆఫ్ కలాం సంస్థ ఏర్పాటు చేస్తున్న అబ్దుల్ కలాంవిగ్రహా ఆకృతులను ఆవిష్కరించిన సిఎం చంద్రబాబు

# అగ్రగామి జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**చిత్తూరు రూరల్, మే 6 ప్రభాతవార్త:** ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో చిత్తూరు జిల్లాను అగ్రగామి జిల్లాగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరు కంకణం కట్టుకుని విధులు నిర్వర్తించాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పిలుపునిచ్చారు. కలెక్టరేట్‌లోని సమావేశభవనంలో మంగళవారం జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యేలు గురజాల జగన్మోహన్‌నాయుడు, డాక్టర్ కలికిరి మురళీమోహన్‌లు, జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, జిల్లా అటవీశాఖ అధికారి ధరణి తదితరులు హాజరయ్యారు.

# పర్యాటక రంగంలో 20శాతం వృద్ధి :మంత్రి కందుల దుర్గేష్

**విజయవాడ,మే6,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దిశానిర్దేశం మేరకు రాష్ట్ర పర్యాటక రంగంలో 20 వృద్ధి సాధించేందుకు అహర్నిశలు శ్రమిస్తామని మంత్రి కందుల దుర్గేష్ మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించారు.సీఎం అధ్యక్షతన సచివాలయంలో జరిగిన పర్యాటక రంగ సమీక్షా సమావేశంలో పర్యాటక రంగం మరింత అభివృద్ధి చెందేలా, అందరినీ ఆకర్షించేలా ఏడాది పొడవునా కార్యక్రమాలు నిర్వహించాలన్న సీఎం సలహాలు సూచనల మేరకు వార్షిక, త్రైమాసిక కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి సమర్థవంతంగా అమలు చేస్తామన్నారు. ప్రత్యేకించి టూరిజం ఫెస్టివల్ క్యాలెండర్, నైట్ సఫారీ, డాల్ఫిన్ షోలు, 150 అరకు కాఫీ స్టాల్స్, ఎక్స్ పీరియన్స్ సెంటర్స్ ఏర్పాటు వంటి పలు ప్రణాళికలు రూపొందించేందుకు చర్యలు ప్రారంభించామన్నారు. రాష్ట్రంలోని అన్ని పర్యాటక ప్రదేశాల్లోనూ ఆయా ప్రాంతాల ప్రాముఖ్యతను బట్టి కార్యక్రమాలు చేపడతామన్నారు. ప్రతి నెలా పర్యాటక ప్రగతికి సంబంధించిన నివేదికను ముఖ్యమంత్రికి అందిస్తామని పేర్కొన్నారు. ఎంపీలు, ఎమ్మెల్యేల ప్రతిపాదనల మేరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పర్యాటక కేంద్రాలను సమగ్రంగా అభివృద్ధి చేస్తామన్నారు. ఈ విషయమై ఆయా జిల్లాల కలెక్టర్ల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.


pnb Housing Finance Limited

నమోదిత కార్యాలయం: 9వ అంతస్తు, అంతరిక్ష భవన్, 22, కె.జి. మార్గ్, న్యూఢిల్లీ-110001. ఫోన్లు : 011-23357171, 23357172, 23705414, వెబ్ www.pnbhousing.com

శాఖా కార్యాలయం : డి.నెం: 46-11-31, సివో హోమ్ బిల్డింగ్స్, మొదటి అంతస్తు, దానవాయిపేట, రాజమండ్రి-533103

తేదీ నాటికి సవరించిన విధంగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క రూల్ 3(1)తో చదువబడే, సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్ III యొక్క సెక్షన్ 13(2) క్రింద ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ("చట్టం"గా ఇటుపై రిఫర్ చేయబడును) మా రాజమండ్రి కార్యాలయం ఉన్న డి.నెం: 46-11-31, సివో హోమ్ బిల్డింగ్స్, మొదటి అంతస్తు, దానవాయిపేట, రాజమండ్రి-533103చే చాప్టర్ III యొక్క సెక్షన్ 13(2) క్రింద, PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("PNBHFL"గా ఇటు పై రిఫరు చేయబడును) డిమాండు నోటీసును జారీ చేసినారు. [illegible] 60 రోజులలోగా PNBHFL కు [illegible] సెక్షన్ 13(4) [illegible] PNBHFL [illegible] 2002 యొక్క సెక్షన్ 13 సబ్-సెక్షన్ (8) [illegible] PNBHFL [illegible] సెక్షన్ 13(13) క్రింద [illegible]

| రుణ అకౌంట్ సంఖ్య/బ్రాంచ్ | రుణగ్రహీత మరియు సహరుణగ్రహీత పేరు/చిరునామా | [illegible] | తనఖా పెట్టిన ఆస్తి(లు) | డిమాండ్ నోటీసు తేదీ | డిమాండ్ నోటీసు తేదీ నాటికి బకాయి మొత్తం |
|---|---|---|---|---|---|
| HOU/ RJY/ 0524/ 1251790 B.O.: రాజమండ్రి | శ్రీమతి [illegible] W/o. [illegible] S/o. [illegible] 45 24 2 [illegible] -533101. ఫోన్ నంబర్: 9618463021. [illegible] -533102. ఫోన్ నం. 9618 463021 [illegible] -533105 ఫోన్ నం. 9618463021. [illegible] | NA | షెడ్యూల్ A [illegible] Sro [illegible] Rs నం. 755లోని [illegible] Rs నం. 755/2, [illegible] 92 [illegible] 352 [illegible] 352.50 [illegible] 176.88 [illegible] RCC [illegible] 22.6 [illegible] 40 [illegible] 22.6 [illegible] 93 [illegible] 71.0 [illegible] 95 [illegible] 70.6 [illegible] 176.88 [illegible] RCC [illegible] | 23-ఏప్రిల్-2025 | రుణం యొక్క మొత్తం సొమ్ము రూ.లలో: 40,13,093.02 [illegible] 23-04-2025 నాటికి బకాయి. |

ప్రదేశము : రాజమండ్రి, తేది: 06-05-2025 సం/- అధీకృత అధికారి, PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్.

7-5Pg6exHMNWJQE.qxdo/p:7-5Pg6exHMNWJQE.qxd 1/1/02 8:28 AM Page 1



# తెలుగు రాష్ట్రాల రైల్వే జోన్‌లో మాక్ డ్రిల్

**గుంతకల్లు రైల్వే,మే 6,ప్రభాతవార్త** పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం భారత్-పాక్‌ల మధ్య ఏర్పడిన ఉద్రిక్తతలు నేపథ్యంలో కేంద్ర హోం మంత్రిత్వ శాఖ జారీ చేసిన కీలక ఆదేశాల మేరకు తెలుగు రాష్ట్రాల రైల్వే జోన్‌లో చేపట్టిన మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని నేడు నిర్వహించనున్నట్లు రైల్వే తెలిపింది. యుద్ధ పూర్వ సంసిద్ధత చొరవలో భాగంగా పౌర రక్షణ కార్యక్రమం కింద చేపట్టిన యుద్ధ పూర్వ సన్నద్ధత చొరవలో భాగంగా తెలుగురాష్ట్రాల్లోని దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలోని కాచిగూడ(హైదరాబాద్ డివిజన్), రాయచూర్(గుంతకల్లు డివిజన్), ఔరంగబాద్(నాందేడ్ డివిజన్) గుర్తించబడిన రైల్వే స్టేషన్ల వద్ద పౌరరక్షణ (సివిల్ డిఫెన్స్) కార్యక్రమంలో ద్వారా నేడు(2025 మే 7న బుధవారం) సమగ్ర పౌర రక్షణ మాక్‌డ్రిల్ నిర్వహించనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. ఈ డ్రిల్‌ను జోనల్ రైల్వే సివిల్ డిఫెన్స్ కంట్రోలర్ ఉదయనాథ్ కోట్లా గారి పర్యవేక్షణలో పౌర రక్షణ వాలంటీర్లు, బోధకులు సంబంధిత సిబ్బంది బృందంతో కలిసి నిర్వహించనున్నారు. వారు అత్యవసర సంసిద్ధత అంతర్-ఏజెన్సీ సమన్వయాన్ని అంచనా వేయడానికి శత్రుదాడి దృశ్యాన్ని అనుకరించాలి. ఈవ్యాయామంలో కీలకమైన అంశాలు : వైమానిక దాడుల హెచ్చరిక సైరన్‌లను సక్రియం చేయడం, ప్రమాద బ్లాక్ అవుట్ చర్యల అమలు, తరలింపు ప్రణాళిక రిహార్సల్స్, అగ్నిమాపక, ప్రాథమిక లైఫ్ సపోర్ట్(బి.ఎల్.ఎస్) రెస్క్యూ ఆపరేషన్లతో సహా పౌర రక్షణ సేవల సంసిద్ధత పరీక్ష మొదలైనవి. సంబంధిత అన్ని విభాగాలు పాల్గొంటాయి. వాటి సంబంధిత ప్రదేశాలలో మాక్‌డ్రిల్ సజావుగా జరిగేలా చూసుకోవాలి. అదనంగా సివిల్ డిఫెన్స్ మార్గదర్శకాలకు అనుగుణంగా, డ్రిల్ సమయంలో రైల్వే స్టేషన్లలో బ్లాక్ అవుట్ చర్యలు అమలు చేయబడతాయి. వీటిలో అనవసరమైన లైటింగ్‌ను ఆపివేయడం, కిటికీలను కప్పడం వంటివి ఉంటాయి. యుద్ధ సమయంలో అత్యవసర పరిస్థితి ఏర్పడినప్పుడు రైల్వే సిబ్బంది మౌలిక సదుపాయాల యొక్క మొత్తం అత్యవసర ప్రతిస్పందన చట్రాన్ని సంసిద్ధతను బలోపేతం చేయడం ఈ వ్యాయామం యొక్క ప్రధాన ఉద్దేశ్యమని సంబంధిత ఉన్నతాదికారులు తెలిపారు.

# తాడిపత్రికి వెళ్లనున్న మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

## వస్తే అడ్డుకుంటా: జెసి ప్రభాకర్ రెడ్డి

### జిల్లా పోలీసు అధికారుల స్పందన పై ఉత్కంఠ



ఎస్పీ కార్యాలయం వద్ద విలేకరులతో మాట్లాడుతున్న వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

**అనంతపురం, మే 6,(ప్రభాతవార్త బ్యూరో)** అనంతపురం జిల్లా తాడపత్రి పట్టణంలోని తన నివాసానికి కుటుంబ సభ్యులతో కలిసి వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఈనెల 8 వతేదిన వెళ్లేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు అనంతపురం డిఐజి, అనంతపురం ఎస్పీలకు మెయిల్స్ ద్వారా, వాట్సాప్ ద్వారా సమాచారం ఇచ్చినట్లు తెలియ వచ్చింది. తాడపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడపత్రి పట్టణము, తాడపత్రి నియోజకవర్గంలో వెళ్లేందుకు షరతులతో కూడిన అనుమతిని ఇటీవల రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన విషయం తెలిసిందే. ఐదు వాహనాలకు మించి వెళ్లరాదని, అంతకంటే మించి వెళితే తాడపత్రి సబ్ డివిజనల్ అధికారుల అనుమతి తీసుకోవాలని , తాడపత్రి కి వెళ్లేందుకు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని తదితర చర్యలపై రాష్ట్ర హైకోర్టు ఆదేశాలిచ్చింది. ఇరువర్గాల వాదన తర్వాత హైకోర్టు ఆదేశాలిచ్చింది. రాష్ట్ర హైకోర్టు ఆదేశాలు మేరకు సోమవారం జిల్లా ఎస్పీ జగదీష్ ని కలిసి తాడపత్రి కి వెళ్ళాలని మా ఎమ్మెల్యే పెద్దారెడ్డి భావించారు.. ఈనెల తొమ్మిదో తేదీన ఉరవకొండ ప్రాంతంలో హంద్రీనీవా కాలువ పరిశీలించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వస్తుండడంతో తగిన ఏర్పాట్లు చేసేందుకు జిల్లా కలెక్టర్ తో కలిసి జిల్లా ఎస్పీ ఉరవకొండ ప్రాంతానికి వెళ్ళినట్లు సమాచారం. అందులో భాగంగా మంగళవారం జిల్లా ఎస్పీని కలిసేందుకు మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి ఎస్పీ క్యాంప్ ఆఫీస్ కి వెళ్లారు. అయితే జిల్లా ఎస్పీ కార్యాలయం కే జిల్లా ఎస్పీ వస్తారని అధికారులు సమాచారం ఇవ్వడంతో వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి, ఇతర వైసీపీ నాయకులతో కలిసి మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయం కు వెళ్లారు.. అయితే అక్కడ కొద్దిసేపు వెయిట్ చేసినా జిల్లా ఎస్పీ కార్యాలయం కు రాకపోవడంతో జిల్లా అడిషనల్ ఎస్పీ నీ మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి, వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరాముడు కలిసి పరిస్థితిని వివరించి, రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులు అందజేసి వచ్చినట్లు సమాచారం..

కాగా జిల్లా ఎస్పీ కార్యాలయం బయట వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి, తాడపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి విలేకరులతో మాట్లాడారు. వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ తాడిపత్రికి వెళ్లేందుకు వీలుగా హైకోర్టు ఉత్తర్వులు అందజేసేందుకు తాము జిల్లా ఎస్పీ కార్యాలయానికి వచ్చినట్లు చెప్పారు.

# రాష్ట్ర వ్యాప్తంగా ఇ - శ్రమ్ పోర్టల్‌లో కార్మికుల నమోదు ప్రక్రియ వేగవంతం

### అమరావతిలో ఫ్యాక్టరీస్ డిపార్ట్మెంట్ వెబ్ సైట్, లేబర్ డిపార్ట్‌మెంట్ వెబ్ సైట్ ను ప్రారంభించిన కార్మిక మంత్రిమంత్రి సుభాష్

**విజయవాడ,మే6,ప్రభాతవార్తప్రతినిధి:** మ్యాన్ పవర్ ఏజెన్సీలు అవకతవకలను ఇక ఎట్టి పరిస్థితులలో ఉపేక్షించేది లేదని ఏపీ కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. అమరావతిలో కార్మిక అండ్ ఫ్యాక్టరీల శాఖల అధికారులతో సమావేశమైన మంత్రి మ్యాన్ పవర్ ఏజెన్సీల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏజెన్సీల కింద పనిచేస్తున్న సిబ్బందికి కనీసం వేతనాలు కూడా చెల్లించకుండా ఇబ్బందులు పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. కొంతమంది కాంట్రాక్టర్లు మ్యాన్ పవర్ కింద పని చేస్తున్న కార్మికులకు పీఎఫ్ లు కూడా కట్టడం లేదని మంత్రి ఆరోపించారు. ఫ్యాక్టరీస్ డిపార్ట్మెంట్లో ప్రమాదాలను నివారించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని దీనిలో భాగంగానే థర్డ్ పార్టీ ఆడిట్లో ఏజెన్సీలకు అనుభవం ఉండి, అర్హతలు ఉండి కంప్యూటర్ ద్వారా కేటాయింపులు చేసి చెప్పే విధంగా ప్రతి ఏజెన్సీ ఉండాలని అధికారులను ఆదేశించారు. ముందుగా లేబర్ డిపార్ట్మెంట్ వెబ్ సైట్ తో పాటు ఫ్యాక్టరీస్ డిపార్ట్‌మెంట్ వెబ్ సైట్ ను మంత్రి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 86 లక్షల మంది కార్మికులు వివిధ రంగాలలో పనిచేస్తున్నారని వారి అభివృద్ధికి కూటమి కట్టుబడి ఉందని చెప్పారు. కష్టజీవులుగా చెప్పబడే కార్మికులను గత ప్రభుత్వం తీవ్రంగా మోసం చేయడంతో పని లేక రోడ్డున పడిన పరిస్థితులు కూడా ఉన్నాయని మంత్రి అన్నారు. ముఖ్యంగా గత సీఎం జగన్మోహన్ రెడ్డి అన్ని రంగాల్లో కార్మికులను అణచివేతకు గురిచేశారని చెప్పారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పుడిప్పుడే కార్మికుల జీవనస్థితిగతులు మెరుగుపడుతున్నాయని చెప్పారు.

ప్రధానంగా భవన నిర్మాణ కార్మికులు ఉచిత ఇసుకతో ప్రతిరోజు ఉపాధి పొందుతూ రెట్టింపు ఆనందంతో ఉన్నారనిచెప్పారు. ఇక అధికారులు ప్రభుత్వం కార్మికుల కోసం అందజేస్తున్న ప్రతి పథకాలపై కార్మికులకు అవగాహన పెంచాలన్నారు. చంద్రన్న బీమాలో ప్రతి కార్మికుడు నమోదయ్యేలా చూడాలన్నారు.

# మసీదులతో సంబంధాలు తెగుతున్నాయి! మహిళా విద్యతోనే వికాసం సాధ్యం: ముఫ్తి అహమదుల్లా నిసార్



మసీదులో మాట్లాడుతున్న హైదరాబాదుకు చెందిన ముఫ్తి అహమదుల్లా నిసార్

**శ్రీకాళహస్తి,మే 6 ప్రభాతవార్త** నేడు ముస్లిం సమాజం ఎదుర్కొంటున్న సవాళ్ళకు సమాధానం ముస్లింలకు మసీదులతో సంబంధాలు తెగుతున్నాయి.అ ందుకే నేడు పలు సవాళ్ళను ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని హైదరాబాదుకు చెందిన ముస్లిం మత గురువు ముఫ్తి అహమదుల్లా నిసార్ అన్నారు. మంగళవారం ఉదయం నుంచి ఆయన మస్జిదే ఖుబా, మహిళల మదరసా నిస్వాన్, జామియా మస్జిద్‌లో ఎడతెరపిలేని సమావేశాలు నిర్వహించారు. శ్రీకాళహస్తిలోని జమియతే ఉలమ జిల్లా అధ్యక్షులు ముఫ్తినయిం సాహెబ్ పర్యవేక్షణలో కార్యక్రమాలను ఏర్పాటు చేసారు. రోజు రోజుకు కనుమరుగౌతున్న ఆధ్యాత్మిక చింతనపై యువకులను,మహిళలను చైతన్య పరచుటకు కార్యక్రమాలను ఏర్పాటు చేసారు.

పాలక కమిటిలు చొరవ తీసుకోవాలి:
మస్జిదే ఖుబాలో పట్టణంలోని 16 మసీదులకు సంబంధించిన ప్రముఖులు,ముఖ్యులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారికి పలు సూచనలు చేసారు. ముఖ్యంగా ఏ ప్రాంతంలోని మసీదుల వారు ఆ ప్రాంతంలో జమాత్ కార్యక్రమాలను పకడ్బందిగా నిర్వహించాలన్నారు. ఆధ్యాత్మిక చింతన కు సంబంధించి ప్రతి రోజూ యువకులకు చైతన్య పరచే కార్యక్రమాలను ఏర్పాటు చేయాలన్నారు.ఇందుకు ఆయా మసీదుల కమిటీలు చొరవ చూపాలన్నారు.ఆయా ప్రాంతాల్లోని సామాజిక విద్యను అందిస్తున్న మదరసాలకు తమ పిల్లలను కనీసం రోజులో ఒక గంట అయినా వెళ్ళి సంప్రదాయ విద్యను అభ్యసించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటింటికి వెళ్ళి తల్లిదండ్రులను చైతన్యపరచి అరబ్బి చదువుకునేందుకు శ్రద్ధ కల్పించాలన్నారు. వేసవి సెలవుల్లో అయినా తమ పిల్లలకు సంప్రదాయ విద్యను నేర్పించుటకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సంప్రదాయ విద్యను పిల్లలు నేర్చుకుంటే వారు తప్పక నమాజు మీద శ్రద్ధ కల్గి ఉంటారన్నారు.దాంతో మసీదులు కళ కళ లాడుతాయని వివరించారు.

మహిళా విద్యతోనే సంసారాలు సుఖవంతం:
నేడు మసీదులు వెల వెల బోవటానికి కారణం మహిళకు సంప్రదాయ విద్య లేకపోవటమే అని ముఫ్తి అహమదుల్లా నిసార్ మహిళల మదరసా నిస్వాన్‌లో పిలుపు నిచ్చారు. పట్టణంలోని 16 మసీదుల పరిధిలోని మహిళా విద్యార్థులు, పలువురు మహిళలు ఇక్కడ విద్యను అభ్యసిస్తున్నారు. వారినుద్దేశించి ముఫ్తి మాట్లాడుతూ మన సమాజంలో మహిళలు నిరక్షరాస్యులైనందువల్ల కుటుంబంలో ప్రేమ, అప్యాయతలు, న వాకారం కొరవడ్డాయన్నారు. మన ప్రవక్తలు కుటుంబంలో ఎంతో సఖ్యతగా ఉండేవారని కానీ నేడు సంపాదన ముసుగులో మహిళలు కుటుంబ బాధ్యతలను నిర్వహించటంలో దూరమౌతున్నారన్నారు. ఏకుటుంబంలో అయితే మహిళలు సంప్రదాయాలు, విద్యపై చైతన్యం కల్గి ఉంటారో ఆ కుటుంబం ప్రశాంత వాతావరణంలో సాగుతుందన్నారు. శ్రీకాళహస్తిలోని జామియా మస్జిద్‌లో వందలాది మంది పాల్గొన్న సమావేశంలో ముఫ్తీ అహమదుల్లా నిసార్ మాట్లాడుతూ నేడు మనం ఎటు వెళుతున్నామో ఒక సారి అవగాహన కల్పించుకోండి. మసీదు పక్కనే ఇళ్ళు కాని మసీదులు వెల వెల బోతున్నాయి.

# శ్రీవారిమెట్టుమార్గంలో దివ్యదర్శనం టోకెన్లుజారీ

### - టిటిడి ఇఒశ్యామలరావు, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి

**తిరుమల,మే 6ప్రభాతవార్తప్రతినిధి:** దేశం నలుప్రాంతాల నుండి ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి తిరుమలకు వచ్చే భక్తుల్లో కాలినడకన శ్రీవారిమెట్టుమార్గంలో చేరుకునే వారికి టోకెన్లు జారీకౌంటర్లను పెంచేందుకు చర్యలు తీసుకుంటామని టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. శ్రీవారిమెట్టుమార్గంలో భక్తులకు అవసరమైన సౌకర్యాలు మెరుగ్గా కల్పించేందుకు భక్తుల నుండి అభిప్రాయాలు, సూచనలు తీసుకుంటామని చెప్పారు. తిరుపతి నుండి చంద్రగిరి నుండి శ్రీవారిమెట్టుకు చేరుకునే భక్తులు ఆటోడ్రైవర్లు, ట్యాక్సీడ్రైవర్ల నుండి దోపిడీకి గురికాకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. భక్తులు కాలినడకన సాఫీగా టోకెన్ అందుకుని తిరుమలకు వచ్చేలా ఏర్పాట్లుచేపడతామన్నారు. మంగళవారం మధ్యాహ్నం శ్రీవారిమెట్టుమార్గాన్ని టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి, జెఇఒ వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, విఎస్‌ఒలు ఎస్వీవిరామ్‌కుమార్, సురేంద్ర,సిఇ సత్యనారాయణ, ఎస్‌ఇలు వెంకటేశం, మనోహర్‌తో కలసి పరిశీలించారు. శ్రీవారి దర్శనంకోసం శ్రీవారిమెట్టుమార్గంలో నడచివచ్చే భక్తులు ఉచిత టోకెన్లు పొందేందుకుఅసౌకర్యానికి గురవుతున్నారని ,దీనిపై మరిన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఆటోడ్రైవర్లు తమ స్వప్రయోజనాలకోసం భక్తులను నమ్మించి అధిక ఛార్జీలు దోపిడీచేస్తున్నారని ఫిర్యాదు అందిందన్నారు. భక్తులకు పరిష్కారాలను కనుగొని తిరుపతి నుండి ఉచితంగా మరిన్ని ఉచిత బస్సులు నడపడంతోబాటు అదనపు కౌంటర్లు ఏర్పాటు చేస్తామన్నారు. భక్తుల నుండి అభిప్రాయాలతోబాటు వారి సూచనలు తీసుకుని మరింత పారదర్శకంగా సేవలందించేలా చూస్తామని ఇఒ,అదనపు ఇఒ తెలిపారు. తిరుమలకు 25వేలమందికిపైగా భక్తులు కాలినడకన చేరుకుంటుంటే శ్రీవారిమెట్టుమార్గం లోనే 10వేలమంది వరకు భక్తులు వస్తున్నట్లు తెలుస్తోంది.

# ఘాట్‌రోడ్డు మూసివేత - కనకదుర్గానగర్ మీదుగా ఇంద్రకీలాద్రికి భక్తులు

**ఇంద్రకీలాద్రి, మే 6, ప్రభాతవార్త** దుర్గమ్మ ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనుల నిమిత్తం ఈనెల 6 నుండి 8 వరకు ఘాట్‌రోడ్డు మూసివేస్తున్నట్లు ఇఒ కె రామచంద్రమోహన్ ప్రకటించిన నేపథ్యంలో మంగళవారం తొలిరోజు సీతమ్మవారి పాదాలు, పున్నమిఘాట్ వద్ద నుండి ప్రత్యేకంగా దేవస్థానం వారు ఏర్పాటు చేసిన వాహనాల్లో భక్తులను కనకదుర్గానగర్ మీదుగా దుర్గమ్మవారి ఆలయానికి చేర్చారు. ఘాట్‌రోడ్డుపై కొండచరియలకు మెష్ వేస్తున్న సందర్భంగా భక్తులు కనకదుర్గానగర్ నుండి దుర్గమ్మవారి ఆలయానికి చేరుకోవాలన్నారు. భక్తులు దేవస్థానంవారు ఏర్పాటు చేసిన ఉచిత బస్సుల ద్వారా ఆలయానికి చేరుకున్నారు. అలాగే విశాఖ, చెన్నై నుండి వాహనాల ద్వారా వచ్చేవారు తమ వాహనాలను సీతమ్మవారి పాదాల వద్ద పార్కింగ్ చేసుకుని అక్కడినుండి ఉచిత బస్సులో ఆలయానికి చేరుకున్నారు. హైదరబాద్ మార్గం నుండి వచ్చేవారు పున్నమి ఘాట్ వద్ద తమ వాహనాలు పార్కింగ్ చేసుకుని అక్కడినుండి దేవస్థానం వారి ఉచిత బస్సుల్లో ఆలయానికి చేరుకున్నారు.

**దుర్గమ్మవారి సేవలో విహెచ్‌పి దేశాధినేత:** దుర్గమ్మవారిని విహెచ్‌పి భారత అధ్యక్షులు అలోక్ కుమార్ దర్శించుకున్నారు. ఆయనకు దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించిన తదుపరి వేదపండితులు ఆశీర్వచనాలందించారు.



విహెచ్‌పి భారతదేశాధ్యక్షుడు అలోక్ కుమార్‌కు దుర్గమ్మవారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

# రైలు భద్రతపై రాజీపడే ప్రసక్తే లేదు

### జిఎం అరుణ్ కుమార్ జైన్

**గుంతకల్లు రైల్వే,మే 6,ప్రభాతవార్త** రైల్వే భద్రతా నిబంధనలను తూచ తప్పకుండ పాటించే విషయంలో ఎలాంటి రాజీ పడే ప్రసక్తే లేదని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ ఉద్ఘాటించారు. తెలుగు రాష్ట్రాల రైల్వే జోనల్ ప్రధాన కార్యాలయమైన రైల్ నిలయంలో మంగళవారం రైల్వే భద్రతా సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన అదనపు జీఎం నీరజ్ అగర్వాల్, జీఎం కార్యదర్శి మల్లాది శ్రీనివాస్ ఆయా కీలక విభాగాలకు చెందిన సంబంధిత ప్రిన్సిపల్ ఉన్నతాధికారులతో కలిసి భద్రతాపై సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని లెవెల్ క్రాసింగ్ గేట్ల వద్ద ప్రామాణిక భద్రతా విధానాలను ఖచ్చితంగా పాటించాలని, రైలు కార్యకలాపాలలో భద్రతను నిర్ధారించాలని కోరారు. సికింద్రాబాద్,హైదరాబాద్,విజయవాడ,గుంతకల్లు, గుంటూరు, నాందేడ్ డిఆర్‌ఎంలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నా న్నరు. రైలు కార్యకలాపాల భద్రతను నొక్కి చెబుతూ, రైలు కార్యకలాపాలలో సమన్వయాన్ని కచ్చితంగా పాటించాలని రైళ్లను నడుపుతున్నప్పుడు అన్ని భద్రతా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రైళ్ల రోడ్డు ప్రయాణికుల భద్రతను నిర్ధారించడానికి జోన్‌వ్యాప్తంగా లెవెల్ క్రాసింగ్ గేట్ల వద్ద ప్రామాణిక భద్రతా ప్రోటోకాల్‌లను కచ్చితంగా పాటించాలని ఆయన సిబ్బంది/అధికారులను ఆదేశించారు.

# మున్నేరు ఆయకట్టుకు నిధులు మంజూరు చేయాలి

### - మంత్రి రామానాయుడుకు ఎమ్మెల్యే రాజగోపాల్ వినతి

**జగ్గయ్యపేట, మే 6, ప్రభాతవార్త :** మునేరు పాత ఆనకట్ట, మునేరు కాల్వలు, కాచవరం కాల్వ మరమ్మతులకు నిధులు మంజూరు చేయకుంటే మొత్తం 22,146 ఎకరాల ఆయకట్టు ఎడారిలా మారిపోయే ప్రమాదం ఉందని, ప్రభుత్వం ద్వారా నిధులు విడుదలకు, పనుల నిర్వహణకు అనుమతులివ్వాలని శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్ విజ్ఞప్తిచేశారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట అసెంబ్లీ పరిధిలోని వత్సవాయి మండలం పోలంపల్లి గ్రామంలోగల మునేరు ప్రాజెక్టుకు, జగ్గయ్యపేట మండల పరిధిలోని కాచవరం కాల్వల నిర్వహణ, మరమ్మతులకు నిధులు మంజూరు చెయ్యాలని టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ ఏపి జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు మంగళవారం వినతి పత్రం సమర్పించారు.

మంత్రి రామానాయుడు పుట్టిన రోజు సందర్భంగా తొలుత శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే రాజగోపాల్ తదనంతరం గత 2024 సెప్టెంబర్ వరదల కారణంగా దెబ్బతిన్న మునేరు పాత ఆనకట్ట మరమ్మతులు, కాచవరం కాల్వ మరమ్మతులు నిమిత్తం నిధులు మంజూరు చెయ్యాలని మంత్రితోపాటు ప్రభుత్వ కార్యదర్శిని కోరారు. 1894-1898లో నిర్మాణమైన మునేరు ఆనకట్ట ద్వారా 50 కిలోమీటర్ల పొడవునా వత్సవాయి, పెనుగంచిప్రోలు, నందిగామ మండలాల్లోని 24 గ్రామాల్లో 16,427 ఎకరాలు సాగు అవుతుందన్నారు. గత ఏడాది సంభవించిన వరదల కారణంగా కాల్వలకు పలుచోట్ల గండ్లు పడ్డాయని యుద్ధప్రాతిపదికన కొంతమేర గండ్లు పూడ్చి సవరించటం జరిగిందనా న్నరు.

# తిరుమల సమాచారం

## గజవాహనంపై పరిణయమండపానికి..

### - కన్నులపండువగా పద్మావతి పరిణయోత్సవం

**తిరుమల,మే 6ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలోని నారాయణగిరిఉద్యానవనాల్లో ప్రత్యేకంగా నిర్మించిన శ్రీనివాసుని పరిణయమండపంలో పద్మావతిపరిణయోత్సవాలు కన్నులపండువగా మొదలయ్యాయి. మూడురోజులు జరిగే ఈ ఉత్సవాల్లో తొలిరోజు మంగళవారం సాయంత్రం శ్రీదేవిభూదేవిలతో కలసి మలయప్పస్వామి గజవాహనంపై,తిరుచ్చిలపై వేర్వేరుగా ఆలయంనుండి ఉద్యానవనాలకు మంగళవాయిద్యాల నడుమ వేంచేశారు. వరుణదేవుడు కరుణించగా చిరుజల్లులు పడుతుండగా చల్లటి ఆహ్లాదకరవాతావరణంలో పరిణయోత్సవాలు ఆరంభమయ్యాయి. వైకుంఠం నుండి భూలోకానికి శ్రీమహావిష్ణువు శ్రీనివాసుడుగా వేంచేసిన తొలిరోజుల్లో నారాయణవనంలోని పద్మావతిదేవిని వివాహమాడిన ఘట్టాన్ని తలపిస్తూ తిరుమలలో మూడురోజులు పద్మావతిపరిణయోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. కల్యాణవేదిక వద్ద ఆలయ అర్చకులు, అధికారులు ప్రత్యేకంగా ఫల,పుష్పాలతో తీర్చిదిద్దిన కల్యాణమండపం వేదికపై స్వామిఅమ్మవార్లను కొలువుదీర్చారు. ఆగమోక్తంగా కల్యాణఘట్టాన్ని జరిపించారు. కొలువు,ఎదుర్కోలు, పూలబంతులాట ,నూతన వస్త్రాలు ధరింపజేశారు. భక్తులు కన్నులపండువగా వీక్షించి ముగ్ధులయ్యారు. అన్నమాచార్యకళాకారులు అలపించిన సంకీర్తనలు భక్తులను ఆకట్టుకున్నాయి.అక్కడ నుండి మంగళవాయిద్యాల నడుమ స్వామిఅమ్మవార్లు తిరిగి ఆలయానికి చేరుకోవడంతో పరిణయోత్సవాలు తొలిరోజు ముగిశాయి. పరిణయోత్సవ మండపాన్ని వివిధ రుచుల ఫలాలు, సువాసనలు వెదజల్లే రంగురంగుల పుష్పాలతో అలంకరించి,శోభాయమానంగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ, పారుపత్తేదార్ హిమత్‌గిరి, విఎస్‌ఒలు ఎస్వీవిరామ్‌కుమార్, సురేంద్ర, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, అర్చకులు పాల్గొన్నారు.

## ఎస్పీడిసిఎల్ డైరెక్టర్లుగా అయూబ్‌ఖాన్, గురవయ్య

### - వినియోగదారులకు మెరుగైన సేవలందిస్తాం

**తిరుపతి,మే 6ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ దక్షిణప్రాంత విద్యుత్ పంపిణీసంస్థ (ఎస్‌పిడిసిఎల్)డైరెక్టర్లుగా పి.అయూబ్‌ఖాన్, కె.గురవయ్యలు నియమాకమయ్యారు. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర ఇంధనశాఖ ఉత్తర్వులు జారీచేసింది. ఏపిఎస్‌పిడిసిఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ హోదాలో ఈ ఏడాది ఏప్రిల్ 30న అయూబ్‌ఖాన్ పదవీవిరమణ పొందారు. ఈయన్ను తాజాగా డైరెక్టర్ ప్రాజెక్ట్సుకు, గత ఏడాది మేనెలలో పదవీవిరమణ పొందిన కె.గురవయ్యను డైరెక్టర్ టెక్నికల్‌గా నియమిస్తూ ప్రభుత్వంఉత్తర్వులు జారీచేసింది. నేడు వారివురూ బాధ్యతలు చేపట్టనున్నారు

## తిరుపతిలో బుగ్గమఠం భూములు కబ్జానే!

### - నిర్ధారించిన ప్రభుత్వ రెవెన్యూ సర్వేఅధికారులు

**తిరుపతి,మే 6ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి ఎంఆర్‌పల్లి సమీపంలోని బుగ్గమఠంభూములు ఆక్రమణకు గురయ్యాయని రాష్ట్రప్రభుత్వ సర్వే అధికారులు నిర్ధారించారు. ఆక్రమణల్లోని భూములు 14.49 ఎకరాల్లో 3.88 ఎకరాలు మాజీమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అక్రమణల్లో ఉన్నట్లు తేల్చారు. దీనిపై గతంలోనే విజిలెన్స్ అధికారులు ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. తిరుపతిలోని బుగ్గమఠంలో ఆరు సర్వేనంబర్లలో తమ మఠానికి చెందిన 14.49 ఎకరాలు భూమి ఉందని, వాటికి హద్దులు తెలపాలంటూ తిరుపతి అర్బన్ తాశీల్దార్‌కు బుగ్గమఠం ఇఒ వెంకటేశ్వర్లు వినతిపత్రం ఇచ్చారు.దీనిపై నాలుగురోజుల క్రిందట సర్వే అధికారులు ఆ స్థలంలో సర్వేపూర్తిచేశారు. దీంతో బుగ్గమఠం ఆక్రమణకు గురైందని తేల్చారు. మరీ రానున్న రోజుల్లో మాజీమంత్రిపై చర్యలకు ఉపక్రమిస్తారా అనేది చూడాల్సిందే.

# ఇక చేనేతకు స్వర్ణయుగం

### రాష్ట్ర జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత

**కర్నూలు, మే 06, ప్రభాతవార్త :** మన ప్రభుత్వంలో చేనేతలకు స్వర్ణయుగం వచ్చిందని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. మే ఒకటవ తేదీన నెల్లూరు జిల్లాలో 175 నియోజకవర్గాలకు ఒకటి చొప్పున 175 ఎం ఎస్ ఎం ఈ పార్కులకు వర్చువల్ గా భూమి పూజ నిర్వహించిన సందర్భంగా... మంగళవారం ఎమ్మిగనూరు మండలం బనవాసి లో ఎంఎస్‌ఎంఈ పార్కు నిర్మాణానికి రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్, రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి సవిత, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయనాగేశ్వర రెడ్డి, చేనేత జౌళి శాఖ కమిషనర్ రేఖా రాణి, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా భూమి పూజ నిర్వహించారు.. మంత్రి సవిత మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేనేతల సంక్షేమానికి కట్టుబడి ఉన్నారన్నారు. గత ప్రభుత్వం చేనేతలకు ఎటువంటి మేలు చేకూర్చలేదన్నారు... మంగళగిరిలో చేనేతలు పడుతున్న ఇబ్బందులు దగ్గరుండి చూసినందువల్ల తాను చేనేత జౌళి శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తనని పిలిచి చేనేతలను బాగా చూసుకోవాలని చెప్పారన్నారు.. మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం పవర్ లూమ్ కి 500 యూనిట్లు, హ్యాండ్లూమ్ కి 200 యూనిట్లు ఉచిత కరెంట్ అమలు పరుస్తున్నామన్నారు... అంతే కాకుండా క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి నెల ఒక్కొక్క చోట ఎగ్జిబిషన్ లను ఏర్పాటు చేసి వారికి సౌకర్యంగా అన్ని సదుపాయాలు కూడా ఏర్పాటు చేసి వారికి కావాల్సిన ఏర్పాట్లు కూడా చేస్తున్నామన్నారు....ముఖ్యమంత్రి చేసిన కృషి వల్ల రాష్ట్రానికి చాలా క్లస్టర్లు మంజూరు చేసి రూ.348 కోట్లు కేటాయించారన్నారు..చేనేతలకు లేటెస్ట్ డిజైన్ల శిక్షణ ఇచ్చేందుకు గాను స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లను ఏర్పాటు చేయబోతున్నామని, ఎమ్మిగనూరు లో కూడా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.. రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చేసిన కృషి వల్ల టెక్స్టైల్ పార్కు సాధ్యమయిందన్నారు. ఎంఎస్‌ఎంఈ పార్కు లో మొదటి దశలో 22 ఎకరాల్లో మూడు నెలల్లో మౌలిక సదుపాయాలు పూర్తి చేస్తామన్నారు.. మిగిలిన 50 ఎకరాలలో టెక్స్టైల్ రిలేటెడ్ యూనిట్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు... పారిశ్రామిక వాడకు ఎఫ్లుయెంట్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను కూడా ఇస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఎమ్మిగనూరు బ్రాండ్ వస్త్రాలకు మా సహకారం ఉంటుందని తెలిపారు. రిలయన్స్ కంపెనీ వారు కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్లు ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నారని మంత్రి తెలిపారు.

# నెల్లూరులో కొనసాగుతున్న హత్యల పరంపర

**నెల్లూరు క్రైమ్, మే 6, ప్రభాతవార్త:** నెల్లూరు నగరంలో గత నెల రోజులుగా హత్యల పరంపర కొనసాగుతూనే ఉంది. పోలీసు అధికారులు ఎన్ని రకాల చర్యలు తీసుకుంటున్నప్పటికీ శాంతి భద్రతలు మాత్రం అదుపులో ఉండడం లేదు. స్థానిక వేదయపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో అయ్యప్ప గుడి కూడలి సమీపంలో మంగళవారం మరో హత్య ఉదంతం వెలుగులోకి వచ్చింది. పోలీసు తెలిపిన సమాచారం మేరకు. ఉదయగిరి మండలం సర్వరాబాదుకు చెందిన గొల్లపల్లి చిన్నయ్య అలియాస్ వికాస్ (40) గత కొంతకాలంగా అయ్యప్ప గుడి కూడలి సమీపంలోని తన స్నేహితుని ఇంట్లో అద్దెకు ఉంటూ నగరంలో రియల్ ఎస్టేట్, ఫైనాన్స్ వ్యాపారం చేస్తున్నాడు. అతనితో పాటు వెంకటేశ్వర్లు మరో వ్యక్తి అదే ఇంట్లో ఉంటున్నాడు. సోమవారం రాత్రి బయట టిఫిన్ చేసి వచ్చిన ఇద్దరు ఇంటికి వచ్చి నిద్రకు ఉపక్రమించారు. చిన్నయ్య హాలులో నిద్రపోగా, వెంకటేశ్వర్లు గదిలో నిద్రపోయాడు. ఉదయం నిద్ర లేచి గదిలోంచి బయటికి వచ్చిన వెంకటేశ్వర్లు హాలులో విగతజీవిగా పడి ఉన్న చిన్నయ్యను గమనించి చుట్టుపక్కల వారికి, పోలీసులకు సమాచారం ఇచ్చాడు. సమాచారం తెలుసుకున్న నగర డి.ఎస్.పి సింధు ప్రియా, వేదయపాలెం ఇన్చార్జి సీఐ రోశయ్య సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. డాగ్స్ స్క్వాడ్, క్లూస్ టీం సభ్యులు సంఘటన జరిగిన ప్రదేశంలో ఆధారాలను సేకరించారు. చిన్నయ్య మృతి వార్త తెలుసుకున్న బంధుమిత్రులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. చిన్నయ్యకు నగరంలో కానీ, తన సొంత గ్రామంలో గానీ ఎవరితోనైనా విభేదాలు ఉన్నాయమోననే క్రమంలో పోలీసులు అనుమానిస్తున్నారు. మృతుడి సోదరుడు రాజా ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి వేదాయపాలెం పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

7-5Pg5exJ.qxd:7-5Pg5exJ.qxd 1/1/02 7:04 AM Page 1



# 22 మంది న్యాయమూర్తుల ఆస్తులు ఇవీ..


## సిజెఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా బ్యాంక్ ఖాతాలో రూ. 55.75 లక్షల ఎఫ్‌డిలు, పిపిఎఫ్ ఖాతాలో రూ. 1.06 కోట్లు, మూడు ఫ్లాట్లు



**న్యూఢిల్లీ, మే 6:** న్యాయ వ్యవస్థలో పారదర్శకతను పెంపొందించే లక్ష్యంతో తమ ఆస్తులను బహిర్గతం చేయడానికి సుప్రీంకోర్టుకు చెందిన 30 మంది సిట్టింగ్ న్యాయమూర్తులు అంగీకరించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో జడ్జిలు తమ ఆస్తుల వివరాలను తాజాగా స్వచ్ఛందంగా ప్రకటించారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా సహా 22 మంది న్యాయమూర్తులు తమ ఆస్తుల వివరాలను కోర్టు అధికారి వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. సిజెఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా తన బ్యాంకు ఖాతాలో రూ. 55.75 లక్షల ఫిక్స్‌డ్ డిపాజిట్లు ఉన్నట్లు వెల్లడించారు. పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పిపిఎఫ్) ఖాతాలో రూ. 1.06 కోట్లు ఉన్నట్లు తెలిపారు. అలాగే, సౌత్ ఢిల్లీలో ఒక త్రీబెడ్‌రూమ్ డిడిఎ ఫ్లాట్ ఉన్నట్లు తెలిపారు. దాన్ని ఆయన తన సోదరుడితో కలిసి కొనుగోలు చేసినట్లు చెప్పారు. తర్వాత 2,000లో దాన్ని ఫ్రీహోల్డ్‌గా మార్చారు. ఇక కామన్వెల్త్ గేమ్స్ విలేజ్‌లో రెండు పార్కింగ్ స్థలాలతో కూడిన ఫోర్‌బెడ్ రూమ్ ఫ్లాట్ ఉంది. ఈ ఫ్లాట్‌ను 2004లో తన తండ్రి నుంచి వారసత్వంగా పొందిన ఇంటి అమ్మకం ద్వారా వచ్చిన ఆదాయంతో 2019లో కొనుగోలు చేసినట్లు వివరించారు. వీటితోపాటు గురుగ్రామ్‌లోని సెక్టార్ 49లోని సిస్పాల్ విహార్‌లో కుమార్తెతో కలిసి కొనుగోలు చేసిన మరో ఫోర్‌బెడ్‌రూమ్ ఫ్లాట్ ఉంది. ఇందులో జస్టిన్ సంజీవ్ ఖన్నా వాటా 56 శాతం కాగా.. మిగిలింది 44 శాతం ఆయన కుమార్తెది. ఇక త్వరలో సిజెఐగా బాధ్యతలు చేపట్టనున్న జస్టిస్ బీఆర్ గవాయ్ సైతం తన ఆస్తుల వివరాలను బహిర్గతం చేశారు. తన బ్యాంకు ఖాతాలో రూ. 19.63 లక్షలు, పిపిఎఫ్ ఖాతాలో రూ. 6.59 లక్షలు ఉన్నాయని తెలిపారు. మహారాష్ట్రలోని అమరావతి, నాగ్‌పూర్‌లలోవారసత్వంగా వచ్చిన వ్యవసాయ భూములు, ముంబై, ఢిల్లీలో నివాస అపార్ట్‌మెంట్లు ఉన్నట్లు వెల్లడించారు. వీరితో పాటు పలువురు న్యాయమూర్తులు తమ ఆస్తుల వివరాలను వెల్లడించారు. ఢిల్లీ హైకోర్టు జడ్జీ జస్టిస్ యశ్వంత్ వర్మ అధికారిక నివాసంలో ఇటీవలే భారీ స్థాయిలో నోట్ల కట్టలు బయటపడిన అంశం వివాదాస్పదమైన విషయం తెలిసిందే. ఈ ఘటన తర్వాత సుప్రీం న్యాయమూర్తులు కీలక నిర్ణయం తీసుకున్నారు. తమ వ్యక్తిగత ఆస్తుల వివరాలను వెల్లడించేందుకు నిర్ణయించారు. పారదర్శకతతో పాటు ప్రజల్లో న్యాయ వ్యవస్థపట్ల విశ్వాసాన్ని నింపేందుకు ఈ చర్యకు పూనుకున్నారు. డిక్లరేషన్ ద్వారా ఆస్తులు వివరాలను వెల్లడించేందుకు న్యాయమూర్తులు ఏకగ్రీవంగా అంగీకరించారు.

ఏప్రిల్ ఒకటో తేదీన జరిగిన ఫుల్ కోర్టు మీటింగ్‌లో ఈ నిర్ణయం తీసుకున్నారు. భారత ప్రధాన న్యాయమూర్తికి తమ ఆస్తులు వివరాలను వెల్లడించేందుకు జడ్జీలు నిర్ణయించారు. తమ ఆస్తులను సుప్రీంకోర్టు అధికారిక వెబ్‌సైట్‌లో ప్రచురించేందుకు ప్రధాన న్యాయమూర్తితోసహా న్యాయమూర్తులందరూ ఆమోదం తెలిపారు. తమ ఆస్తులను బహిర్గతం చేయడానికి సుప్రీంకోర్టుకు చెందిన 30మంది సిట్టింగ్ న్యాయమూర్తులు అంగీకరించారు. ప్రస్తుతం 22 మంది జడ్జిలు తమ ఆస్తుల వివరాలను వెబ్‌సైట్‌లో పొందుపరిచారు.కాగా, గత సంప్రదాయాలకు పూర్తి భిన్నంగా సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇది భవిష్యత్తు న్యాయమూర్తులకు కూడా వర్తిస్తుంది. ఇక ప్రతి సంవత్సరం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు తమ ఆస్తుల వివరాలను వెల్లడించాల్సి ఉంటుంది.

గతంలో న్యాయమూర్తులు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ)కి తమ ఆస్తుల వివరాలు అందచేసేవారు. అది కూడా తప్పనిసరి కాదు. న్యాయమూర్తులు స్వచ్ఛం దంగా తమ ఆస్తులను బహిర్గతం చేసేవారు. కాగా, తాజా నిర్ణయానికి సంబంధించిన తీర్మానం ఇంకా కోర్టు వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ కాలేదు. ఇటీవల ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో మంటలు చెలరేగి కాలిపోయిన కరెన్సీ కట్టలు కనిపించటం తీవ్ర కలకలం రేపింది.



# అమెరికా నుంచి వెళ్తే 1000 డాలర్లు ఇస్తాం

## అక్రమ వలసదారులకు ట్రంప్ సర్కార్ కొత్త ఆఫర్

**వాషింగ్టన్, మే 6:** ఎలాంటి పత్రాలు లేకుండా అమెరికాలో ఉంటున్న వలసదారులకు ట్రంప్ సర్కార్ బంపర్ ఆఫర్ ప్రకటించింది. స్వచ్ఛందంగా యూఎస్ నుంచి వెళ్లాలని అనుకునే వలసదారులకు 1000 డాలర్లు ఇస్తామని పేర్కొంది.ప్రయాణ ఖర్చులు కూడా చెల్లిస్తామని హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ విభాగం ప్రకటించింది. స్వచ్ఛందంగా అమెరికా నుంచి వెళ్లాలని అనుకునే వారి ప్రయాణ ఖర్చులు కూడా తామే భరిస్తామని తెలిపింది. ఎవరైతే స్వచ్ఛందంగా వెళ్లాలని అనుకుంటారో, వారు సిబిపి హోమ్ యాప్ ద్వారా అధికారులకు ఆ విషయం తెలపాలని సూచించింది. ఇలా స్వచ్ఛందంగా వెళ్లేవారిని ఇమ్మిగ్రేషన్ అధికారులు నిర్బంధించడం, బహిష్కరించడం లాంటివి చేయరని పేర్కొంది.

మీరు అమెరికాలో చట్టవిరుద్ధంగా ఉంటే, స్వచ్ఛందంగా తిరిగి మీ స్వదేశానికి వెళ్లడం మంచిది. అప్పుడే మీరు అరెస్ట్ నుంచి తప్పించుకోగలుగుతారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ వాళ్లు ఇప్పుడు సిబిపి హోమ్ యాప్ ద్వారా అక్రమ వలసదారు లకు ఆర్థిక సాయం చేస్తోంది. ముఖ్యంగా వలసదారులు తమ స్వదేశానికి వెళ్లడానికి స్టైఫండ్ అందిస్తుందని డిహెచ్‌ఎస్ సెక్రటరీ క్రిస్టి నోయెమ్ ప్రకటించారు. డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్ష ఎన్నికల సమయంలోనే అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపుతానని చెప్పారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ దేశ చరిత్రలోనే అతిపెద్ద బహిష్కరణ ఆపరేషన్ ప్రారంభించారు. అయితే ఈ ప్రక్రియ చాలా క్లిష్టమైనది, అత్యంత ఖరీదైనది కూడా.

అందుకే రిపబ్లికన్ ప్రభుత్వం ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కోసం నిధులు పెంచాలని కాంగ్రెస్‌ను కోరు తోంది. 2025 జనవరి నుంచి ఇప్పటి వరకు మొత్తం 388 మంది భారతీయ పౌరులను అమెరికా బహిష్కరించింది. వారిలో 333 మందిని ఫిబ్రవరిలో మూడు వేర్వేరు విమా నాల్లో అమెరికా నుంచి భారత్‌కు పంపించింది. మిగిలిన 55 మంది భారతీయ పౌరులను వాణిజ్య విమానాల్లో పనామా ద్వారా పంపించారు అని భారత విదేశాంగ శాఖ సహాయమంత్రి కీర్తివర్ధన్ సింగ్ లోక్‌సభకు లిఖితపూర్వకంగా తెలియజేశారు.

# చిన్మయ కృష్ణదాస్ మళ్లీ అరెస్టు

## బంగ్లాలో వెల్లువెత్తిన హిందూ మైనార్టీల నిరసనలు

**ఢాకా, మే 6:** బంగ్లాదేశ్‌లో ఇస్కాన్ ప్రబోధకుడు చిన్మోయ్ కృష్ణదాస్‌ను మరోసారి అక్కడి పోలీసులు అరెస్టు చేశారు. మైనారిటీలను రక్షించాలని ఆందోళనలు చేపట్టి దేశ ద్రోహం కేసులో అరెస్టయిన చిన్మోయ్ కృష్ణదాస్‌కు ఇటీవలే బెయిల్ లభించింది. ఈ నేపథ్యంలో ఆయన్ను మళ్లీ పోలీసులు మరో కేసులో అరెస్ట్ చేసినట్లు సమాచారం. గతేడాది నవంబర్ 7న కోర్టు ప్రాంగణంలో న్యాయవాది సైఫుల్ ఇస్లాం అలీఫ్‌పై నిరసనకారులు దాడిచేసి, హత్య చేసిన కేసులో ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలోనే చిన్మోయ్ కృష్ణదాస్‌కు బెయిల్ మంజూరు చేయాలన్న హైకోర్టు ఉత్తర్వుపై అక్కడి సుప్రీం కోర్టు స్టే విధించినట్లు సమాచారం. కృష్ణదాస్‌పై నమోదైన కేసులపై వర్చువల్ విచారణ తర్వాత సోమవారం ఆయనను అరెస్ట్ చేయడానికి సుప్రీంకోర్టు అనుమతించింది. మిగిలిన కేసులపై మంగళవారం విచారణ జరగనుంది. బంగ్లాదేశ్‌లో ఇస్కాన్ ప్రచారకర్తగా పనిచేస్తున్న చిన్మయ్ కృష్ణదాస్ గతేడాది నవంబరులో చిట్టగాంగ్‌లో జరిగిన ఓ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ క్రమంలో బంగ్లాదేశ్ జెండాను ఉద్దేశించి పలు వివాదాస్పద వ్యాఖ్యలు చేసినట్లు అభియోగాలు వచ్చాయి. దీంతో నవంబరు 25న ఢాకా విమానాశ్రయంలో ఆయనను పోలీసులు అరెస్టు చేశారు.

అనంతరం జైలుకు తరలించారు. ఆయన తరఫున వాదనలు వినిపించేందుకు ఓ న్యాయవాది ప్రయత్నించగా, ఆయనపై ఆందోళనకారులు దాడి చేశారు. మరో సీనియర్ న్యాయవాది కేసును టేకప్ చేయగా, ఆయన పైనా కూడా బెదిరింపులకు పాల్పడ్డారు. దీంతో చిన్మయ్ కేసును వాదించేందుకు ఎవరూ ముందుకురాలేదు. చివరకు చిన్మయ్ భాగస్వామిగా ఉన్న సమ్మిళిత సనాతన జాగరణ్ జోతే అనే సంస్థ 11 మందితో లాయర్ల బృందాన్ని ఏర్పాటుచేసింది. ఈ క్రమంలోనే ఆయనకు ఊరట లభించింది. ఇటీవల కృష్ణదాస్‌కు బంగ్లాదేశ్ హైకోర్టు బెయిల్ మంజూరు చేయగా, తాజాగా మరోకేసులో అరెస్ట్ చేయడం జరిగింది. కాగా, షేక్ హసీనా ప్రభుత్వం కూలిపోయిన దగ్గరి నుంచి భారత్‌బంగ్లా మధ్య సంబంధాలు ఒడుదొడుకులు ఎదుర్కొంటున్నాయి. ఈ చిన్మయ్ కృష్ణదాస్ అరెస్టు కూడా అందుకు ఓ కారణమైంది.

# యుఎన్ కౌన్సిల్‌లో పాక్‌పై ప్రశ్నల వర్షం



**న్యూయార్క్, మే 6:** పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్ పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలపై ఐక్యరాజ్యసమితి భద్రతామండలిలో అంతర్గత చర్చ జరిగింది. అయితే ఇందులో పాక్‌కు సభ్యదేశాలు కఠిన ప్రశ్నలు సంధించినట్లు తెలిసింది. పహల్గాం ఉగ్రదాడిని దృష్టి మళ్లించేందుకు పాకిస్థాన్ కశ్మీర్ అంశాన్ని ప్రస్తావించగా భారత్ గట్టిగా బదులిచ్చింది. సభ్యదేశాలు కూడా పహల్గాం ఉగ్ర దాడిని ముక్తకంఠంతో ఖండించాయి. ఉగ్రదాడికి బాధ్యత ఎవరు వహిస్తారని సభ్య దేశాలు పాక్‌ను ప్రశ్నించినట్లు తెలిసింది. అలాగే ఉద్రిక్తతలు పెరిగేలా పాకిస్థాన్ వరుసగా క్షిపణి పరీక్షలు నిర్వహించడంపైనా నిలదీసినట్లు సమాచారం.ఐరాస సెక్యూరిటీ కౌన్సిల్‌లోని 15 సభ్య దేశాల్లో పాకిస్థాన్ ఒకటి. ఆ దేశం అభ్యర్థన పైనే ఈ సమావేశం జరిగింది. తన సభ్యత్వాన్ని అడ్డంపెట్టుకొని భారత్ వ్యతిరేక తీర్మానం చేయాలని తొలుత భావించింది. కానీ, ఈ ప్రయత్నాలు బెడిసికొట్టి దానికే ఎదురు క్లాస్ తీసుకొన్నాయి. దాదాపు గంటన్నర జరిగిన ఈసమావేశం ఎలాంటి నిర్ణయం, తీర్మానాలు లేకుండానే ముగిసింది. ఐక్యరాజ్యసమితి కూడా ఎలాంటి ప్రకటన చేయలేదు. ఇరుదేశాలు చర్చల ద్వారా శాంతియుత పరి ష్కారం తీసుకురావాలని భద్రతా మండలి సభ్య దేశాలు పిలుపునిచ్చాయని ఐరాస ప్రతినిధి మహమ్మది ఖిలారీ వెల్లడించారు. బహిరంగంగా అణు బెదిరింపులకు దిగుతున్న పాకిస్థాన్‌పైచాలా సభ్యదేశాలు ఆందోళన వ్యక్తం చేశాయి. ఇటీవల పాకిస్థాన్ క్షిపణి పరీక్షలు నిర్వహించడాన్ని కూడా ప్రశ్నించాయి. అది ఉద్రిక్తతలు పెంచి ప్రాంతీయ అస్థిరతకు దారి తీస్తుందని ఆందోళన వ్యక్తం చేశాయి. అదే సమయంలో భారత్ కుట్రపన్ని పహల్గాం తనకు తానే దాడి చేసుకొని ఫాల్స్‌ఫ్లాగ్ ఆపరేషన్ పాక్‌పై నిందలు మోపుతోందన్న వాదనలను కూడా సభ్యదేశాలు తోసిపుచ్చాయి. ఉగ్రదాడికి పాల్పడిన వారు జవాబుదారీగా ఉండాలంటూ తేల్చి చెప్పాయి.

పహల్గాం దాడిలో లష్కరే తోయిబా పాత్రను కూడా ఐరాస భద్రత మండలి సభ్య దేశాలు ప్రశ్నించాయి. అంతేకాకుండా ఉగ్రవాదులు మతం ఆధారంగా అమాయ ప్రజలను చంపడంపై ఆందోళన వ్యక్తం చేశాయి. అయితే పాకిస్థాన్ ఈ అంశాన్ని అంతర్జాతీయం చేద్దామనుకొంది. అయినా ఏ దేశమూ దానితో చేయి కలపలేదు. దీంతో ఏ తీర్మానం లేకుండానే సమావేశం ముగిసింది. చివరికి చైనా కూడా భేటీ అనంతరం ప్రెస్ స్టేట్‌మెంట్‌లో పాలుపంచుకోలేదు. భారత్‌తో ద్వైపాక్షిక చర్చల ద్వారానే సమస్యలను పరిష్కరించుకోవాలని పాక్‌కు చాలా దేశాలు సలహా ఇచ్చాయి. పాక్ తరఫున ఐరాస శాశ్వత ప్రతినిధి అసీమ్ ఇఫ్తికార్ అహ్మద్ హాజరయ్యారు. భద్రతా మండలి సభ్య దేశాల నుంచి కఠిన ప్రశ్నలు ఎదుర్కొన్న పాకిస్థాన్ ప్రతినిధి ఇఫ్తికార్ మాత్రం మేకపోతు గాంభీర్యం ప్రదర్శించారు. సమావేశంలో తమ లక్ష్యాలు నెరవేరాయని చెప్పారు.

# నిఘా హెచ్చరికలున్నా పహల్గాంకు అదనపు బలగాలు ఎందుకు పంపలేదు?

## ప్రధాని మోడీపై ఎఐసిసి చీఫ్ మల్లిఖార్జున్ ఖర్గే విమర్శలు

**రాంచి, మే 6:** పహల్గాం ఉగ్రదాడిపై మూడు రోజుల ముందే కేంద్రానికి ఇంటిలిజెన్స్ రిపోర్ట్ అందిందని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ఆరోపించారు. ఉగ్రదాడి జరుగుతుందని ఇంటిలిజెన్స్ వర్గాలు హెచ్చరికల వల్లే ప్రధాని మోదీ తన పర్యటనను రద్దు చేసుకున్నారని విమర్శించారు. ఇంటిలిజెన్స్ వర్గాలు ముందే హెచ్చరించినా పహల్గాంలో అదనపు బలగాలను ఎందుకుమోహరించలేదని కేంద్రాన్ని ప్రశ్నించారు. ఝార్ఖండ్ రాజధాని రాంచీలో జరిగిన సంవిధాన్ బచావో ర్యాలీలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలుచేశారు. పహల్గాం ఉగ్రదాడికి మూడు రోజుల ముందే ప్రధాని మోదీకి ఇంటిలిజెన్స్ రిపోర్ట్ అందిందని నాకు తెలిసింది. ఈ రిపోర్ట్ వల్లే ఆయన కశ్మీర్ పర్యటనను రద్దు చేసుకున్నారు. మీరు అక్కడికి వెళ్లడం మంచిది కాదని ఇంటిలిజెన్స్ ముందే హెచ్చరిస్తే అక్కడ



ఉన్న పర్యాటకులు, పౌరులు జాగ్రత్తల కోసం ఎందుకు సరైన చర్యలు తీసుకోలేదు. ఒకవేళ మీకు ముందు సమాచారం ఉంటే అదనపు బలగాను అక్కడికి ఎందుకు పంపించలేదు. ఏ నిర్ణయం తీసుకున్నా కాంగ్రెస్‌పార్టీ మద్దతు పార్టీలకన్నా దేశమే ముఖ్యమన్నఖర్గే, పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా ఎలాంటి నిర్ణయం తీసుకున్నా కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇస్తుందని చెప్పారు. ఇందిరా గాంధీ, మహాత్మా గాంధీ దేశం కోసం ప్రాణాలు అర్పించారని, సోనియా గాంధీ దేశం కోసం ఎంతో చేశారని గుర్తు చేశారు. సోనియా గాంధీ రెండు సార్లు ప్రధానమంత్రి పదవిని వదులుకున్నారని అన్నారు.

ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేయడమే మోడీ ప్రభుత్వ పాలసీ అని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ సామాజిక వర్గాల నుంచి ఉద్యోగాలను లాగేసుకుంటుందని విమర్శించారు. రిజర్వేషన్లపై ఉన్న 50శాతం కోటాను తొలగించేందుకు రాజ్యాంగ సవరణ చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన నాయకులను బెదిరించే చర్యలను మోడీ పాల్పడకూడదని తెలిపారు. తాము పేద ప్రజలు, గిరిజనుల అభివృద్ధి కోసం పోరాడుతున్నామని అన్నారు.

# గుజరాత్ భారీ వర్షాలకు 14 మంది మృతి

## 16 మందికి గాయాలు, మరో తుపాను ఉందని హెచ్చరిక

**అహ్మదాబాద్, మే 6:** ఉరుములు మెరుపులతో కూడిన అకాలవర్షాలు గుజరాత్‌ను అతలాకుతలం చేసాయి. ఇప్పటివరకూ 14 మంది చనిపోగా 16 మంది గాయాలపాలయ్యారు. 26 పశువులు కూడా చనిపోయినట్లు తేలింది. ఏడు ఇళ్లు ధ్వంసం అయ్యాయని అధికారులు వెల్లడించారు. ఐఎండి మరింతగా సంక్షోభం ఉంటుందని, ఉరుములు మెరుపులు పిడుగులతో కూడిన వర్షాలు తప్పవని హెచ్చరించింది. గంటకు 60 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని, మరికొన్ని రోజులపాటు ఇదే వాతావరణం ఉంటుందని చెప్పారు. గడచిన 24 గంటల్లో మరింత తీవ్రస్థాయిలో విజృంభించింది. మొత్తం 253 తాలూకాల్లో 168 తాలూకాలు ఈ అకాలవర్షాలకు దెబ్బతిన్నాయి. ఖేడా, గాంధీ నగర్, మెహసానా, వదోదర జిల్లాల్లో 25 నుంచి 40 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. దుమ్ము తుపానుకొన్ని చోట్ల ఇసుక దుమారం మరికొన్నిచోట్ల ఎక్కువగా పిడుగులతో కూడిన వర్షాలు కురిసాయి. మౌలికవసరులు భారీగా దెబ్బతిన్నట్లు తేలింది. భారీహోర్డింగ్‌లు కూలిపోయాయి. ఇళ్లు దెబ్బతిన్నాయి. దహోద్‌లోని లింఖేడాలో మరింతగా నష్టంజరిగింది. చెట్లుకూలి మీదపడటంతో నలుగురుచనిపోయారు. హోర్డింగ్‌లు పడటం వల్ల వాటికింద ఇద్దరు నలిగిపోయి మృతిచెందారు. మరో ముగ్గురు పిడుగుపాటుకు చనిపోయారు. మరో ఇద్దరు విద్యుదాఘాతంవల్ల చనిపోయినట్లు తేలింది.తమ ఇళ్లల్లో కొంత భాగం దెబ్బతినడం వల్ల ముగ్గురు చనిపోయారు. ఖేడా, వదోదర, అహ్మదాబాద్, దహోద్, ఆరవల్లి, ఆనంద్‌జిల్లాల్లోనే ఈ మరణాలు చోటుచేసుకున్నాయి. ఒక్క ఖేడా జిల్లాలోనే నలుగురుచనిపోయారు. ప్రతిపక్షనాయకుడు అమిత్ చావ్‌డా బిజెపి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు.ప్రకృతి వైపరీత్యాల్లో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని తేలింది. మృతుల కుటుంబాలకు 10 లక్షలచొప్పున పరిహారం ఇవ్వాలని డిమాండ్‌చేసారు. దెబ్బతిన్న పంటలకు పరిహారం ఇవ్వడంతోపాటు వారికి బీమా కల్పించాలని అత్యవసర హెల్ప్‌లైన్ నంబర్లు తెరవాలని డిమాండ్‌చేసారు. మరింతగా తుపాను వచ్చే ప్రమాదం ఉన్నందున రాష్ట్రంలోని రైతులకు తీవ్రనష్టం కలుగుతుందని రైతు నాయకుడు సాగర్ రాబారి హెచ్చరించారు.

# బయటిశక్తులే ముర్షిదాబాద్ అల్లర్లకు మూలం

## ప్రలోభాలకు లొంగవద్దన్న మమతా బెనర్జీ

**ముర్షిదాబాద్(బెంగాల్), మే 6:** అల్లర్లు, ఉద్రిక్తతలు, హింస చెలరేగిన ముర్షిదాబాద్‌ప్రాంతాల్లో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పర్యటించారు. బయటినుంచి వచ్చిన శక్తులే ఈ అల్లర్లను రెచ్చగొట్టారని ఆరోపించారు. ఎవరైతే ఈ అల్లర్లకు కుట్రలు పన్నారో వారందరినీ చట్టంముందుకు తెస్తామని మమతా హెచ్చరించారు. రాష్ట్రప్రజలు చీలికలకు పోకుండా సమైక్యంగా నిలవాలని ఆమె పిలుపునిచ్చారు. బిజెపి మత ఛాందసవాదంలో ఎవ్వరూ పడిపోవద్దని ఆమె పిలుపునిచ్చారు. ఆందోళనకారులు, కుట్రదారులు బెంగాల్‌కు చెందినవారు కాదని, వారంతా బయటినుంచి వచ్చారని, బిజెపిమాటవిని మీకుమీరే వేరుగా చీలిపోవద్దని ఆమె విజ్ఞప్తిచేసారు. బయటివ్యక్తుల మాటలు వినవద్దని ఆమె ముర్షిదాబాద్ పర్యటనలో పిలుపునిచ్చారు. బాబ్రి మసీదు కూల్చివేత సమయంలో కూడా ముర్షిదాబాద్‌లో ఎలాంటి అల్లర్లు జరగలేదన్నారు. వక్ఫ్‌సవరణ చట్టానికి వ్యతిరేకంగా ఎవ్వరూ హింసాత్మక నిరసనలకు పోవద్దని ఆమె సూచించారు. బెంగాల్‌లో ఈ చట్టాన్ని అమలుచేసే ప్రశ్నేలేదన్నారు. రెండు రోజులపాటు అల్లర్లు జరిగిన ముర్షిదాబాద్ ప్రాంతాల్లో ఆమె పర్యటించారు. తాను శాంతిని కోరుకుంటానని, పశ్చిమబెంగాల్ మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని అందుకు తాము నిరంతరం కట్టుబడిపనిచేస్తామన్నారు. ప్రజల్లో మతవిద్వేషాలను ఎందుకు భారీగా చొప్పిస్తున్నారని ఆమె బిజెపి నాయకులను విమర్శించారు. దేశరక్షణకోసం కాకుండా మతపరమైన ఉద్రిక్తతలను కేంద్రం కూడా ప్రోత్సహిస్తోందని ఆమె మండిపడ్డారు. ముందు మన సరిహద్దులను పరిరక్షించాలని మన మాతృభూమి పరిరక్షణకు ఎంతకైనా తెగించాల్సిందేనని ఆమె అన్నారు. పహల్గాం దాడుల్లో చనిపోయినవారి కుటుంబాలను ఆదుకోవాలని ఎలాంటి మురికిరాజకీయా లకు తావీయకుండా ఈదాడికి ప్రతీకారం తీర్చుకో వాల్సిందేనని ఆమె అన్నారు. అలాగే ముర్షిదా బాద్ నిరసనకారులపై బిఎస్ఎఫ్ కాల్పులుజరప డాన్ని కూడా ఆమె తీవ్రంగా వ్యతిరేకించారు.

# ‘మిసైల్ వార్’లో ఎవరి బలం ఎంత?

## భారత్‌తో పోలిస్తే దాయాది దేశం క్షిపణులు దిగదుడుపేనంటున్న నిపుణులు

**హైదరాబాద్, మే 6, ప్రభాతవార్త:** పహల్గాం ఉగ్రదాడి తరువాత భారత్, పాకిస్తాన్‌ల మధ్య ఉద్రిక్తత పరిస్థితులు రోజురోజుకు పెరిగి పోతుండడం తెలిసిందే. ఈ క్రమంలో భారత్ సైన్యాన్ని సర్వసన్నద్ధం చేస్తుండగా పాక్ ఒక అడుగు ముందుకేసి ఏకంగా క్షిపణులను ప్రయోగిస్తూ కవ్వింపులకు దిగుతోంది. ఈ నేపథ్యంలో మిస్సైల్ వార్‌లో భారత్, పాక్‌లలో ఏ దేశం సామర్థ్యం ఎంత అనే దానిపై పరిశీలించిన అంతర్జాతీయ రక్షణ రంగ నిపుణులు భారత్‌తో పోలిస్తే దాయాది దేశం క్షిపణులు దిగదుడుపేనని తేల్చేశారు. పాకిస్తాన్ మూడు రోజుల క్రితం అబ్దాలీ అనే బాలిస్టిక్ క్షిపణిని ప్రయోగించింది. సాయుధ దళాల యుద్ధ సన్నద్ధతను పరిశీలించే నిమిత్తం ఈ పరీక్ష నిర్వహించినట్లు పాక్ చెప్పుకుంది. భారత్‌ను ఈ క్షిపణి ద్వారా టార్గెట్ చేయగలమని పాక్ సైన్యాధికారులు తెలిపారు. పాక్ పరిశీలించిన అబ్దాలీ క్షిపణిని హత్ఫ్ 2 అని కూడా పిలుస్తారు. దీనిని పాక్ స్పేస్ రీసర్స్ కమిషన్ తయారు చేసింది. భూమిపై నుంచి ప్రయోగించే ఈ బాలిస్టిక్ క్షిపణి 450 కిలోమీటర్ల దూరంలోని ఉపరితల లక్ష్యాలను చేధిస్తుంది. ఇందులో అత్యాధునిత నావిగేషన్ వ్యవస్థ వున్నప్పటికీ అణువార్ హెడ్‌లను మోయగలిగే సామర్థ్యం దీనికి లేదు. దీంతో పాటు పాక్ వద్ద గల బాబర్ క్షిపణి 700 కిలోమీటర్లు, ఘజ్నవీ 300 కిలోమీటర్లు, షాహీన్ 2750 కిలోమీటర్ల దురం వరకు లక్ష్యాలను



చేధించగలవు. అయితే ఈ క్షిపణులు భారత నావిగేషన్, రాడార్ వ్యవస్థలను దాటుకుని భారత్‌లోకి రావడం అంత సులభం కాదని నిపుణులు అంటున్నారు. ఇక భారత్ వరకు వస్తే బ్రహ్మోస్, అగ్ని 5, ప్రళయ్, పృథ్వీ 2 క్షిపణులు పాక్‌లోని అన్ని నగరాలను నిమిషాల వ్యవధిలో తాకగలిగే సామర్థ్యం కలిగి వున్నాయి. ఇందులో అగ్ని 5 క్షిపణి ఎనిమిది వేల కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఐదు నుంచి పది నిమిషాల వ్యవధిలోనే చేధించగలదు. ఈ క్షిపణి టన్ను బరువు కలిగిన వార్ హెడ్‌లను మోసుకెళ్ల కలదు. భారత్ వద్ద వున్న అత్యంత శక్తివంతమైన ధీర్ఘశ్రేణి క్షిపణిగా దీనికి పేరుంది. ఇక సబ్‌మెరైన్ నుంచి ప్రయోగించకలిగే కే 4 ఎస్ఎల్‌బీఎం 3500 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను కూడా సులభంగా చేధించగలదు. ఈ క్షిపణితో అణుబాంబులను కూడా ప్రయోగించ వచ్చు. పాక్‌లో రక్షణ వ్యవస్థలు ఎక్కువగా వున్న రావల్పిండి, ఇస్లామాబాద్ నగరాలను ఈ క్షిపణి ఐదు నిమిషాల వ్యవధిలో ధ్వంసం చేయగలదు. దీని తరువా త సూపర్ సానిక్ క్రూయిజ్ క్షిపణి బ్రహ్మోస్ ధ్వనికి మూడు రెట్లు సమానమైన వేగంతో ప్రయాణించి శత్రుదేశ లక్ష్యాలను కచ్చితత్వంతో నాశనం చేయగలదు. దీంతో పాటు వెయ్యి కిలోమీటర్ల పరిధిలోని లక్ష్యాలను చేధించగల నిర్భయ్ శత్రుదేశాల రక్షణ వ్యవస్థల నుంచి తప్పించుకుని, ఆ దేశ రాడార్ వ్యవస్థల కళ్లుగప్పి లక్ష్యాలను తుత్తినీయలు చేయగలదు. ఇక ఉపరితల లక్ష్యాలను చేధించడల ప్రళయ్ పరిధి 150 కిలోమీటర్లు. ఇది శత్రు దేశ లక్ష్యాలను కచ్చితత్వంతో కూల్చగలదు. ఇక వైమానిక శక్తిలో భారత్ ముందు పాక్ దిగదుడుపే. భారత వైమానిక దళంలో విమానాల సంఖ్య 2229 వీటిలో యుద్ధ విమానాలు 513. ఇక పాక్ వద్ద వున్న యుద్ధ విమానాల సంఖ్య 328. భారత్ వద్ద రఫేల్, సుఖోయ్, మిగ్ విమానాలు వుంటే పాక్ వద్ద జె 17, ఎఫ్ 16 రకం యుద్ధ విమానాలు వున్నాయి.

# జర్మనీ ఛాన్సలర్‌పదవికి ఫ్రెడ్రిక్ మెర్జ్ విఫల యత్నం

## ఆరు ఓట్ల తేడాతో ఓటమి



**బెర్లిన్, మే 6:** రెండోప్రపంచ యుద్ధం తర్వాత జర్మనీలో జరిగిన ఓటింగ్‌లో కన్సర్వేటివ్‌నాయకుడు ఫ్రెడ్రిక్ మెర్జ్ పదో ఛాన్సలర్‌గా ఎన్నికయ్యేందుకు విఫలయత్నంచేసారు. కేవలం ఆరుఓట్ల తేడాతో మంగళవారం ఆయన ఓటమి చవిచూసారు. వాస్తవానికి ఆయన అత్యంత సునాయాసంగా గెలుస్తారన్న అంచనాలున్నాయి. దేశం మొత్తం కూడా ఇదే అంచనాతో ఉన్నారు. ఛాన్సలర్ పదవికి పోటీలో ఉన్న వ్యక్తి ఇప్పటివరకూ చరిత్రలో మొదటి బ్యాలట్‌లో ఎప్పుడూ ఓటమి చెందలేదు. రెండోప్రపంచ యుద్ధకాలంనుంచి కూడా అదే జరుగుతోంది. ఈ ఓటమితో స్టాక్ మార్కెట్లకు కూడా విఘాతం కలిగింది. జర్మనీ డాక్స్ 1.8శాతం క్షీణించింది. మెర్జ్‌కు 630 ఓట్లలో 316 ఓట్లు రావాల్సి ఉంది. అయితే ఆయన కేవలం 310 ఓట్లు మాత్రమే రాబట్టుకోగలిగారు. తన సంకీర్ణం పరిధిలో ఉన్న 328 ఓట్లను కూడా ఆయన రాబట్టుకోలేకపోయారు. ఓటింగ్‌మొత్తం రహస్య బ్యాలెట్ పద్ధతిలోజరిగింది. మెర్జ్ శిబిరం నుంచి ఎంతమంది ఎంపిలు ఫిరాయించారన్నది కూడా స్పష్టత రావడంలేదు. మెర్జ్ సంకీర్ణ కూటమి తన వామపక్ష నరకిస్టియన్ డెమొక్రటిక్ యూనియన్, బవేరియన్ సిస్టర్‌పార్టీ క్రిస్టియన్ సోషల్ యూనియన్‌ల ఆధ్వర్యంలోనే నడుస్తోంది. వీరితోపాటు సోషల్ డెమొక్రాట్లుకూడా కలిసారు. ప్రస్తుతం పదవినుంచి దిగిపోతున్న ఓలాఫ్ షోల్జ్‌పార్టీ సోషల్ డెమొక్రాట్లు కూడా ఈ సంకీర్ణ కూటమికి మద్దతునిచ్చారు. ఆరుఓట్లతో ఓటమితో ఇపుడు కూటమిలోని అన్ని పార్టీలు కూడా భేటీ అయి భవిష్యత్తుకార్యాచరణపై చర్చలు జరుపుతున్నారు.

మరోపక్క యూరోపియన్ యూనియన్ 27 దేశాల కూటమికి అధినేతగా కూడా మెర్జ్ కృషిచేస్తున్నారు. షోల్జ్ ప్రభుత్వం ఇందుకోసం విఫలయత్నం చేసింది. కొత్తప్రభుత్వం ఏర్పాటయ్యేంతవరకూ ఇపుడు షోల్జ్ కేర్‌టేకర్ ప్రభుత్వ పెద్దగా కొనసాగుతారు. ప్రపంచం మొత్తం సంక్షోభంలోకి పోతోందని, యూరోపియన్ కూటమికి పటిష్టమైన శక్తివంతమైన జర్మనీ అవసరం ఉందని మెర్జ్ ఈసందర్భంగా వెల్లడించారు.

# నేటి సాయంత్రం ఒకటవ పట్టణ పరిధిలో సివిల్ మాక్ డ్రిల్..

## అత్యవసర సమయాల్లో పౌరులు స్పందన పై అవగాహన.

## జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరేంధిర ప్రసాద్

విశాఖపట్నం , మే 06: ప్రభాతవార్త

అత్యవసర సమయాల్లో పౌరులు ఎలా స్పందించాలనే దానిపై అవగాహన కల్పించి, వారిని సమాయత్తపరిచేందుకు దేశవ్యాప్తంగా సివిల్ మాక్ డ్రిల్ నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు నేడు బుధవారం ఈ కసరత్తు జరగనుంది. ఇందుకు సంబంధించి అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు కేంద్ర హోంశాఖ ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో, మాక్ డ్రిల్ సన్నద్ధతపై మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరేంధిర ప్రసాద్ సమీక్ష సమావేశం నిర్వహించారు. మాక్ డ్రిల్ విజయవంతంగా నిర్వహించేందుకు అనుసరించాల్సిన విధివిధానాలపై వారికి స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ డ్రిల్‌లో భాగంగా నగరంలో ఒకటవ పట్టణ పరిధి క్వీన్ మేరీ పాఠశాల పరిసరాలలో సాయంత్రం 4 గంటలకు ఈ మాక్ డ్రిల్ నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా యుద్ధ వాతావరణం క్రియేట్ చేస్తారు. సైరన్ మోతలు, కరెంటు నిలిపివేత, పౌరుల తరలింపు వంటివి చేయనున్నారని తెలిపారు. యుద్ధం జరిగితే ఎలా తమను తాము రక్షించుకోవాలనే విషయంపై ప్రజలకు అవగాహన కల్పించనున్నారు. ఈ కసరత్తులో భాగంగా ప్రజలకు శిక్షణ, అవగాహన కల్పించడంపై సమీక్షలో ప్రధానంగా చర్చించారు.



వైమానిక దాడి హెచ్చరిక సైరన్ మోగినప్పుడు ఎలా పౌరులు స్పందించాలి, విద్యుత్ సరఫరా నిలిచిపోయినప్పుడు (బ్లాక్ అవుట్) తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రథమ చికిత్స కోసం ఇళ్లలో ఉంచుకోవాల్సిన అత్యవసర వస్తువులు, మందుల గురించి ప్రజలకు వివరించాలని సమావేశంలో సూచించారు. శత్రుదాడుల సమయంలో పౌరులు, విద్యార్థులకు స్వీయ రక్షణలో శిక్షణ ఇవ్వడం, క్రాష్ బ్లాక్ అవుట్ చర్యలను అమలు చేయడం, కీలకమైన మౌలిక సదుపాయాలను ముందస్తుగా మభ్యపెట్టడం ప్రారంభించడం, యుద్ధ సమయంలో సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లే ప్రణాళికలను నవీకరించడం, రిహార్సల్ చేయడం ఈ డ్రిల్ యొక్క ముఖ్య ఉద్దేశాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి భవాని శంకర్, మాజీ ఎమ్మెల్సీ పీ వి ఎన్ మాధవ్, ఎన్డీఆర్ఎఫ్ ,ఆర్మీ, నేవీ, పోలీస్, విద్యుత్, వైద్య ఆరోగ్య, ఎడ్యుకేషన్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

### గీతంలో డెమ్‌కాన్ 25 వెబ్‌సైట్ ఆవిష్కరణ

విశాఖపట్నం, మే 6, ప్రభాత వార్త :

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్(జిమ్‌సర్) ఆతిథ్యంలో ఈ ఏడాది డిసెంబర్ 5,6 తేదీలలో డెమ్‌కాన్%-%2025 పేరిట జరగనున్న జాతీయ సమావేశాలకు సంబంధించిన ప్రత్యేక వెబ్‌సైట్ మరియు గోడ పత్రికను మంగళవారం గీతం కార్యదర్శి ఎమ్.భరద్వాజ ఆవిష్కరించారు. కార్యక్రమంలో సమావేశాల నిర్వహక కమిటి కో%-%ఛైర్ పర్సన్ మరియు స్నేహ సంధ్య ఏజ్‌కేర్ ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ జి.సాంబశివరావు, డాక్టర్ కె.కుమార రాజా, డాక్టర్ ఎస్.ఎస్.రాజు, సమావేశాల నిర్వహక కమిటి కార్యదర్శి డాక్టర్ కె.వి.లూ, సహ కార్యదర్శి సి.హెచ్. కిషోర్ కుమార్, జిమ్‌సర్ ఆపరేషన్స్ విభాగం అధిపతి డాక్టర్ బి.కార్తిక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు వృద్ధాప్యంలో ఉన్న వారు ఎదుర్కొనే డెమెన్సియా వంటి ఆరోగ్య సమస్యలు మరియు పలియేటివ్ కేర్‌ల ప్రాధాన్యతను వివరించారు. గీతం ఆతిధ్యంలో జరిగే జాతీయ సదస్సులో డెమెన్సియా ఇండియా అలయన్స్ (డిఐఎ) తో అనుబంధం ఉన్న ప్రసిద్ధ వైద్య నిపుణులు హాజరై వివిధ అంశాలపై చర్చింస్తారని తెలిపారు. గీతం ఆసుపత్రిని డెమెన్సియా అనారోగ్య సమస్యతో ఉన్న వారికి స్నేహ హస్తం అందించి అక్కున చేర్చుకునే వైద్యాలయంగా తీర్చి దిద్దాలని సూచించారు.

## అవాంచనీయ సంఘటనలకు తావు లేకుండా శ్రీ మోదకొండమ్మ జాతర

### తొక్కిసలాటకు అవకాశం లేకుండా అందరికీ దర్శన భాగ్యం కలిగించండి

### జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

పాడేరు,మే6, ప్రభాతవార్త:

ఈ నెల 11,12,13 తేదీలలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న శ్రీ శ్రీ శ్రీ మోదకొండమ్మ జాతరలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలకు తావు లేకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ స్పష్టం చేసారు. మంగళవారం ఉత్సవ కమిటీ సభ్యులు జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ జాతర సందర్భంగా అమ్మవారి గుడి నుండి శతకంపట్టు వరకు, అక్కడి నుండి గుడి వరకు అమ్మవారి విగ్రహం, పాదాలు, ఘటాలు తిరిగే సందర్భంలో అదేవిధంగా అమ్మవారి గుడి వద్ద ఎటువంటి తొక్కిసలాటకు అవకాశం లేకుండా అందరికీ దర్శన భాగ్యం కలిగే విధంగా అధికార బృందం, కమిటీ సభ్యులు సహకరించాలని సూచించారు. క్రౌడ్, ట్రాఫిక్, ట్రాన్స్ పోర్ట్ మేనేజ్మెంట్ జాగ్రత్తగా చేపట్టాలని, తాగు నీటి సమస్య లేకుండా చూడాలని, ఉత్సవం మూడు రోజులు 24 గంటల విధ్యుత్ సరఫరా జరగాలని, పారిశుధ్య నిర్వహణ సక్రమంగా ఉండాలని, కలుషిత ఆహార పదార్థాలు లేకుండా నాణ్యవంతంగా ఉండేలా చూడాలని, అశ్లీలతకు తావు లేకుండా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని వివిఐపిల సందర్శన ముందుగానే తెలుసుకొని ప్రోటోకాల్ ప్రకారం దర్శనం కల్పించాలని, స్త్రీ, శిశు రక్షణకు చర్యలు తీసుకోవాలని ఆయా కమిటీల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా సెంట్రల్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పోలీస్, రెవెన్యు, నీటి సరఫరా, పంచాయతి, ఐ అండ్ పిఆర్, తదితర శాఖల సిబ్బందిని డిప్యూట్ చేయాలని ఆదేశించారు. ఉత్సవం మూడు రోజులు పాడేరు పట్టణానికి బయట పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేయాలని సూచించారు. స్కౌట్స్, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు వాలంటీర్లుగా హాజరై పోలీస్ వారికి ఆలయ కమిటీ కి ట్రాఫిక్ నియంత్రణలో, దర్శనం కలిగించడంలో, లైన్లు క్రమబద్ధీకరించటంలో వాలంటరీ సేవలు అందించాలని కలెక్టర్ కోరారు. నాలుగు రోజుల పాటు మద్యం బంద్: ఈ నెల 11,12,13 తేదీలలో శ్రీ మోదకొండమ్మ జాతర నిర్వహించనున్న నేపథ్యంలో ఈ నెల పదవ తేదీ నుండి ఉత్సవాలు ముగిసే వరకు పాడేరులో ఉన్న మద్యం షాపులు మూసివేయాలని కలెక్టర్ ఆదేశించారు. మూడు రోజుల పాటు ఘాట్ రోడ్ లో భారీ వాహనాలు నిషేధం: ఉత్సవాల మూడు రోజుల పాటు రవాణాకు చెందిన భారీ వాహనాల రాక పోకలు నిషేదిస్తున్నందున పాడేరులో వ్యాపారులందరూ వారికి అవసరమైన సరుకులను ముందుగానే తెప్పించి స్టాక్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. గృహ విధ్యుత్ ను వ్యాపారాలకు సరఫరా చేస్తే యజమానిపై చర్యలు: ఉత్సవాల సందర్భంగా అనేక ఇళ్ళ ముందు వ్యాపారాలు జరుగుతుంటాయని, ఐతే విధ్యుత్ అధిక లోడ్ వల్ల షార్ట్ సర్క్యూట్ జరిగే అవకాశం ఉన్నందున, షార్ట్ సర్క్యూట్ నివారణలో భాగంగా ఇంటి విధ్యుత్ ను వ్యాపారాలకు సరఫరా చేయడం, వ్యాపారానికి వినియోగించడం చేస్తే సంబంధిత యజమానులపై జరిమానాలు విధించటంతో పాటు తగు చర్యలు తీసుకోవటం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్పి అమిత్ బర్ధర్, జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ, పాడేరు సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, అసిస్టెంట్ కలెక్టర్ కనల చిరంజీవి నాగ వెంకట సాహిత్, డి ఆర్ ఓ కె. పద్మలత, ఎన్డీసి ఎం. వి. ఎస్. లోకేశ్వరరావు, డిఎస్పి షేక్ సహబాజ్ అహమ్మద్, మాజీ శాసన సభ్యులు ఈశ్వరి,జిల్లా అధికారులు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు కొణతాల ప్రశాంత్, కూడా సురేష్ కుమార్, కేజ రాణి, పల్ల రామకృష్ణ, బేరా నాని, తమర్భ ప్రసాద్ నాయుడు, మచ్చ కొండబాబు, తదితరులు పాల్గొన్నారు.

## నేర విచారణను మెరుగుపరచడంలో ఫోరెన్సిక్ ఆధారాల పాత్ర కీలకం

### విశాఖ రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి



అనకాపల్లి, మే 6, ప్రభాత వార్త :

నేర విచారణను మెరుగు పరచడంలో ఫోరెన్సిక్ ఆధారాల పాత్ర కీలకమని డీఐజీ గోపీనాథ్ జెట్టి అన్నారు. నేరాల దర్యాప్తులో ఆధునిక శాస్త్రీయ విధానాల ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని, అనకాపల్లి పట్టణంలోని శంకరం జీవీఎంసీ హాల్లో (గుండాల జంక్షన్) జిల్లా పోలీసులు ఒకరోజు సమీక్షా సమావేశం మరియు శిక్షణా వర్క్‌షాప్‌ను నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా నిర్వహించారు. విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి ముఖ్య అతిథిగా హాజరై, నేరస్థలాల్లో ఫోరెన్సిక్ ఆధారాల సేకరణ, నిర్వహణ, 'చైన్ ఆఫ్ కస్టడీ' పాటించాల్సిన విధానాలను అధికారులు అవగాహన కలిగి ఉండాలన్నారు. బాధితులకు న్యాయం జరగాలంటే, దర్యాప్తు అధికారులు, ఫోరెన్సిక్ వైద్యులు మరియు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు పరస్పర సహకారంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఫోరెన్సిక్ ఎవిడెన్స్ మేనేజ్మెంట్ శిక్షణ ద్వారా నిందితులకు తగిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా మరియు ఎఫ్.ఎస్.ఎల్ డైరెక్టర్ పాల్ రాజు మద్దతుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమం దర్యాప్తు నాణ్యతను పెంచడంలో దోహదపడుతుందన్నారు. ఫోరెన్సిక్ నిపుణుల సూచనలు, మార్గదర్శకాలు అధికారులకు ఉపయుక్తంగా ఉంటాయని అన్నారు. వర్క్‌షాప్‌లో నార్కోటిక్స్, మత్తు పదార్థాలు, విషపదార్థాలు (టాక్సికాలజీ), డిజిటల్ ఆధారాలు, సైబర్ నేరాల పరికరాలు, ఆడియో–వీడియో ఫుటేజ్, డీఎన్ఏ, రక్త నమూనాలు, మానవ అవయవాలు వంటి ఆధారాల సేకరణ, ప్యాకింగ్, భద్రపరచే విధానంపై శిక్షణ ఇచ్చారు. సంబంధిత ఆధారాలతో పాటు పంపించాల్సిన డాక్యుమెంటేషన్ గురించి కూడా సూచనలు అందించారు. ఈ శిక్షణను ఆర్.ఎఫ్.ఎస్.ఎల్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ వి.నాగరాజు, శాస్త్రీయ సహాయకులు ఎం.రాంబాబు, పి.వి.ఎస్.బి.చలపతి, ఇ.కిరణ్ కుమార్‌లు నిర్వహించారు. వారు అధికారుల సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎం.దేవప్రసాద్, ఎల్.మోహనరావు, డీఎస్పీలు ఎం.శ్రావణి, పి.శ్రీనివాసరావు, వి.విష్ణు స్వరూప్, ఫోరెన్సిక్ వైద్యులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, పోలీస్ ఇన్స్పెక్టర్లు లక్ష్మణ్ మూర్తి, బాల సూర్యారావు, లక్ష్మి, విజయ, ఎస్సైలు ప్రసాద్, రమణయ్య, సురేష్ బాబు మరియు జిల్లా సీఐలు, ఎస్సైలు, స్టేషన్ రైటర్లు పాల్గొన్నారు.

## పాడేరు ఘాట్ లో స్తంభించిన వాహన రాకపోకలు:

పాడేరు,మే6, ప్రభాతవార్త:

పాడేరు ఘాట్ రోడ్డులో తరుచూ ట్రాఫిక్ అంతరాయం కావడంతో వాహన చోదకులు అనేక ఇబ్బందులు పడుతున్నారు.పాడేరు ఘాట్ రోడ్డు సింగిల్ రోడ్డు కావడంతో భారీ వాహనాలు మైదానం ప్రాంతం నుంచి పాడేరు కు రావడంతో ఘాట్ లో అప్ లోనూ,మలుపుల వద్ద రోడ్డు మధ్యలోనే ఆగిపోతు అనేక సార్లు ఘాట్ లో వాహనాలు రాకపోకలు నిలిచిపోతు గంటల సేపు ట్రాఫిక్ జామ్ అవుతున్నాయి. మంగళవారం మైదానం ప్రాంతం నుంచి పాడేరుకు భారీ జేసిబి పెద్ద ట్రాలీలో తీసుకువస్తుండగా ఘాట్ రోడ్డు మధ్యలో ఆగిపోయింది.దీంతో సుమారు అరగంటకు పైగా పాడేరు నుంచి మైదానం ప్రాంతాలకు వెళ్లే వాహనాలు,మైదానం ప్రాంతాల నుంచి పాడేరు ఇతర ప్రాంతాలకు వెళ్లే వాహనాలు రాకపోకలు స్తంభించాయి పోయి ట్రాఫిక్ జామ్ అయింది. ఇలా పాడేరు ఘాట్ లో అనేక మార్లు ట్రాఫిక్ జామ్ అయింది.పాడేరు ఘాట్ రోడ్డులో భారీ వాహనాలకు అనుమతించకుండా రవాణాపై అధికారులు పలు అ%శీ%క్షలు విధిస్తే ఘాట్ లో వాహనరాకపోకలకు ఇబ్బందులు ఉండవు. ఘాట్ లో వాహన రాకపోకలు అంతరాయం ఏర్పడటంతో బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు.పాడేరు ఘాట్ రోడ్డు రెండు రోడ్లు గా విస్తరిస్తే ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం రానుంది.లేదంటే ఘాట్ రోడ్డులో ఎప్పటి కప్పుడు రాత్రి పగలు తేడాలేకుండా ట్రాఫిక్ జామ్ అవుతూ ఇబ్బందులు పడవలసిందే.

### మంత్రి కొండపల్లి, ఎమ్మెల్యే గంటాకు

## తృటిలో తప్పిన ప్రమాదం

### కూలిన వేదిక

### కృష్ణాపురంలో ఎం.ఎస్.ఎం.ఇ. పార్క్ కు శంకుస్థాపన



పద్మనాభం, మే 6, ప్రభాత వార్త :

మండలంలోని కృష్ణాపురంలో ప్రతిపాదిత ఎం.ఎస్.ఎం.ఇ. పార్క్ కు మంత్రి కొండపల్లి శ్రీనివాస్, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఎం.ఎస్.ఎం.ఇ. కార్పొరేషన్ ఛైర్మన్ టి.శివశంకర్ మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో శంకుస్థాపన చేస్తున్న మొదటి ఎం.ఎస్.ఎం.ఇ. పార్క్ భవిష్యత్ లో ఆంధ్రప్రదేశ్ కు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. విద్యావంతులైన గ్రామీణ యువత ఉపాధి కోసం దూరాలు వెళ్లాల్సిన అవసరం లేకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎం.ఎస్.ఎం.ఇ. పార్క్ ల ఆలోచన చేశారని చెప్పారు. కృష్ణాపురం ఎం.ఎస్.ఎం.ఇ. పార్క్ లో రూ.100 కోట్ల విలువైన పరిశ్రమలు ఏర్పాటవుతాయని, రూ. 12.40 కోట్ల వ్యయంతో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని వివరించారు. మొదటి దశలో 22 ఎకరాల్లో 163 ప్లాట్లు అభివృద్ధి చేస్తున్నామన్నారు. అభివృద్ధి వికేంద్రీకరణ కూటమి ప్రభుత్వ విధానమని, రాబోయే రెండేళ్లలో ప్రతి నియోజకవర్గంలో ఒక ఎం.ఎస్.ఎం.ఇ. పార్క్ ఏర్పాటు లక్ష్యంగా నిర్దేశించుకున్నామని తెలిపారు. ఎం.ఎస్.ఎం.ఇ. పార్క్ ల వల్ల ఉత్తరాంధ్రలో ఉపాధి వలసలు తగ్గుతాయన్నారు. భీమిలి నియోజకవర్గంలో అభివృద్ధికి విశేష అవకాశాలున్నాయని, తర్లువాడలో గూగుల్ కంపెనీ కోసం 200 ఎకరాలు సేకరిస్తున్నామని వెల్లడించారు.

**ఇనాం రైతులకు ప్రభుత్వ పథకాలు**

నియోజకవర్గంలో ఉన్న ఏడు ఇనాం గ్రామాల్లో రైతులకు పూర్తి యాజమాన్య హక్కులు లేకపోవడంతో ప్రభుత్వ పథకాలు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పగా.. జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ స్పందించారు. మూడు గ్రామాల్లో దీనికి సంబంధించిన రికార్డ్ పనులు పూర్తయ్యాయని, తొందర్లోనే రైతులందరికీ పాస్ బుక్ లు మంజూరు చేస్తామని ప్రకటించారు. యువ నాయకుడు గంటా రవితేజ, ఆర్డీఓ కె. సంగీత్ మాధుర్, పద్మనాభం మండల పార్టీ అధ్యక్షుడు కోరాడ రమణ, ఏపీఐఐసీ, పరిశ్రమల శాఖ అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

**కూలిన వేదిక....తప్పిన ప్రమాదం**


కార్యక్రమం చివర్లో ఎక్కువమంది ఎక్కడంతో స్టేజ్ కూలిపోయింది. అయితే ముందుగానే అప్రమత్తమైన మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తదితరుల వ్యక్తిగత భద్రతా సిబ్బంది వారిని సురక్షితంగా స్టేజ్ నుంచి కిందకు తీసుకు రావడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నాడు. ఈ ప్రమాదంలో ఎవరికీ గాయాలు కాలేదు.


**పాండ్రంగి బ్రిడ్జి పనుల పరిశీలన**

అనేక ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న పాండ్రంగి బ్రిడ్జి పనుల ప్రగతిని గంటా శ్రీనివాసరావు పరిశీలించారు. త్వరితగతిన పూర్తి చేసి బ్రిడ్జిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల పురోగతిని ఇంజనీరింగ్ అధికారులు ఎమ్మెల్యేకు వివరించారు. 6 నుంచి 9 నెలల్లో బ్రిడ్జి పూర్తి చేయడానికి ప్రణాళిక రూపొందించుకున్నామని తెలిపారు.

### గోవుల అక్రమ రవాణాపై

## ఆరిలోవ పోలీసులు ఉక్కు పాదం





ఆరిలోవ, మే 6 , ప్రభాతవార్త

అక్రమంగా గోవులను రవాణా చేస్తున్న వారిపై ఆరిలోవ పోలీసులు ఉక్కు పాదం వేశారు. ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం అర్ధరాత్రి ఆరిలోవ కాలనీ వద్ద ఒక వేన్ లో అక్రమంగా గోవులను తరలిస్తుండగా ఆరిలోవ సర్కిల్ ఇన్స్పెక్టర్ హెచ్. మల్లేశ్వరరావు సిబ్బంది తో కలిసి వాటిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఈ వ్యాన్లో లో 10 ఆవులు,దూడలు ఉన్నట్లు గుర్తించి వాటిని కొత్తవలస గోశాలకు పంపించామన్నారు.దీనికి బాధ్యుడైన బమ్మిడి రాజు పై కేసు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేసినట్లు ఆరిలోవ శాంతి భద్రతల ఎస్సై వై.కృష్ణ తెలిపారు.ఎవరైనా అక్రమంగా పశువులు తరలించినా, వాటిని వధించడానికి ప్రయత్నం చేసినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ మల్లేశ్వరరావు హెచ్చరించారు.

## 'పది'లో మెరిసిన విద్యార్థులకు

### హోంమంత్రి అనిత సత్కారం





(7వ పేజీ నుంచి తరువాయి)

విద్యారంగం పట్ల తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. అంతేగాక, విద్యాశాఖ మంత్రి లోకేష్ నాయకత్వంలో విద్యావ్యవస్థలో జరుగుతున్న సంస్కరణలను హోంమంత్రి అనిత ప్రశంసించారు. విద్యార్థుల విజయంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమని ఆస్ఫూర్తి నియోజకవర్గంలో 50 పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించగలిగామని అన్నారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి వారి ప్రశ్నలకు ఉత్సాహంగా సమాధానాలిచ్చారు. విద్యార్థులందరితో కలిసి కలిసి భోజనం చేసి ఆత్మీయంగా గడిపారు. ఈ కార్యక్రమం ఉపాధ్యాయులు, విద్యార్థులలో కొత్త ఉత్సాహాన్ని నింపిందని తెలిపారు. విద్యాకుసుమాలను గుర్తించి వారి కృషి, వారి వెనక తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల కఠోర శ్రమను గౌరవించి ప్రోత్సహించడమే ఈ కార్యక్రమ ఉద్దేశమని హోంమంత్రి అనిత వెల్లడించారు. ప్రతి సంవత్సరం ఈ అభినందన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు సంకల్పించినట్టు ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివ దత్తు, జనసేన పార్టీ నాయకులు, జిల్లా గ్రంధాల సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్ ,మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, అదనపు ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు, టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ,అమలకంటి అబద్ధం, జానకి శ్రీను, పెద్దిరెడ్డి చిట్టిబాబు, ఎంఈఓ నరేష్ ,వేమగిరి నూకరాజు, ప్రధానోపాధ్యాయులు రాచకొండ శ్రీనివాసరావు, సుందర రావు, అప్పారావు ,మార్కెట్ యార్డ్ చైర్మన్ దేవర సత్యనారాయణ, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కురందాసు నూకరాజు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు వైబోయిన వెంకటరమణ, మహిళా అధ్యక్షురాలు ఆకేటి శాంతి, రాష్ట్ర యువ నాయకుడు గుర్రం రామకృష్ణ, గోసల శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## అరుదైన నరాల వ్యాధికి విజయవంతమైన చికిత్స



ఆరిలోవ, మే 6, ప్రభాతవార్త

35 ఏళ్ల మహిళకు అరుదైన నరాల సంబంధిత వ్యాధి కారణంగా రెండు కాళ్లు చచ్చుబడిపోయి, తీవ్రమైన నడుము నొప్పి, పొట్టనుండి కాళ్లు వరకు పూర్తిగా స్పర్శ లేని స్థితిలో ఉన్న మహిళకు కేర్ హాస్పిటల్ లో విజయవంతమైన చికిత్స అందించారు కేర్ వైద్యులు. ఈ మేరకు మంగళవారం ఆసుపత్రి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీనియర్ న్యూరాలజిస్ట్ డాక్టర్ ఎం.జీ.వి ఆదిత్య మాట్లాడుతూ.. నగరానికి చెందిన ఉపాధ్యాయిని రాధా రాణి అనే మహిళ 'న్యూరోమైలిటిన్ ఆప్థికా స్పెక్ట్రం డిసార్డర్' అనే వ్యాధికి గురై ఆమె వెన్నులో తీవ్రమైన వాపు ఏర్పడి కాలులో చలనం లేకపోవడంతో స్పర్శ పూర్తిగా కోల్పోయిందని తెలిపారు. ఈ వ్యాధి లక్షమందిలో ఒకరికి వస్తుందని అతి క్లిష్టతరమైన ఇమ్యునోథెరపీ ప్లాస్మా మార్పిడి చికిత్స 14 రోజులు ఏడు దఫాలు నిర్వహించి రోగిని సాధారణ స్థితికి తెచ్చామని తెలిపారు. సీనియర్ నేఫరాలజిస్ట్ డాక్టర్ ఏ. వి. వేణుగోపాల్, క్రిటికల్ కేర్ డాక్టర్ శ్రీనివాస్ బృందం సమన్వయంగా చికిత్సందించి రోగి సాధారణ స్థితికి తేగలిగామని కేర్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ మయూఖ్ చౌదరి తెలిపారు.





## గీతంలో డెమ్‌కాన్ 25 వెబ్‌సైట్ ఆవిష్కరణ

వివరాలు 6లో..

# ఉక్కు ప్రైవేటీకరణను ఆపాలి..

## సొంతంగా ఉక్కు గనులు కేటాయించాలి

### ఉక్కు కార్మికుల దీక్షకు సంఘీభావం తెలిపిన కాంగ్రెస్

### నాలుగు గంటల పాటు దీక్ష చేపట్టిన పీసీసీ అధ్యక్షురాలు వై ఎస్ షర్మిల



**గాజువాక,మే 06,ప్రభాతవార్త:** త్యాగాల ఫలంగా ఏర్పడ్డ విశాఖ ఉక్కును ప్రైవేటీకరణనుంచి తప్పించాలని,సొంతంగా ఉక్కు గనులు కేటాయించి ఉక్కు కు పూర్వ వైభవం తేవాలని కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలను ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వై ఎస్ షర్మిల డిమాండ్ చేసారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చేస్తున్న దీక్షలు 1545 వ రోజుకి చేరుకుంది. మంగళవారం దీక్ష శిబిరాన్ని సందర్శించిన ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల నాలుగు గంటల పాటు దీక్షలో పాల్గొని సంఘీభావం తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు దీక్షను విరమించారు. ఈ సందర్భంగా షర్మిల మీడియాతో మాట్లాడుతూ ఎన్నో పోరాటాల ఫలితంగా ఏర్పడిన స్టీల్ ప్లాంట్ ను కార్పోరేట్ సంస్థలకు కట్టబెట్టాలనే ఉద్దేశ్యంతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రయివేటీకరణ అంశాన్ని తెరపైకి తెచ్చిందని ఆరోపించారు. ద్వంద్వ అర్థాలతో ప్రస్తుత పాలకులు ప్రకటనలు చేస్తూ కార్మికులను మోసం చేస్తున్నారని విమర్శించారు. ప్లాంట్ కు ప్యాకేజీ ప్రకటించామని చెబుతూనే మరోవైపు చేయాల్సిందంతా చేస్తున్నారని మండిపడ్డారు. గత ఆరు నెలల కాలంలో పెద్ద సంఖ్యలో కాంట్రాక్టు కార్మికులను తొలగించారని,విఆర్ఎస్ పేరుతో చాలామందిని ఇంటికి పంపుతున్నారని ఆరోపించారు. ప్లాంట్ ను కాపాడి తీరుతానని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన చంద్రబాబు ఇప్పుడెందుకు మాట తప్పారని ప్రశ్నించారు. ప్రైవేటు స్టీల్ ప్లాంట్ లకు అనుమతిలిస్తున్న చంద్రబాబు విశాఖ ఉక్కును ఎందుకు కాపాడలేకపోతున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. నాడు స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి పూనుకున్న కాంగ్రెస్ పార్టీయే మళ్లీ ప్లాంట్ ను కాపాడుతుందన్నారు. ఈనెల 20 వ తేదీ లోపు తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని లేకుంటే 21 వ తేదీ నుండి ఇదే శిబిరంలో ఆమరణ దీక్ష చేస్తానని స్పష్టం చేసారు. కార్యక్రమంలో ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నేతలు ఆదినారాయణ,అయోధ్యరామ్,నీరుకొండ రామచంద్రరావు, ఉక్కు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.







## 'పది'లో మెరిసిన విద్యార్థులకు

# హోంమంత్రి అనిత సత్కారం

### ప్రభుత్వ పాఠశాలలను మరింతగా ప్రోత్సహించాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయం: హోంమంత్రి అనిత





**(నక్కపల్లి, ప్రభాతవార్త )మే 6:** రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సంస్కరణలతో మరింత మెరుగ్గా విద్య వ్యవస్థను బలోపేతం చేసే కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి పరుస్తూ పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులను ప్రోత్సహించే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు మంత్రి క్యాంప్ కార్యాలయం వద్ద పాయకరావుపేట నియోజకవర్గం పదో తరగతి ఫలితాల్లో బ్రహ్మ కమలం లాగా ఫలితాల్లో ఉరకలేసిన విద్యాకుసుమాలకు ప్రశంసల పట్టాభిషేకం కార్యక్రమాన్ని అట్టహాసంగా పండగ వాతావరణం లాగా మంగళవారం నిర్వహించారు. 'పది' ఫలితాల్లో మెరిసిన విద్యార్థులను వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు జిల్లా విద్యాశాఖ అధికారి అప్పారావు నాయుడు ఉప విద్యాశాఖ అధికారి అప్పారావు పలువురు ఎంఈఓ ల సమక్షంలో ఆమె ఘనంగా 5000 రూపాయలు నగదు బహుమతి అందజేస్తూ101 మంది విద్యార్థులను సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాయకరావుపేట నియోజకవర్గ వ్యాప్తంగా సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ఉత్తమ ప్రతిభను గుర్తించి రాబోయే తరానికి మార్గదర్శకం కావాలని ఉద్దేశంతో ఈ ప్రోత్సాహ కార్యక్రమాన్ని ఈ చైతన్యంతో రానున్న కాలంలో మరింత ఉత్తమ ఫలితాలతో ప్రతి ఒక్కరు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు మట్టిలో మాణిక్యాలని ప్రభుత్వ పాఠశాలలే నిజమైన శిక్షణ మందిరాలని ఉపాధ్యాయులు కనిపించే దేవుళ్లు అని సంతోషం వ్యక్తం చేశారు. తాను కూడా ఉపాధ్యాయురాలిగా తన జీవితం ప్రారంభమైన విధానాన్ని ప్రస్తావించి విద్యార్థుల్లో స్ఫూర్తి విద్యార్థులకు ముందడుగులు వేసేటట్లు కృషి చేశానని గుర్తు చేశారు.

తరువాయి 6లో..



మంత్రి కొండపల్లి, ఎమ్మెల్యే గంటాకు

## తృటిలో తప్పిన ప్రమాదం


### కూలిన వేదిక

కృష్ణాపురంలో ఎం.ఎస్.ఎం.ఇ. పార్క్ కు శంకుస్థాపన

వివరాలు 6లో..

## పాడేరు ఘాట్‌లో స్తంభించిన వాహన రాకపోకలు

- వార్త 6లో..





నేటి సాయంత్రం ఒకటవ పట్టణ పరిధిలో

## సివిల్ మాక్ డ్రిల్..

6 లో..

అత్యవసర సమయాల్లో పౌరులు స్పందన పై అవగాహన.

జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరేంధిర ప్రసాద్

### అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా శ్రీ మోదకొండమ్మ జాతర

తొక్కిసలాటకు అవకాశం లేకుండా అందరికీ దర్శన భాగ్యం కలిగించండి

జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్



వివరాలు 6లో..




నేర విచారణను మెరుగుపరచడంలో

### ఫోరెన్సిక్ ఆధారాల పాత్ర కీలకం

విశాఖ రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి

6 లో..



### శతాబ్దాలు గడిచిన చెదరని చరిత్ర అల్లూరి సీతారామరాజు

నేడు విప్లవ కెరటం అల్లూరి 101వ వర్ధంతి

10 లో..

# నేడు ఏపీ ఐసెట్ ప్రవేశ పరీక్ష

- 94 పరీక్షా కేంద్రాలు
- 37,572 మంది విద్యార్థులు
- నిమిషం ఆలస్యమైనా అనుమతించరు
- సెట్ చైర్మన్ ఆచార్య జి.పి రాజశేఖర్

విశాఖపట్నం మే 6: ప్రభాతవార్త




రాష్ట్రవ్యాప్తంగా ఎంబీఏ ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలు నిర్వహించే సంయుక్త ప్రవేశ పరీక్ష ఏపీ ఐసెట్ 2025 రెండు సెషన్స్ గా నిర్వహిస్తున్నట్లు ఏపీ ఐసెట్ చైర్మన్, ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జి.పి రాజశేఖర్ అన్నారు. ఈరోజు పాలకమండలి సమావేశ మందిరంలో రిజిస్ట్రార్ ఆచార్య ఇ.ఎన్ ధనంజయరావు, సెట్ కన్వీనర్ ఆచార్య ఎం.శశి లతో కలిసి పరీక్ష వివరాలను వెల్లడించారు. ఈ పరీక్షకు ఆంధ్రప్రదేశ్ తో పాటు హైదరాబాదులో 94 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ పరీక్షకు 37, 572 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారని, రేపు ఉదయం 9 గంటల నుంచి 11:30 వరకు మొదటి సెషన్, మధ్యాహ్నం 2 నుంచి 4:30 గంటల వరకు రెండవ సెషన్ జరుగుతుంది. ఉదయం సెషన్ లో పరీక్ష రాసేవారికి ఉదయం 7: 30 గంటల నుంచి పరీక్షా కేంద్రాల్లోనికి అనుమతిస్తారు. మధ్యాహ్నం సెషన్ లో పరీక్షలు రాసేవారికి మధ్యాహ్నం ఒంటిగంట నుంచి పరీక్ష కేంద్రాల్లోనికి అనుమతిస్తారు. కంప్యూటర్ ఆధారితంగా జరిగే ఈ పరీక్షకు అభ్యర్థులు తమ హాల్ టికెట్, ప్రభుత్వ ఒరిజినల్ గుర్తింపు కార్డు తీసుకువెళ్లాలి. పరీక్ష కేంద్రంలో బ్లూ లేదా బ్లాక్ బాల్ పాయింట్ పెన్ ను ఉపయోగించవచ్చు. ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్ష కేంద్రంలోనికి అనుమతించరు. పరీక్ష కేంద్రాల వద్ద అవసరమైన భద్రతా ఏర్పాట్లను చేపడుతున్నారు. హాల్ టికెట్లు cets.apsche.ap.gov.in వెబ్సైట్లో పొందుపరిచామని విద్యార్థులు డౌన్లోడ్ చేసుకుని నేరుగా పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని తెలిపారు. పరీక్షకు ఎటువంటి నెగిటివ్ మార్కింగ్ లేదని అభ్యర్థులు కాలాన్ని సక్రమంగా, సమర్థవంతంగా వినియోగించుకొని పరీక్షను విజయవంతంగా పూర్తి చేయాలని కన్వీనర్ ఆచార్య ఎం శశి సూచించారు. ముందుగా ప్రాథమిక కీని విడుదల చేసి, అనంతరం ఈనెల 21న ఫలితాలను విడుదల చేస్తామని ఆమె తెలిపారు. ప్రశాంత వాతావరణంలో పరీక్ష నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పూర్తి చేస్తున్నట్లు చెప్పారు.ఎండల తీవ్రత, ట్రాఫిక్ ను దృష్టిలో ఉంచుకొని అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు ముందుగానే చేరుకోవాలని సెట్ కన్వీనర్ సూచించారు.

## పొండ్రంగి గోస్తనీ నది బ్రిడ్జి పనుల పురోగతిని పరిశీలించిన ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు.

పద్మనాభం,మే 6,(ప్రభాతవార్త):



మండలంలో పొండ్రంగి గ్రామం వద్ద గోస్తనీనదిపై కోట్లాది రూపాయలతో నిర్మాణం తలపెట్టిన బ్రిడ్జి పనుల పురోగతిని మంగళవారం భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ అధికారులు పనుల వివరాలను ఆయనకు తెలిపారు. అలాగే ఆయనుండి తొమ్మిది నెలలలో పూర్తి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేశారని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ అధ్యక్షుడు రమణ నాయకులు దాము, రామరాజు, మహంతి శ్రీను, వి.శ్రీను, గంగరాజు, ఎర్రినాయుడు, సందీప్, ఎర్రిబాబు పాల్గొన్నారు.

## క్రికెట్ పోటీల విజేతలకు బహుమతుల ప్రదానం



విశాఖపట్నం మే 6 ప్రభాతవార్త

ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా పరిపాలన భవన్ కార్యాలయ సిబ్బంది మధ్య నిర్వహించిన క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ క్రికెట్ పోటీల్లో విజేతలుగా నియాన్ గ్రీన్ కలర్స్ జట్టు నిలవగా రన్నర్స్ గా బ్లూ బ్లాస్టర్స్ టీం నిలిచింది. వీరికి ఉపకులపతి ఆచార్య జిపి రాజశేఖర్ బహుమతులను ప్రధానం చేశారు. గ్రీన్ థండర్స్ మేనేజర్ డాక్టర్ పి వి ఎస్ ఎన్ వి సాంబమూర్తి, కెప్టెన్ పి రాజేంద్రప్రసాద్, బ్లూ బ్లాస్టర్స్ మేనేజర్ ఆర్ శ్రీనివాస్, కెప్టెన్ కే సంతోష్ కుమార్ లతోపాటు క్రీడాకారులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో రిజిస్టర్ ఆచార్య ఈ ఎన్ ధనుంజయరావు పాల్గొన్నారు.

## లేఔట్ కు ఎల్పీ నెంబర్ వచ్చినందుకు ఎమ్మెల్యే గంటాకు కృతజ్ఞతలు

### -స్ట్రీట్ లైట్లు ఏర్పాటుకు అధికారులకు ఆదేశాలు జారి

జగదాంబ మే 6 ప్రభాతవార్త



పరదేశి పాలెం సర్వేనెంబర్ 180 లో ఉన్న డాక్టర్ సదాశివరావు లేఔట్ కు వీఎంఆర్డిఏ ఎల్పీ నెంబర్ 1/2024 వచ్చినందుకు విశాఖ టిడిపి పార్లమెంటు ఉపాధ్యక్షుడు విల్లూరి డాక్టర్ చక్రవర్తి,జీవీఎంసీ 33 వ వార్డ్ క్లస్టర్ ఇన్చార్జ్ తిరుమల దేవి చక్రవర్తి, బృందంగా భీమిలి ఎమ్మెల్యే శ్రీ గంట శ్రీనివాసరావును మంగళవారం ఎంవిపి కాలనీలో క్యాంప్ ఆఫీసులో కలిసి ఆయనను శాలువతో సత్కరించి, జ్ఞాపిక బహుకరించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే గంటాతో తమ లేఔట్ లో స్ట్రీట్ లైట్లు ఏర్పాటుచేసేలా చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు.సానుకూలంగా స్పందించిన గంటా వెంటనే సంబంధిత అధికారులకు లేఔట్ లో స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సదాశివరావు లేఔట్ అధ్యక్ష, కార్యదర్శులు, ప్రభాకర్ శర్మ ,పీవీఎస్ఎన్ గుప్త, పిసీ హెచ్ పి గుప్తా , రవి , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# జీవిఎంసి నీటి సరఫరా, ఎలక్ట్రికల్ విభాగాలపై మేయర్ సమీక్ష

విశాఖపట్నం మే 6 ప్రభాతవార్త



ప్రజలకు అందించే తాగునీరు, వీధి దీపాల నిర్వహణలో ఇబ్బందులు లేకుండా చూడాలని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆయన చాంబర్ లో జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు కె.శివప్రసాద్ రాజు ఇతర ఇంజనీరింగ్ అధికారులతో నీటి సరఫరా, ఎలక్ట్రికల్ విభాగాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

**తాగునీటి విభాగం పై సమీక్ష:**

నగర ప్రజలకు ప్రధాన నీటి వనరులు ద్వారా సరఫరా చేస్తున్న నీటి వివరాలు, ఏ ఏ రిజర్వాయర్ నుండి ఎంత నీరు సరఫరా నగరానికి జరుగుతుందని, ఎన్ని పంప్ హౌస్ ద్వారా ప్రజలకు తాగునీరు అందిస్తున్నారని అధికారులను అడిగి తెలుసుకున్నారు. జీవిఎంసి నీటి సరఫరా నిర్వహణ ఖర్చులు అధికంగా ఉన్నందున, జివిఎంసి కి పరిశ్రమలు, ప్రభుత్వ సంస్థల నుండి రావలసిన పెండింగ్ బిల్స్ నీటి చార్జీల వసూలు పై దృష్టి సారించి వారికి నోటీసులు ఇచ్చి అవి సకాలంలో వచ్చేలా చర్యలు చేపట్టాలన్నారు. స్టీల్ ప్లాంట్ నుండి రావలసిన పెండింగ్ నీటి చార్జీల వసూలపై దృష్టి సారించి తగిన చర్యలు చేపట్టాలన్నారు. నీటి చౌర్యం లేకుండా బృందాలతో ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలని, తాగునీటి పంపింగ్ హౌస్ వద్ద పరిశుభ్రత తో పాటు, నీటి నాణ్యత పరీక్షలు నిత్యం జరపాలని, వేసవిలో నీటి ఎద్దడి లేకుండా ప్రజలకు తాగునీరు అందించాలన్నారు. నీటి ఎద్దడిని అరికట్టేందుకు నీటి ట్యాంకుల నిర్వాహణకి చర్యలు చేపట్టాలన్నారు. కొత్తగా వేస్తున్న తాగునీటి పైపులైన్లు, భూగర్భ మురుగునీటి పైప్లైన్లు ఏ ఏ ప్రాంతాల్లో వేస్తున్నారని ఆరాతీశారు. ఇప్పటికే పైప్ లైన్ల పనులు ఆలస్యం అయినట్లు ఫిర్యాదులు వస్తున్నందున సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ సంబంధిత కాంట్రాక్టర్ తో నెల రోజుల్లో పనులు పూర్తి చేయించాలని జీవిఎంసి తాగునీటి విభాగం కార్యనిర్వాహక ఇంజనీరు కెవిఎన్ రవి ని మేయరు ఆదేశించారు.

**ఎలక్ట్రికల్ విభాగం పై సమీక్ష:**

ప్రజలకు అందించే మౌలిక సదుపాయాలలో భాగంగా వీధి దీపాల నిర్వహణ సక్రమంగా జరిగేలా చూడాలని వీధి దీపాల నిర్వహణపై అధికంగా ఫిర్యాదులు వస్తున్నందున వార్డు సచివాలయం పరిధిలోని సచివాలయ కార్యదర్శులు వీధి దీపాల నిర్వహణను నిత్యం గమనించి సకాలంలో మరమ్మత్తులు చేపట్టి ప్రజల నుండి ఫిర్యాదులు లేకుండా వీధి దీపాలు వెలిగేలా చర్యలు చేపట్టాలన్నారు. నగరంలో వీధి దీపాల నిర్వహణ చేపట్టిన బ్రిడ్జ్ అండ్ రూఫ్ సంస్థ వీధి దీపాల నిర్వహణ సరిగా నిర్వహించనందున సంజాయిషీ కోరుతూ వారి ప్రతినిధులకు నోటీసులు జారీ చేసి వీధి దీపాలలో లోపాలు లేకుండా చర్యలు చేపట్టాలని జీవీఎంసీ ఎలక్ట్రికల్ విభాగం కార్యనిర్వాహక ఇంజనీరు సంపత్ కుమార్ ను మేయరు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీవిఎంసి తాగునీటి విభాగం మరియు ఎలక్ట్రికల్ విభాగం కార్యనిర్వాహక ఇంజనీర్లు, ఉపకార్య నిర్వాహక ఇంజనీర్లు, సహాయక ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు .

## జీవిఎంసీలో కొత్త కమీషనర్ ను నియమించండి...!

### ముఖ్యమంత్రికి టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు వినతి



భీమునిపట్నం మే6 (ప్రభాత వార్త)

భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గంటా నూకరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా చేసుకొని పాలన సాగిస్తున్నారని అన్నారు. యువత, మహిళలు, మేధావులు సైతం కూటమి ప్రభుత్వం పనితీరుపై హర్షం వ్యక్తం చేస్తున్నారని, ఇలాంటి సమయంలో రాష్ట్రంలోనే ఆర్థిక రాజధానిగా, ఉత్తమ కార్పొరేషన్ గా ఉన్న విశాఖ జీవీఎంసీ కమీషనర్ బదిలీ అయి మూడు నెలలు కావస్తున్నా ఇంకా కొత్త కమీషనర్ ను నియమించక పోవడం వలన ప్రజల్లో ద్వంద్వ అర్థాలు వచ్చే ప్రమాదం ఉందని,ఈ విషయంలో భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు, విశాఖ పార్లమెంట్ సభ్యులు శ్రీభరత్ కలుగజేసుకొని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకొని వెళ్లి కొత్త కమీషనర్ నియామకం త్వరితగతిన జరిగేవిధంగా చేయాలని,కమీషనర్ నియామకంలో జాప్యం కారణంగా జిల్లాలో పాలనా యంత్రాంగం స్తబ్ధుగాఉందని,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జీవిఎంసీ కమీషనర్ నియామకం విషయంలో త్వరతగతిన ఆలోచన చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు విజ్ఞప్తి చేసారు.

## సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర స్టాక్ పాయింట్ను పరిశీలించిన విజయలక్ష్మి



భీమునిపట్నం మే 6 ప్రభాతవార్త

స్థానిక భీమునిపట్నం ప్రకృతి పాఠశాలలో 2025 - 26 విద్యా సంవత్సరానికి సంబంధించి సర్వేపల్లిరాధాకృష్ణ విద్యామిత్రలో భాగంగా నోటుపుస్తకాలు,పాఠ్యపుస్తకాలు,స్టాక్ పాయింట్ గా ఏర్పాటు చేయడంతో వీటిని పరిశీలించడానికి రాష్ట్ర పరిశీలకురాలు పి.విజయలక్ష్మి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రకృతిపాఠశాలలో ఏర్పాటుచేసిన పాఠ్యపుస్తకాలు,నోటు పుస్తకాలను స్టాక్ రిజిస్టర్ ఆధారంగా పరిశీలించి సంతృప్తిని వ్యక్తపరిచారు. పాఠశాలలు తెరిచేలోపు విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర కిట్టునుఅందించాలని ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక భావించి మండలాలు వారిగా స్టాక్ పాయింట్ ఏర్పాటు చేసిందని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సి.ఎం.ఓ దేముడుబాబు, మండల విద్యాశాఖ అధికారిణి ఎం.శివరాణి, మండల విద్యాశాఖ అధికారిణి ఏ.జయప్రద, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

# సన్ స్కూల్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం



భీమునిపట్నం మే 6 ప్రభాతవార్త

నీడి వెల్ఫేర్ అసోసియేషన్, సన్ స్కూల్ వారి సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి విశాఖపట్నం వారిచే స్థానిక సన్ స్కూల్ లో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 188 మంది రోగులకు కంటి పరీక్షలుచేసి, వారిలో 45 మందిని కంటి ఆపరేషన్లకు ఎంపిక చేయడం జరిగింది. అదేవిధంగా కళ్ళజోడు అవసరం అయిన 44 మంది పేద వృద్ధులకు త్వరలో ఉచితంగా కళ్ళజోడు ఇవ్వడం జరుగుతుందని భీమిలి నీడి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కైతపల్లి. శ్రీనివాస్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శంకర్ ఫౌండేషన్ ఆసుపత్రి సిబ్బంది డాక్టర్ ఆర్.కృష్ణ వేణి, డాక్టర్ బి.వివేక్ వర్మ,బి ఎన్ డబ్ల్యూ సభ్యులు డాక్టర్ ఎన్.ఎల్. రావు, ముసునూరి. సూర్య శ్రీనివాస్, వెంపాడ.శ్రీనివాసరెడ్డి, ఎస్. రమణ ప్రసాద్, అడిదం కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులు చేసుకోండి...

. సివిల్ సప్లయర్స్ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటన

భీమునిపట్నం మే 6 ప్రభాతవార్త :



రేషన్ కార్డులు లేని వారు కొత్త రేషన్ కార్డులు కోసం దరఖాస్తు చేసుకోవాలని సివిల్ సప్లై మంత్రి నాదేండ్ల మనోహర్ ప్రకటించారని జనసేన రెండో వార్డు అధ్యక్షుడు నిలాపు. శంకర్ రెడ్డి చెప్పారు. ఇప్పటివరకు రేషన్ కార్డులు లేని వారు,రేషన్ కార్డులు సవరణ చేసుకోవలసిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా శంకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.


**వార్త VAARTHA CLASSIFIEDS**

**CHANGE OF NAME**

★ I, IPPILI SANTHOSHI LAKSHMI W/O IPPILI APPALANAIDU, previously called IPPILI SANTOSHALAKSHMI, R/O 50-6-14/1, SREEHARI STREET, SEETHAMMAPETA, VIZAG now changed my name from IPPILI SANTOSHALAKSHMI to IPPILI SANTHOSHI LAKSHMI Henceforth I will be called as **IPPILI SANTHOSHI LAKSHMI** for all purposes. (Ro.No.4816)

★ I, IPPILI APPALA RAMULU S/O IPPILI RAMAYYA, previously called IPPILI APPALARAMU, R/O 50-6-14/1, SREEHARI STREET, SEETHAMMAPETA, VIZAG now changed my name from IPPILI APPALARAMU to IPPILI APPALA RAMULU Henceforth I will be called as **IPPILI APPALA RAMULU** for all purposes. (Ro.No.4820)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

హోమ్ లోన్ సెంటర్-2 (RACPC-2), ఎక్సోటికా, హేమా'స్ ట్విన్ బ్లిస్, 3వ అంతస్తు, డోర్ నెం. 39-11-76/2/1, బిర్లా జంక్షన్, మురళీనగర్, విశాఖపట్నం-530007. ఫోన్: 0891-2561535. ఇ-మెయిల్: sbi.18241@sbi.co.in

(రూల్-8(1) **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హోమ్ లోన్ సెంటర్-2, ఎక్సోటికా, హేమా'స్ ట్విన్ బ్లిస్, 3వ అంతస్తు, డోర్ నెం.39-11-76/2/1, బిర్లా జంక్షన్, మురళీనగర్, విశాఖపట్నం** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13(2) కు అనుబంధమైన నిబంధన 3 ప్రకారం సంక్రమించిన అధికారములతో సదరు నోటీసు తేది నుండి 60 రోజులలోగా నోటీసులో పేర్కొనబడిన బకాయి **తేది 11.02.2025 నాటికి మొత్తం రూ. 11,20,092/- (అక్షరాల పదకొండు లక్షల ఇరవై వేల తొంభై రెండు రూపాయలు మాత్రమే) + తేది 11.02.2025** నుండి ఒప్పందపు రేటు ప్రకారం తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మొ॥నవి మొత్తమును తిరిగి చెల్లించవలసినదిగా <u>ఋణగ్రహీత(లు)</u>: శ్రీ రత్నాల సాయి ప్రసాద్ చౌదరి, తండ్రి: చక్రపాణి చౌదరి, డోర్ నెం. 31-8-10/25, సాయి రత్నా ఎన్‌క్లేవ్, ఫ్లాట్ నెం.2, ఎఫ్ఎఫ్-2, శాతవాహననగర్, కూర్మన్నపాలెం, విశాఖపట్నం-530046 వారిని కోరుతూ **తేది 11.02.2025 న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది** మరియు **తేది 28.02.2025** న దినపత్రికలలో ప్రచురించబడినది.

ఋణగ్రహీత సదరు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ చట్టం, 2002 నందలి రూల్ 8 ప్రకారం దిగువ వివరించిన ఆస్తిని తేది **03.05.2025**న **నిర్మాణాత్మక స్వాధీనత తీసుకోవడమైనదని** ఋణగ్రహీత & ప్రజానీకమునకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

ఋణగ్రహీత/హామీదారు మరియు యావన్మంది సాధారణ ప్రజానీకమును ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు సదరు ఆస్తితో జరిపే ఏ లావాదేవీలైనా **తేది 11.02.2025 నాటికి బకాయి మొత్తం రూ. 11,20,092/- (అక్షరాల పదకొండు లక్షల ఇరవై వేల తొంభై రెండు రూపాయలు మాత్రమే) + తేది 11.02.2025** నుండి తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మొ॥నవి **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హోమ్ లోన్ సెంటర్-2, ఎక్సోటికా, హేమా'స్ ట్విన్ బ్లిస్, 3వ అంతస్తు, డోర్ నెం. 39-11-76/2/1, బిర్లా జంక్షన్, మురళీనగర్, విశాఖపట్నం** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి. ఒకవేళ జమలు ఉన్నచో వాటిని తగ్గింపబడును.

చట్టం యొక్క సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారము ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తుల ను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

**స్థిరాస్తి వివరములు:**

గాజువాక రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, కూర్మన్నపాలెం గ్రామం, పట్టా నెం.52, సర్వే నెం.127 భాగం, మొత్తం 500 చ॥గ॥ లేదా 418.065 చ॥మీ॥ విస్తీర్ణం. హద్దులు: **తూర్పు:** ప్లాట్ నెం.42, **దక్షిణం:** 30 అ॥ వెడల్పు రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం.40, **ఉత్తరం:** ప్లాట్ నెం.34. **కొలతలు: తూర్పు:** 90'.0" లేదా 27.45 మీటర్లు, **దక్షిణం:** 50'.0" లేదా 15.25 మీటర్లు, **పడమర:** 90'.0" లేదా 27.45 మీటర్లు, **ఉత్తరం:** 50'.0" లేదా 15.25 మీటర్లు. మొత్తం విస్తీర్ణం 500 చ॥గ॥లో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు స్థలం 41.66 చ॥గ॥ లేదా 34.833 చ॥మీ॥ వాటాతో సాయి రత్నా ఎన్‌క్లేవ్, మొదటి అంతస్తులో 900 చ॥అ॥ మరియు స్టిల్ట్ ఫ్లోర్‌లో ఒక్క కారు పార్కింగ్ 120 చ॥అ॥ కలిగిన **ఫ్లాట్ నెం.2. హద్దులు: తూర్పు:** ఉమ్మడి వరండా, **దక్షిణం:** ఫ్లాట్ నెం. 3 ఉమ్మడి గోడ, **పడమర:** శూన్యాకాశం, **ఉత్తరం:** ఫ్లాట్ నెం. 1 ఉమ్మడి గోడ.

తేది : **03.05.2025** సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

హోమ్ లోన్ సెంటర్-2 (RACPC-2), ఎక్సోటికా, హేమా'స్ ట్విన్ బ్లిస్, 3వ అంతస్తు, డోర్ నెం. 39-11-76/2/1, బిర్లా జంక్షన్, మురళీనగర్, విశాఖపట్నం-530007. ఫోన్: 0891-2561535. ఇ-మెయిల్: sbi.18241@sbi.co.in

(రూల్-8(1) **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హోమ్ లోన్ సెంటర్-2, ఎక్సోటికా, హేమా'స్ ట్విన్ బ్లిస్, 3వ అంతస్తు, డోర్ నెం.39-11-76/2/1, బిర్లా జంక్షన్, మురళీనగర్, విశాఖపట్నం** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13(2) కు అనుబంధమైన నిబంధన 3 ప్రకారం సంక్రమించిన అధికారములతో సదరు నోటీసు తేది నుండి 60 రోజులలోగా నోటీసులో పేర్కొనబడిన బకాయి **తేది 05.02.2025 నాటికి మొత్తం రూ.29,76,523/- (అక్షరాల ఇరవై తొమ్మిది లక్షల డెబ్బై ఆరు వేల ఐదు వందల ఇరవై మూడు రూపాయలు మాత్రమే) + తేది 05.02.2025** నుండి ఒప్పందపు రేటు ప్రకారం తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మొ॥నవి మొత్తమును తిరిగి చెల్లించవలసినదిగా <u>ఋణగ్రహీత(లు)</u>: శ్రీ. విజయ్ ప్రసాద్ గొన్నాబత్తుల, తండ్రి: నాగేశ్వరరావు గొన్నాబత్తుల, ఫ్లాట్ నెం.202, డి.నెం.3-1-3/5, శ్రీనిధి ఎమరాల్డ్స్, సానివాడ, గొల్లవానిపాలెం, అగనంపూడి, విశాఖపట్నం. <u>హామీదారు(లు)</u>: శ్రీ. బుదిరెడ్డి అప్పారావు, తండ్రి: బి అప్పలస్వామి, 5-126, దిబ్బపాలెం, బొర్రమాంబ గుడి దగ్గర, అగనంపూడి, ఆర్‌హెచ్‌సి-3, పెదమధక, విశాఖపట్నం-530046 వారిని కోరుతూ **తేది 05.02.2025 న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది** మరియు **తేది 28.02.2025** న దినపత్రికలలో ప్రచురించబడినది.

ఋణగ్రహీత సదరు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ చట్టం, 2002 నందలి రూల్ 8 ప్రకారం దిగువ వివరించిన ఆస్తిని తేది **03.05.2025**న **నిర్మాణాత్మక స్వాధీనత తీసుకోవడమైనదని** ఋణగ్రహీత & ప్రజానీకమునకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

ఋణగ్రహీత/హామీదారు మరియు యావన్మంది సాధారణ ప్రజానీకమును ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు సదరు ఆస్తితో జరిపే ఏ లావాదేవీలైనా **తేది 05.02.2025 నాటికి బకాయి మొత్తం రూ.29,76,523/- (అక్షరాల ఇరవై తొమ్మిది లక్షల డెబ్బై ఆరు వేల ఐదు వందల ఇరవై మూడు రూపాయలు మాత్రమే)+ తేది 05.02.2025** నుండి తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మొ॥నవి **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హోమ్ లోన్ సెంటర్-2, ఎక్సోటికా, హేమా'స్ ట్విన్ బ్లిస్, 3వ అంతస్తు, డోర్ నెం.39-11-76/2/1, బిర్లా జంక్షన్, మురళీనగర్, విశాఖపట్నం** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి. ఒకవేళ జమలు ఉన్నచో వాటిని తగ్గింపబడును.

చట్టం యొక్క సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారము ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తుల ను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

**స్థిరాస్తి వివరములు:**

విశాఖపట్నం జిల్లా, అనకాపల్లి జిల్లా రిజిస్ట్రేషన్, లంకెలపాలెం సబ్-రిజిస్ట్రార్, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, గాజువాక మండలం, అగనంపూడి గ్రామం, సర్వే నెం.31/10, ఫ్లాట్ నెం.772, జివియంసి ఆమోదించిన టి.ఎ.నెం. 11472/2010/ACP-V/GI, శ్రీ విజయ లక్ష్మి కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ, మొత్తం 723.31 చ॥గ॥ / 604.781 చ॥మీ॥లో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 36 చ॥గ॥ లేదా 30.100 చ॥మీ॥ వాటాతో "శ్రీ నిధి ఎమరాల్డ్స్" మొదటి అంతస్తులో ప్లింత్ ఏరియా 1,053 చ॥అ॥ (ఉమ్మడి ఏరియాలు మరియు బాల్కనీలు కలుపుకొని) కలిగిన రెసిడెన్షియల్ యూనిట్ ఫ్లాట్ నెం.202. **మొత్తం ఆస్తికి హద్దులు: తూర్పు:** కె. మూర్తి ప్రకాష్ యొక్క ఆస్తి, **దక్షిణం:** రోడ్డు, **పడమర:** గల్లా రామునాయుడు యొక్క ఆస్తి, **ఉత్తరం:** ఇతరుల యొక్క స్థలం. **కొలతలు: తూర్పు:** 116.5 అ॥లు లేదా 35.50 మీ॥, **దక్షిణం:** 55.0 అ॥ లేదా 16.76 మీ॥, **పడమర:** 115.0 అ॥ లేదా 35.05 మీ॥, **ఉత్తరం:** 57.5 అ॥ లేదా 17.52 మీ॥. **శ్రీనిధి ఎమరాల్డ్స్‌లోని ఫ్లాట్ నెం. 202 కు హద్దులు: తూర్పు:** ఉమ్మడి వరండా, **దక్షిణం:** ఉమ్మడి వరండా మరియు లిఫ్ట్, **పడమర:** శూన్యాకాశం, **ఉత్తరం:** ఉమ్మడి వరండా మరియు మెట్లు.

తేది : **03.05.2025** సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

**అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన**

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.

టు,
**ఋణగ్రహీత చిరునామా: వాలుగింటి మహాలక్ష్మి,** తండ్రి : వాలుగింటి అప్పారావు, డి.నెం.14-210, లక్ష్మీ నగర్, ఇ-బ్లాక్, గోపాలపట్నం, విశాఖపట్నం - 530027.
**వేరొక చిరునామా: వాలుగింటి మహాలక్ష్మి,** డోర్ నెం.58-1-333/2, ఎన్ఏడి కొత్త రోడ్డు, బుచ్చిరాజుపాలెం, వార్డు నెం.67, విశాఖపట్నం - 530027,
సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(12) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి **తేది. 31-07-2019**న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా **తేది.31-07-2019** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.24,79,560/-** (అక్షరాల ఇరవై నాలుగు లక్షల డెబ్బై తొమ్మిది వేల ఐదు వందల అరవై రూపాయలు మాత్రమే) + **తేది.01.08.2019** నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని **తేది.05.11.2019**న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును **తేది.09-11-2019**న **(ఈనాడు : విశాఖపట్నం జిల్లా ఎడిషన్ (తెలుగు)** మరియు **ఇండియన్ ఎక్స్‌ప్రెస్: విశాఖపట్నం ఎడిషన్ (ఇంగ్లీష్))** దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల **తేది.31-07-2019**న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

**స్థిరాస్తి వివరములు**

విశాఖపట్నం జిల్లా, గాజువాక సబ్ రిజిస్ట్రార్స్ ఆఫీస్ యొక్క రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, కూర్మన్నపాలెం గ్రామం, జిరాయితీ సర్వే నెం.లు 34/4, 5, 9పి & 14 లోని వుడా ఆమోదం పొందిన ప్రశాంతి నగర్ లే అవుట్ ఎల్.పి.నెం.13/2003 యొక్క ప్లాట్ నెం.లు 71, 72 & 73 లోని మొత్తం 581 చ॥గ॥లు (201+193+187) లేదా 485.79 చ॥మీ॥ల విస్తీర్ణంలో 391 చ॥గ॥లు లేదా 326.92 చ॥మీ॥ల మొత్తంలో 45 చ॥గ॥లు లేదా 37.62 చ॥మీ॥ల స్థల విస్తీర్ణంతో గల "సచిన్ సుభాన్ ప్యారడైజ్" క్రింది అంతస్తు నందు 975 చ॥అ॥లు (కామన్ ఏరియాలు & బాల్కనీలతో సహా) ప్లింత్ ఏరియా మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 80 చ॥అ॥ల కార్ పార్కింగ్ ప్రదేశంతో గల నివాస యూనిట్ ఫ్లాట్ నెం.జి-3 యావత్తు ఆస్తి **దాక్యుమెంట్ నెం.1863/2018, తేది.02.05.2018** ప్రకారం **వాలుగింటి మహాలక్ష్మి,** తండ్రి: **వాలుగింటి అప్పారావు గారికి చెందినది.** <u>స్థలం హద్దులు:</u> **తూర్పు:** మైమూన్ బీబీ మొ॥ వారికి చెందిన స్థలం, **దక్షిణం :** మైమూన్ బీబీ మొ॥ వారికి చెందిన స్థలం, **పడమర :** కె. శ్రీనివాసరావు గారికి చెందిన స్థలం, **ఉత్తరం :** 33 అ॥ల రోడ్డు. <u>క్రింది అంతస్తులోని ఫ్లాట్ నెం.జి-3కు హద్దులు:</u> **తూర్పు :** కామన్ కారిడార్ & లిఫ్ట్ మరియు ఫ్లాట్ నెం.జి-2, **దక్షిణం :** ఓపెన్ స్పేస్, **పడమర :** ఓపెన్ స్పేస్, **ఉత్తరం :** ఓపెన్ స్పేస్.

తేది: 10-04-2025 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

**బ్యాంక్ ఆఫ్ బరోడా** Bank of Baroda

(ROSARB) రీజనల్ ఆఫీస్, 10-1-44/10 & 11, పిజే ప్లాజా, నాల్గొవ అంతస్తు, విఐపి రోడ్డు , హోటల్ ట్రైకూన్ ఎదురుగా, విశాఖపట్నం-530003. ఆంధ్రప్రదేశ్, ఫోన్: 79955 65212, ఇ మెయిల్: sarvis@bankofbaroda.com

**డిమాండ్ నోటీసు**

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-III యొక్క సెక్షన్ 13(2) ప్రకారం)

<u>ఋణగ్రహీత'లు:</u> మెస్సర్స్ శ్రీ అంబికా మార్బుల్స్ & గ్రానైట్స్, ప్రొప్రయిటర్ : శ్రీ కాకర్ల శ్రీనివాస చక్రవర్తి, డి.నెం.39-23-8/1, వంశీ నగర్, ఎన్‌హెచ్-5 రోడ్డు, మర్రిపాలెం, విశాఖపట్నం - 530007.
<u>విషయము:</u> బ్యాంక్ ఆఫ్ బరోడా, ROSAR బ్రాంచి, మీకు మంజూరు చేసిన క్రెడిట్ సహాయం - ఓవర్ డ్రాఫ్ట్ - 36560400000123, టెర్మ్‌లోన్ 1- 36560600006366 & టెర్మ్‌లోన్ 2 - 36560600009962 ఫెసిలిటీ యొక్క అసలు మరియు వడ్డీ మొదలగునవి చెల్లించడంలో మీరు విఫలం అయినారు.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-III యొక్క సెక్షన్ 13(2) ప్రకారం దిగువ సంతకందారు రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా **తేది.11-04-2025**న మీకు తిరుగురసీదులతో కూడిన డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. కానీ సదరు నోటీసు మీరు సదరు చిరునామాలో లేనందున / తీసుకోనందున మరియు తపాల శాఖ వారిచే బ్రాంచికు తిరుగు రసీదులు వచ్చినందున ఈ పత్రికాప్రకటన ద్వారా సదరు నోటీసు ప్రచురించబడినది. సదరు నోటీసు యొక్క వివరము దిగువ తెలుపబడినది : మీ యొక్క లోన్ ఖాతా బకాయిలు సరిగా చెల్లించనందున సదరు అకౌంట్ **తేది.01-05-2023** నుండి నిరర్థక ఆస్తిగా (ఎన్‌పిఏ) పరిగణింపబడినది. ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా మీరు విడిగా లేదా ఉమ్మడిగా బకాయి మొత్తం **రూ.71,62,617.89 పై** (అక్షరాల డెబ్బై ఒక్క లక్షల అరవై రెండు వేల ఆరు వందల పదిహేడు రూపాయల ఎనభై తొమ్మిది పైసలు మాత్రమే) + **తేది.01-04-2025** నుండి వర్తించని వడ్డీ మరియు లీగల్ ఛార్జీలు, ఇతర ఛార్జీలు మొదలగునవి మీరు చెల్లింపు చేయు తేది వరకు **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారికి చెల్లించవలెను. పైన చెప్పిన సదరు చట్టంలోని సెక్షన్ 13(13) నియమానుసారం సెక్యూరిటీగా ఉంచిన ఆస్తులకు సంబంధించి **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారి ముందస్తు లిఖిత అనుమతి లేకుండా ఎలాంటి అమ్మకం, లీజు లేదా ఇతరత్రా లావాదేవీలు (సాధారణ వ్యాపార అవసరాలు తప్ప) నిషేధించబడతాయని మీరు గమనించవలెను. ఈ నోటీసు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) ప్రకారం జారీచేయబడినది.

**స్థిరాస్తి వివరములు:**

**ఐటమ్ నెం.1:** గ్రేటర్ విశాఖపట్నం సబ్ రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్ పరిధిలో, పురుషోత్తపురం గ్రామం, సర్వే నెం.49/పార్ట్, పురుషోత్తపురం వద్ద 229.44 చ॥గ॥లు లేదా 191.841 చ॥మీ॥ల మొత్తంలో 1/8 వంతు అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా 28.68 చ॥గ॥లు లేదా 23.98 చ॥మీ॥ల స్థల విస్తీర్ణంతో గల మనోహర్ రెసిడెన్సీ మూడవ అంతస్తు నందు 900 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో, డి.నెం.5-34/10/7తో గల ఫ్లాట్ నెం.1 యావత్తు ఆస్తి. **హద్దులు: తూర్పు :** రోడ్డు & పి. శ్రీనివాసరావు గారి ఇల్లు, **దక్షిణం :** జి. ప్రసాద్ గారికి చెందిన ఆస్తి, **పడమర:** బి. దుర్గా రెడ్డి గారికి చెందిన స్థలం, **ఉత్తరం :** మధుసూదనరెడ్డి గారికి చెందిన ఇల్లు. **మూడవ అంతస్తులోని నివాస ఫ్లాట్ నెం.1కు హద్దులు: తూర్పు :** వరండా, **దక్షిణం:** ఓపెన్ స్పేస్, **పడమర:** ఓపెన్ స్పేస్, **ఉత్తరం :** మెట్లు ఆ తరువాత ఫ్లాట్ నెం.2.
పైన తెలిపిన ఆస్తి దాక్యుమెంట్ నెం.2690/2012, తేది.13.12.2012 ప్రకారం శ్రీ కాకర్ల శ్రీనివాస చక్రవర్తి, తండ్రి : బుచ్చిరాజు కాకర్ల గారి పేరున రిజిష్టరు కాబడినది.

**ఐటమ్ నెం.2:** గ్రేటర్ విశాఖపట్నం సబ్ రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్ పరిధిలో, పురుషోత్తపురం గ్రామం, సర్వే నెం.49/పార్ట్, పురుషోత్తపురం వద్ద 229.44 చ॥గ॥లు లేదా 191.841 చ॥మీ॥ల మొత్తంలో 1/8 వంతు అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా 28.68 చ॥గ॥లు లేదా 23.98 చ॥మీ॥ల స్థల విస్తీర్ణంతో గల మనోహర్ రెసిడెన్సీ మూడవ అంతస్తు నందు 880 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో గల నివాస ఫ్లాట్ నెం.2 యావత్తు ఆస్తి. **హద్దులు: తూర్పు :** రోడ్డు & పి. శ్రీనివాసరావు గారి ఇల్లు, **దక్షిణం :** జి. ప్రసాద్ గారికి చెందిన ఆస్తి, **పడమర:** బి. దుర్గా రెడ్డి గారికి చెందిన స్థలం, **ఉత్తరం :** మధుసూదనరెడ్డి గారికి చెందిన ఇల్లు. **మూడవ అంతస్తులోని నివాస ఫ్లాట్ నెం. 2కు హద్దులు: తూర్పు :** వరండా, **దక్షిణం:** మెట్లు ఆ తరువాత ఫ్లాట్ నెం. 1, **పడమర:** ఓపెన్ స్పేస్, **ఉత్తరం :** వరండా.
పైన తెలిపిన ఆస్తి దాక్యుమెంట్ నెం.2032/2008, తేది.03.12.2008 ప్రకారం శ్రీ కాకర్ల శ్రీనివాస చక్రవర్తి, తండ్రి : బుచ్చిరాజు కాకర్ల గారి పేరున రిజిష్టరు కాబడినది.

తేది : 11-04-2025 సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం బ్యాంక్ ఆఫ్ బరోడా




# అట్టహాసంగా ఆస్ట్రోటర్ఫ్ హాకీ కోర్టు ప్రారంభం

- నక్కపల్లి జాతీయ క్రీడలకు నిలయం కావాలి
- హోమ్ మంత్రి "అనిత"





నక్కపల్లి, ప్రభాతవార్త

నక్కపల్లి జాతీయ క్రీడలకు నిలయం కావాలని అందుకు అవసరమైన సహకారాన్ని అందిస్తామని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు నక్కపల్లి బాలు హైస్కూల్ ప్రాంగణంలో ప్రతిష్టాత్మంగా నిర్మించిన ఆస్ట్రోటర్ఫ్ హాకీ క్రీడా ప్రాంగణాన్ని మంగళవారం ఆమె చేతుల మీదుగా ప్రారంభించారు ముందుగా రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అని తనక్కపల్లిలో ప్రభుత్వ పాఠశాల గ్రౌండ్ లో ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూల మాలలు వేసినివాళులు అర్పించారు. నక్కపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఆస్ట్రోటర్ఫ్ హాకీ మినిగ్రౌండ్ ను ప్రారంభించిన సందర్భంలో క్రీడాకారులతో కొంతసేపు నూతనంగా ప్రారంభించిన గ్రౌండ్లో హాకీ క్రీడాకారులతో హోం మంత్రి వంగలపూడి అనిత హాకీ ఆడారు. నక్కపల్లిలో అందమై న రూ 1.6 కోట్ల వ్యయంతో నిర్మించిన హాకీ మైదానం చూసి ఆనందంగా ఉందని మంత్రి అనిత సంతోషం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా క్రీడాకారులు పలు సమస్యలను బలిరెడ్డి హాకీ క్లబ్ డైరెక్టర్ బలిరెడ్డి సూరిబాబు హాకీ గ్రౌండ్ లో వాటర్,కరెంట్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరగా స్పందించిన ఆమె తక్షణమే పరిష్కరించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మట్టిలో మాణిక్యాలను వెలికితీసిన హాకీ కోచ్ లకు ప్రత్యేకమైన ధన్యవాదాలు అన్నారు నక్కపల్లిలో హాకీ కోర్టు ఏర్పాటు చేయడం చాలా సంతోషం ఉందన్నారు పోలీస్ డిపార్టుమెంట్ లో పనిచేస్తూ,క్రీడాకారులను తయారుచేస్తున్న తల్లి పేరు మీద హాకీ క్లబ్ పెట్టిన సూరిబాబు అందరికీ స్ఫూర్తిదాయకం అన్నారు సూరిబాబుకు ప్రత్యేకమైన అభినందనలు తెలియజేశారు. క్రీడల్లో రాణించే విద్యార్థులు మానసికంగా, శారీరకంగా ఎంతో ధృడంగా ఉంటారన్నారు. సమస్య వస్తే,ధైర్యంగా ఎదుర్కోగలిగే శక్తి పిల్లలకు ఉండాలని ఆ విధంగా ప్రతి ఒక్కరు తయారు కావాలని అన్నారు. తల్లిదండ్రులు ఆవిధంగా పిల్లలను ఇచ్చేటట్లు కృషి చేయాలని చదువుతోపాటు ఆటలు కూడా ముఖ్యమని అన్నారు నక్కపల్లికి చెందిన 30 మంది క్రీడాకారులు వివిధ రంగాల్లో రాణించడం ఆనందంగా ఉందన్నారు రానున్న రోజుల్లో నక్కపల్లిహాకీ నక్కపల్లిగా మారే అవకాశం పరిస్థితులు బట్టి కనిపిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉప్మాక సర్పంచ్ చిన్న ఆత్మశాంతి చేకూరాలంటే జాతీస్థాయిలో రాణించాలని ఆశీర్వదించారు. సందర్భంగా పాయకరావుపేటలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు చేస్తాం మంత్రి అనిత చెప్పారు. స్టేడియం కూడా ఏర్పాటు చేసే విధంగా ఆలోచన చేస్తున్నామని సీఎం,డిప్యూటీ సీఎం చొరవతో పాయకరావుపేట నియోజకవర్గంలో స్టీల్ ఫ్లాంట్ రాబోతుందని అన్నారు ఈ మేరకు హాకీ కోచ్ లను హోం మంత్రి అనిత సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివ దత్తు, డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ అధికారి వెంకటరమణ, జిల్లా విద్యాశాఖ అధికారి అప్పారావు నాయుడు, ఎమ్మార్వో నరసింహ మూర్తి, ఎండిఓ దెందుకూరి సీతారామరాజు, సర్పంచ్ నేతల జయ రత్న కుమారి మండలం మండల ఉపాధ్యక్షులు వీసం నానాజీ, వెలగ ఈశ్వరరావు, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ తోట నగేష్,మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, జనసేన నాయకులు గెడ్డం బుజ్జి, కురందాసు నూకరాజు, అమలకంటి అబద్ధం, గుర్రం రామకృష్ణ, కోసూరు శీను, పోలినాటి నానాజీ, బిఎస్ హాకీ క్లబ్ ఫౌండర్ సూరిబాబు, కోచ్ రాంబాబు, ఎస్ జి ఎఫ్ కార్యదర్శి నాగేశ్వరావు, ఎంఈఓ నరేష్, వేమగిరి నూకరాజు, హై స్కూల్ హెచ్ఎం, రాణి లలిత, పిడి. బిబి, స్కూల్ చైర్మన్ అడ్డూరి శీను, అడ్డూరి లోవరాజు, వార్డు సభ్యులు కొల్నాటి నాగమణి, నానాజీ, కొండబాబు, రామచంద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

## డిసిసిబి చైర్మన్ ను సత్కరించిన హోంమంత్రి "అనిత"

నక్కపల్లి, ప్రభాతవార్త




విశాఖ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) ఛైర్మన్ కోన తాతారావు నక్కపల్లి హోంమంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రివర్యులు వంగలపూడి అనిత ని మర్యాదపూర్వకంగా మంగళవారం సాయంత్రం కలిశారు. జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులుగా ఉన్న తాతారావు ని డీసీసీబీ ఛైర్మన్ గా నియమించడంపై అభినందనలు తెలిపారు. తాతారావు కు కృతజ్ఞతలు తెలియజేస్తూ సత్కరించారు. అనంతరం మంత్రి అనితను తాతారావు సత్కరించారు. ఆయనతోపాటు రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివదత్ ఉన్నారు.

## హాకీ క్లబ్ వ్యవస్థాపకులు సూరిబాబును సత్కరించిన హోం మంత్రి "అనిత"

నక్కపల్లి, ప్రభాతవార్త



నక్కపల్లిలో బలిరెడ్డి హాకీ క్లబ్ ఏర్పాటు విషయంలో కృషి చేసిన బలిరెడ్డి సూరిబాబును రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత సత్కరించారు. ఆయన సేవలను కొనియాడారు అనేకమంది క్రీడాకారులను తయారు చేయాలని ఆకాంక్షించారు. టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ సూరిబాబు చేసిన సేవలను మంత్రికి వివరించారు. ఆయనతోపాటు కార్యదర్శి తాతాజీ ఉన్నారు.

## మంత్రి అనితకు స్వాగతం పలికిన హాకీ క్రీడాకారులు



నక్కపల్లి, ప్రభాతవార్త

నక్కపల్లి బాలుర హైస్కూల్లో లో నిర్మించిన హాకీ క్రీడా ప్రాంగణాన్ని ప్రారంభించేందుకు వచ్చిన రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనితను క్రీడాకారులు ఘనంగా స్వాగతం పలికారు.

## కోటవురట్లలో కేజీబీవీ పాఠశాలకు హోం మంత్రి "అనిత" శంకుస్థాపన

నక్కపల్లి, ప్రభాతవార్త



కోటఉరట్ల మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలికా పాఠశాల తోపాటు జూనియర్ కళాశాల అదనపు వసతల కల్పన భవనాలకు రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత మంగళవారం శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రూ 168.03 లక్షల రూపాయలతో ఈ భవనాలను నిర్మిస్తున్నామని చెప్పారు. అనంతరం పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు. కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో సుదూర ప్రాంతాల నుండి బాలికలు వచ్చి చదవటం సంతోషమన్నారు. ఈ పాఠశాల ఏర్పాటు వలన ఎంతో మంది పేద విద్యార్థులకు ఊహించని వసతులు ఏర్పాటు చేసి చదువు అందించడం ఎంతో గొప్ప విశేషమని అన్నారు. కోటఉరట్ల పాఠశాలలో మంచి ఫలితాలు వస్తాయనే నమ్మకం ఉందని అన్నారు. ఈ పాఠశాలకు ఒక చరిత్ర ఉంది అని మంత్రానికి అన్నారు. ఈ సందర్భంగా కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం జూనీయర్ కాలేజ్ గా అఫ్ గ్రేడ్ కావడం సంతోషం గా ఉందన్నారు. అనంతరం జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు, తో పాటు మండల పార్టీ అధ్యక్షులు జానకి శ్రీను, గొట్టి వాడ బాబ్జి, జనార్ధన్ తదితరులు తో కలిసి కోటఉరట్ల మండలం రాజుపేట గ్రామంలోని పరిదేశమ్మ అమ్మవారి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## విరిగిన కొబ్బరి చెట్టు తప్పిన ప్రమాదం



చోడవరం, మే 6, ప్రభాతవార్త

చోడవరం తాసిల్దార్ కార్యాలయం వద్ద క్షణంలో పెను ప్రమాదం తప్పింది. మంగళవారం మధ్యాహ్నం కార్యాలయం మెయిన్ గేటు వద్ద కొబ్బరి చెట్టు విరిగి తాసిల్దార్ కార్యాలయం నేమ్ బొడ్డు మీద పడడంతో అక్కడ ఉన్న స్థానికులు పరుగులు తీశారు. కార్యాలయంలోకి రాకపోకలు నిలిచిపోయయి .గతంలో కురిసిన వర్షాలకు కొబ్బరి చెట్టు మొదలు నాని పుచ్చిపోయిన కారణంగా ఈ ప్రమాదం జరిగిందని చెప్తున్నారు.

## ఘనంగా అభయ ఆంజనేయ స్వామి ఆరవ వార్షికోత్సవం

చోడవరం, మే 6, ప్రభాతవార్త:



చోడవరం గ్రామపంచాయతీ న్యూ శాంతినగర్ లో శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆరవ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు, తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లు నాయుడు, మాజీ ఎంపీపీ పెదబాబు సీనియర్ వార్డ్ మెంబర్ టి. శ్రీనివాస్ టౌన్ ప్రెసిడెంట్ దేవరపల్లి వెంకట అప్పారావు మల్లి బాబు పార్థు విష్యు శ్యామ్ శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు ముందుగా వారిని కోలాటాలతో భజనలతో సాదరంగా కమిటీ సభ్యులు ఆహ్వానించారు అనంతరం స్వామి వారి అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్న ప్రసాదం సుమారు వెయ్యి మందికి పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దోమిసిగిరి, కమిటీ సభ్యులు జోగా కుళ్లన్న, బొట్ట నరసింహారావు, బోట్ట అప్పారావు, జోగ రాజు, దూళి అప్పయ్యమ్మ, దూళి రామకృష్ణ, అధిక సంఖ్యలో మహిళలు భక్తులు పాల్గొన్నారు

## ఘనంగా మాడుగుల మోదకొండమ్మ కొలువు

వి.మాడుగుల,మే6, ప్రభాతవార్త



ఘనంగా మాడుగుల మోద కొండమ్మ కొలువు తీరింది. మంగళవారం ఉదయం 9 గంటల 5 నిమిషాలకు అమ్మవారి ఘటాలు ఆలయం వద్ద నుండి ఊరేగింపుగా బయలుదేరి 9 గంటల 45 నిమిషాల ముహూర్తంలో అమ్మవారి శతకం పట్టు వద్ద ఘటములు ఘనంగా నిలిపారు. మాడుగుల మోద కొండమ్మ ఉత్సవంలో భాగంగా అమ్మవారి పాదాలు, ఘటాలు, ఉత్సవ విగ్రహాలను ఆలయ కమిటీ అధ్యక్షుడు పుప్పాల అప్పలరాజు సతీమణి సరోజినీ ఆలయ కమిటీ సభ్యులు దంగేటి సూర్యారావు, శ్రీనాథు శ్రీనివాసరావు, భీమరశెట్టి పైడియ్య నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా ఊరేగించి అమ్మవారి మాల ధారణలో ఉన్న భక్తులతో ప్రయాణమై శతకం పట్టు వద్ద కొలువు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎడ్ల కళావతి, ఉప సర్పంచ్ జవాది వరహాలు, బొమ్మిశెట్టి శ్రీను, రంజిత్ వర్మ, ఆలయ కమిటీ సభ్యులు, తదితర గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

# ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు సజావుగా నిర్వహించాలి

- జిల్లా రెవిన్యూ అధికారి వై,సత్యనారాయణ రావు

అనకాపల్లి, మే 6, ప్రభాతవార్త



జిల్లాలో ఇంటర్మీడియెట్ సప్లమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణకు ముందస్తు ఏర్పాట్లలో భాగంగా మంగళవారం కలెక్టరేట్ లోని తన చాంబర్లో సంబంధిత శాఖల అధికారులతో జిల్లా రెవెన్యూ అధికారి సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారులందరూ సమన్వయంతో పనిచేసి, ఎక్కడా ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పరీక్షలు సజావుగా జరిగేలా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలో పక్కాగా ఏర్పాట్లు ఉండాలని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాలలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా బస్సులను ఏర్పాటు చేయాలని ప్రజా రవాణాశాఖ అధికారులకు ఆదేశాలు జారీచేసారు. పరీక్షలు జరుగుతున్న సమయంలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని ఏపీఈపీడీసీఎల్ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాలలో వేసవికాలం దృష్ట్యా పరిశుభ్రమైన తాగునీరు ఏర్పాటు చేయాలని జీవీఎంసీ, పంచాయతీ అధికారులను ఆదేశించారు. అవసరమైన మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను డిఆర్ఓ ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షను అమలు చేయాలని, పరీక్షా కేంద్రాలకు దగ్గరలోని జెరాక్స్ సెంటర్లను పరీక్షల సమయంలో మూసివేయాలని, పరీక్షా పత్రాలకు, తనిఖీ బృందాలకు ఎస్కార్ట్, పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు తెలిపారు. జిల్లా ఇంటర్మీడియెట్ ఎడ్యుకేషను అధికారి బి. సుజాత ఇంటర్మీడియెట్ పరీక్షల వివరాలు తెలియజేస్తూ 12.05.2025 నుండి 19.05.2025 వరకు ఉదయం 9.00 గంటల నుండి 12.00 గంటల వరకు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు మధ్యాహ్నం 2.30 గంటల నుండి 5:30 గంటల వరకు రెండవ సంవత్సరం విద్యార్థులకు పరీక్షలు నిర్వహించబడతాయని తెలిపారు. జిల్లాలో మొదటి సంవత్సరం 9,323 మంది, రెండో సంవత్సరం 4,414 మంది వెరసి మొత్తం 13,737 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నారని అన్నారు. సమావేశంలో జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి శాంతిప్రభ, ఆర్.టి.సి. అసిస్టెంట్ డిపోమేనేజరు రవిచంద్ర మరియు ఏపీఈపీడీసీఎల్, ట్రెజరీ, జీవీఎంసీ, పంచాయతీ, పోస్టల్ శాఖల అధికారులు హాజరైనారు.

# అచ్యుతాపురం-అనకాపల్లి రోడ్డు విస్తరణ పనులు పరిశీలించిన కలెక్టర్

అనకాపల్లి, మే 6, ప్రభాతవార్త



అనకాపల్లి నుండి అచ్చుతాపురం నాలుగు లైన్ల రోడ్డు విస్తరణ పనులను జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్‌తో కలిసి పరిశీలించారు. ముందుగా మునగపాక, హరిపాలెంలో నిర్మిస్తున్న కల్వర్టు పనులను పరిశీలించారు. అచ్యుతాపురం జంక్షన్ వద్ద ఫ్లైఓవర్ కోసం వేసిన టెస్ట్ పైల్‌ను పరిశీలించారు. కొండకర్ల గ్రామంలోని కాంట్రాక్టర్ క్యాంపు కార్యాలయంలో నాణ్యత నియంత్రణ ల్యాబ్‌ను పరిశీలించారు. అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించారు. మొదట రోడ్డు విస్తరణలో చేపడుతున్న ఎస్ఎన్ డ్రైన్స్, క్లోజ్డ్ ట్రైన్స్, ఇరిగేషన్ కెనాల్స్ కోసం ఆర్ అండ్ బి ఈఈ వేణుగోపాల్ వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫ్లైఓవర్ నిర్మాణంలో ఇచ్చిన మార్గ దర్శకాలను తు.చ తప్పకుండా అధికారులు పాటించాలని, ఎలక్ట్రికల్ పోల్స్ షిఫ్టింగ్ పనులను చేపట్టాలని, కల్వర్టు నిర్మాణాలకై అందుబాటులో ఉన్న ల్యాండ్ గుర్తించి కల్వర్టు నిర్మాణ పనులను చేపట్టాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. రోడ్డు నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో ఆర్అండ్‌బి ఈ.ఈ వేణుగోపాల్, డి.ఈ రాధాకృష్ణ,మునగపాక మండల రెవెన్యూ అధికారి మహేష్ అధికారులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాల భవన నిర్మాణాలకు సహకరించండి

- హోం మంత్రికి వీ సం నానాజీ వినతి.!

నక్కపల్లి, ప్రభాతవార్త

నక్కపల్లి డిగ్రీ కళాశాల భవన నిర్మాణాల కోసం పూర్తిస్థాయిలో సహకరించాలని మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితను కోరారు. నక్కపల్లి వచ్చిన ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి నక్కపల్లి డిగ్రీ కళాశాలకు సంబంధించి తను



ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఎటువంటి కృషి చేశారు ఆ విధంగా నిర్మాణానికి సహకరించాలని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. ఆ విధంగా నక్కపల్లి మండల పరిషత్తు, నక్కపల్లి పంచాయతీ భాగస్వామ్యంతో డిగ్రీ కళాశాల భవనాల కోసం స్థలం కేటాయించి ప్రభుత్వానికి ప్రతిపాదన పంపించామని, కళాశాల నిర్మాణానికి నిధులు కూడా మంజూరయ్యాయని నానాజీ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కళాశాల నిర్మాణానికి సహకరించాలని, నిధులు మంజూరు విషయంలో పూర్తిస్థాయిలో రాష్ట్ర ప్రభుత్వ దృష్టి తీసుకెళ్లి మంజూరు చేసి మీ చేతుల మీదుగా శంకుస్థాపన చేయాలని కోరారు. అనంతరం నానాజీ, ఎండిఓ దెందుకూరు సీతారామరాజు లు కలిసి నక్కపల్లి వారపు సంతకు సంబంధించి 30 లక్షల రూపాయలతో ప్రతిపాదనలు సిద్ధం చేశామని అందుకు సంబంధించి నిధులు మంజూరు చేసి సంత లో షెడ్లు నిర్మాణానికి సహకరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి అనిత సహకరిస్తానని హామీ ఇచ్చారు. నానాజీ తో పాటు మండల పరిషత్ అదనపు ఉపాధ్యక్షులు వెలగ ఈశ్వరరావు, సర్పంచ్ నేతల జయ రత్నకుమారి లు ఉన్నారు.

# రైతులకు 30 రకాల విత్తనాల కిట్లు పంపిణీ

రోలుగుంట, మే 6. ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా నర్సీపట్నం డివిజన్ రోలుగుంట మండలంలో ఆర్ల గ్రామం కలెక్టర్, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ సిహెచ్ లచ్చన్న ఆదేశాల మేరకు 100 ప్రకృతి వ్యవసాయ గ్రామంగా ఎంపికైంది. దీనికిగాను మండల అగ్రికల్చర్ ఆఫీసర్ విజయలక్ష్మి శరభవరం గ్రామం ఎన్‌పియం షాపు ఓనర్ బొబ్బిలి సాంబమూర్తి ఆధ్వర్యంలో రైతులకు పియండిఎస్ ప్రీ మాన్ సోన్ డ్రై సోయింగ్ 30 రకాల విత్తనాలు కిట్లు తయారు చేసి రైతులకు పంపిణీ చేయడం జరిగింది. యంఎఓ విజయలక్ష్మి మాట్లాడుతూ పియండిఎస్ నవధాన్యాలు వేయడం వలన మొక్కకు అన్ని రకాల పోషకాలు అందుతాయని, దీనివలన భూమి గుల్లబారి వానపాములు వృద్ధి చెందుతాయని, దీనివలన భూమిలో నీరు నిల్వ సామర్థం పెరుగుతుందని, దీనివలన నేల కోతకు గురికాకుండా మట్టిని కాపాడుకోవచ్చని, భూమిలో సారవంతం పెరుగుతుందని, దీనివలన పంట అనేది ఆరోగ్యంగా ఉండి పురుగులు, తెగుళ్లను అరికట్టవచ్చని తెలియజేశారు. భూమిలో తేమశాతం పెరుగుతుందని, నవధాన్యాలు వేసిన పంటలు పశువులకు మేతగా వెయ్యడం వలన ఆరోగ్యంగా ఉంటాయని తెలియజేశారు. నవధాన్యాలు వేయడం వలన వాతావరణ వైపరీత్యాలను తట్టుకోగలుగు సామర్థం పెరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అగ్రికల్చర్ ఆఫీసర్ విజయలక్ష్మి, నర్సీపట్నం డివిజనల్ మాస్టర్ ట్రైనర్ శి.నాగేశ్వరరావు, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ ఉమా, శ్రావణి మేడం, మండల ఇంచార్జ్ నిర్మలా, మోదీనాయుడు, విశిలీ షాప్ ఓనర్ తీ.సాంబమూర్తి, ఐ.సి.ఆర్.పిలు పాల్గొన్నారు.

## హౌస్ కమిటీ వేయడం హర్షణీయం

అనకాపల్లి, మే 6, ప్రభాతవార్త



రాష్ట్రంలో గత ప్రభుత్వంలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకులలో, ఆప్కాబ్లో జరిగిన అవినీతిపై అనకాపల్లి శాసనసభ్యులు మాజీ మంత్రివర్యులు కొణతాల రామకృష్ణ చైర్మన్ గాహౌస్ కమిటీ వేయడం చాలా శుభ పరిణామమని విశాఖ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు పూర్వపుమేనేజర్ విల్లూరి పైడారావు ఆనందం వ్యక్తపరిచారు. రాష్ట్రంలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల్లోనూ ఆప్కాబ్ లోను జరిగిన అవినీతిపై గత శాసనసభలో శాసన సభ్యులు గళంఎత్తిన విషయం అందరికీ తెలిసిందేనని అన్నారు. ఆనాటిసభలో రాష్ట్రవ్యాప్తంగా 5000 కోట్ల వరకు అవినీతిజరిగిందని సభలో మాట్లాడడం జరిగింది దానిపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు స్పందించి హౌస్ కమిటీ వేయడం ఆనందకరమని అన్నారు. విశాఖ జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో గత ప్రభుత్వంలోజరిగిన అవినీతిపై పోరాటం చేస్తూనే ఉన్నానని అయినా ఇంత వరకు ఎవరూ స్పందించకపోవడం బాధనిపించిందన్నారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో అవినీతి జరిగిందని 51 ఎంక్వయిరీలో తేటతెల్లమైన గత ప్రభుత్వం దానిని తుంగలో తొక్కి ప్రభుత్వం నుండి స్టే తెచ్చుకుని ఇప్పటికీ అప్పటి సీఈవో డివిఎస్ వర్మ కొనసాగుతున్నారని పైడారావు అన్నారు. గత ప్రభుత్వంలో సుమారుగా 300 కోట్ల వరకు జిల్లాలో అవినీతి జరిగిందని స్వయంగా ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేయటం జరిగిందని అన్నారు. దీనిపై ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఫిర్యాదు చేసిన వివిధ పత్రికల్లో జిల్లాలో జరిగిన అవినీతిపై స్టోరీ వచ్చిన కలెక్టర్ గారు ఎటువంటి చర్యలు తీసుకోక పోవడం విచారకరమని అన్నారు. ఇప్పటికైనా విశాఖ జిల్లా కేంద్ర సహకార బ్యాంకులోలో జరిగిన అవినీతిపై ఫిర్యాదులను స్వీకరించి రైతుల డబ్బులను కాపాడాలని హౌస్ కమిటీ చైర్మన్ కొణతాలరామకృష్ణ ని కమిటీ సభ్యులను కోరుతున్నానని తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి..

- ఉన్నతంగా తీర్చిదిద్దే బాధ్యత మాది.. ఇంటింటికి ఉపాధ్యాయుడు "వెంకటరావు"

నక్కపల్లి, ప్రభాతవార్త

మంచి భవిష్యత్తు, వున్నతమైన విద్యావంతు లైన ఉపాధ్యాయులు మన గ్రామ పాఠశా



లలో ఉండగా ప్రైవేట్ పాఠశాలల కు వెళ్లడం అవసరం లేదంటూ ఆ ఉపాధ్యాయుడు ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు విశేషమైన కృషి చేస్తున్నారు. అదే నినాదంతో మండలంలోని చిన్నదొడ్డిగళ్ళు గ్రామంలో అక్కడ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఏడిద వెంకట్రావు ఈ విధంగా తల్లిదండ్రుల్లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. తన సొంత గ్రామం పై మమకారంతో విద్యార్థులకు మంచి విద్యను బోధించాలనే ఆలోచన, వున్నతమైన స్థానాలకు చేర్చా లనే పట్టుదలతో ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న 6 నుండి 10 తరగతి వరకు ఉన్న విద్యార్థులు ఇండ్లకు వెళ్లి వారి తల్లిదండ్రులను కలసి వారికి అవగాహన కల్పిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించు ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికి పది మంది విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే ప్రయత్నం చేశారు. ఉపాధ్యాయుడు వెంకట్రావు చేస్తున్న సేవలను గ్రామ సర్పంచ్ చంద్రావుతోపాటు ఉపసర్పంచ్, పలువురు గ్రామ పెద్దలు కొనియాడారు.

# శతాబ్దాలు గడిచినా చెరగనిది అల్లూరి సీతారామరాజు చరిత్ర

## - నేడు విప్లవ కెరటం అల్లూరి 101వ వర్ధంతి



**వి.ఆర్.పురం,మే 6,(ప్రభాతవార్త**

ఆంగ్లేయుల పాలిట సింహ స్వప్నం, భరత మాత ముద్దుబిడ్డ, అల్లూరి సీతారామరాజు చరిత్ర శతాబ్దాలు గడిచిన చెదరనిది. మన్యం వీరుడిగా, గిరిజనుల ఆరాధ్యుడిగా పూజలందుకుంటున్న అల్లూరి, ఈ చరిత్ర ఉన్నంత వరకు దేశ ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు. భూమి కోసం, భుక్తి కోసం ఆంగ్లేయుల నుండి భరతమాత విముక్తి కోసం మన్యం గిరిజనులను ఏకంచేసి తెల్లదొర్లపై విల్లు ఎక్కుపెట్టి, స్వాతంత్ర పోరాటానికి శంఖం పూరించిన ధీశాలి. ఆ మహనీయుడు మన నుండి దూరమై శతాబ్ద గడిచిపోయింది. అల్లూరి పోరాట స్ఫూర్తితో మనకు 1947 ఆగస్టు 15 న తెల్ల దొరల నుండి స్వాతంత్రం లభించింది. స్వాతంత్ర పోరాటం ఎందరు సాగించినప్పటికి, ఆ పోరాటానికి శంఖా రావం పూరించిన ఘనత విప్లవ కెరటం అల్లూరి సీతారామరాజు కే దక్కుతుంది. నేడు ఆ మహనీయుని 101వ వర్ధంతిని పురస్కరించుకుని, వారి జీవిత విశేషాలను మరోసారి నెమరు వేసుకుందాం. అల్లూరి సీతారామరాజు జీవిత ప్రస్థానం సాగిందిలా...సీతారామరాజు అసలు పేరు రామరాజు. రామరాజు పశ్చిమ గోదావరి జిల్లా, మొగల్లు గ్రామంలో వెంకటరామరాజు నారాయణమ్మ దంపతులకు 1897 జూలై 4 న జన్మించారు రామరాజుకు సత్యనారాయణరాజు, సీత అనే సోదరుడు, సోదరి ఉండేవారు. రామరాజుకు తన సోదరి సీత అంటే అమితమైన ప్రేమ ఉండేది. దీంతో రామరాజు తన పేరు ముందర సోదరి పేరు సీతను చేర్చి సీతారామరాజుగా పేరును మార్చుకున్నారు. సీతారామరాజు గా, ఆ పేరే స్థిరపడి ఖండాలకు విస్తరించింది. సీతారామరాజు తండ్రి వెంకటరామరాజు ఫోటో గ్రాఫర్ గా రాజ మండ్రిలో పనిచేసేవారు. అప్పట్లో వచ్చిన పుష్కరాలకు వెంకటరామరాజు డయేరియా బారిన పడి అకాల మరణం చెందారు. తండ్రి మరణంతో సీతారామరాజు పై కుటుంబ భారం పడి చదువు కష్టమైంది. దీంతో సీతారామరాజు 8 వ తరగతి వరకు మాత్రమే చదవగలిగారు. ఆ తరువాత వారి కుటుంబం పశ్చిమ గోదావరి జిల్లా నుండి అప్పటి విశాఖ,ఇప్పటి అల్లూరి సీతారామరాజు జిల్లా కు వలస వెళ్ళారు. కాలినడకన ఖండాలు దాటిన మహనీయుడు అల్లూరి...సీతారామరాజు కు చిన్ననాటి నుండే భక్తి, దేశభక్తి రెండు మెండుగా ఉండేవి. దీంతో తన 18 వ ఏటనే కాషాయం ధరించి కాలినడకన ఖండాలను చుట్టు ముట్టారు. ఈ క్రమంలో అనేక విలు విద్యలను నేర్చుకున్నారు. 1917 లో అల్లూరి తన పర్యటనలు ముగించుకొని, కృష్ణదేవి పేటకు తిరిగివచ్చారు. అక్కడే ఆయన ఆశ్రమ జీవితం గడిపారు. ఈ క్రమంలో అల్లూరి గిరిజనులకు దగ్గరయ్యారు. గిరిజనులపై తెల్ల దొరలు సాగిస్తున్న దాష్టీ కాలను చూసి ఆయన చలించి పోయారు. గిరిజనులను సంఘటితులను చేశారు.



గాము దొర, మల్లు దొర, గంటం దొర, పడాలు లాంటి సహచరులను తయారుచేసుకున్నారు. 1922 న తెల్లదొర్లపై పోరాటానికి విప్లవ శంఖం పూరించారు. సాయుధ పోరాటం కోసం పోలీస్ ఠాణాలను కొల్లగొట్టిన అల్లూరి.. సాయుధ పోరాటంతోనే స్వాతంత్రం సాధించగలమని నమ్మిన వీరుడు అల్లూరి. తను నమ్మిన పోరాటం కోసం 1922 ఆగష్టు 19 న మహారుద్రాభిషేకం చేసి, 150 మంది సహచరులతో కలిసి 1922 ఆగష్టు 22న తొలుత చింతపల్లి పోలీస్ ఠాణాపై దాడిచేసి ఆయుధాలు ఎత్తుకెళ్లారు. మరుసటి రోజు 23న కృష్ణదేవుపేట, 24.న రాజవొమ్మంగి పోలీస్ ఠాణాలపై దాడిచేసి ఆయుధాలు ఎత్తుకెళ్లారు. ఆ తరువాత ముందస్తుగా సమాచారం ఇచ్చి మరి అక్టోబర్ 15న అడ్డతీగల పోలీస్ స్టేషన్ పై దాడిచేసి ఆయుధాలను తీసుకొని వెళ్ళారు. ఓ మిత్ర ద్రోహి అందించిన సమాచారంతో, 1924 మే 7న,సరిగ్గా ఇదే రోజు కొయ్యూరు వద్ద చెరువులో స్నానం చేస్తున్న సీతారామ రాజును బ్రిటీష్ సైనికులు చుట్టు ముట్టి చెట్టుకు బంధించి కాల్చి చంపారు. అల్లూరి మరణంతో ఆంగ్లేయు లపై తిరుగుబాటు రెట్టింపైంది. తదనంతర పరిణామాలతో 1947 ఆగష్టు 15న తెల్లదొరల నుండి మనకు విముక్తి లభించింది, దేశానికి స్వాతంత్రం వచ్చింది. దేశం కోసం, దేశ సౌస్వత్యం కోసం, నిస్వార్థ పోరాటం చేసి, 27ఏళ్ల యువ్వన ప్రాయంలోనే అల్లూరి మాతృభూమి ఒడిలో నేల కొరిగారు. పోరాట మనే పదం పలకాల్సి వచ్చిన ప్రతీసారి, అల్లూరిని స్మరించుకోనివారు ఉండరంటే అతిశయోక్తి కాదు. నేడు ఆ మహనీయుడి 101 వ వర్ధంతి సందర్భంగా, వార్త జాతీయ తెలుగు దినపత్రిక ఘన నివాళి అర్పిస్తుంది. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు త్యాగాలను భావితరాలకు చాటి చెపుదాం...!




# రీ సర్వే ప్రక్రియ జాప్యం చేస్తే ఉపేక్షించను: కలెక్టర్ దినేష్ కుమార్

**పాడేరు, మే 6, ప్రభాతవార్త**

భూములు రీ సర్వే ప్రక్రియ జాప్యం చేస్తే ఉపేక్షించనని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ హెచ్చరించారు. భూముల సర్వే సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో కార్పరెన్సు మందిరం నుండి 22 మండలాల రెవెన్యూ అధికారులు, సర్వే అధికారులతో వారాంతపు రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీ సర్వే ప్రక్రియను నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రెవెన్యూ కార్యక్రమాలను పక్కాగా అమలు చేయాలని చెప్పారు. గ్రామసభలు సభలు నిర్వహించిన తర్వాత అందిన దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని, మ్యుటేషన్లను వేగవంతం చేయాలని ఆదేశించారు. రిసర్వేలో భాగంగా సంబంధిత అధికారులు లాగిన్ అయి పెండింగ్ లేకుండా చూడాలని, ఎవరి లాగిన్ లో పెండింగ్ ఉంటె వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కలెక్టర్ అడిగిన ప్రశ్నలపై సరిగా స్పందించని ముంచింగిపుట్టు తహసిల్దార్ కు షోకాజ్ నోటీస్ జారీ చేయాలని డిఆర్ఓ ను ఆదేశించారు. గత వారం నుండి ఇప్పటివరకు నిర్వహించిన సర్వే, తీసుకున్న చర్యలపై ఆరా తీసారు.ప్రతి వారం కలెక్టర్ సమీక్షకు ముందుగానే తహసిల్దార్లు





సంబంధిత సిబ్బందితో సమీక్షించి కలెక్టర్ సమీక్షకు పూర్తి వివరాలతో హాజరు కావాలని, అడిగిన ప్రశ్నలకు నీళ్ళు నమిలితే సహించేది లేదని హెచ్చరించారు. రీ సర్వేప్రాధాన్యతగా భావించి త్వరగా పూర్తి చేయడం ద్వారా ప్రజలకు లబ్ది చేకూర్చాలని సూచించారు. జూన్ 15లోగా నోటిఫికేషన్ 13 ను జారీ చేసే విధంగా ఈ ఐదు వారాల వీక్లీ ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. రెవెన్యు సదస్సులలో అందిన విజ్ఞాపనలను కూడా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. గృహనిర్మాణాలకు అందిన ధరఖాస్తులు పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ భూములలో ఉన్న ఆక్రమణలను ప్రతిశనివారం పబ్లిక్ కన్వియన్స్ డేగా గుర్తించి ఆక్రమణలను పద్ధతి ప్రకారం తొలగించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ, పాడేరు సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, అసిస్టెంట్ కలెక్టర్ కనల చిరంజీవి నాగ వెంకట సాహిత్, డి ఆర్ ఓ కె. పద్మలత, ఎన్డీసి ఎం.వి. ఎస్. లోకేశ్వర రావు, సర్వే సహాయ సంచాలకులు కె. దేవేంద్రుడు, 22 మండలాల తాహశీల్దారులు సర్వేయర్లు, విఆర్ఓలు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు వల్ల అనేక ఆరోగ్య సమస్యలు

**రాజవొమ్మంగి, మే 6, ప్రభాతవార**



బాల్య వివాహాలు వల్ల అనేక ఆరోగ్య సమస్యలు ఏర్పడుతాయని రాజవొమ్మంగి సి. డి. పి. ఓ ఎల్ దేవమణి అన్నారు. కిషోర వికాస వేసవి శిక్షణ తరగతుల్లో భాగంగా మంగళవారం లబ్బర్తి అంగన్వాడీ కేంద్రంలో బాల్య వివాహలు.. చిక్కులు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్బంగా దేవమణి మాట్లాడుతూ 18 సం. వివాహం చేయడం నేరమని అన్నారు. ఋతుశక్రమంలో పాటించ వలసిన పరిశుభ్రత, ఆరోగ్యం పై కిషోర బాలికలకు అవగాహన కల్పించారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్ లపై వివరించారు. శక్తి యాప్ యువతులు, మహిళలకు రక్షణ కవచమని మహిళా పోలీస్ వివరించారు. ఈ కార్యక్రమంలో లబ్బర్తి సర్పంచ్ మిరియాల సత్యవతి, సెక్రటరీ వరహాలయ్య, ఏఎన్ఎం మంగమ్మ, వరలక్ష్మి, అంగన్ వాడీ వర్కర్లు లోవకుమారి, లక్ష్మి, మహిళలు, కిషోర బాలికలు పాల్గొన్నారు

## పట్టాలమ్మ తల్లికి బోనాలు సమర్పించిన ఎమ్మెల్యే.. పూజలు

**రాజవొమ్మంగి, మే 6, ప్రభాతవార్త**



వట్టిగడ్డ గ్రామంలోని జరుగుతున్న గ్రామదేవత శ్రీ పట్టాలమ్మ తల్లి పండుగ నేపథ్యంలో రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, భర్త విజయ్ భాస్కర్, మహిళలుతో కలిసి బోనాలుతో గ్రామమంతా ఊరేగింపు అనంతరం అమ్మవారి ఆలయానికి చేరి బోనాలు ఉంచి ఎమ్మెల్యే దంపతులు పూజలను చేశారు. ఇదే పంచాయితీ గింజర్తి గ్రామం ఎమ్మెల్యే స్వగ్రామం కావడం విశేషం. 108 మహిళలు ఒకే రకం సాంప్రదాయ దుస్తులుతో అమ్మవారి నామస్మరణతో ఊరేగింపు సాగింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, విజయ్ భాస్కర్, సర్పంచ్ అగూరి సుబ్బలక్ష్మి, మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, ప్రధాన కార్యదర్శి ముప్పన కేశవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ లోతా లక్ష్మణరావు, మాజీ సొసైటీ అధ్యక్షులు గణజాల తాతారావు, మాజీ ఎంపిటిసి కొంగర సావిత్రి, ఎస్. బి హెడ్ కానిస్టేబుల్ దుర్గారా వు, బారీగా భక్తులు పాల్గొన్నారు. రాజవొమ్మంగి సిఐ సన్యాసి నాయుడు, ఎస్ఐ నరసింహమూర్తి పర్యవేక్షణలో పోలీసులు బందోబస్తు విధులను నిర్వహించారు.

## అసంపూర్తిగా ఉన్న రోడ్డును పరిశీలించిన ఐటిడిఎ పిఒ అపూర్వ.భరత్

**వి.ఆర్.పురం, మే 6,ప్రభాతవార్త**

వి.ఆర్.పురం మండలంలోని, వి.ఆర్.పురం బిసి కాలనిలో అసంపూర్తిగా వదిలేసిన రోడ్డును చింతూరు ఐటిడిఎ పిఒ అపూర్వ.భరత్,స్థానిక ఎంపిపి కారం.లక్ష్మితో కలిసి మంగళవారం పరిశీలించారు. వి.ఆర్.పురం బిసి కాలని నుండి రేఖపల్లిలోని ఎంపిడిఒ కార్యాలయం మీదుగా మెయిన్ రోడ్డు ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ నిధులతో తారు రోడ్డు మంజూరైంది. అయితే సంభందిత రోడ్డు నిర్మాణ పనులను చేపట్టిన గుత్తేదారు,వెట్ మిక్స్ వేసి తారు వేయకుండా వదిలేశాడు. ఈ విషయంపై ఎంపిపి లక్ష్మి చింతూరు ఐటిడిఎ పిఒ కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు స్పందించిన పిఒ రోడ్డును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామగిరి సర్పంచ్, సిపిఎం మండల కార్యాదర్శి పులి.సంతోష్ కుమార్, సిపిఎం జిల్లా కమిటి సభ్యులు సోయం.చినబాబు, మండల నాయకులు కారం.సుందరయ్య, పొడిఎం.శ్రీరామ్మూర్తి, పంకు.సత్తిబాబు, వడ్లది.రమేష్ పాల్గొన్నారు.



## మెగా క్రికెట్ టోర్నమెంట్ విజేతగా రంపచోడవరం టీమ్

### - రూ 40 వేలు నగదు షీల్డ్ అందజేత

**రాజవొమ్మంగి, మే 6, ప్రభాతవార్త**



జడ్డంగి గ్రామంలో మంగళవారం జరిగిన శ్రీశ్రీశ్రీ భ్రమరాంబికా మల్లిఖార్జున స్వామి మెగా క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ విజేతగా రంపచోడవరం దినేష్ లెవెన్ టీమ్ విజయం సాధించింది. నలభైరోజులుగా జడ్డంగి గ్రామంలో జరుగుతున్న ఈ టోర్నమెంట్ లో 53 టీమ్ లు పోటీ పడ్డాయి. ఫైనల్ పోటీలో జడ్డంగి స్టార్ లెవెన్ టీమ్, దినేష్ లేవన్ టీమ్ లు తలపడ్డాయి. రంపచోడవరం టీమ్ 12 ఓవర్లకు 67 పరుగులు చేసి అలౌట్ అయ్యారు. జడ్డంగి టీమ్ 12 ఓవర్లకు 57 పరుగులు చేయగా 10 పరుగులు తేడాతో రంపచోడవరం టీమ్ విజయం సాధించారు. మ్యాన్ అఫ్ ది మ్యాచ్ గా నాని, మ్యాన్ అఫ్ ది సిరీస్ గా ప్రవీణ్, బెస్ట్ ప్లేయర్ వల్లూరి చిన్న లకు షీల్డ్ మెడల్స్ ను నిర్వాహకులు అందించారు. విన్నర్ రంపచోడవరం టీమ్ కు షీల్డ్, రూ. 40 వేలు చెక్ ను గ్రామ పెద్దలు మరియు టోర్నమెంట్ నిర్వాహకులు అందించి అభినందించారు. రన్నర్ జడ్డంగి టీమ్ కు రూ. 20 వేలు చెక్, షీల్డ్ ను అందించారు. క్రీడల్లో గెలుపు ఓటమిలు సహజమని జడ్డంగి సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, జడ్పీటీసీ వడుగుల జ్యోతి అన్నారు. రంపచోడవరం టీమ్ క్రీడా స్ఫూర్తిని గణజాల తాతారావు, సింగిరెడ్డి రవి, అడపా కామేశ్వర రావు అభినందించారు.. 40 రోజులు పాటు క్రీడాకారులకు డ్రింక్ లు వూర కామేశ్వరరావు, క్రికెట్ బాల్స్ ను కొప్పిలి సత్యనారాయణరెడ్డి, మెమోంటో లను ఆద్య రమేష్ ఏర్పాటు చేశారు. విన్నర్, రన్నర్ కప్ లను వల్లూరి మణికంఠ ( గండేపల్లి సత్యనారాయణ జ్ఞాపకార్థం)లు ఏర్పాటు చేశారని కమిటీ తెలిపారు. మ్యాన్ అఫ్ ద మ్యాచ్, మ్యాన్ అఫ్ ద సిరీస్ కు నగదు ప్రోత్సాహాన్ని ఉపాధ్యాయులు అడపా కామేశ్వరరావు ప్రత్యేకంగా అందించారు. అలాగే టోర్నమెంట్ నిర్వహించటానికి సహకరించిన యువతకు ప్రత్యేకంగా షీల్డ్ లు ఇవ్వటం జరిగింది. స్థానిక పెద్దలు పోటీలకు నగదు సహాకారాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు కొంగర మురళీ కృష్ణ, దాసరి నాగేశ్వరరావు, జడ్పీటీసీ వడుగుల జ్యోతి, గణజాల తాతారావు, సింగిరెడ్డి రవి, కాళ్ళకూరి రాంబాబు, వూర నానాజీ, గుడివాడ రాజేష్, దొంగర శ్రీనివాస్, అడపా కామేశ్వరరావు, కె. దుర్గబాబు, డా. ఎల్ దుర్గబాబు, కానెం బాబ్జి, లకంసాని మల్లిబాబు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఆదివాసి ప్రాంత సమస్యలపై స్పందిస్తున్న గిరిజన మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు

### - రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

**పాడేరు, మే6, ప్రభాతవార్త**



రాష్ట్రవ్యాప్తంగా గిరిజన ప్రాంతంలో స్పెషల్ డిఎస్సి, జీవో నెంబర్ 3 పునరుద్ధరణకై జరుగుతున్న ఉద్యమంలో భాగంగా రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి సంధ్యారాణి స్పందించిన తీరు హర్షనీయమని ఖచ్చితంగా గిరిజన మంత్రి సంధ్యారాణి నాయకత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి జీవో నెంబర్ 3 పునరుద్ధరణ లేదా జీవో నెంబర్ 3 స్థానంలో మరో జీవో ఇచ్చి గిరిజన ప్రాంతంలో ఉద్యోగ అవకాశాలు గిరిజనులకే ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు దృష్టికి గిరిజన మంత్రి తీసుకువెళ్తానని గిరిజన సంఘాలకు ఇచ్చిన హామీ గిరిజనుల్లో ఎంతో ఆనందం నింపిందని అయితే గిరిజన ప్రాంత ఉద్యోగ అవకాశాలు గిరిజనులకే ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్య తీసుకోవాల్సి ఉందని దీనిపై గిరిజన మంత్రికి గిరిజన సంఘాలు అందరూ సహకరించాలని ఖచ్చితంగా కూటమి ప్రభుత్వంలో గిరిజన నిరుద్యోగులకు గిరిజన ప్రాంతానికి మేలు జరుగుతుందని ఆశిస్తున్నానని ఈ సందర్భంగా గిరిజన ప్రాంత సమస్యలపై చొరవ తీసుకుంటున్న గిరిజన మంత్రి అల్లూరి జిల్లా ఇన్చార్జి మంత్రి గుమ్మడి సంధ్యారాణి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని ఈ సందర్భంగా మాజీ మంత్రి రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ప్రకటనలో తెలిపారు.

## బైక్‌కు గేదె అడ్డురావడంతో ప్రమాదం..

**రాజవొమ్మంగి, మే 6, ప్రభాతవార్త**



చెరుకుంపాలెం సచివాలయం సమీపంలో మంగళవారం రాత్రి గేదె మోటార్ బైక్ కు ఒక్కసారిగా అడ్డురావడంతో బైక్ పై ప్రయాణిస్తున్న లాగరాయి గ్రామానికి చెందిన గుమ్మిడి అప్పలరాజు కు తీవ్రగాయాలు అయ్యాయి. లాగరాయి నుండి అడ్డతీగల గ్రామానికి వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. ప్రమాద స్థలం నుండి అప్పలరాజును రాజవొమ్మంగి సి. ఐ. సన్యాసినాయుడు పోలీసు వాహనంలో జడ్డంగి పి. హెచ్. సి కి తరలించారు. జడ్డంగి డా. నాగార్జున, స్టాఫ్ నర్స్ నాగలక్ష్మి ప్రాథమిక చికిత్స చేసి ఏలేశ్వరం రిఫర్ చేయగా 108 వాహనంలో తరలించారు. అడిసినల్ ఎస్. ఐ విజయ్ కుమార్, కానిస్టేబుల్ ప్రసాద్ రెడ్డి ప్రమాద బాధితుని తరలించే వరకూ ఉన్నారు. ఇదే సమయంలో కింద్ర జంక్షన్ వద్ద ఆవులను బైక్ ఢీ కొనడంతో ఇద్దరుకు తీవ్రగాయాలు కావడంతో రాజవొమ్మంగి పి. హెచ్. సి కి తరలించారు.

## శ్రమదోపిడీకి గురవుతున్న ఉపాధి శ్రామికులు

### - సిపిఎం జిల్లా కమిటీ నాయకులు మేకల నాగేశ్వరరావు

**కూనవరం, మే 6, ప్రభాతవార్త**



ఉపాధి హామీ శ్రామికులు శ్రమ దోపిడీకి గురవుతున్నారని, చేసిన పనికి తగ్గ వేతనం పడటం లేదని ఉపాధి శ్రామికులు ఆరోపిస్తున్నారు. కూనవరం మండలం రేపాక గ్రామంలో మంగళవారం సిపిఎం నాయకులు ఉపాధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ శ్రామికులు ఉపాధి పనులపై ఆవేదన వ్యక్తం చేస్తూ మాట్లాడారు. మనిషికి మూడు మీటర్ల పొడవు ఇచ్చి తవ్వమంటున్నారని, ఇలా చేస్తే రూ. 300 రూపాయలు పడుతుం దని చెబుతున్నారన్నారు. గతంలో తక్కువ కొలతలతో రూ. 260 రూపాయల నుండి 280 రూపాయల వరకు వేతనం వచ్చేదన్నారు. ఇప్పుడు కాస్త కొలతలు పెరిగి శ్రమ పెరిగిందని వివరించినట్లు వెల్లడించారు . ఈ సందర్భంగా జిల్లా కమిటీ నాయకులు మేకల నాగేశ్వరరావు మాట్లాడారు. గతంలో ఉన్న సౌకర్యాలు ఇక్కడ లేవన్నారు. పని కేంద్రాల్లో టెంటు, మంచినీరు, మజ్జిగ, మెడికల్ కిట్లు, గడ్డిపార, సమ్మిర కిట్లు లాంటి సౌకర్యాలు ఉండేవన్నారు. ఉపాధి శ్రామికుడికి రోజుకు రూ.500 రూపాయల నుండి 600 రూపాయల వరకు వేతనం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పాయం సీతారామ య్య, మండల కార్యదర్శి బాబు బొర్రయ్య, మడకం బొజ్జి, సత్యనారాయణ పాల్గొన్నారు.

## శాఖ గ్రంధాలయంలో యోగ పోటీలు

**డుంబ్రిగుడ రూరల్,మే 6 ప్రభాతవార్త**



మండలంలోని శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా సందర్భంగా శాఖ గ్రంధాలయ అధికారిణి శెట్టి సునీత ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు మంగళవారం యోగ పోటీలను నిర్వహించారు.అన్ని రకాల క్రీడల పై ఆసక్తి చూపాలని చిన్నారులకు అవగాహన కల్పించారు. శాఖ గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలను ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు రోజు చదవడం వల్ల విజ్ఞాన పెరుగుతుంది వివిధ పోటీల పరీక్షల్లో ఎంతో దోహదపడుతుందని ఆమె కొనియాడారు. పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు పట్ల ప్రజలకుఅవగాహన కల్పించాలి: డా. నాగార్జున

**రాజవొమ్మంగి, మే 6, ప్రభాతవార్త**



ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు వల్ల సీజనల్ వ్యాదులు నివారణ పట్ల ప్రజలకు వివరించాలని ఆశ వర్కర్లకు జడ్డంగి పి. హెచ్. సి డా. నాగార్జున సూచించారు. మంగళవారం జడ్డంగి పి. హెచ్. సి లో ఆశ వర్కర్లు సమావేశం జరిగింది. ఈసందర్బంగా యం. పి. హెచ్. ఇ. ఓ లక్ష్మణరావు మాట్లాడుతూ మలేరియా నివారణలో భాగంగా ప్రతీ ఒక్కరూ నిద్రించే సమయాల్లో దోమతెరలను వినియోగించేలా వివరించాలన్నారు. హెచ్. వి చిన్నయ్యమ్మ మాట్లాడుతూ ప్రతీ గర్భిణీ, శిశువు రిజిస్ట్రేషన్ చేయాలన్నారు. వ్యాక్సినేషన్ క్రమం తప్పకుండా వేయాలన్నారు. సర్వేలు ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని హెచ్. వి. రమణ అన్నారు. అనంతరం 37 మంది ఆశవర్కర్లకు ఒకొక్కరికి రెండు ఏకరూపచీరలు ( యూనిఫామ్ ) లను డా. నాగార్జున పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో డా.. నాగార్జున యం. పి. హెచ్. ఇ. ఓ కోసూరి లక్ష్మణరావు, హెచ్. వి. లు చిన్నయ్యమ్మ, బి. వి. రమణ, హెల్త్ అసిస్టెంట్స్ గోవిందరాజు, పద్ధరాజు, శ్యామ్యూల్, రాజు, ఏ ఎన్. యం లు నూకరత్నం, మంగయ్యమ్మ, మల్లేశ్వరి, లీలావతి, కుమారి, రాజులమ్మ, నూకరత్నం, శేషారత్నం, లక్ష్మి, సింహాద్రి, 37 మంది ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## మహిళా సంఘాలు జీవనోపాదులుకు రూ. 26 కోట్లు బ్యాంకు రుణాలు

**రాజవొమ్మంగి, మే 6, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి మండలంలో 2025..26 సం. లో భాగంగా 389 స్వయం సహాయక మహిళా సంఘాలు జీవనోపాదులు మెరుగుదలకు రూ. 26. 94 కోట్లు బ్యాంకు లింకేజీ రుణాలను ఇవ్వనున్నట్లు ఏ.పి. యం రామాంజనేయులు తెలిపారు. 3,890 మంది మహిళలు ఈరుణాలతో జీవనోపాదులు మెరుగు పర్చుకొంటూ ఆర్ధిక ప్రగతి సాధించాలన్నారు. 11 సంఘాలకు రూ. 1. 19 కోట్లు రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. మంగళవారం రాజవొమ్మంగి.. 4 విఒ, రాజవొమ్మంగి. 2 వి.ఒ, బడదనాంపల్లి గ్రామ విఒ లకు రూ. 60 లక్షలు రుణాలు ఇవ్వడానికి ఆమోదించడం జరిగిందన్నారు. గింజర్తి, కొండపల్లి వి. ఓ లకు ఒక్కో విఒ కు రూ. లక్ష రుణాలను ఇవ్వడానికి బ్యాంకు పత్రాలు పూర్తి అయ్యాయని అన్నారు. ఈకార్యక్రమంలో సుధాకర్, లక్ష్మినారాయణ, లింగమ్మ, రామకృష్ణ, సత్యనారాయణ, చిలకమ్మ, సిబ్బంది రాజశేఖర్ మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## చికిలింత వెలుగు సీసీగా చిలకమ్మ

**రాజవొమ్మంగి, మే 6, ప్రభాతవార్త**



చికిలింత వెలుగు సి. సి.గా చిలకమ్మ విధుల్లోకి చేరినట్లు ఏ. పి. యం రామాంజనేయులు తెలిపారు. ఇప్పటివరకూ సీసీగా పనిచేసిన కల్యాణ చక్రవర్తి వి. ఆర్. పురం మండలానికి బదిలీపై వెళ్లగా చింతూరు నుండి చిలకమ్మ బదిలీపై వచ్చారన్నారు.

## సహకార సంఘాల పురోగతి జిల్లా సహకార అధికారి ఎం.వి.రామకృష్ణ రాజు

**పాడేరు,మే6, ప్రభాతవార్త:**

జిల్లాలో సహకార సంఘాలా పురోగతి కోసం అంతర్జాతీయ సహకార వారోత్సవాలు ఏప్రిల్ 23 న ఐటీడీఏ చింతూరు నందు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ప్రారంభించారు. ఇందులో భాగంగా మంగళవారం జిల్లా సహకారు వారి కార్యాలయం నందు జిల్లా సహకార అధికారి వారి ఆధ్వర్యంలో జిల్లాలో గల 22 పి ఎ సి ఎస్ ల సీఈఓలు సహకార శాఖ సిబ్బందితో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సహకార అధికారి మాట్లాడుతూ కంప్యూటర్ రైజేషన్ ఆఫ్ పి ఏ సి ఎస్ త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి సహకార సంఘాలు వారి యొక్క బిజినెస్ డెవలప్మెంట్ ప్లాన్ తయారు చేసుకుని లాభాలతో అభివృద్ధి బాట పట్టాలని తగు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి సహకార కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, రిటైర్డ్ డిప్యూటీ రిజిస్టర్ ఉమామహేశ్వర తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాలలో పారిశుద్ధం మెరుగు పర్చండి:కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్

**పాడేరు, మే 6, ప్రభాతవార్త**

గ్రామాలలో పారిశుద్ధం మెరుగు పరచాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్.దినేష్ కుమార్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ నుండి పంచాయతీ రాజ్, విద్యాశాఖ, గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు, గృహ నిర్మాణ శాఖ, గిరిజన సంక్షేమం ( విద్య) ఎంపిడి ఓ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ శానిటేషన్ కమిటీల సమావేశం నిర్వహించాలన్నారు. వ్యక్తిగత మరుగు దొడ్ల నిర్మాణాలు ప్రారంభించాలని సూచించారు. గిరిజన గ్రామాల్లో క్లాప్ మిత్రాలు ఇంటింటికి తిరిగి చెత్త సేకరణ చేయాలని అన్నారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను వినియోగంలోకి తీసుకుని రావాలని ఆదేశించారు. ప్రథమ్ ఆధ్వర్యంలో ఈనెల 9 వ తేదీ నుండి 5 వ తరగతి నుండి 6 వ తరగతి విద్యార్థులకు అందిస్తున్న సమ్మర్ క్యాంపులో విద్యా ప్రమాణాలు మెరుగు పరచాలన్నారు. విద్యార్థులకు ఆట పాటలతో అర్థమెటిక్, తెలుగు, ఆంగ్ల భాషలలో విద్యా నైపుణ్యాలు మెరుగు పరచాలన్నారు. మహిళా పోలీసులు, వెల్ఫేర్ అసిస్టెంట్ల సహకారంతో వాలంటీర్లను గుర్తించి విద్యార్థులకు విద్యను అందించాలన్నారు. ఎంపిడి ఓలు, ఎం ఇ ఓలు విద్యా ప్రమాణాలు మెరుగుకు కృషి చేయాలన్నారు. విద్యార్థులు సమ్మర్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మంజూరు చేసిన తాగునీటి పథకాలు సకాలంలో పూర్తి చేయకపోతే అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఆలస్య జనన దృవీకరణ పత్రాల నమోదుపై దృష్టి పెట్టాలన్నారు. జిల్లాలో 9632 మందికి ఆలస్య జనన దృవీకరణ పత్రాలు జారీ చేయవలసి ఉందన్నారు. ఇప్పటి వరకు 125 మందికి మాత్రమే నమోదు చేసారని పేర్కొన్నారు. ఎంపిడి ఓలు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. 17 వేల 685 మందికి ఆధార్ జారీ చేయవలసి ఉందని పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించి ఆధార్ జారీకి చర్యలు చేపట్టాలన్నారు. జనన



దృవీకరణ పత్రాల ఉన్న పిల్లలందరికి ఆధార్ నమోదు చేయాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా పంచాయితీ అధికారి బి. లవరాజు, గ్రామ వార్డు సచివాలయాల నోడల్ అధికారి పి. ఎస్. కుమార్, గ్రామీణ నీటి సరఫరా విభాగం జవహార్ కుమార్, జిల్లావిద్యాశాఖాధికారి పి.బ్రహ్మాజీ రావు, గృహ నిర్మాణశాఖ ఇ ఇ బి. బాబు, జిల్లా నైపుణాభివృ ద్ధి అధికారి రోహిణి, జిల్లా ఉద్యాన వన అధికారి ఎ.రమేష్ కుమార్ రావు, జిల్లా సహకార అధికారి ఎం.వి. రామకృష్ణ రాజు, 22 మండలాల ఎంపిడి ఓలు తదితరులు పాల్గొన్నారు.

## పరదేశమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్

**ఎలమంచిలి, మే 6, ప్రభాతవార్త**

మునిసిపాలిటీ పరిధిలోని ఎర్రవరం 2 గ్రామంలో పరదేశమ్మ అమ్మవారి పండుగ మహోత్సవ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక





పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్.ఈ సందర్భంగా ఆలయ కమిటీ గ్రామస్తులు ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమారు ను సాలువుతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పిట్టా శ్రీనివాసరావు, టిడిపి నాయకులు కరణం రవికుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జిల్లా విద్యాశాఖాధికారిని సత్కరించిన హోం మంత్రి

**అనకాపల్లి, మే 6, ప్రభాతవార్త**



నక్కపల్లిలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఇటీవల జరిగిన పదో తరగతి పబ్లిక్, ఓపెన్ స్కూల్ 10వ తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమ మార్కులతో జిల్లాకు కీర్తి ప్రతిష్టలు రావడంలో కీలక పాత్ర పోషించిన జిల్లా విద్యాశాఖాధికారి గిడ్డి అప్పారావు నాయుడు ని సత్కరిస్తున్న రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత

## లేబర్ చట్టాల పై కార్మికులకు అవగాహన

**వి.మాడుగుల, మే 6, ప్రభాతవార్త**



లేబర్ చట్టాలపై కార్మికులకు అవగాహన చాలా అవసరమని న్యాయవాది శ్రీనాదు ప్రసాదరావు అన్నారు. మంగళవారం స్థానిక దేవి ఆలయ ప్రాంగణంలో రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేర కు మాడుగుల జూనియర్ సివిల్ జడ్జి ఎన్ లావణ్య ఆధ్వర్యంలో లేబర్ చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్మిక దినోత్సవం లో భాగంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో స్థానిక న్యాయవాది శ్రీనాదు ప్రసాదరావు మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్మికుడు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇశ్రమ్ కార్డ్ అనేది తీసుకోవాలని తెలిపారు. ఇది అసంఘటిత రంగ కార్మికుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఒక సామాజిక భద్రతా కార్డు అని తెలిపారు. ఇది కార్మికులను నమోదు చేయడమే కాకుండా, వారికి ప్రభుత్వ పథకాలు మరియు ప్రయోజనాలను అందించడంలో సహాయపడుతుంది అని అవగాహన కల్పించారు. ఈ కార్డు తీసుకున్నవారికి ప్రమాదం జరిగిన, మరణించిన ఆర్థిక లబ్ది చేకూరుతుంది అని 12 సంవత్సరాల లోపు పిల్లలను పనిలోకి పంపకూడదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాడుగుల కోర్టు న్యాయవాదులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న సినీ నటి ఇంద్ర

**అనకాపల్లి, మే 6, ప్రభాతవార్త**



సినిమా షూటింగ్లో పాల్గొనేందుకు అనకాపల్లి వచ్చిన ప్రముఖ సినీనటి ఇంద్రజ మంగళవారం శతకం పట్టు లో ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయం, శ్రీ గౌరీ పరమేశ్వరి ఆలయం, శ్రీ మరిడిమాంబ ఆలయాలలో అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమెను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. శ్రీ కనకదుర్గ ఆలయ వ్యవస్థాపకులు పివి రమణ, ఆలయ శాశ్వత చైర్మన్, నిర్వాకులు కాండ్రేగుల నాయుడు దంపతులు, ఆలయ అధ్యక్షులు భీమరశెట్టి వర నూకరాజు, శ్రీ గౌరీ పరమేశ్వరుల ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కొణతాల సంతోష్ అప్పారావు నాయుడు, పొలిమేర శ్రీను, గడేపల్లి మురళి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నల్లబాడ్జిలతో విధులకు హాజరు..నిరసనలు

**రాజవొమ్మంగి, మే 6, ప్రభాతవార్త**



యం. ఎల్. హెచ్. పి. లు వారి ఉద్యోగ సమస్యలపై సమ్మె ఉంటూ వైద్య సిబ్బందిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం పట్ల మంగళవారం జడ్డంగి పి. హెచ్. సి లో వైద్య సిబ్బంది నల్ల భాడ్జిలతో విధులకు హాజరయ్యారు. విధులకు కించపర్చుతూ ఇబ్బందికరరీతిలో మాట్లాడిన యం. ఎల్. హెచ్. పిలు తక్షణం క్షమాపణ చేప్పాలంటూ జడ్డంగి పిహెచ్. సి వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యం. పి. హెచ్. ఇ. ఓ కోసూరి లక్ష్మణరావు, హెచ్. వి. లు చిన్నయ్యమ్మ, బి. వి. రమణ, హెల్త్ అసిస్టెంట్స్ గోవిందరాజు, పద్ధరాజు, శ్యామ్యూల్, రాజు, ఏ ఎన్. యం లు నూకరత్నం, మంగయ్యమ్మ, మల్లేశ్వరి, లీలావతి, కుమారి, రాజులమ్మ, నూకరత్నం, శేషారత్నం, లక్ష్మి, సింహాద్రి, స్టాప్ నర్స్ సత్యవేణి, పాప, రమణమ్మ, దుర్గ పాల్గొన్నారు.

## పోక్సో యాక్ట్, సైబర్ క్రైమ్ అవగాహన

**పాడేరు,మే 6, ప్రభాతవార్త**



కిషోరీ వికాసం సెషన్2, మెన్స్ట్రుయల్ హైజీన్ కార్యక్రమం పాడేరు సచివాలయం 1 లో మంగళవారం నిర్వహించారు. పాడేరు విమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ పీడీ ఎన్. సూర్యలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై పలుసూచనలు చేసారు. పిల్లలకు న్యూట్రిషన్, హెల్త్, ఎడ్యుకేషన్, చైల్డ్ మ్యారేజస్, చైల్డ్ ట్రాఫిక్కింగ్, పోక్సో యాక్ట్, సైబర్ క్రైమ్ గురించి అవగాహన కల్పించారు. సీడీపీఓ ఝాన్సీ రాణి, సూపెర్వైసోర్, ఎ.యేనం, మహిళా పోలీస్, అంగన్వాడీ వర్కర్స్, కిషోరీ బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## పనిచేయని బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్లు

*- ఇబ్బంది పడుతున్న వినియోగదారులు*

**చింతపల్లి మే 6 ప్రభాతవార్త**



మండలంలోని పలు గ్రామాల్లో బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్లు నిరుపయోగంగా మిగిలిపోయాయి. మండల కేంద్రంతోపాటు కొమ్మంగి, కృష్ణాపురం, తదితర గ్రామాల్లో ఉన్న టవర్లు గత నాలుగేళ్ల క్రితం ఏర్పాటు చేసినప్పటికీ, మొదటి రోజు తరువాతే సేవలు నిలిచినట్లు స్థానికులు వాపోతున్నారు. విద్యుత్ సరఫరా లోపం కారణంగా టవర్లు పనిచేయకపోవడం, సాంకేతిక లోపాల వల్ల నిర్వహణ లోపించడం వంటి సమస్యలతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో బిఎస్ఎన్ఎల్ సేవలతో పాటు జియో సేవలు ఉన్నప్పటికీ బీఎస్ఎన్ఎల్ మీదే ఆధారపడుతున్న నెల నెల రీఛార్జిలు చేసుకుంటున్న బిఎస్ఎన్ఎల్ సేవలు అంతంత మాత్రంగా ఉండడంతో ప్రజలకు ఈ సమస్య మరింత బాధాకరంగా మారింది. స్థానికులు సంబంధిత అధికారులు వెంటనే స్పందించి టవర్లను యథాస్థితికి తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే ప్రత్యామ్నాయ మార్గాలను పరిగణనలోకి తీసుకోవాల్సి న పరిస్థితి ఏర్పడుతుందంటున్నారు. బిఎస్ఎన్ఎల్ అధికారులు స్పందించి తరచుగా అంతరాయం ఏర్పడుతున్న బిఎస్ఎన్ఎల్ సేవలను వినియోగంలోకి తీసుకురావాలని చింతపల్లి మండల ప్రజలు కోరుతున్నారు.

## పాడేరు ఘాట్లో స్తంభించిన వాహన రాకపోకలు

**పాడేరు,మే6, ప్రభాతవార్త**



పాడేరు ఘాట్ రోడ్డులో తరుచూ ట్రాఫిక్ అంతరాయం కావడంతో వాహన చోదకులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. పాడేరు ఘాట్ రోడ్డు సింగిల్ రోడ్డు కావడంతో భారీ వాహనాలు మైదానం ప్రాంతం నుంచి పాడేరు కు రావడంతో ఘాట్ లో అప్ లోనూ,మలుపుల వద్ద రోడ్డు మధ్యలోనే ఆగిపోతు అనేక సార్లు ఘాట్ లో వాహనాలు రాకపోకలు నిలిచిపోతు గంటల సేపు ట్రాఫిక్ జామ్ అవుతున్నాయి. మంగళవారం మైదానం ప్రాంతం నుంచి పాడేరుకు భారీ జేసిబి పెద్ద ట్రాలీలో తీసుకు వస్తుండగా ఘాట్రోడ్డు మధ్యలో ఆగిపోయింది. దీంతో సుమారు అరగంటకు పైగా పాడేరు నుంచి మైదానం ప్రాంతాలకు వెళ్లే వాహనాలు, మైదానం ప్రాంతాల నుంచి పాడేరు ఇతర ప్రాంతాలకు వెళ్లే వాహనాలు రాకపోకలు స్తంభించాయి పోయి ట్రాఫిక్ జామ్ అయింది. ఇలా పాడేరు ఘాట్ లో అనేక మార్లు ట్రాఫిక్ జామ్ అయింది.పాడేరు ఘాట్ రోడ్డులో భారీ వాహనాలకు అనుమతించకుండా రవాణాపై అధికారులు పలు ఆంక్షలు విధిస్తే ఘాట్ లో వాహనరాకపోకలకు ఇబ్బందులు ఉండవు. ఘాట్ లో వాహన రాకపోకలు అంతరాయం ఏర్పడటంతో బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు.పాడేరు ఘాట్ రోడ్డు రెండు రోడ్లుగా విస్తరిస్తే ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం రానుంది.లేదంటే ఘాట్రోడ్డులో ఎప్పటికప్పుడు రాత్రి పగలు తేడాలేకుండా ట్రాఫిక్ జామ్ అవుతూ ఇబ్బందులు పడవలసిందే.



## టిఎసి ద్వారా షెడ్యూల్డ్ ప్రాంత

# ఉద్యోగ నియామకాల చట్టం చేయాలి: ఆదివాసీ జెఎసి

**చింతపల్లి మే 6 ప్రభాతవార్త**

గిరిజన సలహా మండలి(టిఎసి)ద్వారా షెడ్యూల్డ్ ప్రాంత నియామకాల చట్టం చేయాలని ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఎసి నాయకులు, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణిని కలిసి కోరారు. రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణిని సాలూరులో కలిసి సుప్రీంకోర్టు జిఓ 3



రద్దు చేసిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మెగా డిఎస్సీ నోటిఫికేషన్ లో ఆదివాసీలకు తీవ్ర నష్టం కలిగిందని,ముఖ్యమంత్రి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నెరవేర్చాలని కోరగా, గిరిజనులకు 2,024 పోస్టులు కేటాయిస్తున్నట్లు మంత్రి చెప్పగా,ఆ పోస్టులు షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం చేసి ఇవ్వాలని, అంతవరకు ఆ పోస్టులను ఆపాలని, షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం చేయాలంటే వెంటనే గిరిజన సలహా మండలి (టిఎసి) ఏర్పాటు చేయాలని కోరారు. మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి ఈ విషయాలను తీసుకుని వెళతానని, గిరిజనులకు ఉద్యోగ నియామకాల్లో న్యాయం చేయాలని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి, ముగ్గురు సీనియర్ ఐఏఎస్ అధికారులు,ఇద్దరు సుప్రీంకోర్టు న్యాయవాదులతో ఒక కమిటీ ఏర్పాటు చేసారని, వారు జిఓనెం 3కి ప్రత్యన్మాయం ఆలోచిస్తున్నారని,వారితో త్వరలోనే అమరావతి వేదికగా ఆదివాసీ మేధావులతో చర్చిద్దామని చెప్పారు. జిఓ నెం 275,జిఓ నెం 3 కూడా తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడే ఇచ్చారని,జిఓ నెం 3 కి ప్రత్యన్మాయం కూడా చంద్రబాబునాయుడే చూస్తారనే ఆశాభావం ఆదివాసీలలో ఉందని, ఆదివాసీల ఆశలను మంత్రి సంధ్యారాణి, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నెరవేర్చాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ ఆదివాసీ జెఏసి రాష్ట్ర కమిటీ గౌరవ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే నిమ్మక జయరాజు, వైస్ చైర్మన్ మొట్టడం రాజబాబు, ప్రధాన కార్యదర్శి ముఖి శేషాద్రి, జిల్లా కన్వీనర్ రామారావుదొర, ఆదివాసీ ఉద్యోగుల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు సోంబాబు, చెల్లయ్య, మసాడ ఈశ్వరరావు, సురేష్ బాబు, నందు, సురేష్, మండలి గిరిధర్, సిపిఎం నాయకుడు అప్పలనర్స, డిఎల్ఓ నాయకుడు మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రత్యేక డీఎస్సీపై కేబినెట్లో చర్చించి ఆర్డినెన్స్ జారీచేయాలి

*- మెగా డిఎస్సీ నుంచి ఏజెన్సీ ఉపాధ్యాయ పోస్టులను మినహాయించాలి*

*- జీవో 3పునరుద్ధరించి గిరిజనులకు నూరుశాతం ఉద్యోగాలు కల్పించాలి*

*- ప్రత్యేక డీఎస్సీ సాధన కమిటీ మండల అధ్యక్షుడు రెయ్యల నాగభూషణం, కోఆర్డినేటర్ వెంగడ జగన్*




**ముంచంగిపుట్టు, మే 6, ప్రభాతవార్త**

ఆదివాసి ప్రత్యేక డిఎస్సిపై ఈనెల 8న జరిగే రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో చర్చించి మెగా డిఎస్సి నుంచి ఏజెన్సీ ఉపాధ్యాయ పోస్టులను మినహాయించి వాటితో గిరిజనులకు ప్రత్యేక డిఎస్సి ప్రకటించాలని ప్రత్యేక డీఎస్సీ సాధన కమిటీ మండల అధ్యక్షుడు రెయ్యల నాగభూషణం, కో ఆర్డినేటర్ వెంగడ జగన్ రాష్ట్ర ప్రభుత్వానికి కోరారు. ఈ మేరకు మంగళవారం మండలంలో గల పనసపుట్టు పంచాయతీ పరిధిలోని గిద్దలపుట్టు, బొడ్డపడ, ఒంటిపుట్టు తదితర గ్రామాల్లో పర్యటించి నిరుద్యోగులతో కలిశారు. జీవో 3 రద్దుతో గిరిజన ప్రాంతంలో జరిగిన నష్టాన్ని నిరుద్యోగులకు వారు వివరించి చైతన్యపరిచారు. తక్షణమే స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేయాలని, జీవో 3 పునరుద్ధరణ చేయాలని, ప్రత్యేక డిఎస్సి ఆదివాసీ హక్కు అంటూ పలు నినాదాలు చేశారు. అనంతరం ప్రత్యేక డీఎస్సీ సాధన కమిటీ మండల అధ్యక్షుడు రెయ్యల నాగభూషణం, కో ఆర్డినేటర్ వెంగడ జగన్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన మెగా డిఎస్సిలో గిరిజన నిరుద్యోగులమైన తమను తీవ్ర నిరాశకు గురి చేసిందన్నారు. మెగా డిఎస్సితో గిరిజన అభ్యర్థులకు జరుగుతున్న అన్యాయంపై, కోల్పోతున్న ఉపాధ్యాయ పోస్టులు, జీవో 3పునరుద్ధరణ, గిరిజనులకు నూరుశాతం ఉద్యోగాల కల్పనకు, ఎన్నికల సమయంలో సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీలపై రాష్ట్ర కేబినెట్ లో చర్చించి గిరిజన డిఎస్సి ఆర్డినెన్స్ జారీ చేయాలని, జీవో నెం. 3 కు బదులుగా దానికి ప్రత్యామ్నాయ జీవో ను తీసుకొచ్చి డిఎస్సి లో షెడ్యూల్డ్ ఏరియా ప్రాంత గిరిజనులకు నూరుశాతం ఉపాధ్యాయ ఉద్యోగాలు స్థానిక నిరుద్యోగుల చేత భర్తీ చేయాల్సిందేనని వారు స్పష్టం చేశారు. కేబినెట్ సమావేశంలో ఎటువంటి స్పష్టత రాకపోతే ఈ నెల 9న భవిష్యత్ కార్యాచరణ రూపొందించిన ఉద్యమాలు చేపడతామని ప్రభుత్వానికి హెచ్చరించారు. అలాగే మండలంలో ఉన్న నిరుద్యోగ యువత యువకులందరు ఏకమై ఉద్యమాలు చేపట్టేందుకు సంసిద్ధంగా ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ ప్రత్యేక డిఎస్సి సాధన కమిటీ సభ్యులు ఎం.శ్రీనివాస పడాల్, పి.సత్తి, పి.ప్రవీణ్ కుమార్, పి.ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశావర్కర్లను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం ఇవ్వాలి

*- సిఐటియు నాయకుడు సాగిన చిరంజీవి డిమాండ్*

**చింతపల్లి మే 6 ప్రభాతవార్త**

ఆశా వర్కర్లను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని సిఐటియు నాయకుడు సాగిన చిరంజీవి డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని లోతు గడ్డ పీహెచ్సీ వైద్యాధికారి శివప్రసాద్కు ఆశ కార్యకర్తలతో కలిసి సమ్మె నోటీసు ఇచ్చారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ ఆశా కార్యకర్తలను కార్మికులుగా గుర్తించి 26 వేల రూపాయలు ఇవ్వాలని కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను ఆశ వర్కర్లుగా మార్పు చేయాలని ఒప్పంద జీవోలను విడుదల చేయాలని నియామకాలు ప్రభుత్వమే చేపట్టాలని కోరారు. లేబర్ కోడ్ రద్దు చేయాలని చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని తదితర డిమాండ్లతో ఈ నెల 25 నా జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెలు ఆశా వర్కర్లు అందరూ పాల్గొనాలని ఆయన తెలిపారు. కార్మికులను యజమానులు బానిసలుగా మార్చే లేబర్ కోట్స్ రద్దు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆశ వర్కర్లకు కార్మికులుగా గుర్తించి 26 వేల రూపాయలను చెల్లించాలని ఒప్పంద జీవోను విడుదల చేయాలని అన్నారు. చట్టపరిమైన సౌకర్యాలు సంక్షేమ పథకాలు అమలు చేయాలని గత 20 సంవత్సరాలుగా పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నప్పటికీ వీరిని ప్రభుత్వం గుర్తించడం లేదని వీరి సేవలను గుర్తించాలని ఆయన కోరారు. ప్రమాదవశత్తు విధినిర్వాలు మరణించిన ఆశా



వర్కర్లకు ప్రభుత్వం గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు. కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను ఆశా వర్కర్లుగా మార్పు చేయాలని ఆయన కోరారు. మే 20న జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెలో ఆశా వర్కర్లు పాల్గొని డిమాండ్స్ సాధించుకోవడానికి తరలిరావాలని ఆయన కోరారు . ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మధ్య రాంబాబు ఆశా కార్యకర్తలు రాజేశ్వరి రమణమ్మ స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరంలో 185 మందికి పరీక్షలు

**పట్టాసి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఉచిత వైద్య శిబిరాలు**

**అరకు రూరల్, మే 6, ప్రబాతవార్త**

అరకులోయ మండలంలోని బోడిగూడలో మంగళవారం పట్టాసి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఉచిత వైద్య శిబిరంలో 185 మందికి పరీక్షలు నిర్వహించారు. సేవా కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న. ఉచిత వైద్య శిబిరాల్లో జనరల్ మెడిసిన్ ఎండి డాక్టర్ రవిశంకర్, బృందం పాల్గొని వైద్య సేవలు అందిస్తున్నారు. బోడి గూడ గ్రామంలో ఏర్పాటు చేసిన శిబిరంలో అధిక సంఖ్యలో గిరిజనులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టాసి ఫౌండేషన్ ప్రతినిధి పట్టాసి చలపతిరావు మాట్లాడుతూ. తమ సంస్థ ఆధ్వర్యంలో గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అంది ఇవ్వాలని ఉద్దేశంతో మూడు ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా రెండవది బోడిగూడ గ్రామంలో నిర్వహించామని. చివరిది ఏడవ తేదీ నా రణజలడ గ్రామంలో ఉచిత వైద్య శిబిరంను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ శిబిర సేవలను పంచాయతీ ప్రజలు మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టాసి ఫౌండేషన్ ప్రతినిధులు సునీల్ కుమార్, పాస్టర్ యేసు పాదం, జగ్జీవన్ రావ్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.



## అట్టహాసంగా ఉభయ తెలుగు రాష్ట్రాల ఆహ్వాన నాటిక పోటీల బ్రోచర్ ఆవిష్కరణ

### సాంస్కృతిక సాహిత్య పునర్జీవనం కార్యక్రమంకి నాంది పలికిన గరివిడి కల్చరల్ అసోసియేషన్ ప్రతినిధులు



గరివిడి మే,6 ప్రభాత వార్త

ఈ నెల 9,10,11 తేదీల్లో శ్రీరాం నగర్ శ్రీరాం ఉన్నతపాఠశాల వేదికగా జరగనున్న ఉభయ తెలుగు రాష్ట్రాల ఆహ్వాన నాటిక పోటీల బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. సంస్కృతిక సాహిత్య పునర్జీవనం కార్యక్రమానికి గరివిడి కల్చరల్ అసోసియేషన్ ప్రతినిధులు నాంది పలికారు. మంగళవారం గరివిడిలో కళాకారులు, కళాభిమానులు, సాహిత్య వేత్తలు, మేధావులు,ఉపాధ్యాయులు మధ్య ఉల్లాస వాతావరణంలో అసోసియేషన్ ప్రతినిధులు వాకాడ గోపి,రవి రాజ్,కంబాల శివ,ఉప్పు శ్రీను,వాకాడ శ్రీను, ముదునూరు జగన్నాదరాజు,గొట్టిముక్కల నరసింహ రాజు,ఏ సత్య శ్రీనివాస్, పి.కుమార్, కనకేశ్వరరావు, రఘు, కార్తీక్ తదితరులు బ్రోచర్‌ని ఆవిష్కరించారు. మూడు రోజుల జరిగే కార్యక్రమంలో తనికెళ్ళ భరణి,నరసింహ రాజు,సుమన్, కవితలతో పాటు జిల్లా నాయకులు, అధికారులు, స్థానిక పరిశ్రమల ప్రతినిదులు పాల్గొననున్నారు. కాగా మూడురోజుల నాటిక ప్రదర్శనల్లో తెలంగాణ నుండి 4 నాటికలు, ఆంధ్రప్రదేశ్ నుండి నాలుగు నాటికలు ప్రదర్శించనున్నారు. స్థానిక కళాకారులు టి వి రమణ,మేధరమెట్ల వెంకటేశ్వంరావు, రామప్పుడు,కె.అచ్చుతరామరాజు తదితరులు పాల్గొన్నారు.భారీ వ్యయం తో నిర్వహించే కార్యక్రమం గత కళావైభవాన్ని ,కళా సొగసులు నిలబెట్టే ప్రయత్నం లో భాగమని నిర్వహులు పేర్కొన్నారు.

## భూసారం పెంపొందించడానికి నవధాన్యాలు సాగు ఎంతో దోహదపడుతుంది: ఏవో

పాచిపెంట, మే,6 ప్రభాత వార్త



భూ సారం పెంపొందించడానికి నవధాన్యాలను సాగు ఎంతో దోహదపడుతుందని మండల వ్యవసాయ అధికారి కొల్లి తిరుపతిరావు రైతులకు సూచించారు. మండలంలో మంచాద వలస గ్రామంలో గ్రామ వ్యవసాయ సహాయకులు మోహన్ ఆధ్వర్యంలో నవధాన్యాలు వేద్దాం భూ సారాన్ని పెంచుదాం అనే నినాదంతో భూ సారాన్ని పెంచడంలో నవధాన్యాల పాత్ర పై సామూహిక అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. పాడి పంట అనుసంధానానికి నవధాన్యాలు ఎంతగానో ఉపయోగపడతాయని 15 నుండి 20 రకాలు కలిపి చల్లడం వలన పశువులకు కావలసిన పశుగ్రాశం ఇంటికి కావలసిన ఆకుకూరలు కూరగాయలు కూడా నవధాన్యాల సాగు ద్వారా అందుబాటులో ఉంటాయని తెలిపారురైతులు మాట్లాడుతూ నవధాన్యాలు చల్లడం ద్వారా కలుపు చాలా వరకు తగ్గిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన



శృంగవరపుకోట, మే,6 ప్రభాత వార్త

సైబర్ నేరగాళ్ళ బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాలు మేరకు ఎస్.కోటలోని ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఎస్.కోట సీఐ వి.ఎన్.మూర్తి ఆధ్వర్యంలో ఏఎస్ఐ గోవింద్ నేతృత్వంలో జిల్లా పోలీసు మొబైల్ ద్వారా విద్యార్థులకు వీడియోను ప్రదర్శిస్తూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా ఏఎస్ఐ గోవింద్ మాట్లాడుతూ మొబైల్ ద్వారా అపరిచితులు పంపిస్తున్న ఎటువంటి మెసేజ్ లైనా లింకులైనా ఓపెన్ చేయద్దని మనకు సంభందించి ఆధార్,బ్యాంకు ఎకౌంటు నెంబర్లలను ఎవరికీ ఇవ్వద్దని ఆయన తెలిపారు.మన డేటాను సైబర్ నేరగాళ్లకు ఇస్తే అన్ని విధాలుగా నష్టపోతామని ఆయన విద్యార్థులకు సూచించారు.ఈకార్యక్రమంలో ఆర్కే ట్యూషన్ సెంటర్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## భాస్కర్ డిగ్రీ కాలేజీలో జాబ్ మేళ

పార్వతిపురం, మే6, ప్రభాతవార్త:



భాస్కర్ డిగ్రీ కాలేజీలో ఈనెల 9 న జాబ్ మేళ నిర్వహించబడుతుందని ఈ అవకాశాన్ని పార్వతీపురం నియోజకవర్గ యువతి యువకులకు సద్వినియోగం చేసుకోవాలని కరస్పాండెంట్ బొంతు శ్రీనివాసరావు అన్నారు. ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ పార్వతీపురం మన్యం జిల్లా వారిచే నియోజకవర్గం శాసన సభ్యులు బొనేల విజయ్ చంద్ర ఆధ్వర్యంలో తమ కాలేజీ లో జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ జాబ్ మేళా లో 10 బహుళ సంస్థలు ప్రతినిథులు హాజరవుతున్నారని అన్నారు. 10వ తరగతి నుండి పీ.జీ వరకు చదివిన యువతి యువకులకు పాల్గొనవచ్చు అని అన్నారు. 10,000 నుండి 20,000 వరకు వేతనం ఉంటుందని అన్నారు.

## ఆర్టీసీ ఆదర్శ ఉద్యోగులను అభినందించిన డీఎం రమేష్...



శృంగవరపుకోట, మే6, ప్రభాతవార్త:

ఎస్.కోట ఆర్టీసీ డిపోలో డిపో మేనేజర్ కె.రమేష్ ఆధ్వర్యంలో ఆదర్శ ఉద్యోగులకు మంగళవారం అభినందన సభ ఏర్పాటు చేసినారు. ఈసభలో 2025కు సంభందించి మార్చి,ఏప్రిల్ కాలంలో ప్రయాణికులకు ఉత్తమ సేవలు అందించి ఫిర్యాదులు లేకుండా సంస్థ కు మంచి ఆదాయం తెచ్చి అత్యధిక హాజరు కలిగిన కండక్టర్లు వి.రమణ, కె.అచ్చయ్యమ్మ,జె.దేముడు,ఎల్. జె.నాదం,బి.నిర్మలతో పాటు మంచి డ్రైవింగ్ నైపుణ్యం కలిగి అధిక ఇంధనం పొదుపు చేసిన డ్రైవర్లు పి.ఎస్. నాయుడు,బి.ఎస్.రాజు,ఎల్. అప్పారావు,ఓ.బి.రాజులను నగదు బహుమతితో పాటు ప్రశంసాపత్రాలను అందిస్తూ వారి సేవలను డిపో మేనేజర్ కె.రమేష్ కొనియాడారు. ఈసభలో ట్రాఫిక్, ఆఫీస్, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## కిషోర్ బాలికలు అదనపు ఆహారం తీసుకొని ఆరోగ్యం పొందాలి - పిడి రుక్షాన బేగం

రామభద్రపురం, మే,6 ప్రభాత వార్త



ఈ దినం రామభద్రపురం మండలం పరిధిలో గల భూషయవలస గ్రామంలో వున్నా అంగన్వాడీ సెంటర్ లను పిడి రుక్షాన బేగం సందర్శించారు. ఈమె మాట్లాడుతూ వన్ అంగన్వాడి సెంటర్లో జరిగే కిషోర్ వికాసం కార్యక్రమానికి పిడి అటెండ్ అయ్యారు ఈరోజు కిషోరి బాలికలకు మెన్స్ట్రువల్ హైజీన్ (ఋతుస్రావం- పరిశుభ్రత) గురించి తెలియజేశారు. కార్యక్రమానికి సిడిపిఓ కె.రాజ్యలక్ష్మి, డి సి పి యు లక్ష్మి సూపర్వైజర్ కృష్ణకుమారి అంగన్వాడి కార్యకర్తలు ఎమ్మెస్ కే కిషోరి బాలికలు హాజరయ్యారు గర్భిణీ బాలింతలకు టి హెచ్ ఆర్ కిట్ అందజేశారు.

## నాటు సారా రూపు మాపూటకై అవేర్నెస్ సమావేశం

### ప్రోహిబిషన్ అబ్దుల్ ఎక్సైజు ఎస్ఐ పి.చిన్నమనాయుడు

రామభద్రపురం, మే,6 ప్రభాత వార్త



మండలంలోని గొల్లలపేట పంచాయతీ పరిధిలోని జోగిందర్ వలస అనే బి కేటగిరి గ్రామాన్ని నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగాసారా రహిత గ్రీన్ విలేజ్ గా ప్రకటించడం జరిగింది. నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా మొదట జోగేంద్రవలస గ్రామాన్ని సారా తయారు చేసే బి కేటగిరి గ్రామంగా గుర్తించడం జరిగింది. తరువాత గత మూడు నెలల కాలం నుంచి ఈ గ్రామంలో విస్తృతంగా అవగాహన సదస్సులు ప్రతిరోజు నిర్వహించడం, దాడులుచేయడం, తనిఖీలు నిర్వహించడం జరిగింది. గ్రామంలో ఉన్న పాత సారా ముద్దాయిలను బైండ్ ఓవర్ చేయడం వలన మూడు నెలల కాలంలో సదరు గ్రామంలో నాటు సారా తయారు చేసినట్టుగానీ, అమ్మినట్టుగాని ఒక్క ఫిర్యాదు రాలేదు, ఒక్క కేసు కూడా నమోదు కాపాడలేదు కాబట్టి జోగిందరవలస గ్రామాన్ని నాటు సారాలేని గ్రామంగా డిక్లేర్ చేయడం జరిగింది. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పి. చిన్నం నాయుడు, గొల్లలపేట గ్రామ సర్పంచ్ కడుపుకూటి రమ్య, సబ్ ఇన్స్పెక్టర్ బి.రాముడు, గొల్లలపేట పంచాయతీ సెక్రెటరీ పార్థసారథి, గొల్లలపేట ఆనందరావు, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ స్వప్న, గ్రామంలో పెద్దలు, యువకులు, స్వయం సహాయక గ్రూపు మహిళలు పాల్గొన్నారు.

## మేము ఆశాలం మాకు ప్రభుత్వ పథకాలు కావాలి

సాలూరు, మే,6 ప్రభాత వార్త



కార్మికులుగా గుర్తించి కనీసవేతనం 26 వేలు ఇవ్వలని,పనిభారం తగ్గించాలని అలాగ ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని ఆశా వర్కర్లు డిమాండ్ చేసారు. మంగళవారం ఉదయం పట్టణ ఏరియా ఆసుపత్రి పిపి యూనిట్ అధికారికి ఈ నెల 20 న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొంటామని వినతి పత్రం అందజేసారు అనంతరం వారు మాట్లాడుతూ కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను ఆశాలుగా మార్పు చేయా లని, అలాగే ఒప్పంద జీవోలను అమలు చేయాలన్నా రు.అంతేకాకుండా ప్రభుత్వమే నియమకాలు చేపట్టాలని,లేబర్ కోడ్ రద్దు చేయాలని అలాగే చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల సంఘం నాయకులు రామలక్ష్మి, రాధ, అనిత, మాధవి, సుబ్బలక్ష్మి, వెంకటలక్ష్మి, గోవిందమ్మ, అప్పలకొండ, సిఐటియు నాయకులు ఎన్ వై నాయుడు పాల్గొన్నారు.

## గ్రామ దేవత పండగల సందర్భంగా సాలూరు పాచిపెంట బస్సులు నడపాలి



పాచిపెంట, మే,6 ప్రభాతవార్త

మండలంలో ఈనెలలో వివిధ గ్రామాల్లో గ్రామ దేవతలు పండగ సందర్భంగా సాలూరు ఆర్టీసీ డిపో నుంచి పాచి పంటకు ఆర్టీసీ బస్సులు ప్రతిరోజు ఉదయం నుండి రాత్రి పది గంటల వరకు బస్సులు నడపాలని మండలంలో గల మిర్తివలస కోటికి పెంట పాచిపెంట గ్రామస్తులు కోరుతున్నారు. మండలంలో ఈనెల ఏడో తేదీ నుండి 9వ తేదీ వరకు(బుధవారం నుండి శుక్రవారం వరకు) పాచిపెంట మండలంలో మిర్తి వలస గ్రామంలో గ్రామ దేవత పండుగను నిర్వహిస్తున్నారు. అదేవిధంగా ఈనెల 12 తేదీ నుండి 14వ తేదీ వరకు పాచిపెంట కొట్టిన గ్రామాలకు గ్రామ దేవత పండగను జరుపుకుంటారు. ప్రయాణికులు సౌకర్యార్థం కొరకు ఆర్టీసీ సంస్థ యాజమాన్యం సాలూరు నుండి పాచిపెంట వరకు కోటికి పెంట వరకు ఆర్టీసీ బస్సును ఉదయం 6 నుండి రాత్రి పది గంటల వరకు ఒకే బస్సును కనీసం నడపాలని పలువురు కోరుతున్నారు.

## శాస్త్రీయ పద్ధతిలో ఆధారాల సేకరణే క్రియాశీలకం : జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

నెల్లిమర్ల, మే 6, ప్రభాతవార్త



నిందితులపై వివిధ పోలీసు స్టేషన్లలో నమోదవుతున్న కేసుల్లో నిందితులకు శిక్షలు ఖరారు కావాలంటే దర్యాప్తు అధికారులు నేర స్థలంనుండి శాస్త్రీయ పద్ధతిలో ఆధారాలను సేకరించడం, వాటిని పరీక్షల కోసం ఫోరెన్సిక్ ల్యాబ్ లకు పంపడం చాలా క్రియాశీలకమని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అన్నారు. ఫోరెన్సిక్ నిపుణుల ఆధ్వర్యంలో జిల్లాలో పని చేస్తున్న దర్యాప్తు అధికారులకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమాన్ని మిమ్స్ వైద్య కళాశాల ఆడిటోరియంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ముఖ్య అతిధిగా హాజరై, శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ పోలీసు స్టేషనుల్లో నమోదవుతున్న క్రిమినల్ కేసుల్లో నిందితులు శిక్షింపబడాలంటే నేర స్థలం నుండి ఆధారాలు సేకరించడం, వాటిని సక్రమ పద్ధతిలో లేబిలింగు చేయడం, న్యాయ స్థానంలో నిరూపించడం క్రియాశీలకమన్నారు. నేర స్థలం నుండి ఆధారాలను శాస్త్రీయ పద్ధతిలో సేకరించడం, వాటిని ప్యాకింగు చేయడం, పరీక్షల కొరకు సకాలంలో ఫోరెన్సిక్ ల్యాబ్ లకు పంపడం చాలా ముఖ్యమైన వ్యవహారమన్నారు. రాష్ట్ర డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా ఆదేశాలతో జిల్లాలో పని చేస్తున్న పోలీసు అధికారులకు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఫోరెన్సిక్ నిపుణుల పర్యవేక్షణలో నిర్వహిస్తున్నామన్నారు. ఈ వర్కుషాపులో ఫోరెన్సిక్ నిపుణులు తెలియజేసిన మెళుకువలను కేసుల దర్యాప్తులో వినియోగించి, న్యాయ స్థానాల్లో నిందితులు శిక్షింపబడే విధంగా కేసులను దర్యాప్తు చేయాలని సూచించారు.. నేర స్థలం నుండి ఆధారాలను సేకరించడంలో ఆధునిక శాస్త్రీయ, సాంకేతిక పద్ధతులను అవలంభించాలన్నారు. నేరానికి పాల్పడిన ప్రతీ నిందితుడు శిక్షింపబడితేనే నేరాలు తగ్గుముఖం పడతాయని ఎస్పీ వకుల్ జిందల్ అన్నారు.అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, డీఎస్పీలు ఎం.శ్రీనివాసరావు, ఎస్.రాఘవులు, మంగళగిరి, విశాఖపట్నం ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ నిపుణులు వి.ప్రియాంక, ఎం.సుమాలిక, ప్రశాంతి, పలువురు సిఐలు, ఎస్ఐలు, ఏఎస్ఐ, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## వాహనం ఢీకొని వ్యక్తి మృతి



మక్కువ మే 6 ప్రభాతవార్త:

సాలూరు మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన కలిగి అప్పలనాయుడు బొబ్బిలిలో జరుగుతున్న గ్రామ దేవత ఉత్సవాలు కోసమని తన టీవీఎస్ ఎక్సెల్ బండి మీద తన గ్రామమైన లక్ష్మిపురంలో బయలుదేరాడు. చెముడు గ్రామంలో తన బంధువైనటువంటి పత్తిగొల్లి సరస్వతి మరొక చిన్న పిల్లడిని ఎక్కించుకొని చెముడు నుంచి మక్కువ వస్తుండగా, అదే క్రమంలో మక్కువ నుండి చెముడు వైపు వెళ్తున్నటువంటి మరొక టూ వీలర్ నడుపుతున్న వ్యక్తి నిర్లక్ష్యం వ్యవహరించడం వలన చెముడు గ్రామానికి కొంత దూరం ముందరలో రెండు వాహనాలు ఎదురుదురుగా గుద్దుకోవటం వలన ప్రమాదం జరిగింది. ఈ క్రమంలో కలిగి అప్పలనాయుడుకి తల మీద బలమైన గాయం తగలటం వలన చనిపోయారు. మృతుని వెనక కూర్చున్న సరస్వతి మరియు ఆమె మనవడికి స్వల్ప గాయాలు అయ్యాయ. మృతిని భార్య తిరుపతమ్మ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం అని స్థానిక ఎస్సై వెంకటరమణ తెలిపారు.

## ఆరోగ్య సర్వేలు పక్కాగా చేపట్టాలి

మక్కువ,మే6 ప్రభాతవార్త :



ప్రజారోగ్యం దృష్ట్యా ప్రతీ ఆరోగ్య కార్యక్రమానికి సంబంధించి సర్వే పక్కగా చేపట్టాలని వైద్యారోగ్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు స్పష్టం చేశారు. మక్కువ, శంబర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నిర్వహించిన ఆశాడే కార్యక్రమంలో మంగళవారం ఆయన పాల్గొన్నారు.గ్రామాల్లో ఆరోగ్య సేవలు అందుతున్న తీరుపై,ఆరోగ్య కార్యక్రమాల అమలుపై సమీక్షించి ప్రగతి నివేదికలను పరిశీలించారు.కొత్తగా నివేదించిన ఆశా సర్వే రికార్డ్స్ పై ఏమేరకు పరిజ్ఞానం ఉందో గమనించారు.ప్రతీ గ్రామానికి సంబంధించి ఇంటింటి సర్వే,గర్భిణీ నమోదు,కాన్పు వివరాలు,కుటుంబ నియంత్రణ,సంక్రమిత/అసంక్రమిత వ్యాధులు నమోదు చేయాలన్నారు. వైద్యాధికారులు డా జి. హరికృష్ణ,డా ఎంవి.కిరణ్ కుమార్,ఎపిడెమిక్ ఈఓ సత్తిబాబు,సూపర్వైజర్స్ నిర్మల,రాజశేఖర్, విజయలక్ష్మీ,రత్నం,సరస్వతి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఖచ్చిత ఓటర్ల జాబితా తయారీకి సహకరించాలి



నెల్లిమర్ల, మే 6, ప్రభాతవార్త

ఓటర్ల జాబితా తయారీ తో పాటు పోలింగ్ కేంద్రాల నిర్వహణ, సదుపాయాల కల్పన తదితర అంశాల్లో రాజకీయ పక్షాల నాయకులు, ప్రతినిధులు తమకు సూచనలు సలహాలు అందించాలని నెల్లిమర్ల నియోజక వర్గ సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి బి. సుదర్శనరావు అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం రాజకీయ పక్షాల ప్రతినిదులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ ఖచ్చిత మైన ఓటర్ల జాబితా తయారీకి ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు. ఓటర్ల చేర్పులు, మార్పులు, తొలగింపులు తెలియజేస్తే సత్వర చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ వివిఆర్ జగన్నాధరావు, టిడిపి, వైసిపి, జనసేన, కాంగ్రెస్ పారీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పచ్చిరొట్ట ఎరువుల సాగుతో నేల సారవంతం

నెల్లిమర్ల, మే 6 ప్రభాత వార్త



నవధాన్యాలు, పచ్చి రొట్ట ఎరువులు సాగు చేయడం వల్ల నేల సారవంతం అవుతుందని, ఈ విషయాన్ని రైతులు గమనించాలని ప్రకృతి వ్యవసాయ విభాగం అర్జిఓ ప్రకాష్ అన్నారు. మండలంలోని తంగుగుబిల్లిలో మంగళవారం రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. రైతులను ఉద్దేశించి ఆయన పంటలు వేరు వేరు వ్యవస్థలు ఉండడం వల్ల నెలలో సూక్ష్మజీవులు వృద్ధి చెందుతాయని, పోషకాలు పెరుగుతాయని. పూత దశలో కలియ దున్నడం వల్ల కలుపు సమస్య తగ్గుతుందని వివరించారు. డిఆర్సి వ్యవసాయ అధికారి టి.సంగీత, మండల వ్యవసాయాదికారి ఎం. పూర్ణిమ, ఎఇఓ శ్యామ్నమార్, విఎఎ శివకుమార్. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది. ఎం.టి వెంకటలక్ష్మి, ఐసిఆర్ పి లక్ష్మి, ఎంపీటిసి చందక చిన్నంనాయుడు, రైతులు పాల్గొన్నారు.

## నారా లోకేష్‌కి నాగార్జున కృతజ్ఞతలు



చీపురుపల్లి మే 6 ప్రభాత వార్త

రాష్ట్ర విద్యాశాఖ ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ను మంగళవారం అమరావతిలో కలిసి విజయనగరం జిల్లా టిడిపి అధ్యక్షులు డిసిసిబి చైర్మన్ కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల తనకు ఉమ్మడి విజయనగరం జిల్లా డిసిసిబి అధ్యక్షునిగా ఎంపిక చేసినందుకు లోకేష్ కు నాగార్జున కృతజ్ఞతలు తెలియజేశారు. కష్టపడి పని చేయాలని మంచి భవిష్యత్తు ఉంటుందని నాగార్జునకు లోకేష్ భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లాలో రాజకీయాలపై నాగార్జునతో చర్చించారు.

## నెల్లిమర్లలో మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహన ర్యాలీ

నెల్లిమర్ల, మే 6 , ప్రభాతవార్త



నెల్లిమర్ల పోలీసుల ఆధ్వర్యంలో మిమ్స్ వైద్య విద్యార్థులు మంగళవారం నెల్లిమర్లలో మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని మిమ్స్ కళాశాల వద్ద మిమ్స్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ సి.రఘురామ్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మాదక ద్రవ్యాల జోలికి వెళ్లకూడదని అన్నారు మాదక ద్రవ్యాల ను వినియోగిస్తే జీవితం నాశనం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భోగాపురం రూరల్ సిఐ జి.రామకృష్ణతో పాటు మిమ్స్ వైద్య కళాశాల డీన్ డాక్టర్ సి. లక్ష్మీకుమార్, నెల్లిమర్ల ఎస్ఐ బి.గణేష్. విద్యార్థులు పాల్గొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం

25 Glorious years

వార్త

## మంత్రి నారా లోకేష్‌ని కలిసిన విజయనగరం శాసన సభ్యురాలు అదితి గజపతి రాజు

విజయనగరం, మే 6 ప్రభాతవార్త ప్రతినిధి



మంత్రి నారా లోకేష్‌ని విజయనగరం శాసన సభ్యురాలు అదితి గజపతి రాజు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఉండవల్లిలోని ఆయన కార్యాలయంలో లోకేష్‌తో భేటీ అయిన అదితి సింహాచలంలో జరిగిన శ్రీ వరాహ నృసింహమూర్తి స్వామి వారి చందనోత్సవం ప్రసాదాన్ని చందనాన్ని అందజేశారు.



శ్రీ వాసవి కాన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి సందర్భంగా 108 కలశ లతో ఉత్సవాలను ప్రారంభించిన ఆలయ చైర్మన్ నారాయణం శ్రీనివాస్ దంపతులు (విజయనగరం -ప్రభాతవార్త)

## నల్ల మారమ్మ తల్లికి పూజలు



దత్తిరాజేరు, మే 6, ప్రభాతవార్త

దత్తిరాజేరు మండలంలోని పెదకాద గ్రామంలో వెలసిన శ్రీ నల్ల మారమ్మ అమ్మవారి ఆలయం వద్ద భక్తులు మంగళవారం పూజలు చేసి మొక్కలు తీర్చుకున్నారు చుట్టుపక్క గ్రామాల నుండి భక్తులు వచ్చి చీర.కోళ్లు గొర్రెలు అమ్మవారికి చూపి మొక్కలు తీర్చుకున్నారు. కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిఅని ఈ ప్రాంత ప్రజలకు భక్తులకు నమ్మకం

## నాటు సారా స్థావరాలపై విస్తృత దాడులు: సీఐ శ్రీనివాస రావు

కురుపాం, మే 6, ప్రభాతవార్త



ఆంధ్రాకు ఒరిస్సా నుండి వస్తున్న స్థావరాలపై ఒరిస్సా పోలీసులతో కలిసి నాటు సారా స్థావరాలు పై దాడులు నిర్వహించినట్లు ఎక్సైజ్ మరియు ప్రొహిబిషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం నవోదయ టు లో భాగంగా అసిస్టెంట్ కమిషనర్ పి రామచంద్ర రావు ఆదేశాల మేరకు జిల్లా ప్రోబిహిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి బి త్రినాధ రావు ఆధ్వర్యంలో ఒరిస్సా రాయగడ జిల్లాలో కెరడా వనజ వలవ గ్రామాల్లో నాటు సార బట్టిలపై దాడులు నిర్వహించామని ఆయన తెలిపారు. ఇందులో 45 డ్రమ్ముల నిల్వ చేయబడిన 9500 లీటర్ల బెల్లం ఊట ను ధ్వంసం చేసినట్లు ఆయన తెలిపారు .అలాగే 460 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసినట్లు ఆయన అన్నారు. ఈ దాడులలో విజయనగరం పిఎస్పిఎఫ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామచంద్ర రావు సీతానగరం ఎక్సైజ్ సీఐ పద్మావతి ఎన్ఫోర్స్మెంట్ ఎస్సై రాజేశ్వరి, సాలూరు స్పెషల్ సిబ్బంది స్టేట్ ట్రాన్స్ఫర్ట్ సిబ్బంది కురుపాం సబ్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ సిబ్బంది పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ



శృంగవరపుకోట, మే 6, ప్రభాతవార్త

ఎస్.కోటలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు మరిపి విద్యాసాగర్ నేతృత్వంలో రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా నియోజకవర్గ ఇంచార్జ్ గేదెల తిరుపతి మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ ప్రజాధనాన్ని మరియు ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తూ కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాయడం జరుగుతుందన్నారు.ఈవిషయంపై సంవిధాన్ బచావో అభియాన్ అనే పేరుతో నిరసనలు, ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి హెచ్ నానాజీ మండల పార్టీ అధ్యక్షులు సిహెచ్ ఈశ్వరరావు,పార్టీ నాయకులు కారర్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి శ్రీ తుడుపులమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు

వేపాడ, మే 6,ప్రభాతవార్త



వేపాడ మండలం నీలకంఠ రాజపురం గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ తుడుపులమ్మ తల్లి గ్రామ దేవత విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు నేటి నుండి మూడు రోజులపాటు రాత్రింబవళ్లు అత్యంత వైభవంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు ఉత్సవ కమిటీ సభ్యులు ఎం అప్పలనాయుడు, ఎన్ దేముడునాయుడు తెలిపారు. బుధ, గురువారాల్లో గ్రామ దేవతకు హోమాలు, ప్రత్యేక పూజలు వేద పండితుల మంత్రోచ్ఛారణ ల మధ్య నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈనెల 9వ తేదీ మధ్యాహ్నం 12 గంటల నుండి భారీ స్థాయిలో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు . ముఖ్యంగా ఈనెల 20వ తేదీన శ్రీ తుడుపులమ్మ తల్లి గ్రామ దేవత పండగ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు కావున గ్రామస్తులు, పరిసర గ్రామాల ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమాలకు హాజరుకావాలని, గ్రామ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

## మే 20న పారిశుధ్య కార్మికుల సమ్మె




లక్కవరపుకోట, మే 6,ప్రభాతవార్త

మే నెల 20న పారిశుధ్య కార్మికుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ రాష్ట్రము లోని పారిశుధ్య కార్మికులు ఒక్క రోజు కార్మికులు సమ్మెకు వెళుతున్నట్లు సిఐటియూ నాయకులు తెలిపారు. మంగళవారం లక్కవరపు కోట మండలం ఎంపీడీవోకి సి ఐ టి యూ యూనియన్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులు మే 20న ఎవరిమీ విధులకు హాజరు కాబోమని సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది సమ్మె యొక్క ఉద్దేశాన్ని గూర్చి సిఐటియు జిల్లా కార్యదర్శి మద్దిల.రమణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గాడి అప్పారావు మాట్లాడుతూ గ్రామాల పరిశుభ్రత కోసం పర్యావరణ పరిరక్షణ కోసం ప్రజలుఆరోగ్యరక్షణకోసంపారిశుధ్య కార్మికులు తమ ప్రాణాలను పణంగా పెట్టి పని చేస్తున్నటువంటి కార్మికులకు జీవో నెంబర్ 142 132 680ప్రకారంవేతనాలుఇతర సౌకర్యాలు కల్పించాలని కనీసవేతనాలు 26,000 ఇవ్వాలని టెండర్ విధానం రద్దుచేయాలని సమానపనికిసమాన వేతనాలు చెల్లించాలని ఉద్యోగ భద్రతకల్పించాలనిఅక్రమతొలగింపులఆపాలనిమృతిచెందినకార్మికులకు దహన పరచులు 15000 ఇవ్వాలని మృతుని కుటుంబంలో ఒకరికి ఒకరికిఆఉద్యోగంఇవ్వాలని విధినిర్వహణలో చనిపోయినట్లయితే ప్రమాదబీమా20లక్షలఇవ్వాలని పిఎఫ్ ఈఎస్ఐ అమలుచేయాలని భద్రతా పరికరాలు ఇవ్వాలని పైతెలిపిన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ వినతి పత్రాన్ని అందించారు ఈ కార్యక్రమంలో పారిశుధ్య సంఘంమండలప్రెసిడెంట్. సిహెచ్ అప్పారావు వైస్ ప్రెసిడెంట్ గొల్ల కామేష్ గొల్ల అర్జున కె రాము కె నాగరాజు కె ముత్యాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఈశ్వరాంబ వర్ధంతి వారోత్సవాలు

గజపతినగరం, మే 6, ప్రభాతవార్త



భగవాన్ శ్రీ సత్య సాయి బాబా మాతృమూర్తి ఈశ్వరాంబ వర్ధంతి వారోత్సవాలు స్థానిక సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బాల్ వికాస్ విద్యార్థి లతో పలు కార్యక్రమాలు చేపట్టారు. బాలవికాస్ కోఆర్డినేటర్ నాగరాజు, సులోచన ఆధ్వర్యంలో కన్వీనర్ వెంకటేష్ సూచనలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సత్య సాయి భక్తులు భారీ సంఖ్యలో కార్యక్రమానికి హాజరయ్యారు. కార్యక్రమంలో సేవా సమితి పెద్దలు పట్టా శ్రీనివాసరావు మెట్ట సత్యనారాయణ పవన్ మనోహర్ సునీల్ కుమార్ రథో తదితరులు పాల్గొన్నారు.

## పెంటూరులో ఘనంగా ఆలయ వార్షికోత్సవాలు

నందిగాం, మే 6 ప్రభాతవార్త:
నందిగాం మండలం పెంటూరులోని వేంకటేశ్వరస్వామి ఆలయ 23వ వార్షికోత్సవాలు మంగళవారం నుంచి నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్తలు బొడ్డ జనార్ధనరావు, బొడ్డ కృష్ణారావు తెలిపారు. మూడు రోజుల పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నామని చెప్పారు. భక్తులు స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. పెంటూరు కాశీవిశ్వేశ్వరస్వామి వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయ ప్రాంగణంలో ఆదివారం రాత్రి చిన్నారుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ధర్మకర్తలు అట్టాడ ఠాగూర్, టి.మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సింధుపోలమ్మతల్లి సంబరం



కంచిలి, మే 6 ప్రభాతవార్త:
కంచిలి మండలం ఎక్కల గ్రామంలో మంగళవారం శ్రీశ్రీశ్రీసింధు పోలమ్మతల్లి సంబరం ఊరేగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ ఊరేగింపులో ఎమ్మెల్యే సతీమణి నీలోత్పల, బుద్దేపు కామేష్‌రెడ్డి చందు, పైల పురుషోత్తంరెడ్డి, గ్రామపెద్దలు, మహిళలు, యువత పాల్గొన్నారు.

## అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందిస్తాం

### రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



కోటబొమ్మాళి, మే 6 ప్రభాతవార్త:
ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. మంగళవారం నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో ఆయన ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించి ప్రజా సమస్యలు పరిష్కరించే దిశగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. తాగునీరు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ప్రజలకు వివరించారు. ప్రధానంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని, నూతన ఫించన్లు మంజూరు చేయాలని, నూతన గృహాలు మంజూరు చేయాలని ప్రజల నుంచి పెద్దఎత్తున వినతులు అందుతున్నాయి. ప్రజల నుంచి వచ్చిన వినతులు మంత్రి పరిశీలించి సంబంధిత అధికారులతో చరవాణిలో మాట్లాడి త్వరిగతిన ప్రజలకు మేలు చేసేవిధంగా సత్వర చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విధులలో అలసత్వం లేకుండా అధికారులు పనిచేయాలని సూచించారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన, మెరుగుదలే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో మెరుగైన రీతిలో మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. నాలుగు మండలాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీగోదావరి పోలమ్మతల్లి ఉత్సవాలు



సంతబొమ్మాళి, మే 6 ప్రభాతవార్త:
కోర్కెలు తీర్చే కల్పవల్లి, భక్తులు పాలిట కొంగు బంగారమైన శ్రీగోదావరి పోలమ్మ తల్లి ఉత్సవం మండల కేంద్రం సంతబొమ్మాళిలో మంగళవారం ఘనంగా జరిగింది. ప్రతి ఏటా ఇదే నెలలో ఒక రోజు జరిపే ఈ పండగ భక్తులు అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించారు. ఉదయం నుంచి అమ్మవారికి భక్తులు ముర్రాటులు సమర్పించి వారి మొక్కలు తీర్చుకున్నారు. అలాగే సాయంత్రం వేళ గ్రామదేవతను పురవీధులలో డప్పులు, తప్పెటగుళ్ళు, కోయిడాన్సులు మంగళ వాయిద్యాలతో ఊరేగింపుగా తరలి వెళ్లి అమ్మవారి సన్నిధికి చేరుకున్నారు. ఈ అమ్మవారు వెంట చిన్న పెద్ద తారతమ్యం లేకుండా గ్రామస్తులంతా సంఘటితంగా తరలి వెళ్లడం విశేషం. ఇలా ఊరేగింపు అనంతరం గోదావరి పోలమ్మ ఆలయం వద్ద ముర్రటాలతో అమ్మవారి మొక్కలు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పెద్దలు, యువతి యువకులు, మహిళలు ఎక్కువ మంది పాల్గొన్నారు.

## కిషోర్ వికాసం పక్కాగా అమలు చేయండి

### స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆర్జెడి చిన్మయి దేవి వెల్లడి



సీతంపేట, మే 6 ప్రభాతవార్త
సీతంపేట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో నిర్వహిస్తున్న కిశోర వికాసం పథకం పక్కాగా అమలు చేయాలని స్త్రీ శిశు సంక్షేమ శాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ చిన్మయిదేవి స్పష్టం చేశారు. మంగళవారం సోమగండి అంగన్వాడి కేంద్రంలో నిర్వహిస్తున్న కిషోర వికాసం ఏ మేరకు అమలు జరుగుతున్నది అనే దానిపై ఆమె పరిశీలించారు. కౌమార దశలో ఉన్న బాలికలకు వేసవిలో శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మే 2నుంచి జూన్ 10వ తేదీ వరకు ఈ శిక్షణ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణలో బాలికలు తీసుకోవలసిన పౌష్టికాహారం, ఆరోగ్యంపై తీసుకోవలసిన అంశాలపై బాలికలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. పార్వతిపురం మన్యం జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ కనకదుర్గ, సీతంపేట సిడిపిఓ రంగ లక్ష్మి, సెక్టార్ సూపర్‌వైజర్ లావణ్య, పరిమళ, కీర్తన పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్‌ను అందించిన మంత్రి



సంతబొమ్మాళి, మే6 ప్రభాతవార్త:
ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్‌ను బాధితులకు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో అందించారు. సంతబొమ్మాళి మండలం గెద్దలపాడు గ్రామానికి చెందిన కర్రి పాపారావుకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి 34,500 రూపాయలు సహాయంగా మంజూరైంది. మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంతో మంది పేదలకు ఈ సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందించి ఆదుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో లక్కివలస పంచాయతీ టీడీపీ నాయకులు పిట్ట రాములు, బుద్దేపు ఢిల్లేశ్వరరావు, జగదీష్, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో ప్రతి ఎకరాకు సాగునీరు

### రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



కోటబొమ్మాళి, మే 6 ప్రభాతవార్త:
ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం నియోజకవర్గంలో ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామని చెప్పడం జరిగిందని అందుకు అవసరమైన ప్రణాళిక సిద్ధం చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. మంగళవారం నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో లిఫ్ట్ ఇరిగేషన్ పథకం అమలు, పనితీరుపై ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల అభివృద్ధి సంస్థ అధికారులతో సమీక్ష నిర్వహించారు. నియోజకవర్గంలో ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ పరిస్థితి వాటి పనితీరుపై అధికారులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. మొత్తం 14 ఉన్నాయని తెలిపిన అధికారులు, వీటన్నిటినీ పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని అధికారులకు ఆదేశించారు. ఆధునీకరణ పనులు చేపట్టేందుకు ఎంతనిధులు అవసరమో ప్రతిపాదనలు తయారు చేయాలని సూచించారు. శ్రీపురం, కురుడు, పాడుగుపాడు, నారాయణవలస, కొత్తపేట, నారాయణపురం, చిన్నసాన, నిమ్మాడ, పోలవరం, సుబ్బద్రాపురం, మదనగోపాలసాగరం, ఎత్తిపోతల పథకానికి రూ.12 కోట్ల వరకు నిధులు అవసరం ఉంటుందని మంత్రికి అధికారులు వివరించారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనుల వేగవంతం చేయాలని నిధులు మంజూరు చేసే బాధ్యత నాదని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో మాట్లాడి నిధులు మంజూరు అయ్యే విధంగా కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. తొలి ప్రాధాన్యత క్రమంలో మదనగోపాలసాగరం పనులు పూర్తి చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. రూ.4.80 లక్షలు అవసరం ఉంటుందని అధికారులు మంత్రికి వివరించారు. ఈ సమావేశంలో నీటి పారుదలశాఖ ఈఈ కె.వి.సుబ్రహ్మణ్యం, డిఇ కామరాజు, పండిరి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న జగదీష్



రేగిడి, మే 6 ప్రభాతవార్త:
రాజాం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొండ్రు జగదీష్ మంగళవారం మండలం అప్పాపురం గ్రామంలో శ్రీ బిల్లమ్మ తల్లి అమ్మవారి 15వ వార్షికోత్సవ వేడుకలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహించి, నూతన కళ్యాణ మండపంను ప్రారంభించారు. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా ప్రసాదాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో కిమిడి అశోక్ కుమార్, గురవాన నారాయణరావు, దూబ ధర్మారావు, చల్లా భుజంగరావు, గురవాన ధనుంజయ, సుగుణాకర్, సంజీవరావు, తిరుపతిరావు, శంకాబత్తుల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## మూడు వికెట్ల తేడాతో కళింగపట్నం జై కేతనం



ఆముదాలవలస, మే 6 ప్రభాతవార్త:
ఆముదాలవలస కళాశాల మైదానంలో ఎమ్మెల్యే కప్ టి20 క్రికెట్ మ్యాచ్‌లో వీరఘట్టం జట్టుపై కళింగపట్నం జట్టు మూడు వికెట్ల తేడాతో జై కేతనం ఎగురవేసింది. మంగళవారం జరిగిన ఈ మ్యాచ్‌లో సీఎం సిసి ప్రతినిధి తమ్మినేని విద్యాసాగర్ నేతృత్వంలో ఇరు జట్లను పరిచయం చేసుకుని టాస్ వేశారు. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన వీరఘట్టం నిర్ణీత 20 ఓవర్లలో 168 పరుగులు చేశారు. తరువాత బాటింగ్ చేసిన కళింగపట్నం జట్టు నిర్ణీత లక్ష్యాన్ని 19.2 ఓవర్లలో 169 పరుగులు లక్ష్యాన్ని అధి గమించారు. ఇరు జట్లు మధ్య హోరాహోరీగా పోరు సాగింది. ఈ ఉత్కంఠ పోరులో వీరఘట్టంపై కళింగపట్నం విజయం సాధించింది. ఈ మ్యాచ్‌కి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ చాపర సుధాకర్ విజేతలను అభినందించారు. టోర్నమెంట్ ఆర్గనైజర్ తమ్మినేని విద్యా సాగర్ మరియు లోకల్ బాయ్స్ పాల్గొన్నారు.

## లెఫ్టినెంట్ వేణుకు ఘన సన్మానం



కవిటి, మే 6 ప్రభాతవార్త:
ఇండియన్ నేవీలో సబ్ లెఫ్టినెంట్‌గా పనిచేస్తూ ఇటీవల లెఫ్టినెంట్‌గా పదోన్నతి పొందిన దుద్ది వేణు స్వగ్రామం తొలిసారిగా వచ్చిన సందర్భంగా సోంపేటకు చెందిన శ్రీశైన చైతన్య దీపిక ఆధ్వర్యంలో మంగళవారం గొండ్యాలపుట్టుగ గ్రామంలో ఘనంగా సన్మానించడమైంది. గ్రామ పెద్ద పొందూరు బాలకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో చైతన్య దీపిక అధ్యక్ష కార్యదర్శులు దేవాడ మోహన్‌రావు, దుద్ది వీర్రాజు మాట్లాడుతూ ఎంతో కృషి పట్టుదల అకుంఠిత దీక్షతో పనిచేస్తూ ఇండియన్ నేవీలో సౌత్ జోన్ విభాగంలో లెఫ్టినెంట్ గా పదోన్నతి పొందడం ఉద్దానం ప్రాంతానికి ఎంతో గర్వకారణమని అన్నారు. ఈ ప్రాంత యువతకు దుద్ది వేణు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఇండియన్ నేవీ ద్వారా దేశ సేవలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వేణు దంపతులను దుశ్శాలువ కప్పి పుష్పమాల వేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చైతన్య దీపిక ప్రతినిధులు బి.జానకిరావు, డి.లోకనాథం, పి.నారాయణ, జి.ప్రకాష్, కోళ్ల తులసీరావు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో తూడి వీఆర్ఓ మృతి



వీరఘట్టం, మే 6 ప్రభాతవార్త:
రోడ్డు ప్రమాదంలో మండలంలోని తూడి సచివాలయంలో వీఆర్‌ఓగా విధులు నిర్వహిస్తున్న నిమ్మక విజయానంద్ (45) మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. తన స్వగ్రామం జియ్యమ్మవలస మండలం వనజ శుభకార్యానికి వెళ్లి తిరిగి విధులకు వెళ్తుండగా తురక నాయుడువలస మలుపు వద్ద బైక్‌పై వస్తూ ప్రమాదానికి గురై తలకు తీవ్రమైన గాయం కావడంతో అక్కడే మృతి చెందినట్లు తోటి ఉద్యోగులు తెలిపారు. మృతి చెందిన విజయానంద్ మృతదేహాన్ని పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి పోస్టుమార్టం కోసం తరలించారు. ప్రమాద వార్త తెలిసిన వెంటనే తహశీల్దార్ చందక సత్యనారాయణ, ఆర్ఐ మారుతీరావు, వీఆర్వోలు, సిబ్బంది సంఘటన స్థలానికి వెళ్లి నివాళులు అర్పించారు.

## 9న విజయ భవాని విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

### -నేటి నుంచి మండప అర్చన -వచ్చేవారం విజయ భవాని నూతన కమిటీ ఏర్పాటు



ఆముదాలవలస, మే 6 ప్రభాతవార్త:
శ్రీ విజయ భవాని విగ్రహ ప్రతిష్ట మహోత్సవం, విజయ భవాని సహిత శంకర, అయ్యప్ప, గణపతి, సుబ్రహ్మణ్యం, శనైశ్చర, మహాలక్ష్మి సరస్వతి, హనుమాన్ విగ్రహ యంత్ర, ప్రాణప్రతిష్ట మహోత్సవం శ్రీశృంగేరి పీఠాధిపతులచే నిర్ణయించిన ముహూర్తానికి 9వ తేదీ శుక్రవారం 10 గంటలకు ప్రతిష్టా కార్యక్రమం జరుగుతుందని విజయ భవాని కమిటీ సభ్యులు తంబి భవాని, సాయి, రాజేంద్ర, శ్రీరాములు, షణ్ముఖ భవానీలు తెలిపారు. దేవాలయ ప్రాంగణంలో మంగళవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ తుని తపోవన మతాధిపతి పూజ్యశ్రీ సచ్చిదానంద మహాస్వామి సరస్వతి మహాస్వామి కరకమలములచే వైభవపేతంగా ప్రతిష్ట నిర్వహించబడునని వివరించారు. 7తేదీ బుధవారం వైశాఖ శుద్ధ దశమి రోజున ఉత్సవ విగ్రహాలతో గ్రామ తిరువీధి, గణపతి పూజ, వైదిక పుణ్యాహ వచనం, పంచగవ్య ప్రాసన, నీరాజనం, మంత్రపుష్పం కార్యక్రమాలను నిర్వహిస్తారు. మధ్యాహ్నం అగ్ని మదన ప్రయోగం జలాధివాసం వేద స్వస్తి కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. 8వ తేదీ గురువారం మంటప అర్చన క్షీరాధివాసం కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని వివరించారు. బ్రహ్మశ్రీ బలివాడ రాజేష్ శర్మ, బ్రహ్మశ్రీ కిషోర్ శర్మ, బ్రహ్మశ్రీ గిరి శ్రీనివాస శర్మల సహకారంతో జరపబడు నని తెలియజేశారు. ఆముదాలవలసలో ఈ ఆలయ ప్రతిష్ట జరిగిన తరువాత వైభవోపేతంగా వెలుగుందుతుందని బ్రహ్మశ్రీను వివరించారు. గణపతి ఆలయంతో ప్రారంభమైన విజయ భవాని విగ్రహ ప్రతిష్ట ఆముదాలవలస వైభవాన్ని, ప్రతిష్టను కీర్తి దిశ దశల వ్యాప్తి చెందుతుందన్నారు. 9వ తేదీ శుక్రవారం 10 గంటలకు విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించనున్నామన్నారు. మహా పూర్ణాహుతి ప్రధమార్చన శ్రీ భవాని శంకర శాంతి కల్యాణం నిర్వహించనున్నట్లు వివరించారు. ప్రతిష్టా కార్యక్రమం ముగిసిన తరువాత ఆలయానికి నూతన కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కమిటీ సభ్యులు పరిసర గ్రామప్రజల ఆర్థిక సహాయ సహకారాలతో ఈ మహత్తర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు భవానీలు తెలిపారు. 9వ తేదీ మహానంది ప్రసాద వితరణ జరుగుతోందని తెలిపారు. ఆలయ ప్రతిష్ట కార్యక్రమంలో భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఆలయ అభివృద్ధికి దాతల సహకారం అవసరమని అన్నారు

## ఉద్దాన ప్రాంత రైతు సమస్యలపై షర్మిలరెడ్డికి వినతి




కవిటి, మే 6 ప్రభాతవార్త:
విశాఖపట్నం ఎయిర్ పోర్ట్‌లో ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షురాలు షర్మిలరెడ్డిని శ్రీకాకుళం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మర్యాదపూర్వకంగా కలిసి ఉద్దానం ప్రాంత రైతు సమస్యలు వివరించారు. తెల్ల దోమ కొబ్బరి పంటకు సోకడం వల్ల ఉద్దాన ప్రాంత రైతులు తీవ్రంగా నష్టపోయారని, కొబ్బరి పంటకు డ్రోన్ ద్వారా ప్రభుత్వ మందులు పిచికారి చేసి రైతాంగాన్ని కాపాడే దిశగా ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొని రావాలని శ్రీకాకుళం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ పూడి కిరణ్ కుమార్ ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షురాలు షర్మిల గారికి వినతి పత్రం అందించారు.

## ఆధ్యాత్మికతపై యువతను మేల్కొల్పడానికే ఆంధ్ర సైకిల్ యాత్ర



కోటబొమ్మాళి, మే 6 ప్రభాతవార్త:
ఆధ్యాత్మికతపై యువతను మేల్కొల్పడమే ధ్యేయంగా ఆంధ్రసైకిల్ యాత్ర చేపడుతున్నానని పశ్చిమగోదావరి జిల్లా, నరసాపురంకు చెందిన పోలిశెట్టి శివరామకృష్ణ అన్నారు. మంగళవారం ఆయన మండలం చిన్న హరిశ్చంద్రపురం గ్రామంలో గల శ్రీ పంచదామా క్షేత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఐదువేల దేవాలయాలు ఉన్నాయని తాను ఇప్పటివరకు 48 రోజులుగా 1200 కిలోమీటర్లు ప్రయాణించి ఇప్పటి వరకు 60శాతం దేవాలయాలను దర్శించుకున్నానని, చివరగా కాకినాడ కర్నూలు మీదుగా తిరుపతి చేరుకుని యాత్రను పూర్తి చేస్తానని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్ని దేవాలయాలు ఉన్నాయో పూర్తిస్థాయిలో ప్రజలకు తెలియదని పర్యటించి పరిశీలించి ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని చేపడతానని ఆయన తెలిపారు. త్వరలోనే నా సైకిల్ యాత్రను దిగ్విజయంగా పూర్తి చేసుకుంటానని చేశారు.

## రాయితీపై రైతులకు వ్యవసాయ పనిముట్లు



బూర్జ, మే 6 ప్రభాతవార్త:
బూర్జ మండలం అల్లెన గ్రామంలో రైతులకు రోటావేటర్, స్ప్రేయర్ వంటి వ్యవసాయ పరికరాలను మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వావిలిపల్లి రాంజీ చేతుల మీదుగా రాయితీపై అర్హులైన రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు నూతన వ్యవసాయ పద్ధతులను అలవర్చుకోవాలని, అధిక దిగుబడులు సాధించి ఆర్థికంగా ఎదగాలని సూచించారు. గత వైకాపా ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని పూర్తిగా గాలికి వదిలేసిందన్నారు. త్వరలోనే అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తుందన్నారు. రైతులకు వ్యవసాయ ఖర్చులను తగ్గించేందుకు ప్రభుత్వం పలురకాల యంత్ర పరికరాలను అద్దె ప్రాతిపదికన అందించాలని గతంలో వైసిపి ప్రభుత్వం నిర్ణయించినా, అది ఆచరణకు నోచుకోలేదని ఆయన స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చిన టిడిపి కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వారాడ రాంబాబు, మౌళీశ్వరరావు, అగ్రికల్చర్ అసిస్టెంట్ ప్రియాంక రైతులు వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## రోడ్డు ప్రమాదంలో తండ్రి మృతి... కుమారుడుకు గాయాలు



కోటబొమ్మాళి, మే 6 ప్రభాతవార్త:
మండలం జాతీయ రహదారి జర్జంగి గ్రామ సమీపంలో మంగళవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరొకరు గాయపడ్డారు. వివరాల్లోకి వెళితే నరసన్నపేట నుంచి టెక్కలి వెళ్తున్న జాతీయ రహదారిలో చిప్స్‌లోడుతో వస్తున్న ట్రాక్టర్ శ్రీజగన్నాథపురం వెళ్ళేందుకు జర్జంగి గ్రామ సమీపంలో జంక్షన్ వద్ద ఎలాంటి సిగ్నల్ ఇవ్వకుండా యుటర్న్ తీసుకోవడంతో అదే రహదారిలో ద్విచక్రవాహనంపై వస్తున్న జలుమూరు మండలం బాచివలస గ్రామానికి చెందిన బొడ్డల సింహాచలం (35), తన కుమారుడు జగన్‌మోహన రావులను బలంగా ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డారు. వీరికి 108 సహాయంతో స్థానిక ప్రభుత్వ అసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సింహాచలం మృతి చెందగా, కుమారుడు జగన్‌మోహనరావు చికిత్స పొందుతున్నాడు. ఈ మేరకు స్థానిక ఎస్ఐ వి.సత్యన్నారాయణ మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించి, కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

## ఉచిత కుట్టు మిషన్ల పేరుతో దోపిడి

### -వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి కోట గోవిందరావు



ఆమదాలవలస, మే 6, ప్రభాతవార్త
మహిళలకు అందజేసే ఉచిత కుట్టుమిషన్ల పేరుతో టిడిపి భారీ దోపిడీకి పాల్పడిందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కోట గోవింద రావు విమర్శించారు. ఆమదాలవలస పట్టణంలో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళల కోసం ఉచిత కుట్టు మిషన్ల పంపిణీలో రూ.235 కోట్ల గోల్‌మాల్ చేశారన్నారు. ఉచిత ముసుగులో దోపిడీకి పాల్పడుతున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత రాష్ట్రంలో అవినీతి పాలన కొనసాగుతుందన్నారు. ఎన్నికల్లో సూపర్‌సిక్స్ అమలు చేస్తామని ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారం చేపట్టిన తర్వాత పథకాలను పక్కన పెట్టి బీసీల పేరుతో కుట్టుమిషన్‌ల కుంభకోణానికి తెరలేపారని విమర్శించారు. సీఎం చంద్రబాబునాయుడు రాజకీయ అనుభవం ఇటువంటి అవినీతి చేసేందుకు పనికొస్తుందని అన్నారు. 50 సంవత్సరాలు దాటిన మహిళలకు భర్త చనిపోతే వెంటనే పెన్షన్ మంజూరు చేస్తున్నారని, 50 సంవత్సరాలలోపు మహిళల భర్తలు చనిపోతే పెన్షన్ మంజూరు చేయడం లేదని ఇదెక్కడి న్యాయమని ప్రశ్నించారు. పింఛన్లకు అర్హత ఉన్న లబ్ధిదారులకు మొండి చేయి చూపెడుతున్నారని అన్నారు. గత వైకాపా పాలనలో గడప వద్దకే పింఛన్ అందించే వారని తెలిపారు. అర్హతే ప్రామాణికంగా తీసుకొని సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైకాపా ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా సంక్షేమాన్ని, అభివృద్ధిని అందించామని తెలిపారు. ప్రస్తుత కూటమి పాలనలో ఉపాధి హామీ కాంపౌండ్ నిధులు దుర్వినియోగం చేసి పంచాయితీ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్నారని మండిపడ్డారు. జిల్లాకు చెందిన సీనియర్ మంత్రి ఖజానా చూస్తే భయమేస్తుందని అంటున్నారని, సీనియర్ మంత్రి కూడా అలా మాట్లాడడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. ఎన్నికలకు ముందు ఖజానా గురించి తెలియదా అని ప్రశ్నించారు. వైసీపీ హయాంలో రైతులు రైతు భరోసా కేంద్రాల ద్వారా వ్యవసాయ సేవలను అందజేశామన్నారు. నేటి కూటమి పాలనలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వైసీపీ నాయకులు కోట వెంకట రామారావు, కోట జస్వంత్, మొండేటి కూర్మారావు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## రైతాంగాన్ని మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వం..

### జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు..



చీపురుపల్లి, మే6, ప్రభాతవార్త:
రాష్ట్రంలోనే రైతాంగాన్ని కూటమి ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేస్తూ మోసం చేస్తుందని విజయనగరం జిల్లా పరిషత్తు చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు( చిన్న శ్రీను) అన్నారు. మంగళవారం నాడు చీపురుపల్లి మండలం పత్తికాయ పాలవలస పంచాయతీ పరిధిలోని కలిసేట్టి బడి గ్రామ ప్రాంతంలో ఇటీవల వర్షాల కారణంగా నేలకొరిగిన అరటిపంటను ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా పంట నష్టపోయిన రైతులకు పరామర్శించి అనంతరం విలేకరులతో మాట్లాడారు. అకాల వర్షాల కారణంగా రైతులు పంటలను నష్టపోయి తలడిస్తున్నప్పటికీ కనీసం సంబంధిత మంత్రులు గానీ ఎమ్మెల్యేలు గానీ రైతుల కష్టాలను పట్టించుకోవడంలేదని ఆయన అన్నారు. జిల్లాలో ఇటీవల పలుచోట్ల అరటి, బొప్పాయి ,అపరాల పంటలు నష్టపోయిన రైతులు తమ కష్టాలను చెప్పుకోలేక తల డిల్లి పోతున్నారన్నారు. ఉమ్మడి జిల్లాలకు సంబంధించి వ్యవసాయ శాఖ మంత్రి ఉన్నప్పటికీ కనీసం ఏ ఒక్క రైతు కష్టాన్ని కూడా ఓదార్చడానికి క్షేత్ర సాయి పర్యటన కూడా కనీసం జరపడం లేదని చిన్న శ్రీను అన్నారు. పక్క జిల్లాలోనే వ్యవసాయ శాఖ మంత్రి ఉన్నప్పటికీ రైతుల కష్టాలను కనీసం పట్టించుకోవడం లేదన్నారు. మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార అధ్యక్షులు వలి రెడ్డి శ్రీనివాస నాయుడు ఇప్పిలి అనంతం ,మీసాల వరహాల నాయుడు, పతివాడ రాజారావు ,గవిడి సురేష్, బెల్లాన త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## సప్లమెంటరీ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు..



చీపురుపల్లి, మే6, ప్రభాతవార్త:
చీపురుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి సంబంధించి సప్లమెంటరీ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థుల కొరకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు. పాఠశాలకు సంబంధించిన ఉపాధ్యాయులు విద్యార్థులతో తరగతులు నిర్వహించి పరీక్షలు కు సమయత్వం చేస్తున్నారు. పదవ తరగతి ఫలితాల్లో ఫెయిలైన సబ్జెక్టులకు సంబంధించి ప్రత్యేకంగా విద్యార్థులకు కోచింగ్ ఇస్తూ రానున్న పరీక్షలను సమాయత్తముగా సిద్ధం చేస్తున్నారు. వేసవి సెలవులు అయినప్పటికీ విద్యార్థులను పాఠశాలకు రప్పించి సంబంధిత సబ్జెక్టు వారీగా ఉపాధ్యాయులు విద్యార్థులకు అవసరమైన సూచనలను సలహాలను అందజేస్తున్నారు ఈ కార్యక్రమంలో ఎన్సిసి ఉపాధ్యాయులు ఎం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు సకాలంలో వైద్య సేవలు అందాలి : డిప్యూటీ డిఎంహెచ్వో డా.పద్మావతి



కొమరాడ, మే 6, ప్రభాతవార్త
పీహెచ్సీకి వచ్చే రోగులకు సకాలంలో వైద్య సేవలు అందాలని పార్వతీపురం డిప్యూటీ డి ఎం డి హెచ్ ఓ డాక్టర్ పద్మావతి సిబ్బందిని ఆదేశించారు మంగళవారం ఆమె కొమరాడ పీహెచ్సీని సందర్శించారు పీహెచ్సీలో రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు అంతేకాకుండా పలు రికార్డులను పరిశీలించారు ఆషాడే సందర్భంగా ఆశా కార్యకర్తలతో సమావేశం నిర్వహించి గ్రామాలలో నిర్వహించే సర్వేలు సకాలంలో పూర్తి చేయాలని సూచించారు ఈ పరిశీలనలో కొమరాడ వైద్యులు డాక్టర్ అరుణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## ఆశ డే మీటింగ్



కొమరాడ, మే6, ప్రభాతవార్త
ఆశ కార్యకర్తలు ఇంటింటి సర్వే నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి భాస్కరరావు అన్నారు. మంగళవారం కునేరు రామభద్రపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో జరిగినటువంటి ఆశ డే మీటింగును జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆశలకు ఓరియంటేషన్ ఆన్ ఆశ సర్వే రికార్డు , ఎర్లీ చైల్డ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ గురించి, ఆశా కార్యకర్తలు చేయవలసిన ఇంటింటి సర్వే గురించి మరియు ఫీల్డ్ సిబ్బంది అందరికీసర్వే, మాత శిశు సంరక్షణ సేవలు గురించి రివ్యూ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, సన్యాసి రావు, వైద్య అధికారి బి. సామ్యూల్ , గణేష్ పట్నాయక్ పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం : కమిషనర్ సీహెచ్.వెంకటేశ్వర్లు

పార్వతీపురం, మే 6, ప్రభాతవార్త
మున్సిపాలిటీ పరిధిలో తాగునీటి సమస్యకు త్వరలో శాశ్వత పరిష్కారం చేయనున్నట్లు కమిషనర్ సీహెచ్.వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. పురపాలక సంఘ పరిధిలో రోజు విడిచి రోజు మంచినీటి సరఫరా చేస్తున్నామని అన్నారు. మంచినీటి సరఫరా జరగని ప్రాంతాల్లో పురపాలక సంఘ వాటర్ ట్యాంకరు ద్వారా మంచినీటిని సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. ఈ సమస్యను పూర్తిగా నిర్మూలించుటకు యుఐడిఎఫ్ ప్రాజెక్ట్ ద్వారా పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ద్వారా పనులు చేపడతామని ఆయన ఆ ప్రకటనలో వివరించారు.

7 -5pg9Cheli.qxd:7 -5pg9Cheli.qxd 1/1/02 7:11 AM Page 1



# సెలవుల్లో టూర్ ప్లానింగ్..

సాధారణంగా ఏదైనా టూర్ ప్లాన్ చేయాలంటే సెలవుల కోసం చూస్తారు. పిల్లలు ఉన్న వాళ్లయితే వేసవి సెలవుల్లో వెళ్లేందుకు ఇష్టపడతారు. ఎందుకంటే పిల్లలకు ఎక్కువ రోజులు సెలవులు ఉంటాయి. కాబట్టి. ప్రయాణ బడలికతో వారి అనారోగ్యానికి గురైనా మళ్లీ కుదురుకోవడానికి సమయం ఉంటుంది. వెళ్లిన చోట ఎక్కువ సమయం గడిపేందుకు వీలుంటుంది. ఇక పెద్దవాళ్లయితే సెలవులు పెట్టుకోవాల్సి వస్తుంది. కొందరు టూర్ ప్లాన్ చేసుకునే ముందే ఎక్కువరోజులు సెలవుల కోసం ప్రయత్నిస్తారు. వారికి ఉన్న సెలవులను ఈ రకంగా వాడుకునేందుకు మధ్యలో మధ్యలో సెలవులు పెట్టకుండా ఉన్న సెలవులు కాపాడుకుంటారు. అటువంటప్పుడు ఈ సమయంలో సెలవులు ఉపయోగించుకునే వీలు కల్పించుకుంటారు. అయితే ఇలాంటి సౌకర్యం అన్ని సంస్థల్లో ఉండకపోవచ్చు.



వీలున్న చోట ఇటువంటి సౌకర్యం ఉంటే పిల్లలు, ఇంట్లో పెద్దవాళ్లు ఉంటే ఏ పుణ్యక్షేత్రానికో, ఆ తరువాత ఏదైనా పిక్నిక్‌లాంటి ప్రదేశానికో ప్లాన్ చేసుకోవచ్చు. దగ్గర ప్రదేశాలకు వెళ్లేట్లయితే సొంత వాహనం ఉన్నవారికి ఇబ్బంది ఉండదు. లేదా ఏదైనా అద్దె వాహనంలో అయినా వెళ్లవచ్చు. లేదా విమానంలోనో, రైలులోనే ప్రయాణించాల్సి వస్తే ముందుగా ఆలోచించుకోవాల్సింది లగేజీ ఎక్కువగా ఉండకుండా చూసుకోవడం. ఎక్కువమంది ఉంటే ఎవరి లగేజీ వారు చూసుకున్నప్పటికీ పెద్దవాళ్ల లగేజీతో నడవడం, ప్రయాణించడం కష్టం కాబట్టి కావాల్సినవేమిటి, తీసుకెళ్లాల్సినవేమిటి చూసుకుని సర్దుకోవాల్సి ఉంటుంది. బ్యాగులు, సూట్‌కేసులు ఎక్కువైనా వాటిని జాగ్రత్తచేయడం కొంత కష్టమైన పనే. దుస్తులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చినప్పటికీ వెంట ఉండాల్సిన వస్తువులు చాలానే ఉంటాయి. తక్కువ లగేజీ ఉంటే మంచిది అనుకున్నప్పటికీ ఎప్పుడేం అవసరమొస్తుందో అన్న సందేహం వచ్చినప్పుడు తప్పదు అనుకుని అదనంగా తీసుకెళ్లాల్సినవి ఉంటాయి. ఈ రోజుల్లో యూజ్ అండ్ త్రో వంటివి కొనుక్కోవడం చాలా మంది చేస్తున్నారు. పిల్లలకు వారికి కావల్సిన చిన్న చిన్న వస్తువులను వారు మోసే వీలున్న బ్యాగుల్లో వారికి సంబంధించిన పేస్టు, టూత్‌బ్రష్‌లు, కర్చీఫ్‌లు, క్యాప్‌లు, స్వెటర్‌లు వంటివి పెట్టవచ్చు. ఇక పెద్దవాళ్లయితే స్వెటర్‌లు, మఫ్లర్‌లు, క్యాప్‌లు ప్రయాణంలో ధరించే ఉంటారు కాబట్టి, వారికి కావల్సి దుస్తులు, మందులు, తప్పనిసరిగా అవసరమైన వస్తువులు ఎలాగూ వెంట ఉండాల్సి వస్తుంది. ◆

# టెన్షన్ పడితే జబ్బులు ఖాయం..

టెన్షన్ ఇప్పుడు చాలా మంది జీవితాల్లో దీనిని తగ్గించడం కష్టంగా మారిపోయింది. మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు, విపరీతమైన పని ఒత్తిడి టెన్షన్ అందరి జీవితాల్లోనూ భాగంగా మారింది. ఇక బాగా టెన్షన్ పడితే అనేక రోగాలు వచ్చే అవకాశం ఉంటుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎంత పని ఒత్తిడి ఉన్నప్పటికీ టెన్షన్‌ను తగ్గించుకోవాలని ప్రశాంతంగా ఉండటం అలవాటు చేసుకోవాలని అంటున్నారు. టెన్షన్‌తో చేయాల్సిన పనులు సరిగ్గా చేయకపోగా, అనవసరమైన రిస్కులు పడాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు. బాగా టెన్షన్ పడితే హైబిపి వచ్చే ప్రమాదం ఉంటుందని చెబుతున్నారు. హైబిపి మన శరీరంలోని ధమనుల గోడలపైన ఒత్తిడిని పెంచి మనకు గుండెపోటు, మూత్రపిండాల వ్యాధులు రావడానికి కారణమవుతుందని అందుకే టెన్షన్‌ను తగ్గించుకోవాలని సూచిస్తున్నారు. టెన్షన్ ఎక్కువగా ఉన్నవారిలో గుండె పనితీరు దెబ్బతింటుంది. ఇది గుండె జబ్బులు వచ్చే ప్రమాదాన్ని మరింత పెంచుతుంది. బాగా టెన్షన్ పడే వారిలో డయాబెటిస్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. విపరీతమైన ఒత్తిడి ఇన్సులిన్ ఉత్పత్తిని తగ్గించి, రక్తంలోని గ్లూకోస్ స్థాయిలను ఒక్కసారిగా పెంచుతుంది. దీనివల్ల మధుమేహం బారిన పడే అవకాశం ఉంది. టెన్షన్ జీర్ణవ్యవస్థను దెబ్బతీస్తుంది. దీంతో అజీర్ణం, మలబద్ధకం, గ్యాస్ వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. విపరీతమైన టెన్షన్ తలనొప్పికి కూడా కారణమవుతుంది. టెన్షన్ కారణంగా నిద్రస్థాయి కూడా తగ్గుతుంది. నిద్రలేమి సమస్య పెరుగుతుంది. ఫలితంగా శారీరక, మానసిక ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుంది. ఇక ఎక్కువ కాలంపాటు టెన్షన్ పడుతూ ఉండడం ఒక రకమైన ఆందోళనకు, డిప్రెషన్‌కు కారణమవుతుంది. మానసిక రుగ్మతలకు కారణంగా మారుతుంది. ఎన్నో అనర్థాలు కలిగించే టెన్షన్‌ను పక్కనపెట్టి ప్రశాంతంగా జీవించడం ఉత్తమం. ప్రశాంతగా ఉన్నవారికి ఎటువంటి రోగాలు వచ్చే అవకాశం లేదు. అందుకే టెన్షన్ తగ్గించుకోవటానికి యోగా, మెడిటేషన్ వంటివి చేస్తే మంచి ఫలితం ఉంటుంది. ◆



## ఆధ్యాత్మికం

# ప్రబోధకుల ప్రవర్తన

ప్రబోధకులు, ప్రవచనకారులు ప్రజలకు ఎన్నో విషయాలనను, ధర్మాలను బోధిస్తారు. అయితే వారి బోధకంటే వారి ప్రవర్తనే ప్రజలకు ఎక్కువ ప్రభావాన్ని కలిగి ఉంటుంది. వారు సాధ్యమైనంత వరకు దోషరహితంగా జీవించాలి. ఏదైనా తప్పు చేస్తే పశ్చాత్తాప పడాలి, ప్రాయశ్చిత్తం చేసుకోవాలి. మహాభారతంలోని ఒక విషయాన్ని చెబుతారు. పారాయణం లక్ష్మీకాంత శర్మగారు. 'శంఖుడు, లిఖితుడు అనే విప్రులు ప్రాణస్నేహితులు. ఒకసారి శంఖుడు లిఖితునితో పనిపడి అతని ఆశ్రమానికి వెళ్లాడు. అప్పుడు లిఖితుడు ఆశ్రమంలో లేడు. అతని కోసం శంఖుడు చాలాసేపు ఎదురు చూశాడు. ఎంతకూ లిఖితుడు రాలేదు. ఆకలి ఎక్కువైనందున ఆశ్రమంలోని ఒక మామిడి చెట్టు నుండి ఒక పండుకోసం, తిని విశ్రమించాడు. కొంతసేపటికి లిఖితుడు వచ్చాడు. కుశల ప్రశ్నలు వేశాడు. శంఖుడు పండుతిన్న సంగతిని లిఖితునితో చెప్పాడు. అప్పుడు లిఖితుడు 'మిత్రమా! నీవు నన్ను అడక్కుండా పండు తిన్నావు. కాన ఇది దొంగతనం. మనం ధర్మ బోధకులం, శాస్త్రాన్ని అనుసరించాలి కదా? అపుడే మనం ఇతరులకు బోధింపగలం. దొంగతనం చేసినందుకు శాస్త్రంలో దొంగయొక్క హస్తాన్ని ఛేదించాలని ఉంది కదా! కావున నీవు ఈ దేశం రాజు వదనదకు వెళ్లి నీ చేతిని నరికించుకో, ఇది నీ ధర్మం' అని అన్నాడు. అంత శంఖుడు తన తప్పును ఒప్పుకొని రాజు వద్దకు వెళ్లి తన చేతిని నరికించుకున్నాడు.

ఈ విధంగా పూర్వం మహనీయులు తమ ప్రవృత్తిలో అధర్మం కనబడితే వెంటనే తమకు తామే శిక్ష అనుభవించేవారు. సామాన్య ప్రజలకే కాక సాధుపుంగవులకు, పండితులకు ప్రవచన కారులకు దిశా నిర్దేశం చేసే విషయాలెన్నో మహాభారతంలో కనపడతాయి.

**- రాచమడుగు శ్రీనివాసులు**

# మాట్లాడితే మంచిదే!

ఆడవాళ్లు సుభాషిణులు.. అందంగా, వినసొంపుగా మాట్లాడతారనే అభిప్రాయంతోపాటూ, ఎక్కువ మాట్లాడతారనే భావనా ఉంది. ఇందులో ఎంతవరకూ నిజం ఉందనే విషయంపైన ఆరిజోనా యూనివర్సిటీ శాస్త్రవేత్తలు పరిశోధన చేశారు. ఆడవాళ్లైనా, మగవాళ్లైయినా సుమారుగా పాతికేళ్లు వచ్చేంతవరకూ ఒక రోజులో దాదాపుగా సమానమైన పదాలనే ఉపయోగిస్తారట. ఆ తర్వాత.. అంటే పాతిక నుంచి అరవై నాలుగేళ్లు వచ్చేంత వరకూ ఆడ వాళ్ల రోజు వారీ సంభాషణల్లో మగవాళ్లతో పోలిస్తే మూడు వేల పదాలు ఎక్కువ ఉంటాయట. ఇలా ఉండటానికి ప్రధాన కారణం.. పిల్లలట. వాళ్లకి జాగ్రత్తలు చెబుతూ, తీర్చిదిద్దేక్రమంలో ఈ పదాల సంఖ్య పెరుగుతూ వస్తుందని ఈ అధ్యయనం తేల్చింది. ఆ బాధ్యతలన్నీ తీరిపోయే సమయానికి అంటే, అరవైఏళ్లు దాటేసరికి ఆడవాళ్లూ, మగవాళ్లూ వాడే తిరిగి సమానంగా ఉంటున్నాయి తేలింది. నాలుగు దేశాలకు చెందిన స్త్రీ పురుషులని ఎకువ్కని వారు మాట్లాడిన ఆరున్నర లక్షల రికార్డులని పరిశీలించాక వెల్లడించిన విషయాలివి. అలాగే, వ్యాయామం చేయడంలానే చక్కగా మాట్లాడటం కూడా ఆరోగ్య లక్షణమే అంటున్నారు శాస్త్రవేత్తలు. ◆



# శరీరానికి ఇంధనం మంచినీరు

రోజువారీ పనులన్నీ చక్క పెట్టాలన్నా నీళ్లు అనే ఇంధనాన్ని శరీరానికి తరచూ అందించాల్సిందే. మిగిలిన కాలాలతో పోలిస్తే ఎండలు నిప్పులు చెరిగే సమయంలో దాహం వేసినా వేయకపోయినా, అప్పు డప్పుడు ఓ గ్లాసు నీళ్లు తాగుతుంటే అతి వేడి, ఎండనుంచి మనల్ని మనం కాపాడు కోగలుగుతాం. చాలామంది ఇది తెలిసి కూడా నీళ్లు సరిగ్గా తాగక అనారోగ్యాల్ని తెచ్చుకుంటున్నారు. నీళ్లు సరిగ్గా తాగకపోతే డీ హైడ్రేషన్ బారిన మాత్రమే పడామనుకుంటే పొరపాటు నీళ్లు అందనప్పుడు ఎలక్ట్రోలైట్లు బ్యాలెన్స్ తప్పుతాయి. దాంతో శరీరంలో శక్తి కూడా సన్నగిల్లి, తరచూ పనిమీద ఏకాగ్రత కుదరదు. తలనొప్పి, చిరాకు, చిన్నచిన్న విషయాలను మర్చిపోవడం, నిస్సత్తువ, ఫలితంగా కోపం.. చాలినన్నీ నీళ్లు తాగక పోవడం చర్మంలోని కొలాజెన్ పైనా ప్రభావం పడుతుంది. దాంతో చర్మంలో తేమ తగ్గిపొడి బారుతుంది. ముఖ్యంగా అధిక రక్తపోటు, గుండె సంబంధ సమస్య లున్నవారు నీళ్లు సరిగ్గా తాగని పక్షంలో రక్తం చిక్కబడి బ్రెయిన్ లేదా హార్ట్ స్ట్రోక్ రావొచ్చని అధ్యయనాలు చెబుతున్నాయి. మూత్రనాళ ఇన్ఫెక్షన్లు, జుట్టు ఎండు గడ్డిలా మారడం వంటివీ నెమ్మదిగా మొదలవుతాయి. నీళ్లు తాగితే పోషకాలు అందుతాయి.. శరీరంలోనూ యాభై నుంచి డెబ్బై అయిదు శాతం వరకూ నీరే ఉంటుంది. శరీరానికి సరిపడా నీరు అందించడం వల్ల కీళ్ల నొప్పులు త్వరగా రావు, నీళ్లు శరీరంలోని టిష్యూలనూ వెన్నె ముకనూ ఆరోగ్యంగా ఉంచి తరచూ ఒళ్లు నొప్పుల బారిన పడకుండా చేస్తాయి మరి. మనలో పేరుకున్న వ్యర్థాలు లేదా ఫ్రీ రాడికల్స్ బయటకుపోయి శరీరమూ అంతర్గతంగా శుభ్రపడుతుంది. జీర్ణ వ్యవస్థపనితీరు మెరగవుతుంది. అధిక రక్తపోటు సమస్యా నియంత్రణలోకి వస్తుంది. మూత్రపిండాలూ మెరుగ్గా పనిచేస్తాయి. జుట్టు, చర్మం గోళ్లు ఆరోగ్యంగా కనిపిస్తాయి. చప్పగా రుచీ, పచీ లేని నీటిని అదే పనిగా ఏం తాగుతామని అనేకునే వారు నీటిలోనే నిమ్మరసం, నాలుగైదు పుదీనా ఆకులు, రెండు కీరా ముక్కలు.. వంటి సహజ ఫ్లేవర్లను జత చేసుకోవచ్చు. నీళ్లకు బదులుగా కొబ్బరి నీళ్లూ, పల్చటి మజ్జిగా, నీటిశాతం ఎక్కువ ఉండే పుచ్చకాయ, కీరా, తర్బూజా, ద్రాక్ష, కమలా ఫలం వంటివి తీసుకున్నా మంచిదే. మామి డి, స్ట్రాబెర్రీ, నిమ్మ, ఆపిల్ వంటి పండ్ల సుగుణాలు ఉంటాయి. గ్లాసు నీటిలో ఒక క్యూబ్ లేదా డ్రాప్ వేసుకుంటే నీళ్లకు మెగ్నీషియం, పొటాషియం, వంటి ఎలక్ట్రో లైట్లూ.. సి,బి, ఇ లాంటి విటమిన్లూ అందు తాయి. ఇవి పొడి, లిక్విడ్ రూపంలోనూ దొరుకుతున్నాయి. ◆



# పెన్షనర్ల సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలి

## ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు డి. వెంకటేశ్వర్లు

**విజయవాడ,మే6,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని అందించేలా ఏపీ ప్రభుత్వ పదవి విరమణ చేసిన ఉద్యోగుల సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు డి. వెంకటేశ్వర్లు. జి. ప్రభుదాస్‌లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. 2019వ సంవత్సరంలో మంజూరు చేసిన పెన్షనర్ల అడిషనల్ క్వాంటమ్ ను పునరుద్ధరించాలని, పదవీరమణ అనంతరం అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందిన పెన్షనర్లకు చెల్లించాల్సిన మెడికల్ రిఎంబర్స్ మెంట్ బిల్లులను చెల్లించడంతో పాటు హెల్త్ కార్డులపై మెరుగైన వైద్యం సేవలు అందించాలని కోరారు.

ఏపి పెన్షనర్ల అసోసియేషన్ జిల్లా కార్యవర్గం సమావేశం సోమవరం జిల్లా అధ్యక్షులు కె. దాలినాయుడు అధ్యక్షతన గాంధీనగర్‌లోని పెన్షనర్ల సంఘం భవనంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా ఇటీవల ఏపీ ఎన్జీజీఓ అసోసియేషన్‌కు జిల్లా కార్యవర్గానికి నూతనంగా అధ్యక్షులు, సహాధ్యక్షులు, కార్యదర్శులుగా ఎన్నికైన డి. సత్యనారాయణ రెడ్డి, వి.వి. ప్రసాద్, పి. రమేష్‌లను పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన పెన్షనర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డి. వెంకటేశ్వర్లు మట్లాడుతూ సుధీర్గ కాలం పాటు రాష్ట్ర ప్రభుత్వంలో సేవలందించి పదవీవిరమణ చేసి వయోభారంతో బాధపడుతున్న పెన్షనర్ల సమస్యలను పరిష్కరించడం పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టావలసిన అవసరం ఉందన్నారు. 2019వ సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి అయిన నారా చంద్రబాబు నాయుడు పెన్షనర్ల పై ఉన్న మమకారంతో అడిషనల్ కోంటమ్‌ను మంజూరు చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం 7075 సంవత్సరాల వయస్సుగల పెన్షనర్లకు మంజూరైన 10 శాతం అడిషనల్ కోంటమ్‌ను 7 శాతానికి, 75 80 సంవత్సరాల వయస్సుగల పెన్షనర్లకు మంజూరైన 15 శాతం అడిషనల్ కోంటమ్‌ను 12 శాతానికి తగ్గించి పెన్షనర్లను తీవ్ర మానసిక క్షోభకు గురి చేయడం జరిగిందన్నారు. ప్రస్తుత నాయకత్వంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం తిరిగి అడిషనల్ కోంటమ్‌ను పునరుద్ధరిస్తుందని సంవత్సరం కాలంగా పెన్షన్‌దారులు ఎదురు చూస్తున్నారన్నారు. అడిషనల్ కోంటమ్‌ను పునరుద్దరించి పెన్షనర్లను అదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామని ఆయన అన్నారు.

రాష్ట్ర కార్యదర్శి జి. ప్రభుదాస్ మాట్లాడుతూ పదవీ విరమణ అనంతరం వయోభారంతో పెన్షనర్లు అనారోగ్యానికి గురై మెరుగైన చికిత్సను పొందడంలో తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. మెడికల్ రిఎంబ్రస్‌మెంట్ బిల్లులు ప్రభుత్వం వద్ద పెడిరగ్‌లో ఉన్నాయని వాటిని చెల్లింకచపోవడంలో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారన్నారు.

తక్షణమే పెండిరగ్ బిల్లులు చెల్లించాలని ప్రభుత్వాని కోరారు. హెల్త్ కార్డులకు సంబంధించి పెన్షనర్లు తమ వాటాగా నెలకు 225 రూపాయలు, 300 రూపాయలను చెల్లించిన్నప్పటికి మెరుగైన వైద్యం పొందలేకపోతున్నారన్నారు. హెల్త్ కార్డులు పూర్తి స్థాయిలో అమలు అయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఏపిఎన్జిజీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డి. సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఏపిఎన్జిజీవో రాష్ట్ర సంఘం ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు.

# చర్లపల్లి-ఇటానగర్ రైలు నెలాఖరు వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే,మే 6,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల నుంచి అరుణాచల్‌ప్రదేశ్‌లోని నహర్లగాన్(ఇటానగర్) మధ్య నడుపుతున్న ప్రత్యేక రైలు సర్వీసులను ప్రస్తుత వేసవి సీజన్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం నెలాఖరు వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. చర్లపల్లి నుంచి నహర ్లగాన్(ఇటానగర్) వెళ్లే నెంబర్ 07046 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 10నుంచి 31వరకు పొడిగించారు. ఈ రై ప్రతి శనివారం ఉదయం 8.40కి చర్లపల్లి నుంచి బయలుదేరి, సోమవారం సాయంత్రం 4గంటలకు నహర్లగాన్ (ఇటానగర్) చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో నహర్లగాన్ (ఇటానగర్) నుంచి చర్లపల్లి వెళ్లే నెంబర్ 07047ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 13నుంచి జూన్ 3వరకు పొడిగించారు. ఈ రైలు ప్రతి మంగళవారం మధ్యాహ్నం 1గంటకు నహర్లగాన్ నుంచి బయలుదేరి గురువారం రాత్రి 8.30గంటలకు చర్లపల్లి చేరుకుంటుంది. మార్గమద్యలో ఈ రైళ్లు తెలుగు రాష్ట్రాల్లో నల్గొండ, మిర్యాలగూడ, నడికూడి, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, ఏలూరు, రాజమండ్రి, సామర్లకోట, యలమంచిలి, అనకాపల్లి, దువ్వాడ, కొత్తవలస, విజయనగరం, శ్రీకాకుళం, పలసలతో పాటు ఒరిస్సా, పశ్చిమబెంగాళ్, అస్సాం, అరుణాచల్ ప్రదేశ్‌లోని ముఖ్యమైన స్టేషన్లలో నిలుస్తాయి.



పాటిగడ్డలో సన్న బియ్యం భోజనం చేస్తున్న మంత్రి సీతక్క, ఎఐసిసిసభ్యురాలు కోట నీలిమ.విశాల్‌సుధామ్‌లు

# పేదలకు నాణ్యమైన సన్నబియ్యం అందించింది కాంగ్రెస్ ప్రభుత్వమే

## పాటిగడ్డలో సన్నబియ్యం భోజనం చేసిన మంత్రి సీతక్క

**హైదరాబాద్, మే 6,ప్రభాతవార్త** పేదలకు నాణ్యమైన సన్నబియ్యాన్ని అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని, సన్నబియ్యం పంపిణీతో లబ్దిదారులు ఎంతో సంతోషంగా ఉన్నారని రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి , గ్రామీణ నీటి సరఫరా, మహిళా మరియూ శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనుసూయ (సీతక్క) అన్నారు. మంగళవారం సనత్‌నగర్ నియోజకవర్గం పరిధిలోని పాటిగడ్డలో ఏఐసీసీ సభ్యురాలు డా. కోట నీలిమ, సనత్‌నగర్ నియోజకవర్గం సీనియర్ నాయకులు విశాల్‌సుధామ్‌లతో కల్సి సీతక్క పాటిగడ్డలోని సాలేహాబేగం నివాసంలో సన్నబియ్యం భోజనం చేసారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తమ ప్రభుత్వం పేదల కోసం ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలులోకి తీసుకు వస్తుందన్నారు. పేదలు సన్న బియ్యం పంపిణీతో ఎంతో సంతోషంతో ఉన్నారన్నారు. అన్నదాతల సంక్షేమం కోసం తెలంగాణా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఆమె ఈ సందర్భంగా ప్రజలకు వివరించారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా పేదల సంక్షేమం గురించి పట్టించుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు విశాల్‌సుధామ్, బబ్లూ , చిరంజీవి, హనీఫ్ ఖాన్, కృష్ణ, మనోజ్, నసీరుద్దీన్(అడ్డూ), తస్లీమ్, మాధవి, అల్తమాష్, జగదీష్, పర్వేజ్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# త్వరలో అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి

**- ఇబిసి,కాపులకు రూ.15 లక్షలు అందించేలా ప్రతిపాదనలు**

**విజయవాడ,మే 6,ప్రభాతవార్త ప్రతినిధి:** విదేశాల్లో ఉన్నత విద్య చదివే విద్యార్థులకు ఆర్థిక చేయూతనందించేందుకు ప్రభుత్వం త్వరలో అంబేద్కర్ ఓవర్సీస్‌ను అమలులోకి తీసుకుని రానున్నది. ఇందుకు సంబంధించి కీలక సమాచారాన్ని అందుబాటులోకి తీసుకుని వచ్చింది. విదేశీ విద్యాపథకాన్ని అమల్లోకి తీసుకురానుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబిసి, కాపు వర్గాల్లోని ప్రతిభావంతులైన పేదల పిల్లలకు విదేశాల్లో ఉన్నత విద్య చదవాలనే కలను నెరవేర్చేలా ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు విదేశీ విద్య పథకాన్ని పునరుద్ధరించనున్నట్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో అధికారులు పథకం అమలుకు కసరత్తు ప్రారంభించారు. ముసాయిదా మార్గదర్శకాలను రూపొందించి ప్రభుత్వానికి నివేదించారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రూ. 25 లక్షలు, బీసీ, మైనార్టీలకు రూ. 20 లక్షలు, ఈబీసీ, కాపు విద్యార్థులకు రూ. 15 లక్షల చొప్పున అదించాలని అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు.

# మచిలీపట్టణం ప్రజలకు నీటి సమస్య రానివ్వం

**- నీటిని శుద్ధి చేసేందుకు రూ.16 కోట్ల వ్యయంతో ప్లాంట్ ఏర్పాటు : మంత్రి కొల్లు రవీంద్ర**



నూతనంగా నిర్మించిన ఎలివేటెడ్ లెవెల్ సర్వీస్ రిజర్వాయరును జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ బండి రామకృష్ణ కలిసి ప్రారంభించిన మంత్రి కొల్లురవీంద్ర

**విజయవాడ,వేం6,ప్రభాతవార్తప్రతినిధి:** బందరు(మచిలీపట్టణం) నగర ప్రజలకు నీటి సమస్య తలెత్తకుండా చూడటమే కూటమి ప్రభుత్వ ప్రధాన ఆశయమని రాష్ట్ర గనులు, భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. మంగళవారం ఉదయం ఆయన నగర పరిధిలోని మాచవరం రెండవ డివిజన్లో దాదాపు రూ.2.68 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన 500 కిలో లీటర్ల సామర్థం గల ఎలివేటెడ్ లెవెల్ సర్వీస్ రిజర్వాయరును జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ బండి రామకృష్ణ, ఇతర నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ఈ ప్రాంతంలో నూతనంగా నిర్మించిన ఈ ఓవర్ హెడ్ ట్యాంక్ ద్వారా దాదాపు ఐదు లక్షల లీటర్లను నిల్వ చేసి నగర ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు. ఈ రిజర్వాయరును నిర్మించడానికి 2014లో అమృత్ పథకం కింద కోట్లాది రూపాయల నిధులను మంజూరు చేయించి పనులు చేపట్టినప్పటికీ తర్వాత వచ్చిన ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా కనెక్షన్లు ఇవ్వకపోవడంతో మాచవరంతో పాటు గిలకలదిండిలోని రెండు ట్యాంకులు నిరుపయోగంగా ఉండిపోయాయన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మిగిలిన పనులను పూర్తి చేసి నగర ప్రజలకు పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. మచిలీపట్నం నియోజకవర్గంలో 14 ప్రాంతాలలో రిజర్వాయర్లను ఏర్పాటు చేసుకున్నామని, భవిష్యత్తులో అవసరం మేరకు మరిన్ని రిజర్వాయర్‌లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. గతంలో కూడా 200 ఎకరాలలో తరకటూరు సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ను అప్పటి టిడిపి ప్రభుత్వ దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు హయాంలోనే ఏర్పాటు చేశామని మంత్రి గుర్తు చేశారు. తర్వాత 2014-19 టిడిపి ప్రభుత్వ హయాంలో తరకటూరు పైపులైన్లకు పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టి నీటి వృధాను అరికట్టామన్నారను. నీటిని శుద్ధి చేయడానికి రూ.16 కోట్ల వ్యయంతో నగరంలో ప్లాంట్ ను ఏర్పాటు చేశామన్నారు. వేసవి దృష్ట్యా ఎక్కడా కూడా నీటి సమస్య తలెత్తకూడదనే ఉద్దేశంతో ఇటీవల దాదాపు వెయ్యి హార్స్ పవర్ సామర్థం గల మోటార్లను పెట్టి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌ను నింపామని, బందరు పట్టణంతోపాటు బందరు మండలం, పెడనకు రాబోయే రెండు నెలలకు ఎలాంటి ఇబ్బందులు రావన్నారు.

# 12న కాకినాడలో 'మాలల మహారణభేరి' భారీ బహిరంగ సభ



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న వివేక్‌వెంకటస్వామి. చిత్రంలో జి.చెన్నయ్య, పండు అశోక్‌కుమార్ తదితరులు

**హైదరాబాద్, మే 6 ప్రభాతవార్త:** ఎపి రాష్ట్ర మాల సంఘాల జెఎసి ఆధ్వర్యంలో స్వర్గీయ పి.వి.రావు 73వ జయంతిని పురస్కరించుకుని ఈ నెల 12వ తేదీన కాకినాడ పట్టణంలో 'మాలల మహారణభేరి' పేరిట భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని పి.వి.రావు మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పండు అశోక్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్ నగరంలో ఈ రణభేరికి సంబంధించిన కరపత్రాలను తెలంగాణ రాష్ట్ర శాసన సభ్యుడు వివేక్‌వెంకటస్వామి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అశోక్‌కుమార్ మాట్లాడుతూ 12వ తేదీన జరిగే భారీ బహిరంగ సభకు మాలలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాల సంఘాల జెఎసి ఛైర్మన్ జి.చెన్నయ్య, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మాల సంఘాల నాయకులు బూర్గుల వెంకటేశ్వర్లు, బుంగ సతీష్‌కుమార్, మాలే నాగరాజు, సూరిబాబు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# 'మందాడి' నుంచి సుహాస్ ఫస్ట్ లుక్

ప్రముఖ నిర్మాణ సంస్థ ఆర్ఎస్ ఇన్ఫోటైన్మెంట్ అధినేత ఎల్రెడ్ కుమార్ తన 16వ ప్రాజెక్ట్‌గా "మందాడి" అనే స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాను ప్రకటించింది. "సెల్ఫీ" సినిమాతో తన ప్రతిభను నిరూపించుకున్న దర్శకుడు మతిమారన్ పుగళేంది ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రధాన పాత్రలో నటుడు సూరి కనిపించనున్న ఈ చిత్రంలో తెలుగులో మంచి గుర్తింపు పొందిన సుహాస్ తన తమిళ అరంగేట్రం చేస్తున్నారు. కథానాయికగా మహిమా నంబియార్ నటిస్తున్నారు. అన్ని భాషల్లోను ఆకట్టుకునేలా చిత్రాన్ని మలుస్తున్నారు. ఇటీవల టైటిల్ మరియు సూరి ఫస్ట్ లుక్‌ను విడుదల చేసిన నిర్మాతలు, తాజాగా సుహాస్ ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. లుంగీ ధరించి, నెరిసిన జుట్టుతో, జెర్సీ వేసుకుని "సునామీ రైడర్స్" బృందంతో సముద్రతీరంలో నిలిచిన సుహాస్ రూపం అభిమానులను ఆకట్టుకుంటోంది. మరో పోస్టర్‌లో సూరి, సుహాస్ ఇద్దరూ స్వయంగా పడవలు నడుపుతూ ఒకరికి ఒకరు వ్యతిరేకంగా కనిపించడం సినిమాలో వారి మధ్య జరిగే గట్టి పోరును సూచిస్తోంది. సుహాస్ ఈ చిత్రంలో బలమైన ప్రతినాయకుడిగా కనిపించనున్నాడు. ఈ చిత్రంలో సత్యరాజ్, రవీంద్ర విజయ్, అచ్యుత్ కుమార్ వంటి అద్భుత నటులు కూడా కీలక పాత్రల్లో కనిపించనున్నారు. క్రీడా నేపథ్యాన్ని ఆధారంగా చేసుకుని, బలమైన భావోద్వేగాలు, సంకర్షణలతో కూడిన ఈ సినిమా జీవన పోరాటం, వ్యక్తిత్వం, ఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబిస్తుంది. కథను బలంగా ముందుకు నడిపించడంలో టాప్‌టియర్ సాంకేతిక బృందం కీలకపాత్ర పోషిస్తోంది: సంగీతం జి.వి. ప్రకాష్ కుమార్ సమకూరుస్తుండగా, సినిమాటోగ్రఫర్‌గా ఎస్.ఆర్. కతిర్ ఐ.ఎస్.సి. పని చేస్తున్నారు. ఈ సినిమాకు ప్రొడక్షన్ డిజైనర్ డి.ఆర్.కె. కిరణ్, ఎడిటర్ ప్రదీప్ ఇ.రాఘవ్. యాక్షన్ కొరియోగ్రఫీని లెజెండరీ పీటర్ హెయిన్, సౌండ్ డిజైన్‌ను ప్రతాప్ అందిస్తున్నారు. తారాగణం: సూరి, సుహాస్, మహిమ నంబియార్, సత్యరాజ్, రవీంద్ర విజయ్, అచ్యుత్ కుమార్ తదితరులు. దర్శకత్వం: మతిమారన్ పుగళేంది.




# 'షష్టి పూర్తి' విడుదలకు రెడీ

ఏనాడూ ప్రెస్‌మీట్స్‌లో కనపడని సుప్రసిద్ధ కళా దర్శకుడు పద్మశ్రీ తోట తరణి ఈ సినిమా టీజర్ రిలీజ్ వేడుకలో పాల్గొని మాట్లాడటం. ఇలాంటి ఎన్నో విశేషాలతో షష్టి పూర్తి చిత్రం టాక్ ఆఫ్ ది టాలీవుడ్‌గా నిలిచింది. రూపేష్, ఆకాంక్ష సింగ్ హీరో హీరోయిన్లుగా నటించిన ఈ చిత్రం ద్వారా పవన్ ప్రభ దర్శకునిగా పరిచయ మవుతున్నారు. మా ఆయి ప్రొడక్షన్స్ పతాకంపై రూపేష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రాన్ని ఈ నెల 30న విడుదల చేయనున్నారు. ఈ సందర్భంగా దర్శకనిర్మాతలు పవన్ ప్రభ, రూపేష్ మాట్లాడుతూ, ఈసినిమాకి ఎందరో హేమాహేమీలు పని చేశారు. అభినయంలో ఆరితేరిన రాజేంద్ర ప్రసాద్, అర్చన ఈ సినిమాకు మెయిన్ అస్సెట్. ఇక ఇళయ రాజా స్వరాల వల్ల మా చిత్రానికి ప్రేక్షకుల్లో గొప్ప అటెన్షన్ వచ్చింది. ఇప్పటికే విడుదల చేసిన రెండు పాటలు టాప్ లిస్ట్‌లో ఉన్నాయి. మళ్లీ వ్నిటేజ్ ఇళయరాజాను వింటున్నామని అందరూ ప్రశంసిస్తున్నా రు. ఏదో ఏ జన్మలోదో ..పాటకు ప్రముఖ సంగీత దర్శకుడు కీరవాణి సాహిత్యం అందించడం మా అదృష్టం. రెహమాన్ రచించిన ఇరు కనులు కనులు కలిసి మురిసె పాటను ఎస్పి చరణ్, విభావరి ఆలపించారు. ఎక్కడ విన్నా ఈ పాటలే వినిపిస్తున్నాయి. ఈ పాటల కారణంగా ప్రేక్షకుల్లోనే కాకుండా, బిజినెస్ సర్కిల్స్‌లో కూడా మా సినిమాపై స్పెషల్ అటెన్షన్‌వచ్చింది. అలాగే ఇటీవల రిలీజ్ చేసిన టీజర్‌కి కూడా సూపర్ రెస్పాన్స్ వచ్చింది. అవుట్ పుట్ కూడా అద్భుతంగా వచ్చింది. కచ్చితంగా ఈ సమ్మర్‌కి మంచి ఫీల్ గుడ్ మూవీతో వీడ్కోలు చెప్పవచ్చు. మిగిలిన 3 పాటలను, ట్రైలర్‌ను త్వరలోనే విడుదల చేస్తాం అని తెలిపారు. రాజేంద్ర ప్రసాద్, అర్చన, రూపేష్, ఆకాంక్షా సింగ్, కాంతార ఫేమ్ అచ్యుత్ కుమార్, సంజయ్ స్వరూప్, తెనాలి శకుంతల, ఆనంద చక్రపాణి, రాజ్ తిరందాసు, మురళీధర్ గౌడ్, చలాకి చంటి, బలగం సంజయ్, అనుపమ.






# 9న 'సిఎం పెళ్లాం'

ప్రముఖ నటుడు అజయ్, ఇంద్రజ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం సిఎం పెళ్లాం. రమణారెడ్డి దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాను బీఆర్‌కే నిర్మించారు. ఈ సినిమా మే 9న విడుదల కానుంది. ఈ సినిమా ప్రెస్‌మీట్‌ను నేడు చిత్ర యూనిట్ హైదరాబాద్‌లో నిర్వహించింది. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ, ఎమ్మెల్యే.. సీఎం అవుతాడు. ఎలక్షన్లు రాగానే ఎమ్మెల్యేగా కంటెస్ట్ చేసే వ్యక్తే కాకుండా ఆయన సతీమణి ఓట్లు అడగడం తెలిసిందే. కానీ గెలిచాక ఎంతమంది తమ ఇంటికి వచ్చిన ఓటర్లను కలుస్తున్నారు? సినిమా ద్వారా ఈ ప్రశ్నను నేను అడుగుతున్నా. కనీసం ఈ సినిమా తర్వాత అయినా అది ప్రారంభమవుతుందని నేను ఆశిస్తున్నా. ఎమ్మెల్యే కాస్త బిజీగా ఉండి బయట తిరుగుతున్న సమయంలో ఇంటికి పెద్ద సంఖ్యలో తమ సమస్యల పరిష్కారానికి వచ్చిన వ్యక్తులను ఎమ్మెల్యే పెళ్లాం ఒక రెండు లేదంటే మూడు గంటల పాటు కలిస్తే చాలా మార్పులొస్తాయని నమ్మాను. ఏదో చేయాల్సిన అవసరం లేదు కానీ కలిస్తే చాలు మార్పొస్తుందని ఈ సినిమాలో చూపించా. ఇక




యంగ్‌స్టర్స్ గురించి కూడా ఈ సినిమాలో చూపించాను. గత ప్రెస్‌మీట్‌లో నేను పాటలో హైడ్రాబాడ్ సిట్టీ అన్నానని కాంట్రవర్సీ చేశారు. నేను అన్నది హైదరాబాద్ బ్యాడ్ అని కాదు. సీఎం రేవంత్ రెడ్డి హైడ్రా అనేది బయట పెట్టారు. అది సక్సెస్ అయితే వర్షాలొచ్చినప్పుడు సిటీ మునిగిపోకుండా ఉంటుంది. మొన్న వైరస్ టైంలో మాస్క్ చూశాం. ఇప్పుడు రాజకీయ వ్యవస్థలో వైరస్ వ్యాధి కన్నా మించింది బుతు. మీడియా ముందుకు వచ్చి రాజకీయ నాయకులు బుతులు మాట్లాడకూడదన్న పాయింట్‌ను ఈ సినిమా ద్వారా బయటపెడుతున్నా. గవర్నమెంట్ జీవోలను ఆపిన హైకోర్టు. ఈ క్రమంలోనే హైకోర్టుకు, గవర్నర్‌కు ఒక వినతి పత్రం అందించబోతున్నా. రాజకీయ నాయకులు మీడియా ముందుకు వచ్చి బూతులు మాట్లాడితే రాజకీయాల్లో పోటీ ఐదేళ్ల పాటు పోటీ చేయకుండా నిషేధం విధించాలనే రూల్ తీసుకురావాలని కోరబోతున్నా. అలాగే పదవిలో ఉన్నవారు బూతులు మాట్లాడితే.. పవర్ కోల్పోతారన్న రూల్ రావాలి. కాబట్టి ఇది రొటీన్ సినిమా కాదు. ఎంటర్‌టైన్‌మెంట్ యాంగిల్‌లో ఒక మెసేజ్ ఇవ్వబోతున్నా అన్నారు. అజయ్ మాట్లాడుతూ, రమణారెడ్డి యూఎస్ వెళ్లి 25 ఏళ్లవుతుంది. ఇంతకాలం తర్వాత ఒక బౌండ్ స్క్రిప్ట్‌తో నా దగ్గరకు వచ్చారు. ఈ మధ్య కాలంలో బౌండ్ స్క్రిప్ట్లు పెద్దగా రావడం లేదు. నేను కన్విన్స్ అయింది ఏంటంటే.. ప్రి వర్క్ కానీ.. పోస్ట్ వర్క్ కానీ మొత్తం బౌండ్ స్క్రిప్ట్‌తో వచ్చారు. సినిమా చేయవచ్చనడానికి ఫస్ట్ గ్రీన్ ఫ్లాగ్ నాకు. కంటెంట్ ఉమన్ ఎంపవర్‌మెంట్ మీద ఉంది. పొలిటికల్‌గా ఏమేం మార్పులు చేస్తే బాగుంటుందనే దానిపై ఆయన సినిమా చేస్తున్నారు. కాబట్టి అదంతా నచ్చి సినిమా చేశారు. ఇక ప్రొడ్యూసర్ రామకృష్ణ ఎంత అవసరమో అంత స్పెండ్ చేశారు.

# ఓటీటీకి 'అనగనగా'

సుమంత్ కుమార్ లీడ్ రోల్‌లో సన్నీ సంజయ్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం అనగనగా. కాజల్ చౌదరి కథానాయిక. రాకేశ్ రెడ్డి గడ్డం, రుద్రా మదిరెడ్డి నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ మంచి బజ్ క్రియేట్ చేసింది. తాజాగా మేకర్స్ ఈ సినిమా స్ట్రీమింగ్ డేట్‌ని అనౌన్స్ చేశారు. మే 15 నుంచి ఈ సినిమా ఈటీవీ విన్‌లో స్ట్రీమింగ్ కానుంది. డైరెక్టర్ సన్నీ సంజయ్ అందరికీ కనెక్ట్ అయ్యే కథని హార్ట్ టచ్చింగ్‌గా ప్రజెంట్ చేశారని ప్రమోషనల్ కంటెంట్ హామీ ఇచ్చింది. ఈ థాట్ ప్రొవొకింగ్ అండ్ హార్ట్ వార్మింగ్ మూవీ ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించనుంది. నటీనటులు: సుమంత్ కుమార్, కాజల్ చౌదరి, మాస్టర్ విహార్స్, అవసరాల శ్రీనివాస్, అను హాసన్, రాకేష్ రాచకొండ, కౌముది నేమాని

టెక్నికల్ టీం: రచన, దర్శకత్వం సన్నీ సంజయ్
నిర్మాతలు: రాకేశ్ రెడ్డి గడ్డం, రుద్రా మదిరెడ్డి
కో డైరెక్టర్ గురు కిరణ్
సహ రచయిత దీప్తి
సినిమాటోగ్రాఫర్ పవన్ పప్పుల
సంగీతం చందు రవి
కాస్ట్యూమ్ డిజైనర్ ప్రియాంక వీరబోయిన
ప్రొడక్షన్ డిజైనర్ ఎల్లోల్ డిజైన్ స్టూడియో అరవింద్ మ్యూల్ చంద్రిక గొర్రెపాటి
సౌండ్ డిజైనర్ అశ్విన్ ఆర్
గ్రాఫిక్ డిజైనర్ రామ్ చరణ్, ఎడిటర్ వెంకటేష్ చుండూరు
పీఆర్వో: వంశీ శేఖర్.



# 'కాంత' నుంచి స్పెషల్ పోస్టర్ రిలీజ్


దుల్కర్ సల్మాన్ మోస్ట్ ఎవైటెడ్ పీరియాడికల్ మూవీ కాంత అద్భుతమైన స్టార్ కాస్ట్, ఇంట్రస్టింగ్ ప్రమోషనల్ కంటెంట్‌తో సంచలనం సృష్టిస్తూనే ఉంది. లీడ్ పెయిర్ దుల్కర్ సల్మాన్, భాగ్యశ్రీ బోర్సేల స్టన్నింగ్ ఫస్ట్ లుక్స్ మంచి బజ్ క్రియేట్ చేశాయి. హీరోయిన్ భాగ్యశ్రీ బర్త్డే సందర్భంగా మేకర్స్ స్పెషల్ పోస్టర్ని రిలీజ్ చేశారు. భాగ్యశ్రీని క్లాసిక్ లుక్‌లో ప్రజెంట్ చేసిన ఈ పోస్టర్ అదిరిపోయింది. ప్రస్తు తం సోషల్ మీడియాలో వైరల్ అవు తుంది. ఈ సినిమా షూటింగ్ పూర్త యింది. పోస్ట్‌ప్రొడక్షన్ పనులు శర వేగంగా జరుగుతున్నాయి. త్వరలోనే మేకర్స్ ప్రమోషన్స్ని కిక్ స్టార్ట్ చేస్తారు. కాంత గొప్ప కథ, నటీనటులు, టెక్నికల్ టీంతో మస్ట్ వాచ్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించబోతోంది. సినిమా విడుదల తేదీని త్వరలో అనౌన్స్ చేయనున్నారు. తారాగణం: దుల్కర్ సల్మాన్, సముద్రఖని, భాగ్యశ్రీ బోర్సే

సాంకేతిక సిబ్బంది:
దర్శకత్వం: సెల్వమణి సెల్వరాజ్
బ్యానర్లు: స్పిరిట్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్, వేఫేరర్ ఫిల్మ్స్ ప్రైవేట్ లిమిటెడ్, నిర్మాతలు: రానా దగ్గుబాటి, దుల్కర్ సల్మాన్, ప్రశాంత్ పొట్లూరి, జోమ్ వర్గీస్
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: సాయికృష్ణ గద్వాల్, సుజయ్ జేమ్స్
లైన్ ప్రొడ్యూసర్: శ్రవణ్ పాలపర్తి
దీవోపీ డాని శాంచెజ్ లోపెజ్
ఆర్ట్ డైరెక్టర్: రామలింగం
రచయిత: తమిళ్ ప్రభ
సంగీతం: ఝను చంతర్
ఎడిటర్: లెవెల్లిన్ ఆంథోనీ గోన్సాల్వేస్
కాస్ట్యూమ్ డిజైనింగ్: పూజిత తాడికొండ, అర్చనరావు, హర్మాన్ కౌర్
పీఆర్వో: వంశీ శేఖర్.



# హార్షాలీ మల్హోత్రాకు దేశ వ్యాప్త గుర్తింపు..

సోషల్ మీడియాను బాగా ఫాలో అయ్యేవారు అయితే ఇట్టే గుర్తుపట్టవచ్చు. మిగతా వారు అయితే అంత త్వరగా గుర్తుపట్టలేరు. ఈ అమ్మాయి మొన్నటివరకు ఒక చైల్డ్ ఆర్టిస్ట్. అలాగనీ పెద్దగా సినిమాలు చేయలేదు. నటించింది కేవలం ఒకే ఒక్క సినిమాలోనే. కానీ దేశ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకుంది. తన అమాయకమైన నటన, క్యూట్ నెస్, ఎక్స్ ప్రెషన్స్‌తో సినిమా ఆడియెన్స్‌కు బాగా చేరువైంది. కొన్ని సన్నివేశాల్లో అయితే ఏం మాట్లాడకుండానే తన హావభావాలతో అందరితో కన్నీళ్లు పెట్టించింది. సినిమా కూడా బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. బాక్సాఫీస్ వద్ద వందల కోట్ల వసూళ్లు రాబట్టింది. అయితే ఈ సినిమా హిట్ అయిన తర్వాత కూడా ఈ క్యూటీ మరే మూవీలోనూ నటించలేదు. చదువుకు ప్రాధాన్యమిచ్చి ఇండస్ట్రీకి దూరంగా ఉండిపోయింది. సినిమాలకు దూరంగా ఉన్నఈ ముద్దుగుమ్మ ఇటీవల సోషల్ మీడియాలో బాగా యాక్టివ్‌గా ఉంటోంది. ఎప్పటికప్పుడు తన బ్యూటిఫుల్ అండ్ గ్లామరస్ ఫొటోలు షేర్ చేస్తోంది. వీటికి నెటిజన్ల నుంచి కూడా మంచి రెస్పాన్స్ వస్తుంటుంది. అలా తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫొటోలను చూసిన నెటిజన్లు అవాక్కవుతున్నారు. అప్పుడు సినిమాలో కనిపించిన ఆ చిన్నపాపేనా? ఈ అందాల ముద్దుగుమ్మా అంటూ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. మరి ఈ బ్యూటీ ఎవరో మీరైనా గుర్తు పట్టారా? తను మరెవరో కాదు సల్మాన్ ఖాన్ భజరంగీ భాయ్ జాన్ సినిమాలో నటించిన హర్షాలీ మల్హోత్రా.. అదేనండి మున్నీ. భజరంగీ భాయ్ జాన్ సినిమాకు ముందు కొన్ని సీరియల్స్‌లో నటించింది హర్షాలీ. 2014లో కుబూల్ హై, లౌట్ ఆవో తృషా తదితర ధారావాహికల్లో చైల్డ్ ఆర్టిస్టుగా నటించింది. ఇక ఏడేళ్ల ప్రాయంలో భజ్రంగీ భాయ్‌జాన్ మూవీలో యాక్ట్ చేసింది. ఆ సినిమాలో అమాయకంగా ఉన్న మున్నీ ఇప్పుడు టీనేజ్‌లో తన అందంతో కుర్రకారును కట్టిపడేస్తోంది. సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్‌గా ఉండే హర్షాలి మల్హోత్రాకు ఇన్ స్టాగ్రామ్‌లో సుమారు 3.7 మిలియన్ల మంది ఫాలోవర్లు ఉన్నారు. ప్రస్తుతం చదువుకుంటోన్న ఈ ముద్దుగుమ్మ త్వరలోనే సినిమాల్లోకి వచ్చే అవకాశముందని తెలుస్తోంది.



# ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'సింగిల్'

కింగ్ ఆఫ్ ఎంటర్టైన్మెంట్ శ్రీ విష్ణు ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ బ్యానర్‌లో హోల్సమ్ ఎంటర్‌టైనర్ సింగిల్‌తో అలరించబోతున్నారు. ఈ చిత్రంలో కేతిక శర్మ, ఇవానా కథానాయికలుగా నటించారు, వెన్నెల కిషోర్ కీలక పాత్ర పోషించారు. ఈ చిత్రానికి కార్తీక్ రాజు దర్శకత్వం వహించారు. గీతా ఆర్ట్స్ మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో కళ్యా ఫిల్మ్స్‌తో కలిసి చిత్రాన్ని విద్యా కొప్పినీడి, భాను ప్రతాప, రియాజ్ చౌదరి నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రైలర్ పాటలు సినిమాపై హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. సింగిల్ మే 9న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ కేతిక శర్మ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**ఈ ప్రాజెక్టులోకి ఎలా వచ్చారు? గీతా ఆర్ట్స్‌లో వర్క్ చేయడం ఎలా అనిపించింది?**

గీతా ఆర్ట్స్ సంస్థలో వర్క్ చేయాలని ఎప్పటినుంచో నా కోరిక. అల్లు అరవింద్ ఒక సినిమాని ప్రజెంట్ చేస్తుంటారంటే కచ్చితంగా ఆ సినిమాలో అద్భుతమైనటువంటి కంటెంట్ ఉంటుంది. ఈ సినిమా గురించి నాకు కాల్ వచ్చినప్పుడు ఫైనల్‌గా గీత ఆర్ట్స్‌లో వర్క్ చేస్తున్నాననే ఆనందం కలిగింది. కథ విన్నప్పుడు చాలా ఎంజాయ్ చేశాను.

**ఈ సినిమాలో మీ క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది?**

ఈ సినిమాలో పూర్వా అనే క్యారెక్టర్‌లో కనిపిస్తాను. తను వెరీ ఇండిపెండెంట్, ప్రాక్టికల్ గర్ల్.

**శ్రీ విష్ణుతో వర్క్ చేయడం ఎలా అనిపించింది?**

శ్రీ విష్ణు వండర్ఫుల్ పర్సన్ చాలా సింపుల్, చాలా హంబుల్‌గా ఉంటారు. యాక్టింగ్‌లో కూడా చాలా సపోర్ట్ చేశారు. శ్రీ విష్ణు కామెడీ టైమింగ్ చాలా యూనిక్‌గా ఉంటుంది. ఆయన స్పాట్లో డైలాగ్స్ ఇంప్రవైజ్ చేసేస్తుంటారు. ఆయన పర్ఫార్మెన్స్ చాలా స్పాంటేనియస్‌గా ఉంటుంది. ఆయనతో వర్క్ చేయడం రియల్లీ గ్రేట్ ఎక్స్పీరియన్స్.

**ఇవానాతో వర్క్ చేయడం ఎలా అనిపించింది?**

ఇవానా వెరీ బ్యూటిఫుల్ అండ్ గర్ల్. ఆన్ స్క్రీన్‌లో మామధ్య ఒకటి రెండు సీన్స్ ఉన్నాయి. అయితే ఆఫ్‌స్క్రీన్‌లో మేము చాలా మంచి ఫ్రెండ్స్ అయ్యాం.



# 20 కోట్లు డిమాండ్ చేస్తోన్న హీరోయిన్

ప్రస్తుతం పాన్ ఇండియా లెవల్లో దక్షణాది హీరోయిన్స్ హవా కొనసాగుతుంది. తెలుగు, తమిళం, కన్నడ, హిందీలో వరుస సినిమాలతో బ్లాక్ బస్టర్ హిట్స్ అందుకున్న స్టార్స్.. ఇప్పుడు హిందీ సినీరంగంలోకి అడుగుపెడుతున్నారు. తాజాగా ఓ హీరోయిన్ మాత్రం వరుసగా పది ఫ్లాప్స్ అందుకున్నప్పటికీ భారీగా రెమ్యునరేషన్ డిమాండ్ చేస్తుంది. భారతీయ సినీరంగంలోని టాప్ హీరోయిన్లలో ఆమె ఒకరు. ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించింది. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం భాషలలో ఎంతో స్టార్ హీరోలతో స్క్రీన్ షేర్ చేసుకుని తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకుంది. కానీ ఆమె సినిమాల కంటే ఎక్కువగా వివాదాలతోనే ఫేమస్ అయ్యిం ది. కొన్నాళ్లుగా ఈ అమ్మడు జోరు తగ్గింది. కానీ రెమ్యునరేషన్ మాత్రం తగ్గేదేలే అంటో దట. దాదాపు ఆమె నటించిన పది సినిమాలు డిజాస్టర్స్ అయ్యాయి. అయినప్పటికీ రెమ్యునరేషన్ మాత్రం ఎక్కువే డిమాండ్ చేస్తుందట. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా..? ప్రస్తుతం ఒక్కో సినిమాకు రూ.20 కోట్ల పారితోషికం తీసుకోవాలనుకుంటుందట ఈ అమ్మడు. ఆమె మరెవరో కాదు.. హీరోయిన్ నయనతార. సౌత్ ఇండస్ట్రీలో లేడీ సూపర్ స్టార్‌గా క్రేజ్ సంపాదించుకుంది. ఇప్పుడు నయన్ వయసు 40 సంవత్సరాలు. అయినప్పటికీ కుర్రహీరోయిన్లకు గట్టిపోటీనిస్తుంది. దశాబ్దాలుగా సినీరంగంలో కొనసాగుతున్న నయన్.. ఇప్పుడు ఒక్కో సినిమాకు రూ.20 కోట్లు డిమాండ్ చేస్తుందని టాక్. ఇరవై ఏళ్లకు పైగా తెలుగు, తమిళం, కన్నడ సినిమాల్లో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్న నయనతార.. అటు లేడీ ఓరియెంటెడ్ చిత్రాలతోనూ సత్తా చాటుతుంది. ఇటీవలే జవాన్ సినిమాతో బాలీవుడ్ ఇండస్ట్రీలోకి విజయవంతంగా అడుగుపెట్టింది. దీంతో ఆమె క్రేజ్ పాన్ ఇండియాకు చేరింది.



7-5pg10.qxd:7-5pg10.qxd 1/1/02 7:07 AM Page 1



# గ్రాండ్‌ప్రి రేస్ విజేతగా పియాస్ట్రి

## వరల్డ్ ఛాంపియన్ వెర్‌స్టాపెన్ ఎదురీత




**న్యూఢిల్లీ:** ఫార్ములా వన్-2025 సీజనులో భాగంగా జరిగిన ఆరో రేసు మయామి గ్రాండ్‌ప్రిలో మెక్‌లారెన్ జట్టు డ్రైవర్ ఆస్కార్ పియాస్ట్రి విజేతగా నిలిచాడు. గత నాలుగేళ్లు ఫార్ములావన్ ప్రపంచ ఛాంపియన్‌షిప్ టైటిల్ సాధించిన రెడ్‌బుల్ జట్టు డ్రైవర్ మాక్స్‌వెర్‌స్టాపెన్‌కు ఈ సీజన్‌లో తీవ్రమైన పోటీ ఎదురవుతోంది. క్వాలిఫయింగ్ సెషన్‌లో అదరగొట్టిన వెర్‌స్టాపెన్‌ను ప్రధాన రేసులో మాత్రం మెక్‌లారెన్ డ్రైవర్లు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నారు. ఇక ఫ్లోరిడాలో జరిగిన ఆరో రేసులో నిర్ణీత 57 ల్యాప్‌ల రేసును పియాస్ట్రి అందరికంటే వేగంగా, అందరికంటే ముందుగా 1 గంట 28 నిముషాల 51.587 సెకన్ల వ్యవధిలో పూర్తి చేసి ఈ సీజన్‌లో నాలుగో గెలుపును, వరుసగా మూడో విజయాన్ని అందుకున్నాడు. అలాగే మెక్‌లారెన్‌కే చెందిన లాండో నోరిస్ రెండో స్థానాన్ని దక్కించుకున్నాడు. గత ఏడాది ఈ రేసులో విజేతగా నిలిచిన నోరిస్ ఈసారి 1 గంట 28 నిముషాల 56.217 సెకన్లలో రేసును పూర్తి చేశాడు. మెర్సిడెస్ డ్రైవర్ జార్జి రసెల్ మూడో స్థానాన్ని పొందగా, పోల్ పొజిషన్ తో రేసును ఆరంభించిన ప్రపంచ ఛాంపియన్ వెర్‌స్టాపెన్ నాలుగో స్థానంతో సరిపెట్టుకున్నాడు. నలుగురు డ్రైవర్లు వీసా క్యాష్ రేసింగ్ బుల్స్‌కు చెందిన లియామ్ లాసన్, స్టేక్ టీమ్ కిక్ సాబెర్‌కు చెందిన గాబ్రియెల్ బోర్టొలెటో, మనీగ్రామ్ హాస్‌కు చెందిన ఒలివెర్ బియర్మన్, అల్పైన్ టీమ్‌కు చెందిన జాక్ దూహాన్‌లు రేసు మధ్యలోనే నిష్క్రమించారు. లాసన్ 36వ ల్యాప్‌లో, బోర్టొలెటో 30వ ల్యాప్‌లో, బియర్మన్ 27వ ల్యాప్‌లో, దూహాన్ తొలి ల్యాప్‌లో వైదొలగారు.

# బిలియర్డ్స్ క్లాసిక్ విజేత పంకజ్




**న్యూఢిల్లీ:** భారత దిగ్గజ క్యూయిస్టు పంకజ్ అద్వానీ ఖాతాలో మరో టైటిల్ చేరింది. సీసీఐ బిలియర్డ్స్ క్లాసిక్ టోర్నీలో పంకజ్ వరుసగా మూడోసారి విజేతగా నిలిచాడు. ఏస్ క్యూయిస్ట్ పంకజ్ అద్వానీ తన మూడవ సిసిఐ బిలియర్డ్స్ క్లాసిక్ టైటిల్‌ను గెలుచుకున్నాడు, ఇక్కడ జరిగిన ఫైనల్‌లో ధ్రువ్ సిత్వాలాను 5-2 తేడాతో ఓడించాడు. ముంబైలో ఆలస్యంగా ఇక్కడ జరిగిన ఫైనల్‌లో మొదటి మూడు ఫ్రేమ్‌లలో అద్వానీ తన అత్యుత్తమ ప్రదర్శనకు దూరంగా ఉన్నాడు, కానీ తన ప్రత్యర్థి సిత్వాలా అందించిన అవకాశాన్ని అతను సద్వినియోగం చేసుకున్నాడు, తుది పోరులో ఆదిలో తడబడ్డ అద్వానీ ఆ తర్వాత పుంజుకుని పోటీలోకి వచ్చాడు. అతను 94 పరుగుల బలమైన బ్రేక్‌లో ఉన్నప్పుడు తడబడ్డాడు. అద్వానీ నాలుగో ఫ్రేమ్‌ను గెలిచి 2-2తో సమం చేశాడు. తన లయను కనుగొని ఆటను తన ఆధీనంలోకి తీసుకున్నాడు. నాల్గవ ఫ్రేమ్‌ను కైవసం చేసుకుని మ్యాచ్‌ను సమం చేయడానికి అద్వానీ 145 పాయింట్ల సందర్భనతో సద్వినియోగం చేసుకున్నాడు. తరువాతి మూడు ఫ్రేమ్‌లను గెలిచి విజయాన్ని నమోదు చేశాడు. దీంతో 2.5 లక్షల రూపాయల మేర ప్రైజ్ మనీని అద్వానీ గెలుచుకున్నాడు. ఇక సిత్వాలా రన్నరప్‌గా 1.5 లక్షల రూపాయలను గెలుచుకున్నాడు. 2023 మరియు 2024లో విజయాలతో సహా వరుసగా మూడవ సంవత్సరం పోటీని గెలుచుకున్న తర్వాత అద్వానీ మాట్లాడుతూ, "ఈ విజయం నాకు ప్రత్యేకమైనది" అని అన్నారు.

### ఇంగ్లండ్, ఐర్లాండ్‌తో సిరీస్‌కు..

# వెస్టిండీస్ జట్టు ఖరారు

**న్యూఢిల్లీ:** ఐర్లాండ్, ఇంగ్లాండ్‌తో జరిగే వన్డే సిరీస్‌లకు వెస్టిండీస్ క్రికెట్ బోర్డు తమ జట్టును ఖరారు చేసింది. ఈ మేరకు మంగళవారం తమ జట్టును ప్రకటించింది. దక్షిణాఫ్రికాలో జరగబోయే 2027 వన్డే ప్రపంచ కప్‌ను దృష్టిలో ఉంచుకుని విండీస్ క్రికెట్ బోర్డు పటిష్టమైన జట్టును సిద్ధం చేసింది. ఈ స్క్వాడ్ లో భాగంగా ఎక్కువగా యువకులకే అవకాశం కల్పించింది. షాయ్ హోప్ కెప్టెన్‌గా కొనసాగుతాడు. 18 ఏళ్ల జ్యువెల్ ఆండ్రూ తిరిగి విండీస్ జట్టులో స్థాన సంపాదించాడు. వన్డే అరంగేట్రంలోనే సెంచరీ చేసిన అమీర్ జాంగూ కూడా జట్టులోకి వచ్చాడు. ఈ స్క్వాడ్ లో ఆశ్చర్యకరంగా విండీస్ స్టార్ బ్యాటర్ షిమ్రాన్ హెట్మైర్ పేరు లేదు. బ్రాండన్ కింగ్, ఎవిన్ లూయిస్ ఓపెనర్లుగా రావడం ఖాయంగా మారింది.



కీసీ కార్టీ మూడో స్థానంలో ఆడే అవకాశం ఉంది. హోప్, రోస్టన్ చేజ్, జస్టిన్ గ్రీవ్స్, షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్, రొమారియో షెపర్డ్ మిడిల్, లోయర్ ఆర్డర్ లో బ్యాటింగ్ భారాన్ని మోయనున్నారు. అల్జారి జోసెఫ్ పేస్ అటాక్కు నాయకత్వం వహిస్తారు. షమర్ జోసెఫ్, మాథ్యూ ఫోర్డ్ ఫాస్ట్ బౌలర్లుగా ఎంపికయ్యారు. గుడాకేష్ మోటీ విండీస్ స్క్వాడ్ లో ఏకైక ఫ్రంట్‌లైన్ స్పిన్నర్‌గా ఉన్నాడు. ఇక ఐర్లాండ్ పర్యటన ఈ నెల 21న ప్రారంభమవుతుంది. 23, 25 తేదీల్లో వరుసగా రెండు, మూడు వన్డేలు జరగనున్నాయి. 29 నుండి జూన్ 2 వరకు ఇంగ్లాండ్‌లో మూడు మ్యాచ్‌లు జరుగుతాయి. వన్డేలు ముగిసిన తర్వాత ఇంగ్లాండ్‌తో వెస్టిండీస్ ఐదు టీ20 మ్యాచ్‌లు ఆడనుంది. ప్రస్తుతం ఐపీఎల్ ఆడుతున్న రూథర్‌ఫోర్డ్, షెపర్డ్ త్వరలోనే విండీస్ జట్టులో చేరనున్నారు. కెప్టెన్ హోప్, జోసెఫ్ పాకిస్థాన్ సూపర్ లీగ్ ఆడుతున్నారు. ఈ లీగ్ మే 18 నాటికి పూర్తవుతుంది. కాగా వెస్టిండీస్ వన్డే జట్టులో షాయ్ హోప్ (కెప్టెన్), జ్యువెల్ ఆండ్రూ, కీసీ కార్టీ, రోస్టన్ చేజ్, మాథ్యూ ఫోర్డ్, జస్టిన్ గ్రీవ్స్, అమీర్ జాంగూ, అల్జారి జోసెఫ్, షమర్ జోసెఫ్, బ్రాండన్ కింగ్, ఎవిన్ లూయిస్, గుడకేష్ మోటీ, షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్, జేడెన్ సీల్స్, రొమారియో షెపర్డ్ ఉన్నారు.



### ప్లేఆఫ్‌కు నో ఎంట్రీ

### ఏడు జట్ల మధ్యనే ప్లేఆఫ్ రేస్ నుండి 3 టీమ్‌లు ఔట్

# ఐపిఎల్‌లో అదిరే ట్విస్ట్

న్యూఢిల్లీ: ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025, సీజన్ 18లో ఇప్పటి వరకూ 55 మ్యాచ్‌లు పూర్తయినప్పటికీ, ఏ జట్టు ప్లేఆఫ్‌లోకి ప్రవేశించలేక పోవడం గమనార్హం. మూడు జట్లు ప్లే ఆఫ్ రేసు నుంచి నిష్క్రమించగా, ప్లేఆఫ్ రేసు 7 జట్ల మధ్య కొనసాగుతోంది. అందువల్ల, ఈ వారం జరిగే మ్యాచ్ ప్లేఆఫ్స్‌లో ఆడబోయే జట్ల విషయంలో అనూహ్య పరిణామాలు చోటు చేసుకోనున్నాయి. ఈ 18వ సీజన్‌లో అద్భుతంగా రాణించిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ప్రస్తుతం 11 మ్యాచ్‌ల్లో 8 విజయాలతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉంది. మొత్తం 16 పాయింట్లు సాధించినప్పటికీ, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు మాత్రం అధికారికంగా ప్లేఆఫ్‌లోకి ప్రవేశించలేదు. దీనికి ప్రధాన కారణం మరో 7 జట్లు ప్లేఆఫ్ రేసులో ఉండటమే. ముఖ్యంగా, 4 జట్లు బెంగుళూరును అధిగమించి ప్లేఆఫ్స్‌కు చేరుకునే ఛాన్స్ ఉంది. అందుకే, రాబోయే మూడు మ్యాచ్‌లు ఆర్సీబీకి కీలకం కానున్నాయి. ముంబై ఇండియన్స్ తమ తదుపరి మూడు మ్యాచ్‌ల్లో గుజరాత్ టైటాన్స్, ఢిల్లీ క్యాపిటల్స్‌ను ఓడిస్తే, ఆ జట్టు మొత్తం 20 పాయింట్లతో ప్లేఆఫ్‌కు చేరుకుంటుంది. పంజాబ్ కింగ్స్ తమ తదుపరి 3 మ్యాచ్‌ల్లో ముంబై ఇండియన్స్, రాజస్థాన్ రాయల్స్‌ను ఓడిస్తే 19 పాయింట్లతో ప్లేఆఫ్‌లో తమ స్థానాన్ని పదిలం చేసుకుంటుంది. అదేవిధంగా, గుజరాత్ టైటాన్స్‌కు సంబంధించి లక్నో సూపర్ జెయింట్స్, చెన్నై సూపర్ కింగ్స్‌ను ఓడించినట్లయితే మొత్తం 18 పాయింట్లతో ప్లేఆఫ్‌కు అర్హత సాధిస్తుంది. ఇక కోల్‌కతా నైట్ రైడర్స్ తమ తదుపరి మూడు మ్యాచ్‌ల్లో గెలిస్తే, అంటే, చెన్నై సూపర్ కింగ్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరులను ఓడించినట్లయితే, ఆ జట్టు మొత్తం 17 పాయింట్లతో ప్లేఆఫ్‌కు అర్హత సాధిస్తారు. ఇదిలా ఉండగా, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు లక్నో సూపర్ జెయింట్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్, కోల్‌కతా నైట్ రైడర్స్ చేతిలో ఓడిపోతే 16 పాయింట్లతో కొనసాగుతుంది. ఇదే జరిగితే, ఐపీఎల్ ప్లేఆఫ్ రేసు నుంచి నిష్క్రమిస్తుంది. పంజాబ్ కింగ్స్, ముంబై ఇండియన్స్, గుజరాత్ టైటాన్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ తదుపరి దశకు చేరుకుంటాయి. అందుకే, తదుపరి మ్యాచ్‌లు ఆర్సీబీ జట్టుకు కీలకం.



### వరల్డ్ టెస్ట్ ఛాంపియన్..

# ఫైనల్‌కు కౌంట్ డౌన్


## ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా మధ్య బిగ్‌ఫైట్

**న్యూఢిల్లీ:** వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2023-25 ఫైనల్‌కు కౌంట్ డౌన్ ప్రారంభమైంది. ఇంగ్లండ్‌లోని లార్డ్స్ వేదికగా జూన్ 11 నుండి 15 వరకూ జరుగనున్న తుది పోరులో దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా జట్లు అమీతుమీ తేల్చుకోనున్నాయి. ఈ ఫైనల్ మ్యాచ్‌లో ఎలాగైనా గెలిచి రెండో సారి టైటిల్‌ను సొంతం చేసుకోవాలని ఆస్ట్రేలియా భావిస్తుంటే, దక్షిణాఫ్రికా సైతం తొలిసారి ట్రోఫీని ముద్దాడాలని పట్టుదలతో ఉంది. ఈ క్రమంలో దక్షిణాఫ్రికా క్రికెట్ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఫైనల్‌కు ముందు జింబాబ్వేతో దక్షిణాఫ్రికా నాలుగు రోజుల టెస్టు ఆడేందుకు సన్నద్ధమవుతోంది. ఈ నెలాఖరి వారంతో ఈ మ్యాచ్ జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అదేవిధంగా వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ సన్నహాకాల్లో భాగంగా ప్రొటీస్ జట్టు జూన్ 3న కూడా తలపడనుంది. ప్రస్తుతం దక్షిణాఫ్రికా ప్లేయర్లు భారత్‌లో జరుగుతున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో బిజీగా ఉన్నారు. ఈ ఐపీఎల్‌లో గ్రూప్ స్టేజి ముగిసిన తర్వాత కొంత మంది సఫారీ ఆటగాళ్లు నేరుగా ఇంగ్లండ్ పయనం కానున్నారు. మిగిలిన ప్లేయర్లు ఈ నెల 25న ఐపీఎల్ ముగిసిన తర్వాత దక్షిణాఫ్రికా జట్టులో చేరనున్నారు. కాగా దక్షిణాఫ్రికా జుట్టు స్టార్ పేసర్ కగిసో రబాడ ప్రపంచ డోపింగ్ వ్యతిరేక సంస్థ (వాడా) తాత్కాలికంగా విధించిన నిషేధాన్ని ఎత్తివేసింది. అతడు తిరిగి మళ్లీ మైదానంలో అడుగడుపెట్టనున్నాడు. తొలుత వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ మ్యాచ్‌లకు రబాడ దూరం కానున్నట్లు ప్రచారం జరిగింది. తాజాగా నిషేధం ఎత్తి వేయడంతో దక్షిణాఫ్రికా క్రికెట్ బోర్డు ఊపిరిపీల్చుకుంది.

# వాణిజ్యం

# ప్రపంచంలో 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్

**న్యూఢిల్లీ, మే 6:** ప్రపంచ ఆర్థిక శక్తిగా భారత్ వేగంగా ఎదుగుతోంది. అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) విడుదల చేసిన తాజా ప్రపంచ ఆర్థిక నివేదిక ఏప్రిల్ 2025 ప్రకారం, భారత్ ఈ ఏడాది (2025) జపాన్‌ను వెనక్కి నెట్టి ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుంది. ఈ కీలక పరిణామం భారత ఆర్థిక ప్రస్థానంలో మరో మైలురాయిగా నిలవనుంది. ఐఎంఎఫ్ నివేదిక ప్రకారం, 2025 ఆర్థిక సంవత్సరానికి భారత నామమాత్ర జీడీపీ 4,187.017 బిలియన్ డాలర్లకు (సుమారు రూ. 348 లక్షల కోట్లు) చేరుతుందని అంచనా. ఇదే కాలంలో జపాన్ జీడీపీ 4,186.431 బిలియన్ డాలర్లుగా (సుమారు రూ. 347.9 లక్షల కోట్లు) ఉండొచ్చని పేర్కొంది. ఈ స్వల్ప తేడాతో భారత్, జపాన్‌ను అధిగ మించి నాలుగో స్థానానికి ఎగబాకనుంది. ప్రస్తుతం (2024 వరకు) భారత్ ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. భారత్ ప్రస్థానం ఇక్కడితో ఆగదని, రానున్న సంవత్సరాల్లో జర్మనీని కూడా అధిగమించి ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా అవతరిస్తుందని ఐఎంఎఫ్ అంచనా వేసింది. 2028 నాటికి భారత జీడీపీ 5,584.476 బిలియన్ డాలర్లకు చేరుతుందని, అదే సమయంలో జర్మనీ జీడీపీ 5,251.928 బిలియన్ డాలర్లుగా ఉంటుందని లెక్కగట్టింది. అంతకు ముందే, అంటే 2027 నాటికి, భారత ఆర్థిక వ్యవస్థ 5 ట్రిలియన్ డాలర్ల (సుమారు 5,069.47 బిలియన్ డాలర్లు) మార్కును దాటుతుందని నివేదిక స్పష్టం చేసింది. ఇక ప్రపంచంలో అగ్రగామి ఆర్థిక వ్యవస్థల విషయానికొస్తే, 2025లో కూడా అమెరికా (30.5 ట్రిలియన్ డాలర్లు), చైనాలే (19.2 ట్రిలియన్ డాలర్లు) తొలి రెండు స్థానాల్లో కొనసాగు తాయని ఐఎంఎఫ్ పేర్కొంది. ఈ దశాబ్దం చివరివరకు ఈస్థానాల్లో పెద్దగా మార్పులు ఉండకపోవచ్చని అంచనా.



# నిరాశపర్చిన ఏథర్ ఎనర్జీ..

**ముంబై, మే 6:** దలాల్ స్ట్రీట్‌లో మంగళవారం కొత్త కంపెనీ లిస్టయ్యింది. ప్రముఖ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన తయారీ సంస్థ ఏథర్ ఎనర్జీ మార్కెట్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. అయితే ఇష్యూ ధరతో పోలిస్తే కేవలం రెండు శాతం ప్రీమియంతో సంస్థ షేర్లు లిస్ట్ అయ్యాయి. ఏథర్ ఎనర్జీ షేర్ ఇష్యూ ధర రూ.321 కాగా, నిఫ్టీలో రూ.328, బీఎస్ఈలో రూ.326తో నమోదైంది. మదుపర్ల నుంచి ఆశించిన స్థాయిలో స్పందన రాక పోవడంతో లిస్టింగ్‌లో అదరగొట్టలేక పోయింది. అనంతరం ట్రేడింగ్ ప్రారంభించిన కాసేపటికే నష్టాల్లోకి జారు కుంది. ఒక దశలో 5శాతానికి పైగా నష్టాల్లో ట్రేడ్ అయ్యాయి. ఏథర్ ఎనర్జీ సంస్థ ఈ పబ్లిక్ ఇష్యూలో తాజా షేర్ల జారీ ద్వారా రూ.2,626 కోట్లు సమీకరించుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఆ నిధులను మహారాష్ట్ర లోని ద్విచక్ర వాహన ఫ్యాక్టరీ ఏర్పాటుతో పాటు రుణాన్ని తగ్గించుకునేందుకు కంపెనీ వినియోగించుకోనుంది. కొంత మొత్తాన్ని రీసెర్చ్ అండ్ డెవలప్ మెంట్ సామర్థ్యాలు పెంచుకోవడానికి వినియోగించ బోతోంది. ఐపీఓకు సంబంధించి ఏప్రిల్ 28 నుంచి 30 వరకు సబ్‌స్క్రిప్షన్ అందుబాటులో ఉంది. ఈ పబ్లిక్ ఆఫర్‌లో భాగంగా 75 శాతం షేర్లను క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్లకు కంపెనీ కేటాయించింది. 15 శాతం నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లకు, 10 శాతం షేర్లను రిటైల్‌ఇన్వెస్టర్లకు రిజర్వ్ చేసింది. విద్యుత్ వాహన విభాగంలో ఐపీఓకు వచ్చిన రెండో సంస్థగా ఏథర్ ఎనర్జీ నిలిచింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మెయిన్ బోర్డు నుంచి పబ్లిక్ ఆఫర్‌కు వచ్చిన తొలి ఐపీఓ ఇదే. బెంగళూరు కేంద్రంగా 2013లో ఈ సంస్థ ప్రారంభమైంది. తరుణ్‌మెహతా, స్వప్నిల్ జైన్ వ్యవస్థాపకులు. ఈవీ బ్రాండ్స్ లో ప్రముఖ స్థానాన్ని సంపాదించుకుంది.




# రెండ్రోజుల లాభాలకు బ్రేక్

**ముంబై, మే 6:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. మాక్‌డ్రిల్స్ నిర్వహించా లంటూ కేంద్రం ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో భారత్ పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు తలెత్తు తున్న అంచనాలతో ఇన్వెస్టర్లు అప్రమత్తత పాటించారు. దీనికి తోడు తమ దేశంలో ఔషధాల ఉత్పత్తికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఉత్తర్వులు జారీ చేయడంతో ఆ ప్రభావం మన ఫార్మా స్టాక్స్‌పై పడింది. వడ్డీ రేట్లపై బుధవారం అమెరికా ఫెడరల్ రిజర్వ్ నుంచి నిర్ణయం వెలువడనుండడంతో ఇన్వెస్టర్లు ఆచితూచి వ్యవహరిస్తున్నారని విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఈ క్రమంలో రెండ్రోజుల వరుస లాభాలకు బ్రేక్ పడింది. నిఫ్టీ 24,400 దిగువకు చేరింది. సెన్సెక్స్ ఉదయం 80,907.24 పాయింట్ల వద్ద స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. కాసేపటికే నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 80,481.03 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 155.77 పాయింట్ల నష్టంతో 80,641.07 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 81.55 పాయింట్ల నష్టంతో 24,379.60 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 84.43గా ఉంది. ఎటర్నల్, టాటా మోటార్స్, ఎస్‌బీఐ, అదానీ పోర్ట్స్, ఎన్టీపీసీ షేర్లు నష్టాల్లో ముగిశాయి. భారతీ ఎయిర్‌టెల్, టాటా స్టీల్, మహీంద్రా మహీంద్రా, హిందుస్థాన్ యూనిలీవర్, నెస్లే ఇండియా షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 61.88 డాలర్ల వద్ద కొనసాగగా, బంగారం ఔన్సు మళ్లీ 3,400 డాలర్లకు చేరువవుతోంది. ప్రస్తుతం 3,391 డాలర్ల వద్ద ట్రేడయింది.



# జొమాటో నుంచి 19వేల రెస్టారెంట్లు తొలగింపు!

**ముంబై, మే 6:** ప్రముఖ ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ జొమాటో పలు రెస్టారెంట్లకు షాకిచ్చింది. వినియోగదారుల ఫిర్యాదు ఆధారంగా ఆహార నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలు పాటించని రెస్టారెంట్లు, ఇతర బ్రాండ్‌లను కాపీ చేసి కస్టమర్లను తప్పుదారి పట్టించిన దాదాపు 19వేల రెస్టారెంట్లను యాప్ నుంచి తొలగించింది. ఈ విషయాన్ని స్వయంగా సంస్థ సిఇఒ దీపిందర్ గోయల్ తెలిపారు. ఈ యేడాది జొమాటో ఫుడ్ డెలివరీ విభాగంలో ఊహించిన దాని కంటే చాలా తక్కువ వృద్ధి నమోదు చేసింది. గతేడాది నవంబర్‌లో కంపెనీ వార్షిక వృద్ధి 20 శాతంగా ఉండాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నారు. కానీ వాస్తవానికి జొమాటో వృద్ధి చాలా తక్కువగా ఉందని గోయల్ పేర్కొన్నారు. వినియోగ దారులు ముఖ్యంగా రెస్టారెంట్లకు వెళ్లడం, అక్కడ నుంచి ఆహారాన్ని తెప్పించుకోవడం బాగా తగ్గించారని చెప్పారు. అలాగే ఫుడ్ డెలివరీ విభాగంలో పోటీ పెరుగుతుందని, డెలివరీ సిబ్బందికి కూడా డిమాండ్ బాగా పెరుగడంతో జొమాటో తాత్కాలి కంగా డెలివరీ పార్ట్‌నర్స్ కొరతను ఎదుర్కొంటోందన్నారు. కాగా తాజాగా జొమాటో క్విక్ డెలివరీ సేవలను మళ్లీ నిలిపేసింది. ఫలితంగా ప్రారంభించిన నాలుగు నెలలకే క్విక్ డెలివరీ సేవలు క్లోజ్ అయ్యాయి. 2022లో జొమాటో ఇన్‌స్టంట్ పేరుతో 10 నిమిషాల డెలివరీ సర్వీస్‌ను ప్రారంభించి, యేడాదిలోనే నిలిపివేసింది. తాజాగా మరోసారి క్విక్ సేవను కూడా ఆపేయడం వెనుక నిర్వహణలో ఏర్పడిన సవాళ్లు, పోటీ సంస్థల ఒత్తిడి వంటి అంశాలే ప్రధాన కారణాలుగా పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

# మేడ్ ఇన్ ఇండియా కార్లు అమ్మకాల్లో రికార్డ్

**ముంబై, మే 6:** భారతదేశ కార్ల మార్కెట్ ప్రపంచ వ్యాప్తంగా అతిపెద్ద వాటిలో ఒకటి. దేశంలో తమ వాహనాలను తయారు చేసి విక్రయించడానికి అనేక అగ్రబ్రాండ్‌లను ఆకర్షిస్తోంది. భారతదేశంలో ఉత్పత్తి చేసిన ఆరు కార్ మోడళ్లు ఇప్పుడు దేశీయంగా అమ్ముడవుతున్న దానికంటే ఎక్కువ సంఖ్యలో ఎగుమతి అవుతున్నాయి. ఈ మోడళ్లలో హోండా సిటీ, ఎలివేట్, నిస్సాన్‌సన్నీ, మాగ్నైట్,హ్యుందాయ్ వెర్నా, జీప్ మెరిడియన్ ఉన్నాయి. మొదట భార తీయ వినియోగదారుల కోసం రూపొందించబడిన ఈ వాహనాలు ఇప్పుడు అంతర్జాతీయ మార్కెట్లలో మంచి ఆదరణ పొందుతున్నాయి. 2025ఆర్థిక సంవ త్సరానికి సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటో మొబైల్ తయారీదారులు (ఎస్ఐఎఎం) ఇచ్చిన డేటా ప్రకారం.. ఎగుమతుల వైపు ఈ మార్పు తరచుగా దేశీయ డిమాండ్ లేకపోవ డం, ప్రపంచ మార్కెట్లకు అనుగుణంగా కార్ల తయారీదారుల సామర్థ్యం కారణంగా ఉంటుంది. దీనికి ప్రధాన ఉదాహరణ హోండా ఎలివేట్. ఇది భారతదేశంలో అభివృద్ధి చెందుతున్న మార్కెట్ నుండి అధిక అంచనాలతో సెప్టెంబర్ 2023లో ప్రారంభించింది. ఉత్పత్తి ప్రారంభంలో పెరుగుదల ఉన్నప్పటికీ, దేశీయ అమ్మకాలు తగ్గాయి. దీనితో హోండా జపాన్ వంటి అంతర్జాతీయ మార్కెట్లను లక్ష్యంగా చేసుకుంది.

2025లో హోండా భారతదేశంలో 22,321 యూనిట్ల ఎలివేట్‌ను విక్రయించింది. కానీ 45,167 యూనిట్లను ఎగుమతి చేసింది. గత సంవత్స రం స్థానిక అమ్మ కాలు 33,642 యూనిట్లు, ఎగుమతి చేయబడిన 10,273 యూనిట్లతో పోలిస్తే 2025లో ఎలివేట్ ఉత్పత్తి 54% పెరిగి 67,488 యూనిట్లకు చేరుకుంది. ఉత్పత్తి స్థాయిలు, సరఫరాదారు నిబద్ధతలను నిర్వహించడానికి ఎగుమతులు కీలకంగా మారాయి. హ్యుందాయ్ వెర్నా విషయంలో కూడా ఇలాంటి పరిస్థితిని ఎదుర్కొంది. 2023 పునఃప్రారంభం భారతదేశంలో ఎస్‌యూవీల కారణంగా నష్టపోతున్న సెడాన్‌లపై ఆసక్తిని తిరిగి రేకెత్తించడం లక్ష్యంగా పెట్టుకుంది. అయితే దేశీయ డిమాండ్ అంచనాలను అందుకోలేకపోయింది. దీనితో హ్యుందాయ్ దాని స్థాపించబడిన ఎగుమతి నెట్‌వర్క్ ను ఉపయోగించుకుంది.
వెర్నామధ్యప్రాచ్యం,ఆఫ్రికా, లాటిన్ అమెరికా వంటి మార్కెట్లలో గణనీయమైన విజయాన్ని సాధించింది.



# ఉద్యోగులకు టిసిఎస్ 100% వేరియబుల్ పే

**న్యూఢిల్లీ, మే 6:** ప్రముఖ ఐటీ సేవల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) జనవరి మార్చి త్రైమాసికానికి వేరియబుల్ పే అలవెన్స్‌ను చెల్లించింది. మొత్తం ఉద్యోగుల్లో 70 శాతం మందికి నూరు శాతం చెల్లింపులు చేసినట్లు టీసీఎస్ తెలిపింది. తమ తమ వ్యాపార విభాగాల పనితీరు ఆధారంగా మిగిలిన ఉద్యోగులకు వేరియబుల్ పే చెల్లింపులు చేసినట్లు పేర్కొంది. ప్రతి త్రైమాసికంలోనూ టీసీఎస్ ఇదే విధానాన్ని అవలంబిస్తోందని ఒ ప్రకటనలో తెలిపింది. మరోవైపు ఇటీవల మార్చి నెల త్రైమాసిక ఫలితాలను ప్రకటించిన టీసీఎస్, రూ.12,224 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. మార్జిన్లు తగ్గడంతో నికర లాభం 1.7 శాతం మేర క్షీణించింది. ఆదాయం మాత్రం గతేడాదితో పోలిస్తే 5.3 శాతం వృద్ధితో రూ.64,479 కోట్లుగా నమోదైంది. అయితే, త్రైమాసిక ఫలితాల సందర్భంగా 6.07 లక్షల మంది ఉద్యోగులకు వార్షిక వేతన పెంపును వాయిదా వేసినట్లు ప్రకటించింది. సుంకాల కారణంగా నెలకొన్న అనిశ్చితిని ఇందుకు కారణంగా చూపింది. సాధారణంగా ఏప్రిల్ నెలలో వేతన పెంపు ఉంటుంది. ఈసారి ఎప్పుడు చెల్లించేదీ మాత్రం టీసీఎస్ వెల్లడించలేదు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.